తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Kadapa, Nizamabad, Ongole, Warangal, Tirupathi,Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
8-2-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 8 పేజీలు: 12 వెల: 6.50

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
బాలరాముని దర్శనానికి ఆర్టీసీ ప్రత్యేక బస్సులు 3లో
పాక్‌లో పేలుళ్లు 26 మంది మృతి 4లో




*అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా 2024 ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన ప్రవేశపెట్టారు. 2.86 లక్షల కోట్లతో ఆర్థిక సంవత్సరం మొత్తానికి బడ్జెట్ ప్రతిపాదనలు సమర్పించినా ఏప్రిల్ నుంచి జులై వరకే ఆమోదం తీసుకొంటారు. పూర్తిస్థాయి బడ్జెట్‌ను ఎన్నికల తర్వాత వచ్చే కొత్త ప్రభుత్వం సమర్పిస్తుంది. ఈ బడ్జెట్‌లో ప్రభుత్వం సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యతనిచ్చింది. ఆయా రంగాల అభివృద్ధికి భారీగా నిధులు కేటాయించింది. ముఖ్యంగా విద్యారంగంలో పలు సంస్కరణలు ప్రతిపాదిస్తూ భారీగా నిధులను కేటాయించారు. బోధనలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చినట్లు ఆర్థిక మంత్రి తన ప్రసంగంలో తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతిచ్చారు. అదే విధంగా వ్యవసాయ రంగానికి కూడా భారీగా నిధులను కేటాయించారు.*

# సకల జనుల సంక్షేమ పద్దు


బుధవారం అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెడుతున్న ఆర్థిక మంత్రి బుగ్గన

## రూ. 2,86,389 కోట్లతో ఓటాన్ అకౌంట్


బడ్జెట్ పుస్తకాన్ని పరిశీలిస్తున్న సిఎం జగన్

### రెవెన్యూ వ్యయం - రూ. 2,30,110 కోట్లు
### మూలధన వ్యయం-రూ. 30,530 కోట్లు
### రెవెన్యూ లోటు - రూ. 24,758 కోట్లు
### ద్రవ్యలోటు - రూ.55,817 కోట్లు
### జిఎస్‌టిపిలో రెవెన్యూలోటు- 1.56% ద్రవ్యలోటు 3.51%

**విజయవాడ,ఫిబ్రవరి7,ప్రభాతవార్త ప్రతినిధి:** రాజకీయాలకతీతంగా ప్రజలందరి సంక్షేమం కోసం తమ ప్రభుత్వం పూర్తి స్థాయిలో పనిచేసిందని ఆర్థిక శాఖా మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి తెలిపారు.బుధవారం అసెంబ్లీలో ఆయన రూ.2 లక్షల 86వేల 389 కోట్లుతో ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను రాజేంద్రనాథ్ ప్రవేశపెట్టారు. బడ్జెట్‌లో రూ2లక్షల86వేల 389కోట్లుతో వార్షిక బడ్జెట్ ప్రతిపాదించారు.ఇందులో మూడు నెలల బడ్జెట్‌ను ఆమోదించాల్సి వుంటుంది. ఈ బడ్జెట్‌లో రెవెన్యూ వ్యయం రూ.2లక్షల 30వేల 110కోట్లు, మూలదన వ్యయం రూ.30వేల 530 కోట్లు,ద్రవ్యలోటు రూ.55వేల 817 కోట్లు,రెవెన్యూలోటు రూ.24వేల758కోట్లు,జీఎస్టీపీలో రెవెన్యూలోటు 1.56శాతం,జీఎస్టీపీలో ద్రవ్యలోటు 3.51శాతంలు ప్రతిపాదించారు..ఈ సందర్భంగా మహాత్మాగాంధీ సందేశంతో బడ్జెట్ ప్రసంగాన్ని బుగ్గన ప్రారంభించారు."మిమ్మల్ని మీరు తెలుసుకోవడానికి గల ఉత్తమ మార్గం,ఇతరుల సేవలో మిమ్మల్ని మీరు కోల్పోవడం" అన్న జాతిపిత సిఎం జగన్ ఆదర్శంగా తీసుకున్నారన్నారు.
అమెరికా 16వ అధ్యక్షుడు అబ్రహాం లింకన్ 'ప్రజల వలన, ప్రజలచేత, ప్రజల కొరకు' మాటలను ప్రస్తావించారు. ఐదేళ్లుగా బడ్జెట్ ప్రవేశపెట్టే అవకాశం తనకు దక్కిందన్నారు. మేనిఫెస్టోను సిఎం జగన్ పవిత్ర గ్రంథంగా భావిస్తారన్నారు.రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరికి లబ్ధి చూకూర్చామన్నారు.స్వర్గీయ వైఎస్ రాజశేఖరరెడ్డి స్ఫూర్తితో సమాజంలో అత్యంత బలహీన వర్గాలకు ప్రాధాన్యతను ఇచ్చామని బుగ్గన అన్నారు. మహనీయులు, మహాత్ములు, మహానుభావుల ఆలోచనలు,సూక్తులను ప్రతిబింబించేలా వైఎస్ఆర్సీపీ ప్రభుత్వ పాలన సాగిస్తుందన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్వరాజ్‌మైదానంలో 125 అడుగులు భారీ విగ్రహాన్ని ఆవిష్కరించడమే కాదన్నారు.ఆయన అడుగు జాడల్లో ప్రభుత్వం నడుస్తోందన్నారు.

## స్కూళ్లలో మౌలిక సదుపాయాలకు పెద్దపీట
### వ్యవసాయ రంగానికి ప్రోత్సాహం

**విజయవాడ,ఫిబ్రవరి7,ప్రభాతవార్తప్రతినిధి:** జాతీయ స్థాయిలో విద్యావిధానంలో అనువ్యా మార్పులను గత అయిదేళ్ల సిఎం జగన్ ఆధ్వర్యంలో తమ ప్రభుత్వం పనిచేస్తోందని ఆర్థిక మంత్రి బుగ్గన పేర్కొన్నారు. ఓట్ ఆన్ బడ్జెట్‌లో విద్యారంగానికి జరిపిన కేటాయింపులను అసెంబ్లీలో బుగ్గన వెల్లడించారు. తమ ప్రభుత్వ హయాంలో విద్యారంగంలో వచి ్చన మార్పులను మంత్రి తన ప్రసంగంలో ప్రస్తావిం చారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియంలో భోధన అమలు చేస్తున్నామని చెప్పారు. వెయ్యికిపైగా స్కూళ్లల్లో సిబిఎస్ఈ సిలబస్‌ను ప్రవేశపెట్టినట్లుతెలిపారు. బోధనలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చామని,ఐబీ విధానం,వినూత్న పద్ధతు లను అవలంభిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో >>4

## ఎన్నికల్లో గెలుపు ఖాయం - సిఎం జగన్

**విజయవాడ, ఫిబ్రవరి7, ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలకు మనం చేస్తున్న మంచికి తగిన రీతిలోనే సార్వత్రిక ఎన్నికల్లో కచ్చితంగా అద్భుతమైన మెజార్టీతో విజయం సాధిస్తామని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. మూడు నెలల తరువాత పూర్తి స్థాయి ఆర్థిక ప్రణాళికను మన ప్రభుత్వమే శాసనసభలో ప్రవేశపెడతామని పునరుద్ఘాటించారు. బుధవారం ఉదయం రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కావడానికి ముందు 8గంటల ముందు సిఎం జగన్ అధ్యక్షతన జరిగిన మంత్రిమండలి సమావేశంలో ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ప్రవేశపెట్టిన మూడు నెలల మధ్యాంతర ఆర్థిక ప్రణాళిక (బడ్జెట్)ను ఏకగ్రీవంగా ఆమోదించారు.సమావేశానికి ముందు ఆర్థిక మంత్రి బుగ్గన కార్యాలయంలో ఆర్థిక ప్రణాళిక ప్రతులకు పూజలు జరిపిన అనంతరం సెక్రటేరియట్‌కు మంత్రి బుగ్గన, ఫైనాన్స్ కార్యక్రమాల ఆర్థికశాఖ అధికారులు, సెక్రటేరియట్‌కు చేరుకున్నారు.అక్కడ బుగ్గన సీఎం జగన్‌ను కలుసుకుని మధ్యాంతర ఆర్థిక ప్రణాళికను అందించారు.
తరువాత మంత్రి మండలి సమావేశంలో ఈ ఆర్థిక ప్రణాళికను ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ అంశంతో నంద్యాల జిల్లా డోన్‌లో కొత్తగగా హార్టికల్చరల్ ఫుడ్ ప్రాసెసింగ పాలిటెక్నిక్ కాలేజీ ఏర్పాటుకుఆమోదం,డాక్టర్ వైఎస్సార్ హార్టికల్చర్ విశ్వవిద్యాలయం పరిధిలో పని చేయనున్న హార్టికల్చరల్ పాలిటెక్నికల్ కళాశాల, నంద్యాల జిల్లా డోన్‌లో వ్యవసాయ రంగంలో రెండేళ్ళ డిప్లొమో కోర్సుతో వ్యవసాయ పాలిటెక్నికల్ కాలేజీ ఏర్పాటుకు ఆమోదం,ఆచార్య ఎన్‌జీ రంగా అగ్రికల్చర్ యూనివర్శిటీ పరిధిలో పనిచేయనున్న అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల,ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు యూనివర్శిటీ(ఎస్టాబ్లిష్‌మెంట్ అండ్ రెగ్యులేషన్) యాక్ట్ 2016 సవరణలు చేయడం ద్వారా బ్రౌన్‌ఫీల్డ్ కేటగిరిలో మూడు ప్రైవేటు యూనివర్శిటీలకు అనుమతి, అన్నమయ్య జిల్లా రాజం >>2

## 6,100 టీచర్ పోస్టుల భర్తీకి
# మెగా డిఎస్సీ నోటిఫికేషన్
- విడుదల చేసిన మంత్రి బొత్స
- 12 నుంచి ప్రక్రియ ఆరంభం
- ఏప్రిల్ 7న ఫలితాల ప్రకటన


డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తున్న మంత్రి బొత్స

**విజయవాడ ఫిబ్రవరి 07 ప్రభాతవార్త ప్రతినిధి :** ఎపిలో మెగా డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల అయ్యింది. మొత్తం 6,100 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్‌ను బుధవారం మధ్యాహ్నం విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ సచివాలయం నుంచి విడుదల చేశారు. ఈ నెల12వ తేదీ నుంచి ప్రక్రియ ప్రారంభం అవుతుందని, ఏప్రిల్ 7వ తేదీన ఫలితాలు ప్రకటిస్తామని తెలిపారాయన. డిఎస్సీ నోటిఫికేషన్ వివరాల్ని మంత్రి బొత్స మీడియాకు వివరించారు. రాష్ట్రంలో 2024 డిఎస్సని ప్రకటిస్తున్నాం. ఏడు మేనేజ్‌మెంట్ల పరిధిలో 6100 పోస్టులతో డిఎస్సీని ప్రకటిస్తున్నాం మెగా డిఎస్సీలో మొత్తం పోస్టుల్లో 2,299 స్కూల్ అసిస్టెంట్ పోస్టులు, 2,280 ఎస్‌జిటి పోస్టులు, 1,264 టిజిటి పోస్టులు, 215 పిజిటి పోస్టులు ఉన్నాయి. ఈ నెల 12వ తేదీ నుంచి డిఎస్సీ ప్రక్రియ ప్రారంభం అవుతుంది. ఏప్రిల్ 7వ తేదీతో ముగుస్తుంది. విద్య మా ప్రభుత్వ మొదటి ప్రాధాన్యత ప్రభుత్వం ఈ అయిదేళ్లలో రూ.73 వేల కోట్లు విద్య పై ఖర్చు చేసింది అని మీడియాకు మంత్రి బొత్స తెలిపారు. డిఎస్సీ ప్రక్రియ ఇలా ఉంటుంది.ఈ నెల 12వ తేదీ నోటిఫికేషన్ రిలీజ్‌తో డిఎస్సీ ప్రక్రియ ప్రారంభం అవుతుంది. ఆన్‌లైన్‌లో 12వ తేదీ నుంచి 22వ తేదీ మధ్య లో దరఖాస్తుల స్వీకరణ ఉంటుంది. 24వ తేదీన ఆన్‌లైన్ మాక్ టెస్ట్ రాసేందుకు అభ్యర్థులకు వీలు కల్పిస్తారు. మార్చి 5వ తేదీ నుంచి హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. మార్చి 15వ తేదీ నుంచి 30వ తేదీ వరకు రెండు సెషన్స్‌లో డిఎస్సీ పరీక్షలు ఉంటాయి. మార్చి 31వ తేదీన ప్రాథమిక కీ విడుదల అవుతుందని.. ఏప్రిల్ 1వ తేదీన కీలో అభ్యంతరాలపై స్వీకరణ ఉంటుం >>2



## మళ్లీ 9మంది టిడిపి సభ్యుల
# సస్పెన్షన్
### సభ్యుల తీరుపై స్పీకర్ ఆగ్రహం

**విజయవాడ,ఫిబ్రవరి 7,ప్రభాతవార్త ప్రతినిధి:** అసెంబ్లీ ఇవాళ కూడ టిడిపి సభ్యులను స్పీకరు తమ్మినేని సీతారామ్ సస్పెండ్ చేసారు.ఈ సందర్భంలో తమ్మినేని టిడిపి సభ్యులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. మీలో స్పీకరు అన్న, రాజ్యాంగం పట్ల, మిమ్మల్ని గెలిపించిన ప్రజల పట్ల కనీస గౌరవం లేదని మండిపడ్డారు. ఎంచేస్తారో తెలియదు,ప్రజా సమస్యలు పట్టవు అంటూ మండిపడ్డారు. బుధవారం సభ ప్రారంభమైన వెంటనే టిడిపి సభ్యులు స్పీకర్ పోడియం వద్దకు వెళ్లి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రెడ్‌లైన్ దాటి స్పీకర్ పోడియం వద్దకు టిడిపి సభ్యులు వెళ్లారు. వాయిదా తీర్మానంపై పట్టుబట్టారు టిడిపి సభ్యులు.స్పీకర్‌పై కాగితాలు చించి విసిరారు. ప్రాజెక్టులు,రైతు సమస్యలపై చర్చ చేపట్టాలని టిడిపి సభ్యులు చర్చకు పట్టుబట్టారు. రైతులను,పోలవరం ప్రాజెక్టును నిర్లక్ష్యం చేశారంటూ నినాదాలు చేశారు.ఈ క్రమంలో టిడిపి సభ్యులను సభ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకర్ తమ్మినేని సీతారాం ప్రకటించారు. మూడవ రోజు సమావేశాలు ప్రారంభమైన వెంటనే టిడిపి సభ్యులు ఆందోళనకు దిగడంతో సభ నుండి ఒక రోజు స్పీకర్ వారిని సస్పెండ్ చేశారు. సస్పెండ్ చేసినా సభ్యులు సభలోనే కొనసాగుతూ నినాదాలు చేస్తుండటంతో గందరగోళం పరిస్థితులు నెలకొన్నాయి.వారిని మార్షల్ బయటకు తీసుకుని వెళ్లారు. రైతు వ్యతిరేక ప్రభుత్వం నశించాంటూ టిడిపి సభ్యులు నినాదాలు చేశారు. టిడిపి సభ్యుల నినాదాల మధ్యే పలు బిల్లులకు ఆమోదం >>2

## డ్వాక్రా మహిళల రుణాల
# రద్దుపై పరిశీలిస్తున్నాం
### నా సంపాదన పదిమందికి పంచేందుకు సిద్ధం
### క్రియాశీలక సభ్యుల బీమా చెక్కుల పంపిణీలో పవన్‌కల్యాణ్




**అమరావతి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త ప్రతినిధి:** జనసేన-టిడిపి ప్రభుత్వం వస్తే సంక్షేమ పథకాలన్నీ ఆగిపోతాయని సిఎం జగన్ అసత్య ప్రచారం చేస్తున్నారని, నా వ్యక్తిగత సంపాదనే ప్రజలు కష్టాల్లో ఉంటే పంచే మనస్తత్వం ఉన్నవాడిని అని జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ అన్నారు.. ప్రజలు కట్టిన పన్నులు, ప్రజాధనం ఇంకెంత ఉదారంగా అందిస్తామో ప్రజలు అర్థం చేసుకోవాలని పవన్ స్పష్టం చేశారు.. జనసేన-టిడిపి ప్రభుత్వంలో ప్రస్తుతం కొనసాగుతున్న అన్ని పథకాలు కచ్చితంగా కొనసాగుతాయని, ఒక్క పథకం కూడా ఆగదన్నారు.. జగన్ ఏరోజు తన జేబులోనుంచి రూపాయి కూడ తీయరని, సొంత సొమ్ము కోట్లాది రూపాయలు తీసి కష్టాల్లో >>2



# అమిత్‌షాతో బాబు భేటీ!

**అమరావతి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో రాజకీయ సమీకరణలు ఎప్పటికపుడు వేగంగా మారుతున్నాయి..ఈ నేపథ్యంలో తాజా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాతో భేటీ అయ్యేందుకు టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు బుధవారం సాయంత్రం ఢిల్లీకి చేరుకున్నారు.. రాత్రికి అమిత్‌షా నివాసంలో భాజపా ప్రముఖ పెద్దలతో కలిసి చంద్రబాబు భేటీ అయ్యారు. అంతేకాకుండా రాత్రికి ఢిల్లీలోనే చంద్రబాబు బస చేశారు. ఇదిలా ఉండగా ఢిల్లీకి బయలు దేరే ముందు చంద్రబాబు ముఖ్యనేతలతో భేటీ అయ్యారు. తాజా రాజకీయ సమీకరణాలు, క్షేత్ర స్థాయి పరిస్థితులపై చర్చించారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు, కళా వెంకట్రావు, రామానాయుడు, డోలా బాల వీరాంజనేయ స్వామి తదితరులు పాల్గొన్నారు. ఢిల్లీ నుంచివచ్చిన పిలుపు వచ్చిందని నేతలతో పేర్కొన్న చంద్రబాబు అక్కడకు వెళ్లాక ఎందుకు పిలిచారు ఏంటనేవిషయం తెలుస్తుందనిఅన్నట్టు సమాచారం.

### నేడు కూడా ఢిల్లీలోనే..

**ప్రభుత్వ లేఖపై బాబు అభ్యంతరం:**
ఇదిలా ఉండగా, రాష్ట్ర సమాచార కమిషన్ల నియామకంపై సిఎం జగన్ అధ్యక్షతన గురువారం నిర్వహించనున్న సమావేశానికి రావాలని కమిటీలోని సభ్యుడైన ప్రతిపక్షనేత చంద్రబాబుకు రాష్ట్ర ప్రభుత్వం లేఖరాసింది. ఖాళీ అయిన 3 సమాచార కమిషనర్లభర్తీకి నిర్వహించేకమిటీ సమావేశానికి హాజరు కావాలని ప్రభుత్వం ఆ >>2



బుధవారం సచివాలయంలో సీఎం జగన్‌కు బడ్జెట్ పత్రాలను అందజేస్తున్న ఆర్థిక మంత్రి బుగ్గన, అధికారులు

# సకల జనుల సంక్షేమ పద్దు

>> సుపరిపాలిత ఆంధ్ర, ఆరోగ్య ఆంధ్ర, మహిళా మహారాణుల ఆంధ్ర, అన్నపూర్ణ ఆంధ్ర,వ్యవసాయాంధ్రలను అమలు చేస్తున్నామన్నారు.కౌటిల్యుడు (చాణుక్యుడు) రాసిన అర్థశాస్త్రంలో యుద్ధనీతితో పాటు ప్రజా సంక్షేమం,పన్నుల గురించి చాలావిషయాలున్నాయి.పాలకుడు ప్రజలు సంతోషమే తన సంతోషంగా భావించాలన్న కౌటిల్యుడు మాటలకు అద్దంగా నిలిచేలా జగన్‌మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాలన సాగిందని బుగ్గన పేర్కొన్నారు.సవాళ్లను అధిగమిస్తూ అవకాశాలను అందిపుచ్చుకుంటూ ఒక్కో అడుగు ముందుకు వేశామని,సుస్థిర అభివృద్ధి దిశగా వైఎస్సార్సీపీ ప్రభుత్వం సంక్షేమాభివృద్ధి కోసం కృషి చేసిందని బుగ్గన చెప్పారు.ఆర్థికవేత్త జెఎం కీన్స్ 1936లో రచించిన ది జనరల్ థియరీ ఆఫ్ ఎంప్లాయిమెంట్ ఇంట్రెస్ట్ అండ్ మనీ ఆర్థిక మాంద్యం ఎక్కువగా ఖర్చుపెట్టాలన్న మాటలను కోవిడ్ విపత్తులో అనుసరించామన్నారు. ఐదేళ్ల పాలన ఏడు విధానాలను అనుసరించామన్నారు. సుపరిపాలన,సామర్థ్య,మహిళా మహారాణులు, అన్నపూర్ణ, సంక్షేమ,సంపన్న,భూభద్ర ఆంధ్ర విధానాలతో ముందుకు నడిపించామన్నారు.ఆర్థిక పరిస్థితి బాగుంటే, కోవిడ్ లేకపోయుంటే అభివృద్ధి కార్యక్రమాలు మరిన్నిచేసేవాళ్లం అనిఅన్నారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయంలో చేయూతనిచ్చిన దానికన్నా అట్టడుగు వర్గాలకు ఎక్కువ మేలు చేసామన్నారు. ప్రభుత్వం లేకపోతే బతకడం కష్టంగాఉన్న నిస్సహాయ పేదవర్గాలే మా ప్రాధాన్యత అని బుగ్గన పేర్కొన్నారు. గత ఐదు దేళ్లలో బడ్జెట్‌లో విద్య, వైద్యం, మహిళా సాధికారత, వ్యవసాయరంగాలకు పెద్దపీట వేసామని చెప్పారు. బడ్జెట్‌లో సుపరిపాలన అంశాన్ని బుగ్గన ప్రస్తావిస్తూ గడప,గడపకు పారదర్శకంగా సంక్షేమ పథకాలు, 1.35లక్షల సచివాలయ ఉద్యోగాలు,2.6 లక్షల మంది వలంటీర్ల నియామకం,రెవెన్యూ డివిజన్లకు 55 నుంచి 78కి పెంపు,ప్రతి జిల్లాలో దిశ పిఎస్‌ల ఏర్పాటు చేసామన్నారు. 13 నుంచి 26 జిల్లాలకు పెంపు, విద్యా విషయానికివస్తే అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియం, రూ.3.367 కోట్లుతో విద్యాదీవెన కిట్లు, 47లక్షల మంది విద్యార్థులకు విద్యా కానుక, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఐబీ విద్యావిధానం,మనబడి- నాడు, నేడులో 99.81శాతం స్కూళ్లలో మౌలిక సదుపాయాలు, 77 గిరిజన మండలాల్లో వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం,ఉచితంగా విద్యార్థులకు 9,52,926 ట్యాబ్స్,34లక్షల మంది విద్యార్థులకు ఉపయోగం,రూ.11.901 కోట్లుతో జగనన్న విద్యాదీవెన రూ.4,267 కోట్లు జగనన్న వసతి దీవెన ఇప్పటి వరకు 52లక్షల మందికి లబ్ధి,డ్రాప్ అవుట్‌శాతం 20.37 నుంచి 6.62శాతం తగ్గింపు,విదేశీ విద్యా దీవెన కింద 1858 మందికిలబ్ధి, ప్రపంచంలోని 50 ఉన్నత విద్యాలయాల్లో విద్యార్థులకు సాయం అందించామన్నారు. ఆరోగ్య సంరక్షణకు సంబంధించి బోధనా ఆస్పత్రులకు 16.852కోట్లు ఖర్చు, నిర్విరామంగా 1142 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఫ్యామిలీ డాక్టర్ పేరుతో వినూత్న కార్యక్రమం,వైఎస్సార్ ఆరోగ్యశ్రీ రూ.25లక్షలకు పెంపు,ఆరోగ్యశ్రీ పథకంలో వ్యాధులను 3257కు పెంపు,2019-23 మధ్యలో ఆరోగ్యశ్రీ ద్వారా 35,91లక్షల మందికి లబ్ధి,కిడ్నీ రోగులకు కార్పొరేట్ స్థాయి ఉచిత వైద్యం, పలాసలో కిడ్నీ రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు,జగనన్న ఆరోగ్యసురక్ష కింద 10,754 శిబిరాలు,1కోటి67లక్షల కుటుంబాలకు ఉచితంగా ఆరోగ్యసేవలు.,53,126 మంది ఆరోగ్య సిబ్బంది నియామకం జరిగిందన్నారు.వైద్యాభివృద్ధి.శిక్షణ పరంగా చూస్తే ఏపీలో 192 స్కిల్‌హబ్‌లు,27 స్కిల్ కాలేజీ స్థాపించడం జరిగింది.2023-24 ఆర్థిక సంవత్సరంలో 21 రంగాల్లో 1.06లక్షల మంది అభ్యర్థులకు శిక్షణఇవ్వగా 95శాతం మంది ఉద్యోగ అవకాశాలు పొందారు. విద్యార్థులకు శిక్షణ ఇవ్వడానికి 201 ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో వర్చువల్ ల్యాబ్‌లు,క్లాస్‌రూంలు ఏర్పాటు,14 పారిశ్రామిక శిక్షణ కేంద్రాల్లో పలు సంస్థల సహాయంతో ఆధునాత యంత్రాలు, యంత్ర పరికరాలతో ల్యాబ్‌లు ఏర్పాటు చేస్తున్నాం అన్నారు. 2021-22 ఆర్థిక సంవత్సరం నుంచి జెండర్,చైల్డ్ బడ్జెట్‌ను ప్రవేశ పెట్టాం,జగనన్న అమ్మఒడి పథకం ద్వారా 43లక్షలు 61వేల మంది మహిళలకు రూ.26,067కోట్లు అందించామన్నారు. ఈ పథకంవల్ల 1 నుంచి ఇంటర్మీడియేట్ వరకు 83లక్షలమంది విద్యార్థులకు ప్రయోజనం కలిగింది. వైఎస్సార్ చేయూత పథకం ద్వారా 26లక్షల మందికి జీవనోపాధికి భద్రత కల్పించడానికి రూ.14,129కోట్లు చెల్లించామన్నారు. జగనన్న పాలవెల్లువ పథకం కింద 3.60 లక్షల మంది మహిళలకు రూ.2,697 కోట్లు ఖర్చు చేసామన్నారు.స్త్రీ,పిల్లలు భద్రతను పెంపొందించామన్నారు.మహిళల యాప్ దిశా పెట్రోల్ వాహనాలతో పాటు 26 దిశ పోలీసు స్టేషన్లను ప్రారంభించామన్నారు. ప్రభుత్వానికి ముఖ్యమైన బాధ్యత ఏమిటంటే,ఇతరులు ఇష్టంలేక చేస్తున్న పనులు చేయ్యడం,లేదా అవే పనులు కొంచెం మెరుగ్గా లేదా అధ్వాన్నంగా చెయ్యడంకాదు,కానీ ఇప్పటివరకు అసలు ఎవ్వరు చేయని పనులు చెయ్యడం అని ప్రముఖ ఆర్థికవేత్త జెఎం కీన్స్ మాటలతో మా ప్రభుత్వం యొక్క కొన్ని ముఖ్యమైన వినూత్న కార్యక్రమాల ప్రభావం,వాటి సత్ఫలితాలను గౌరవ సభకు తెలియజేస్తున్నానన్నారు"యుఃప్రజా సుఖే సుఖినోస్సరా రామాః ఈదర్శ స్వారోషు వరేమ నియంతారాః" అంటే పాలకుడు అనేవాడు తన ప్రజల ఆనందాన్ని,శ్రేయస్సును తన సొంత ఆనందం శ్రేయస్సు"ఈ విషయం దృష్టిలో ఉంచుకుని తమ ప్రయత్నం సాగిస్తున్నామన్నారు.సుభాష్ సీఎం జగన్ ఆర్థికమంత్రి ప్రసంగం ఆద్యంతంఆసక్తి.ఒక దేశం యొక్కగొప్పదనం దానిపరిమాణంలో మాత్రమేకాదు, ఆ దేశప్రజల సంకల్పం, ఐక్యత,సత్తువ, క్రమశిక్షణ, పటిష్టమైన నాయకత్వం ఆ దేశాన్ని చరిత్రలో గౌరవనీయమైన నిలువుకుంటుందని సింగపూర్ వ్యవస్థాపకుడు, ప్రధానమంత్రి లీ క్వాన్ యూ అన్నారు. మత్స్యకారులు రూ.20వేల కోట్ల వ్యయంతో నాలుగు పర్యావరణపోశాల ఓడరేవులను, రామాయపట్నం, మచిలీపట్నం, మూలపేట,కాకినాడలో నిర్మించడం జరిగిందన్నారు.వీటి ద్వారా 2025-26 ఆర్థిక సంవత్సరం నాటికి 110 ఎంటీపీఏ అదనపు సామర్థ్యం సృష్టించడం ద్వారా 75వేల మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. మా ప్రభుత్వం రూ.3800 కోట్లు వ్యయంతో 10 ఫిషింగ్ హార్బర్‌లను జువ్వలదిన్నె, నిజాంపట్నం, మచిలీపట్టణం, ఉప్పాడ, బుడగట్లపాలెం,కొత్తపట్నం,ఓడరేవు, బియ్యపుతిప్ప, మచిలీపట్టణంలో నిర్మిస్తోంద న్నారు. వీటిద్వారారూ.9వేలకోట్లు స్థూలవిలువ రూ.4.50 లక్షలటన్నుల చేపలు,రొయ్యలవేటద్వారా లక్షమందికిఉపాధి అవకాశాలు కల్పించ ద్దాయి.ఆయా అంశాలను ప్రస్తావించినప్పుడుఆయన ప్రసంగపాఠం పుస్తకంను పరిశీలించారు.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:07/02/24

DAY - SINGAM SERIES Dr No:225
1st Prize Rs.100000/- 166748
2nd Prize Rs.7000/- 36431
3rd Prize Rs.3500/-
01593 02942 06381 12556 12872
21702 31631 62457 66858 76352
4th Prize Rs.200/-
3264 3827 4503 4838 5033 6009 7137
9193 9336 9760
5th Prize Rs.100/-
0238 0710 1246 2712 3379 3928 5915
7450 8023 9285
6th Prize Rs.50/-
0110 1634 3922 5063 6181 7593 9119
0130 1873 3968 5182 6238 7646 9220
0427 1967 3994 5244 6293 7718 9259
0501 2016 3998 5395 6372 7901 9264
0847 2525 4050 5459 6413 7931 9517
0878 2542 4141 5569 6726 7951 9574
0920 2661 4175 5576 6934 8350 9625
0969 2985 4180 5629 6943 8416 9681
1267 3088 4288 5636 6958 8430 9772
1316 3119 4533 5645 7173 8541 9812
1326 3324 4648 5780 7205 8578
1366 3437 4691 5787 7437 8917
1370 3612 4863 5921 7483 9078
1388 3695 4867 5939 7551 9079
1585 3725 4985 6160 7560 9097

DAY - KUIL SERIES Dr No:225
1st Prize Rs.100000/- 937827
2nd Prize Rs.7000/- 85398
3rd Prize Rs.3500/-
16957 21286 57715 63106 69052
79548 80558 84855 93686 93696
4th Prize Rs.200/-
0704 0802 1290 2650 3915 4283 6706
9776 9800 9838
5th Prize Rs.100/-
0575 1660 1822 2248 2689 4834 5884
8119 9322 9801
6th Prize Rs.50/-
0068 0847 1983 3577 5364 7500 9166
0107 0898 2001 3739 5456 7538 9168
0163 0925 2065 3989 5640 7644 9274
0165 0945 2185 4104 5740 7832 9279
0292 0953 2234 4135 6323 8076 9335
0295 0957 2830 4346 6489 8177 9344
0350 1135 2855 4385 6516 8201 9382
0361 1186 2881 4433 6599 8245 9405
0481 1282 3134 4572 6862 8276 9503
0488 1515 3327 4640 6935 8420 9547
0552 1554 3338 5018 7008 8533
0678 1647 3380 5061 7037 8795
0766 1745 3448 5126 7038 8859
0793 1918 3530 5128 7353 8956
0823 1950 3557 5313 7373 9068

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:07/02/24

DAY - ROSA SERIES Dr No:225
1st Prize Rs.100000/- 374999
2nd Prize Rs.7000/- 34718
3rd Prize Rs.3500/-
10287 36585 37158 45530 47827
67009 72333 83037 84648 87638
4th Prize Rs.200/-
0389 1162 1528 2616 3572 3888 4012
6576 9188 9802
5th Prize Rs.100/-
0571 2083 2459 3097 6107 7246 9629
9799 9845 9850
6th Prize Rs.50/-
0050 1817 3702 5980 7012 8184 9221
0272 1849 3788 6000 7065 8185 9377
0438 2025 4157 6218 7145 8296 9397
0732 2149 4253 6265 7163 8304 9402
0743 2317 4294 6298 7366 8355 9591
0935 2482 4544 6310 7430 8507 9646
0955 2667 4571 6349 7649 8675 9696
1115 2895 4603 6363 7678 8825 9730
1210 2899 5094 6457 7711 8966 9788
1221 3056 5201 6461 7744 8987 9820
1380 3114 5337 6469 7859 9022
1504 3205 5339 6473 7912 9049
1578 3342 5375 6505 8003 9110
1717 3383 5450 6861 8077 9204
1796 3669 5738 6906 8168 9205

DAY - DEAR SERIES Dr No:225
1st Prize Rs.100000/- 266126
2nd Prize Rs.7000/- 49545
3rd Prize Rs.3500/-
09485 11917 14731 15578 21570
28693 28970 47094 58676 66267
4th Prize Rs.200/-
1542 1686 3079 3749 5041 6220 6452
8219 8634 9492
5th Prize Rs.100/-
0523 0705 1641 1699 2206 3723 4167
4938 7232 8045
6th Prize Rs.50/-
0019 0936 2501 3649 5592 6983 8636
0021 1024 2631 3780 5597 7007 8657
0045 1048 2826 4207 5726 7096 8658
0180 1162 2869 4299 5822 7316 8744
0187 1209 2882 4503 5824 7334 9095
0202 1254 2896 4559 5859 7582 9158
0232 1567 2902 4777 5899 7593 9326
0302 1854 3005 4975 6146 7609 9339
0347 2038 3014 5058 6184 7670 9798
0497 2107 3114 5104 6225 7849 9960
0530 2131 3120 5113 6439 8145
0571 2303 3281 5397 6812 8340
0689 2352 3510 5419 6863 8359
0807 2455 3569 5444 6899 8437
0850 2475 3590 5529 6975 8531

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:07/02/24

DAY - THANGAM SERIES Dr No:225
1st Prize Rs.100000/- 812394
2nd Prize Rs.7000/- 52717
3rd Prize Rs.3500/-
09144 10620 34695 39030 64168
76535 78930 84096 92604 99245
4th Prize Rs.200/-
1347 2180 2462 3415 3735 5521 5899
7245 7667 8434
5th Prize Rs.100/-
1656 5317 6060 7088 7128 7690 7930
8001 8760 8991
6th Prize Rs.50/-
0001 1356 2834 4342 6090 7018 8825
0257 1368 2930 4639 6109 7032 8854
0329 1383 2961 4661 6123 7070 9092
0378 1390 3080 4730 6125 7328 9145
0560 1405 3238 4741 6260 7533 9394
0627 1457 3331 4980 6297 7545 9474
0704 1861 3368 4990 6436 7567 9659
0913 1955 3491 5102 6471 7774 9719
0997 2168 3537 5507 6537 7883 9818
1008 2278 3635 5535 6571 7901 9880
1051 2299 3640 5616 6641 8004
1120 2326 3743 5706 6683 8541
1164 2534 3941 5813 6742 8616
1190 2766 4153 5840 6823 8688
1298 2780 4338 5949 6886 8790

DAY - VAIRAM SERIES Dr No:84
1st Prize Rs.50000/- 719302
2nd Prize Rs.7000/- 70759
3rd Prize Rs.3500/-
02598 05847 26832 33011 42419
63978 83320 83422 86548 95640
4th Prize Rs.200/-
0442 3396 6738 7442 7888 8230 8550
8796 9011 9510
5th Prize Rs.100/-
0433 2107 2739 2907 5098 5918 7601
8904 8918 9764
6th Prize Rs.50/-
0231 1156 2611 3810 5658 7417 9075
0291 1247 2633 3812 5743 7464 9303
0383 1433 2650 3897 5857 7478 9310
0411 1784 2722 3911 5863 7514 9399
0603 1935 2779 4013 5979 7723 9433
0605 2099 2892 4342 6002 7828 9485
0618 2141 3052 4483 6078 7978 9616
0677 2170 3118 4678 6093 8268 9698
0693 2383 3287 4776 6547 8475 9855
0704 2392 3304 4814 6889 8524 9999
0779 2446 3393 5075 6952 8536
0954 2526 3432 5078 7198 8540
0955 2547 3520 5297 7205 8778
0965 2582 3585 5330 7238 8866
0992 2610 3733 5365 7405 9033

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:07/02/24

DAY - NALLANERAM SERIES Dr No:225
1st Prize Rs.50000/- 441226
2nd Prize Rs.7000/- 32192
3rd Prize Rs.3500/-
05259 09444 22240 23518 35941
51992 62900 72335 79019 94316
4th Prize Rs.200/-
2649 3560 5080 6675 6678 7766 8089
8598 8945 9098
5th Prize Rs.100/-
0944 3359 4013 4899 5072 6532 6778
7500 8357 8777
6th Prize Rs.50/-
0098 1552 2897 4469 6015 7836 9082
0140 1609 2940 4481 6162 7950 9306
0174 1617 3194 4919 6396 8076 9492
0389 1619 3313 4948 6622 8126 9545
0420 1637 3366 5198 6635 8137 9615
0607 1830 3419 5222 6839 8256 9628
0754 2190 3434 5370 6905 8267 9713
0884 2230 3448 5475 6940 8306 9742
0991 2286 3620 5510 6943 8499 9799
1017 2730 3706 5645 6997 8595 9935
1198 2738 3939 5657 7308 8661
1317 2814 3951 5724 7319 8733
1494 2824 3959 5765 7497 8750
1495 2870 4361 5909 7541 8752
1538 2889 4419 6000 7555 8819

DAY - MANI SERIES Dr No:84
1st Prize Rs.50000/- 546321
2nd Prize Rs.7000/- 38380
3rd Prize Rs.3500/-
33795 39291 39899 58031 59800
65767 80887 92781 94016 94322
4th Prize Rs.200/-
0340 0387 1205 1774 3058 4652 6412
6505 8102 8515
5th Prize Rs.100/-
0135 1373 1406 2181 5665 6618 7038
8301 9372 9487
6th Prize Rs.50/-
0057 1744 3550 4927 6439 7855 9345
0112 1833 3571 5093 6537 7928 9506
0154 1907 3625 5124 6688 8189 9516
0566 1982 3662 5187 6695 8451 9549
0643 2021 3705 5259 6806 8476 9640
0685 2040 3782 5381 6815 8531 9702
0869 2097 3825 5535 6869 8545 9721
1051 2140 3842 5680 6982 8620 9760
1370 2145 3869 5816 7028 8750 9820
1565 2419 4387 5821 7137 9009 9898
1575 2906 4608 5985 7304 9053
1604 3099 4670 6078 7327 9086
1663 3209 4857 6320 7463 9101
1681 3319 4869 6351 7711 9136
1704 3409 4924 6393 7718 9141

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:07/02/24

DAY - KUMARAN SERIES Dr No:225
1st Prize Rs.50000/- 633743
2nd Prize Rs.7000/- 22666
3rd Prize Rs.3500/-
00629 10383 16454 22995 34814
55210 62125 78225 88573 91806
4th Prize Rs.200/-
1565 2126 4400 4923 7233 8144 9307
9442 9877 9950
5th Prize Rs.100/-
1100 1702 2131 5837 6385 6400 6516
6818 9156 9176
6th Prize Rs.50/-
0436 1873 3390 4946 6006 6964 8712
0532 1895 3424 4962 6023 7109 8892
0639 1931 3538 4966 6042 7300 8945
0652 2260 3691 5127 6052 7509 8960
0791 2272 3729 5153 6222 7538 9075
0889 2297 3802 5218 6224 7832 9263
1035 2309 3910 5226 6327 8040 9320
1167 2731 4022 5227 6426 8081 9355
1235 2755 4241 5372 6456 8189 9719
1590 2857 4258 5400 6525 8198 9865
1617 3023 4264 5533 6535 8245
1632 3054 4322 5600 6661 8281
1705 3164 4741 5697 6680 8300
1767 3190 4882 5755 6804 8383
1864 3255 4938 5767 6904 8423

DAY - VISHNU SERIES Dr No:225
1st Prize Rs.50000/- 774690
2nd Prize Rs.7000/- 62407
3rd Prize Rs.3500/-
25533 35826 42789 53078 54887
57256 58557 64192 92649 93542
4th Prize Rs.200/-
2125 3308 5731 6196 6626 6831 8641
8755 8834 9365
5th Prize Rs.100/-
1858 3036 3134 3869 5438 7108 7251
8364 9276 9873
6th Prize Rs.50/-
0130 2322 3779 5294 6981 8676 9169
0466 2346 3873 5472 7339 8688 9184
0607 2412 3874 5532 7368 8693 9237
0776 2448 3943 5539 7608 8705 9444
0794 2669 4048 5676 7675 8727 9554
1106 2877 4151 5775 7804 8758 9567
1241 2978 4176 5807 7889 8819 9600
1399 2992 4409 5869 8072 8845 9671
1424 3167 4638 5958 8202 8855 9747
1485 3312 4769 5981 8427 8884 9865
1651 3365 4795 6068 8458 8909
1800 3401 5159 6339 8506 8921
1980 3567 5229 6570 8595 8939
1986 3571 5231 6745 8613 9010
2070 3580 5253 6869 8621 9123

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:07/02/24

SWARNALAXMI SERIES Dr No:225
1st Prize Rs.50000/- 913901
2nd Prize Rs.7000/- 79370
3rd Prize Rs.3500/-
13537 24730 35810 46339 46649
57289 68291 81200 81851 92507
4th Prize Rs.200/-
0195 1054 2239 2478 3006 3909 4398
5457 8886 9877
5th Prize Rs.100/-
3178 3608 4660 5489 6536 7411 8954
9484 9532 9549
6th Prize Rs.50/-
0003 1420 3111 4367 6191 7207 9057
0280 1547 3118 4382 6202 7233 9278
0385 1579 3191 4401 6346 7305 9441
0451 2292 3353 4415 6476 7374 9539
0420 2319 3493 4612 6587 7588 9714
0573 2547 3536 4920 6688 7606 9717
0625 2565 3656 5176 6718 7663 9742
0743 2640 3736 5410 6844 7693 9899
0823 2663 3803 5465 6859 8051 9935
0957 2787 3810 5663 6859 8051 9935
1007 2891 3846 5814 6907 8095 9941
1058 2922 3970 5958 7005 8255
1169 2924 4035 6008 7025 8621
1264 2926 4076 6046 7098 8704
1318 3024 4145 6123 7178 8847
1386 3057 4183 6176 7203 8969

DAY - LION SERIES Dr No:84
1st Prize Rs.50000/- 612984
2nd Prize Rs.7000/- 56682
3rd Prize Rs.3500/-
12891 23865 34190 45658 56497
67502 78991 89122 91109 91371
4th Prize Rs.200/-
0815 2310 2867 5697 6383 6416 7229
7772 9708 9868
5th Prize Rs.100/-
0159 1180 2704 3242 3299 4900 5196
5220 6699 7322
6th Prize Rs.50/-
0020 1338 2889 4838 6557 7835 8953
0416 1391 3188 4915 6574 7883 9049
0453 1416 3340 5134 6738 7967 9155
0476 1480 3435 5187 6781 8254 9259
0496 1552 3655 5223 6913 8310 9318
0504 1569 3857 5374 6998 8391 9445
0533 1595 3899 5534 7229 8439 9486
0743 1744 4178 5557 7328 8470 9547
0762 1906 4263 5714 7338 8498 9807
0776 1974 4371 5771 7420 8543 9840
1010 2068 4398 5779 7455 8560
1036 2162 4401 5804 7626 8561
1061 2173 4506 6072 7665 8634
1111 2287 4417 6271 7680 8730
1238 2544 4826 6303 7777 8911

# సస్పెన్షన్

>> తెలిపింది. అనంతరం స్పీకర్ ఆఫీసు లోకి చొచ్చుకు వెళ్లేందుకు టిడిపి ఎంఎల్ఏలు ప్రయత్నం చేయగా మార్షల్స్ అడ్డుకున్నారు. స్పీకర్ ఆఫీస్ ముందు సస్పెండ్ అయిన టిడిపి ఎంఎల్ఏలు నినాదాలు చేశారు.దీంతో ఎమ్మెల్యేలు నందమూరి బాలకృష్ణ, బెందాళం అశోక్ గోరంట్ల బుచ్చయ్య చౌదరి, నిమ్మకాయల చినరాజప్ప గణబాబు, వెలగపూడి రామకృష్ణబాబు, నిమ్మల రామానాయుడు, ఏలూరి సాంబశివరావు, డోలా బాలవీరాంజనేయ స్వామిని సస్పెండ్ చేయాలని సభా వ్యవహారాల మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ స్పీకర్ తమ్మినేని సీతారామ్‌కు సూచించారు. అనంతరం రాష్ట్రంలోని బీసీల సంక్షేమానికి జగన్ ప్రభుత్వం పాటుపడుతోందని మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ పేర్కొన్నారు. బడ్జెట్ సెషన్‌లో భాగంగా బుధవారం అసెంబ్లీలో ఆయన బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు.

# డిఎస్సీ నోటిఫికేషన్

>> దని.. ఆ వెంటనే ఏప్రిల్ 2వ తేదీన ఫైనల్ కీ విడుదల చేస్తామని చెప్పారాయన. ఏప్రిల్ 7వ తేదీన డిఎస్సీ ఫలితాలు వెల్లడిస్తామని తెలిపారు.టెట్ ప్రక్రియ ఇలా ఉంటుంది. ఈ నెల 8వ తేదీ నుంచి టెట్ ప్రక్రియ (నోటిఫికేషన్‌తో) ప్రారంభం అవుతుంది. ఈ నెల 8వ తేదీ నుంచి 18వ తేదీల్లో వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పించాలి. 19వ తేదీన ఆన్‌లైన్ మాక్ టెస్ట్ రాసేందుకు అభ్యర్థులకు వీలు కల్పిస్తారు. 23వ తేదీ నుంచి హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. 27వ తేదీ నుంచి మార్చి 9వ తేదీ లోపు రెండు సెషన్స్‌లో టెట్ పరీక్షలు నిర్వహిస్తారు. ప్రాథమిక కీ మార్చి 10వ తేదీన. కీ పై అభ్యంతరాల స్వీకరణ 11వ తేదీ దాకా ఉంటుంది. ఫైనల్ కీ మార్చి 13వ తేదీన రిలీజ్ చేస్తారు. మార్చి 14వ తేదీన టెట్ తుదిఫలితాలు వెలువడతాయి. వేరే రాష్ట్రాల్లో ఉంటున్న ఎపికి చెందిన వారి కోసం కూడా పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఎపి విద్యాశాఖ మంత్రి బొత్స తెలిపారు. అభ్యర్థులు పూర్తి వివరాల కోసం వెబ్‌సైట్‌ను సంప్రదించాలని మంత్రి బొత్సా సత్యనారాయణ వెల్లడించారు.

# గెలుపు ఖాయం

>> పేటలో అన్నమాచార్య యూనివర్శిటీ, తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలలో గోదావరి గ్లోబల్ యూనివర్శిటీ,కాకినాడ జిల్లా సూరంపాలెంలో ఆదిత్య యూనివర్శిటీల ఏర్పాటుకు ఆమోదం, ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ఈ నెల 5న ఉభయసభలను ఉద్దేశించి ప్రసంగించిన గవర్నరన ప్రసంగానికి ఆమోదం మంత్రిమండలిలో చేసారు. ఈ సందర్భంగా మనం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాల అమలుకు అనుగుణంగా ఓటాన్ అకౌంట్‌ను రూపొందించినందుకు బుగ్గనను సమావేశంలో సీఎం జగన్ అభినందించారు. చరిత్రలో ఎన్నికలమేనిఫెస్టోటను పవిత్ర గ్రంథంలా భావించి అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అని ఏపీ ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ అన్నారు. ఓటాన్ బడ్జెట్‌ను అసెంబ్లీలో ప్రవేశపెటడానికి ముందు ఆయన మీడియాతో మాట్లాడుతూ ఒకే ఒక్కపార్టీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అన్నారు. కోవిడ్ లేకపోయి ఉంటే అభివృద్ధి కార్యక్రమాలు మరెన్నో చేసే వాళ్లం అన్నారు,



బుధవారం రూర్కేలాలో భారత్ జోడోయాత్రలో పాల్గొన్న రాహుల్ గాంధీ

# రద్దుపై పరిశీలిస్తున్నాం

>> ఉన్నవారికిచ్చే వ్యక్తిని అని అన్నారు. ప్రజా ధనాన్ని పదిలంగా ఇస్తానని అన్నారు. అవసరం అయితే పదిరూపాయలు అధికంగా అందిస్తాం తప్ప, ఇపుడున్న ఏ పథకాన్ని నిలిపేది లేదని తెలిపారు.. ఇటీవల వివిధ ప్రమాదాల్లో మృతి చెందిన జనసేన క్రియాశీలక సభ్యుల కుటుంబాలకు పార్టీ నుంచి బీమా సాయాన్ని బుధవారం సాయంత్రం ఇక్కడి జనసేన పార్టీ కార్యాలయంలో ఆయన అందజేశారు.. ఈసందర్భంగా పవన్ మాట్లాడారు.. తమ స్వయం శక్తితో దేశానికి ఆదర్శంగా నిలిచిన డ్వాక్రా మహిళలకు రుణాలు రద్దు చేసి ప్రోత్సహించే విషయం కచ్చితంగా మా దృష్టిలో ఉందన్నారు. డ్వాక్రా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు మా దృష్టికి వచ్చాయన్నారు. రుణాల విషయంలో వారి సమమస్యలు తెలుసుకున్నామన్నారు. జనసేన-టిడిపి ప్రభుత్వంలో మాఫీ చేసే అంశాన్ని అధ్యయనం చేస్తున్నామని తెలిపారు.. రద్దు దిశగా సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్నామని తెలిపారు. ఆపదలో ఉన్నవారికి సాయం చేయటానికి ప్రతిసారి అధికారం అవసరం లేదని, అయితే జనసేన పార్టీ చేస్తున్న మానవతా సాయానికి అధికారం తోడయితే రాష్ట్రంలోని ప్రతిఒక్కరిని ఆపదలో ఆదుకునే అవకాశం లభిస్తుందని చెప్పారు.

సినిమాలు చేసిన నా కష్టార్జితాన్ని పార్టీ కోసం వెచ్చిస్తున్నానని, కష్టంలో ఉన్న జనసేన కుటుంబంలోని సభ్యులకు అండగా నిలవటం బాధ్యతగా భావిస్తానని అన్నారు. కేవలం ఆర్థిక సహాయం కాకుండా త్వరలోనే క్రియాశీలక సభ్యుల పిల్లలకు కూడా ప్రత్యేకంగా ఒక నిధి ఏర్పాటు చేసి వారి చదువుల కోసం ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని ఆలోచన చేస్తున్నామని తెలిపారు.. ఆశయం కోసం పనిచేసే జనసైనికులు అనుకోని ప్రమాదంలో మృతిచెందితే మొదటి తల్లడిల్లిపోయేది తానేనని పవన్ అన్నారు.చాలా సార్లు వ్యక్తిగతంగా వారికి సహాయం అందించామని తెలిపారు. అయితే దీన్ని వ్యవస్థీకృతం చేసి అందరికీ బీమా కల్పించటం ద్వారా అందరికీ సాయం అందుతున్న ఆలోచనతో రాజకీయ పార్టీగా గుర్తింపు సాధించటం గర్వకారణంగా ఉందన్నారు.. మార్చి చివరి నాటికి క్రియాశీలక సభ్యుల బీమా గడువు తీరిపోతుందని, వెంటనే అన్ని బీమాలను రెన్యూవల్ చేయాల్సి ఉందన్నారు.

అయితే ఆ సమయానికి జనసైనికులు, వీర మహిళలు, క్రియాశీలక కార్యకర్తలు, వలంటీర్లు, నాయకులు అంతా ఎన్నికల హడా వుడిలో ఉంటారని బీమా రెన్యూవల్ 3 నెలలకు పొడిగించామని అన్నారు. దానికి సంబంధించిన సొమ్మును నా వ్యక్తిగత సంపాదన నుంచే రూ.3.5 కోట్లు చెల్లించామని తెలిపారు.. పార్టీకోసం నిరం తరం కష్టపడే కార్యకర్తల కోసం వారి భద్రత కోసం నిరంతరం ప్రాధాన్యం ఇస్తానన్నారు. వచ్చే ఎన్నికల్లో సమష్టిగా పనిచేసి పార్టీ గెలుపులో ప్రతిఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలని కోరుతున్నానని పవన్ అన్నారు.

# హైదరాబాద్‌లో కొత్తగా డ్రోన్ పోర్ట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, ఫిబ్రవరి7:** ఇస్రోకు చెందిన నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్(ఎన్ఆర్ఎస్సీ)తో తెలంగాణ స్టేట్ ఏవియేషన్ అకాడమీ డ్రోన్ పైలెట్లకు అధునాతన శిక్షణపై అవగాహన ఒప్పందం చేసుకుంది. బుధవారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి,ఇస్రో చైర్మన్ ఎస్.సోమనాథ్ సమక్షంలో తెలంగాణ ఏవియేషన్ అకాడమీ సీఈవో ఎస్.ఎన్.రెడ్డి,ఎన్.ఆర్.ఎస్సీ డైరెక్టర్ ప్రకాశ్ చౌహాన్ ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో పాటు అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# బాబు భేటీ!

>>లేఖలో పేర్కొందఇ. కాగా 8న సెలక్షన్ కమిటీ సమావేశం ఉందని మూడు రోజులకుముందుగానే సమాచారం ఇవ్వడంపై చంద్రబాబు అభ్యతరం తెలిపారు. కనీసం రెండువారాల ముందుగా సమాచారం ఇవ్వాలని లేఖ ద్వారా చంద్రబాబు బదులిచ్చారు. అంతేకాకుండా కమిషనర్ల పోస్టులకు దరఖాస్తులు చేసుకున్న వారి వివరాలు కూడ ఇవ్వాలని కోరారు.

# బడ్జెట్‌లో సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత

**విజయవాడ.ఫిబ్రవరి7,ప్రభాతవార్తప్రతినిధి:** సీఎం జగన్మోహనరెడ్డి నేతృత్వంలోని వైకాంగ్రెస్ ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరానికిగాను శాసనసభలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్(మధ్యాంతర ఆర్థిక ప్రణాళిక)ను ప్రవేశపెట్టింది.ఈ బడ్జెట్ ప్రవేశపెట్టింది.ఈ బడ్జెట్‌లో ప్రభుత్వం సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యతను ఇచ్చింది.ఆయా రంగాల అభివృద్ధికి భారీగా నిధులు కేటాయించింది

ఆయా సంక్షేమ రంగాల వారిగా గమనిస్తే ఏడు అంశాల ఆధారంగా బడ్జెట్ రూపకల్పన జరిగింది. సుపరిపాలన,సామర్థ ఆంధ్ర, మన మహిళా మహరాణుల ఆంధ్ర, సంపన్నుల ఆంధ్ర, సంక్షేమ ఆంధ్ర, భూభద్ర ఆంధ్ర,అన్నపూర్ణ ఆంధ్ర అనే దిశలో బడ్జెట్‌కు రూపకల్పన చేసారు,.

- 93వేల అటవీ భూములు సాగు రైతులతో సహా మొత్తం 53లక్షల 50 వేల రైతుల ఖాతాల్లో 33,300 కోట్లు జమ
- డాక్టర్ వైఎస్ఆర్ ఉచిత పంటల భీమా పథకంక్రింద 54లక్షల55వేల మంది రైతుల ఖాతాల్లో 7,802 కోట్లు భీమా
- వైఎస్ఆర్ సున్నా వడ్డీ పంట రుణాల క్రింద 73 లక్షల 88 వేల మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో 1,836 కోట్లు జమ
- 10,778 వైఎస్ఆర్ రైతు భరోసాకేంద్రాలు, ఉచిత వ్యవసాయ విద్యుత్‌పై రూ.37, 374 కోట్లు సబ్సిడీ
- 3వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాట3వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేశాం
- ఇన్‌పుట్ సబ్సిడీ క్రింద పంట నష్టపోయిన 22.65 లక్షల మంది రైతులకు 1,977 కోట్లు అందించాం. మరో 1200 కోట్లు ఈ నెలలో అందించబోతున్నాం.127 కొత్త వైఎస్ఆర్ వ్యవసాయ పరీక్షా కేంద్రాల ఏర్పాటు.
- ఉద్యాన వన రంగం లోని వివిధ పథకాల ద్వారా 17 లక్షల 27 వేల మంది రైతులకు లబ్ధి జరిగేలా 4,363 కోట్లు
- జగనన్న పాల వెల్లువ ద్వారా అమూల్ సంస్థ సహకారంతో 365 కోట్ల రూపాయల పెట్టుబడితో చిత్తూరు డెయిరీ పునరుద్ధరణ చేశాం.,340 సంచార పశు వైద్యశాలల సేవలను అందుబాటులోకి తెచ్చాం.
- వైఎస్ఆర్ మత్స్యకార భరోసా క్రింద 2 లక్షల43 వేల మంది మత్స్యకార కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని 4వేల నుండి 10 వేలకు పెంచాం.
- 20,034 మత్స్యకారుల పడవలకు వాడే డీజిల్,ఆయిల్‌పై సబ్సిడీని పెంచాం.10 ఫిషింగ్ హార్బర్‌ల నిర్మాణం చేపట్టాం.2వేల ఫిష్ ఆంధ్రా రిటైల్ దుకాణాలు
- వైఎస్ఆర్ పెన్షన్‌ను మూడువేలకు పెంచాం.66.35 లక్షల మందికి పెన్షన్ ఇస్తున్నాం.పెన్షన్లకు ఐదేళ్ళలో 84,731 కోట్లు ఖర్చు చేశాం
- 9260 వాహనాల ద్వారా ఇంటికే రేషన్ పంపిణీ వైఎస్ఆర్ భీమా క్రింద 650 కోట్లు ఖర్చు.
- ఇబిసి నేస్తం క్రింద రూ.1257కోట్లు పంపిణీ.కళ్యాణ్‌మస్తు,షాదీ తోఫా క్రింద రూ.350 కోట్ల పంపిణీ,
- కాపు నేస్తంక్రింద రూ.39.247కోట్ల పంపిణీ.నేతన్న నేస్తంక్రింద రూ.983 కోట్లు.
- జగనన్న తోడు క్రింద రూ.3374 కోట్లు.జగనన్న చేదోడు క్రింద రూ.1268 కోట్లు.
- వాహన మిత్ర క్రింద రూ.1305 కోట్లు.బీసీ సంక్షేమం కోసం రూ.71,170 కోట్లు ఖర్చు.బీసీలకు 56 కొత్త కార్పొరేషన్ల ఏర్పాటు
- ఉద్యాన వన రంగం లోని వివిధ పథకాల ద్వారా 17 లక్షల 27 వేల మంది రైతులకు లబ్ధి జరిగేలా రూ.4,363 కోట్లు
- 9260 వాహనాల ద్వారా ఇంటికే రేషన్ పంపిణీ వైఎస్ఆర్ భీమా క్రింద 650 కోట్లు ఖర్చు.ఈబీసీ నేస్తం క్రింద రూ.1257 కోట్లు పంపిణీ.
- కళ్యాణ్‌మస్తు,షాదీతోఫా క్రింద రూ.350 కోట్ల పంపిణీ,కాపు నేస్తంక్రింద రూ.39. 247 కోట్ల పంపిణీ.
- నేతన్న నేస్తం క్రింద రూ.983 కోట్లు.జగనన్న తోడు క్రింద రూ.3374 కోట్లు. జగనన్న చేదోడు క్రింద రూ.1268 కోట్లు.వాహన మిత్ర క్రింద రూ.1305 కోట్లు.
- బిసి సంక్షేమం కోసం రూ.71,170 కోట్లు ఖర్చు.బీసీలకు 56 కొత్త కార్పొరేషన్ల ఏర్పాటు

## వారం - వర్జ్యం

తేది : 08-02-2024, గురువారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
పుష్య మాసం, ఉత్తరాయనం
హేమంత ఋతువు, బహుళపక్షం
త్రయోదశి ఉ.11.18 ఉత్తరాషాఢ రా.2.13
వ.ఉ.11.49-1.15
దు.ఉ.10.35-11.21
2) మ.3.10-3.56 ధనిష్ఠ కార్తె
శుభసమయం ఉ.7.40-8.30
రాహుకాలం-మ.1.30-3.00 వరకు

## వార్తాఫలం

**మేషం:** ప్రతి విషయాన్ని పోటీగా తీసుకొని స్ఫూర్తితో పూర్తి చేయగలుగుతారు. ధనలాభం.

**వృషభం :** కఠినమైన నిర్ణయాలు తీసుకుని వాటిని అమలు పరుస్తారు. క్రమశిక్షణకు ప్రాధాన్యతనిస్తారు.

**మిథునం :** కుటుంబంలో అందరితోనూ మీ సంబంధ బాంధవ్యాలు మరింత బలపడతాయి.

**కర్కాటకం :** నూతనమైన అవకాశాలు కలిసి వస్తాయి. ఆనందోత్సాహాలు కలిగి ఉంటారు.

**సింహం :** వృత్తి వ్యాపారాలలో మీదే పై చేయిగా ఉంటుంది. శుభ ఆహ్వానాలు అందుతాయి.

**కన్య :** ఆర్థిక విషయాలు లాభసాటిగా ఉంటాయి. రావలసిన బుణాలు చేతికంది వస్తాయి.

**తుల :** మీ ప్రమేయం లేకుండానే కొన్ని శుభఫలితాలు చేతికందుతాయి. అధికంగా శ్రమిస్తారు.

**వృశ్చికం :** భూమి కొనుగోలు వ్యవహారం సానుకూల పడుతుంది. ఆర్థికంగా బాగుంటుంది.

**ధనుస్సు :** నిత్యవసర వస్తువుల కొనుగోలుకు అధికంగా ఖర్చు చేస్తారు. ఓర్పు కలిగి ఉంటారు.

**మకరం :** అవసరాలకు సరిపడా ధనాన్ని సముపార్జించుకో గలుగుతారు. దైవదర్శనం.

**కుంభం :** వివాహాది శుభకార్య చర్చలు సానుకూల ఫలితాలనిస్తాయి. ఆరోగ్యం సాధారణంగా ఉంటుంది.

**మీనం :** అవ్వవు-కావు అనుకున్న మొండి వ్యవహారాలలో ఒక కదలికను తీసుకు రాగలుగుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

8-2pg3exHMNWJQEPRC.qxd:8-2pg3exHMNWJQEPRC.qxd 1/1/02 7:17 AM Page 1



# రిగ్గింగులు చేసే సంస్కృతి చంద్రబాబుది

- ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి

**విజయవాడ.ఫి బ్రవరి 7,ప్రభాతవార్త ప్రతినిధి:** ఎస్సీల ఓట్లును హరించి రిగ్గింగులు చేసే సంస్కృతి చంద్రబాబుదని డిప్యూటీ సీఎం నారాయణస్వామి వ్యాఖ్యానించారు. ఆయన బుధవారం అసెంబ్లీ ప్రాంగణంలో నారాయణస్వామి మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు ఏనాడైనా బలహీనవర్గాలని ఇంటికి పిలిపించి గుక్కెడు నీళ్ళయినా చంద్రబాబు ఇచ్చాడా ?,ఓట్ల మీద ఉన్న ప్రేమ పేదల మీద బాబుకు లేదన్నారు.బడుగు,బలహీన వర్గాలను రాజ్యాధికారం వైపు సీఎం జగన్ నడిపిస్తున్నారన్నారు. అహంకారంతో,అక్కసుతో ప్రభుత్వం పై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. చంద్రబాబు ఏ పార్టీకి అధ్యక్షుడో అర్ధం కావడం లేదన్నారు. చంద్రబాబు మాట,మాటకి నన్ను ఉద్దేశించి మాట్లాడారు,బానిసని విమర్శిస్తున్నారు. చంద్ర బాబు దళితులు అంటే వ్యతిరేకం అన్నారు.నా శాఖలో నేను ఏ విధంగా పనిచేసానో ప్రజలకు తెలుసునన్నారు.ఇప్పటి వరకు నేను ఎవరికి తలవంచలేదు.అవినీతి గురించి మాట్లాడే అర్హత చంద్రబాబుకి లేదు.ఎస్సీల గురించి మాట్లాడే అర్హత చంద్రబాబుకు అసలు లేదన్నారు. ఉపముఖ్యమంత్రిగా సీఎం జగన్ నాకు అవకాశం కల్పించారు.నా జీవితంలో నేను పేదవారికి సేవ చేసే అవకాశం లభించింది. చంద్రబాబు పెద్దిరెడ్డిని దోపిడీ చేసారంటున్నారు. రాష్ట్రంలో సీఎం జగన్‌ను, చిత్తూరులో పెద్దిరెడ్డిని వీరు ఏమీ చేయలేరన్నారు. అందుకే ఆరోపణలు చేస్తున్నారన్నారు.గతంలో హెరిటేజ్ వాహనంలో ఎర్ర చందనం స్మగ్లింగ్ జరిగింది వాస్తవం కాదా?,హైదారాబాద్‌లో రూ.100కోట్లు ప్యాలస్ కట్టుకున్నది ఎవరు?, ఒక దళిత నియోజకవర్గానికి ఏం చేసారో చెప్పాలన్నారు.చంద్రబాబు ముఖ్యమంత్రిగా చిత్తూరు జిల్లాకు ఏం చేసారో చెప్పాలన్నారు. చంద్రబాబుతో పనిచేసేవారు అంతా అభివృద్ధి నిరోధకులు అన్నారు.

# విరాళాలు వెనక్కి ఇచ్చేస్తున్న పవన్

## టిక్కెట్లకోసం వచ్చే విరాళాలకు జనసేన తిరస్కృతి



**విజయవాడ.,ఫి బ్రవరి 7,ప్రభాతవార్త ప్రతినిధి:** ఒకప్పుడు ఎన్నికల్లో పోటీ చేయాలంటే డబ్బు ఖర్చు చేసే పరిస్థితి ఉండాలని జనసేన అధినేత పవన్ కల్యాణ్ కొణిదెల అన్నారు.ఇప్పుడు ఎందుకో మరి పార్టీకి పలువురు నాయకులు ఇచ్చిన భారీ విరాళాల చెక్కులను వెనక్కితిప్పి పంపిస్తున్నారు.ఎన్నికల సమయంలో ఆయన .ఇలాంటి నిర్ణయం తీసుకోవడం పలువురి ఆశ్చర్యపరుస్తుంది.ఇలా విరాళాలు ఇచ్చిన వారంతా ఎదో ఆశించే తమ వద్దకు వస్తున్నారని పవన్ భావిస్తున్నారంటున్నారు.ఇటువంటి వారు తమకు ఫలానా సీటు కావాలంటే ఇవ్వలేమని, వారితో ముందే తెగ తెంపు చేసుకోవడం మంచిదని ఆయన భావిస్తున్నారంటున్నారు. తమకు విరాళంగా వచ్చిన డబ్బులన కూడ నమ్ముకున్న నాయకుల కోసం వెనక్కి ఇచ్చేస్తున్నారు ప్రజలు, పార్టీ శ్రేణులు,సీటు ఆశించని ప్రముఖుల నుండి మాత్రమే విరాళాలు తీసుకోవాలని జనసేనాని పవన్ కళ్యాణ్ ఆదేశించినట్లు తెలుస్తోంది. జనసేనాని పవన్‌కళ్యాణ్.రాజకీయ పార్టీకు కార్పొరేట్ సంస్థలు,వ్యాపారులు విరాళాలు ఇస్తుంటారు. జనసేన పార్టీకి కూడ కొందరు విరాళాలు ఇచ్చారు. అందుకు వాళ్ళు వెంటనే ప్రతిఫలం ఆశించారట.ఎన్నికల వేళ ఇలా విరాళాలు ఇచ్చినట్లే ఇచ్చి ఫలానా సీటు కావాలంటూ కోరుతున్నారట.ఇలా విరాళాల పేరిట సీట్ల కొనుగోలుకు ప్రయత్నిస్తున్న వారిపై జనసేన అధ్యక్షులు పవన్ కల్యాన్ సీరియస్ అయ్యారు. టికెట్ అడిగే వారి చెక్కులను వెంటనే వెనక్కి పంపాలని ఆయన ఆదేశించినట్లు సమాచారం.ప్రజల మధ్యన లేకుండా డబ్బులతో వచ్చి టికెట్ కావాలని అడిగిన ఆశావహులకు పవన్ గట్టిగానే షాకిస్తున్నారంటున్నారు.జ. ఇప్పటికే జనసేన పార్టీకి ఆశావహులు ఇచ్చే విరాళాలను తీసుకోవద్దని వవన్ ఆదేశించారట. అలాగే ఇప్పటికే విరాళాలు ఇచ్చి సీట్లు కోరుతున్న వారి డబ్బులను వెనక్కి ఇచ్చేయాలని పార్టీ వ్యవహారాలు చూసుకునేవారికి పవన్ ఆదేశించారు. దీంతో నిన్న ఒక్కరోజే ఏడు చెక ఉ్కలను జనసేన వెనక్కి పంపినట్లు తెలుస్తోంది. సీటు ఆశిస్తున్న మరికొందరు ఇచ్చిన విరాళాలను కూడ వెనక్కి ఇచ్చేందుకు జనసేన పార్టీ సిద్దమైనట్లు తెలుస్తోంది.

# శ్రీశైలం మల్లన్నను దర్శించుకున్న బీహార్ ఎమ్మెల్యేలు



మల్లన్నను దర్శించుకున్న బీహార్ ఎమ్మెల్యేలు

**శ్రీశైలంప్రాజెక్టు,ఫిబ్రవరి07,ప్రభాతవార్త** అష్టదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైల మహాపుణ్యక్షేత్రంను బుధువారంనాడు బీహార్ ఏమ్మెల్యేలు 22 మంది శ్రీశైలం మల్లన్న క్షేత్రంకు చేరుకున్నారు.వారికి ముందుగా ఆలయ రాజగోపురం వద్ద ఆలయ మర్యాదలతో ఆలయ ఏఈఓ హరిదాసు, అర్చకస్వాములు సాదర స్వాగతం పలికారు. అనంతరం ఏమ్మెల్యేలు శ్రీస్వామిఅమ్మవారి ఉభయ దేవాలయాలను దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.అనంతరం వారికి అమ్మవారి ఆలయ ప్రాకార మండపంలో వేదపండింతులు వేధశీర్వాచనాలు వల్లించగా, అర్చకస్వాములు తీర్ధప్రసాదాలు అందజేసారు. అనంతరం వారికి ఆలయ ఆధికారులు శేషవస్త్రములతో సత్కరించి లడ్డు ప్రసాదాలను అందజేసారు.బీహార్ ఏమ్మెల్యేలతో పాటు తెలంగాణా రాష్ట్రం అచ్చంపేట ఏమ్మెల్య్ వంశీకృష్ణ ఉన్నారు.




# వ్యాయామంతోనే ఆరోగ్యం

## -అర్చకులు ఆరోగ్యనియమాలపై అవగాహన పెంచుకోవాలి

**తిరుమల,ఫిబ్రవరి 7ప్రభాతవార్తప్రతినిధి:** వైద్య శాస్త్రంలో వ్యాయామానికి అధిక ప్రాధాన్యత ఉందని, ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు వ్యాయామం, యోగా, ధ్యానం చేయాలని టిటిడి శ్రీవేంకటేశ్వర ఆయుర్వేదవైద్యనిపుణుడు డాక్టర్ పి.మురళీకృష్ణ తెలిపారు. మానసిక ఒత్తిడి నుండి ఉపశమనం కలిగేందుకు యోగా ఉపకరిస్తుందన్నారు. టిటిడి ఆలయాల్లో పనిచేస్తున్న అర్చకులకు తిరుపతిలోని శ్వేత ఆధ్వర్యంలో ఎస్వీ వేదవిశ్వవిద్యాలయంలో జరుగుతున్న పునఃశ్చరణ తరగతులు బుధవారం కొనసాగాయి. ఈ సందర్భంగా టిటిడి శ్రీవేంకటేశ్వర ఆయుర్వేద వైద్య నిపుణుడు డాక్టర్ పి.మురళీకృష్ణ మాట్లాడుతూ మన ఆరోగ్యం మనచేతుల్లోనే అనే అంశంపై అర్చకులకు చక్కటి మెళకువలు, యోగా,ధ్యానంపై వివరించారు. అర్చకులు చేసే అనుష్టాన ప్రక్రియ ప్రాణాయామంలో ఒక భాగమేనన్నారు. మనస్సు లగ్నం చేసుకోవడానికి యోగా, సూర్యనమస్కారాలు దోహదం చేస్తాయని వివరించారు. ఆరోగ్యకర ఆహార అలవాట్ల గురించి తెలియజేశారు. కార్యక్రమంలో పి.సీతారామాచార్యులు, అర్చకులు పాల్గొన్నారు.

# బాలరాముడి దర్శనానికి ఆర్టీసి ప్రత్యేక బస్సులు!

**విజయవాడ ఫిబ్రవరి 07 ప్రభాతవార్త ప్రతినిధి :** అయోధ్య బాలరాముడి దర్శనం కోసం దేశం నలుమూలలనుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్తున్నారు. ఈ క్రమంలో పలు ప్రాంతాల నుంచి విమానాలు, రైళ్ల అందుబాటులో ఉన్నాయి. తాజాగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రామ్‌లల్లా దర్శనానికి వెళ్లే భక్తుల కోసం ప్రత్యేక బస్సులు నడుపుతోంది. తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు ఆర్టీసీ డిపో ఆధ్యాత్మిక క్షేత్రాలు సందర్శించే భక్తుల కోసం కొత్తగా రెండు ప్రత్యేక సర్వీసులు ఏర్పాటు చేసింది. అందులో ఒక సర్వీసు అయోధ్య మీదుగా కాశీకి, మరోక సర్వీసు అయోధ్య శివకాశి యాత్ర ఇప్పటికే ఫిబ్రవరి 5న అయోధ్య మీదుగా కాశీకి కొవ్వూరు డిపో నుంచి సూపర్ లగ్జరీ బస్సు బయలుదేరి వెళ్లింది. యాత్రలో భువనేశ్వర్‌లోని లింగరాజు ఆలయం, పూరి జగన్నాథ స్వామి ఆలయం, కోణార్క్‌లోని సూర్య ఆలయం, జాజిపూర్ గిరిజా దేవి శక్తిపీఠం, ప్రయాగ త్రివేణి సంగమం, నైమిశారణ్యం సుదర్శన చక్ర తీర్థం గోమతి నది, లలితా దేవి శక్తిపీఠం, అయోధ్య, సరయు నది, వారణాసి విశ్వనాథ ఆలయం, గంగా నది, గయా మాంగళ్య గౌరీ శక్తిపీఠం, శిరోగయ అరసవెల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయం, శ్రీకూర్మం విష్ణుమూర్తి ఆలయం, అన్నవరం శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయం దర్శనాలు అనంతరం ఫిబ్రవరి 15న కొవ్వూరు చేరుతుంది. ఇందుకోసం ఒక్కొక్క ప్రయాణికుడికి టికెట్ ధర 11,500 రూపాయలుగా ఆర్టీసీ నిర్ణయించింది. ఇక రెండో సర్వీసు అయోధ్య శివకాశి యాత్ర ఫిబ్రవరి 10వ తేదీ మధ్యాహ్నం కొవ్వూరు నుంచి బయలుదేరుతుంది. ఈ యాత్ర సుమారు 13 రోజులు పాటు కొనసాగుతుంది. ఇందుకోసం కోసం ఒక్కొక్క ప్రయాణికుడికి టికెట్ ధర 13,500 రూపాయలుగా నిర్ణయించింది. అయితే కాశీ వరకు పాత సర్వీస్ మాదిరిగానే చేరుకుంటుంది తిరిగి వచ్చే క్రమంలో చిత్రకూట్ సతీ అనసూయ స్తలి, సత్య మహర్షి ఆశ్రమం, ఉజ్జయిని శక్తిపీఠం, మహాకాళ్వేర స్వామి ఆలయం, బాసర సరస్వతి దేవి ఆలయం, ధర్మపురి యోగ నరసింహస్వామి ఆలయం, కాళేశ్వరం ముక్తేశ్వర స్వామి ఆలయం, యాదగిరి లక్ష్మి నరసింహా స్వామి ఆలయం, వరంగల్ వేయి స్తంభాల గుడి మీదుగా మీదుగా కొవ్వూరు చేరుకుంటుంది. అంతేకాకుండా నవశైవ క్షేత్ర దర్శనీ పేరుతో మంత్రాలయం, అలంపురం మహానంది, యాగంటి, బనగానపల్లె, శ్రీశైలం, తిరుపురాంతకం, కోటప్పకొండ విజయవాడ క్షేత్రాలకు బస్సులు ఏర్పాటు చేశారు. వాటికి టిక్కెట్లు ధర 3200 రూపాయలుగా నిర్ణయించారు. అదేవిధంగా దేవాదయ శాఖ సమన్వయంతో శ్రీశైలం దర్శించే భక్తులకు మల్లికార్జున స్వామి దర్శన సౌకర్యం కల్పించే కార్యాచరణకు ఆర్టీసీ ప్రణాళికలు రూపొందించింది. టిక్కెట్ రిజర్వేషన్లతో పాటు దర్శనం టికెట్ కూడా ముందుగానే పొందే అవకాశం కల్పించనున్నారు.

ప్రతి నెల పౌర్ణమి రోజు అరుణాచల గిరి ప్రదక్షిణ చేసేలాగా అరుణాచలానికి ప్రత్యేక సర్వీసును కొవ్వూరు ఆర్టీసీ డిపో ఏర్పాటు చేసింది. అటు ప్రయాణికులను గమ్య స్థానాలకు చేర్చడంలో బాధ్యతగా వ్యవహరిస్తూ భక్తుల సౌకర్యార్థం తీర్థయాత్రలకు సంబంధించి కొవ్వూరు డిపో ఏర్పాటు చేసిన ప్రత్యేక సర్వీసుల పట్ల ఆర్టీసీకి పలువురు అభినందనలు తెలియజేస్తున్నారు.

# వెంకన్న ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి



**తిరుమల,ఫిబ్రవరి 7ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి కరుణాకటాక్షాలతో తెలుగుప్రజలు సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు ప్రముఖులు తెలిపారు. బుధవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో మృదంగం విద్వాంసుడు పద్మశ్రీ యల్లా వెంకటేశ్వరరావు, ఎమ్మెల్యే పర్వతనేని పూర్ణచంద్రరావు వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకుని తిరుమలేశుని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

# ఉమ్మడి చిత్తూరుజిల్లాలో టిక్కెట్ కోసం నేతల క్యూ!

- అభ్యర్థులను తేల్చని అధిష్టానం
- అయోమయంలో ఆశావహులు

**తిరుపతి,ఫిబ్రవరి 7ప్రభాతవార్తప్రతినిధి** తెలుగు దేశంపార్టీ అధినేత ,మాజీ సిఎం చంద్రబాబు నాయుడు సొంత జిల్లాలో ఎన్నికల్లో పోటీకి నేతల మధ్య రసవత్తర రాజకీయం నెలకొంది. టిడిపి అధిష్టానం దృష్టిలో తాము ఎన్నికలకు పోటీలో ఉన్నామని ప్రకటించుకునేందుకు పలువురు తెలుగుతమ్ముళ్ళు పోటీపడుతున్నారు. ఎన్నికలకు తక్కువసమయం ఉండటంతో ప్రధాన నియోజకవర్గాల్లో తమకంటే తమకే టిక్కెట్లు ఖరారు చేశారని కొందరు నేతలు, మరికొందరు ఇంకా తమకు టిక్కెట్ ఇస్తారని నేతలు కాలర్ఎగరేసుకుని ఎవరికి వారే అభ్యర్థులమని ప్రకటించుకుంటుండటం పార్టీ శ్రేణుల్లోనేగాక జనాన్ని అయోమయానికి గురిచేస్తున్నారు. గత కొంతకాలంగా అభ్యర్థులు ఎవరనేది తేల్చ లేకపోతుండటం... తామే పోటీచేస్తున్నామనే ప్రకటనలతో ఓటర్లను విస్మయానికి గురిచేసేలా ఉంది. తెలుగుదేశం అధినేత చంద్రబాబు తన సొంత తిరుపతి జిల్లాతో బాటు ప్రాతినిధ్యం వహిస్తున్న చిత్తూరుజిల్లాలో అన్ని చోట్లా ఎవరికి టిక్కెట్లు ఇస్తామనేది ప్రకటన రాలేదు. నియోజకవర్గాల ఇన్‌ఛార్జిలను క్షేత్రస్థాయిలో గట్టిగా పనిచేయాలని ,ప్రజలతో కలసి వారి సమస్యలపై పోరాటం చేయాలని, అదికార పార్టీనేతల తీరుపై గట్టిగా ప్రశ్నించాలని నిర్దేశం చేస్తున్నారు. ఈ దఫా అభ్యర్థుల ఎంపికలో నిక్కచ్చిగా వ్యవహరిస్తానని, మాటవరుసకో, కుటుంబంలో వారికో, గత ఎన్నికల్లో ఓడిపోయిన వారికి, మొహదాక్షిణ్యంతో టిక్కెట్టివ్వబోమని ఇప్పటికే పలు దఫాలు బాబు తేల్చిచెప్పేశారు. పార్టీకోసం పనిచేసేవారికి తగిన గుర్తింపు ఉంటుందని, ప్రజల అభిప్రాయం మేరకు ఎన్నికల్లో గెలిచే వారికి, పార్టీని అధికారంలోకి తీసుకురావడమే ప్రధానమని చెబుతున్నారు. ఉమ్మడి చిత్తూరుజిల్లాతోబాటు తిరుపతి జిల్లాలోని అనేక నియోజకవర్గాల్లో గత ఏడాది యుతనేత నారాలోకేశ్ పాదయాత్ర చేపట్టిన విషయం విదితమే. అప్పట్లో యువనేతతో కలసి కొందరు ఇన్‌ఛార్జిలు పాదయాత్ర చేశారు. జనంలో జోష్‌నింపేందుకు లోకేశ్ ఆయా చోట్ల వారి చేయిపట్టుకుని నడిచారు.ఇప్పుడు వారంతా టిక్కెట్లు తమకేనంటూ ఊహల్లోనే ప్రచారం మొదలుపెట్టారు. 2024లో అధికారంలోకి రావడమే ధ్యేయంగా వ్యూహరచన చేసుకుని పార్టీ శ్రేణులను సమాయత్తం చేస్తున్నారు.

# శ్రీకాళహస్తిలో ఎన్నికల సందడి

## పోటీల్లో భర్తలు, ప్రచారాల్లో భార్యలు

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 7 ప్రభాతవార్త** శ్రీకాళహస్తికి త్వరలో జరగనున్న శాసనసభ ఎన్నికలు రసవత్తరంగా మారాయి.ఇప్పటి వరకు ఎన్నికల కమిషన్ తేదులు ప్రకటించలేదు.అప్పుడే పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ప్రచారాల సందడి చోటు చేసుకుంది. అధికార ప్రధాన ప్రతిపక్ష పార్టీల తరఫున పోటీ చేసే నాయకుల సతీమణులు ప్రచారాల్లో ప్రధాన భూమిక పోషిస్తున్నారు. ఎన్నికల కమిషన్ తేదులు ప్రకటించలేదు. వివిధ రాజకీయ పార్టీలు అధికారికంగా తమ అభ్యర్థులను ప్రకటించలేదు. కానీ ఇటు వైకాపా, అటు తెలుగుదేశం, మరో వైపు జనసేన, ఇంకొక వైపు తమకు అవకాశం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ నాయకుడు,అలాగే పొత్తుల్లో అవకాశం వస్తే తమకు అవకాశం వస్తుందని బిజెపి నాయకులు ఆశల పల్లకిల్లో విహరిస్తున్నారు. పోటీ ప్రధానంగా ఇద్దరు యువకుల మధ్య చోటు చేసుకుంది, వీరిలో గత ఎన్నికల్లో ఓడిన తెలుగుదేశం అభ్యర్థి, ప్రస్తుత అధికార పార్టీకిచెందిన శాసనసభ్యుని మధ్య ఉంటుందని ప్రజలు అంచనా వేస్తున్నారు.గత ఎన్నికల్లో అధికారంలో ఉండి తెలుగుదేశం పార్టీ తరఫున పోటీ చేసిన అభ్యర్థి ఓడిపోయారు. ఆయన ఈ సారి తన అన్ని శక్తులను ఉపయోగించి అధికారం చేజిక్కించుకోవాలని పరుగులు తీస్తున్నారు.ఈ నేపథ్యంలో రెండు నెలల నుంచి ఆయన సతీమణి ఇంటింటికి తిరిగి పార్టీ ప్రకటించిన వరాలను వివరిస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇక అధికార పార్టీ కి చెందిన శాసనసభ్యుని సతీమణి, ఆయన తనయ చెరో వైపు ప్రచారాల్లో తలమునకలై ఉన్నారు.

**ఒకరు అభివృద్ధితో మరోకరు అవినీతిపై ప్రచారాలతో ..**

అధికార వైకాపా అభ్యర్థి తరఫున కుటుంబసభ్యులు అభివృద్ధి, సంక్షేమ పథకాలు, ఎల్లవేళల్లో అందుబాటు, ప్రతి ఒక్కరికి సహాయ సహకారాలు ప్రచారాస్త్రలుగా సాగుతున్నారు.అయితే నాలుగున్నర సంవత్సరాల్లో రాష్ట్ర అధోగతి, శ్రీకాళహస్తి నియోజకవర్గంలో అవినీతి,అక్రమాలు, పోలీసు కేసులే ప్రధానమనే ప్రచారాస్త్రాలతో ప్రతిపక్ష తెలుగుదేశం పొత్తు పార్టీ జనసేనలు ప్రచారాలుచేస్తున్నారు. ప్రస్తుతం పోటీ పడుతున్న ఇద్దరిలో ఒకరు గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయారు. తెలుగుదేశం పార్టీ తరఫున ఎంతో రాజకీయ చరిత్ర ఉన్న బొజ్జల కుటుంబానికి చెందిన వారసుడు బొజ్జల సుధీర్‌రెడ్డి ఈ సారీ టిక్కెట్టు తనకే అని ప్రచారాల్లో తలమునకలై ఉన్నారు. ఆయన తరఫున ఓ వైపు మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి సతీమణి బొజ్జల బృందమ్మ, మరో వైపు సుధీర్‌రెడ్డి సతీమణి రిషిత రెడ్డి ప్రచారాలు నిర్వహిస్తున్నారు.గత ఎన్నికల్లో బొజ్జల బృందమ్మ మాత్రం కొన్ని ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు.ఈ సారి సుధీర్‌రెడ్డి సతీమణి రుషిత రెడ్డి కూడా ప్రచారంలో తలమునకలై ఉన్నారు. వారు దశల వారిగా ప్రణాళికా బద్ధంగా ప్రచారాలు సాగిస్తున్నారు.ఇక వైకాపా అభ్యర్థి శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి గతానుభవాలతో ఆయన తనయ బియ్యపు పవిత్రారెడ్డి ముందుజాగ్రత్తగా ఏడాది నుంచి ఇంటింటా ప్రచారం ప్రారంభించారు. వారం రోజులుగా ఆయన సతీమణి బియ్యపు శ్రీవాణి ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇక యువ నాయకుడు బిజెపి పార్టీకి చెందిన నాయకుడు పొత్తుల్లో అవకాశం వస్తే తానే అభ్యర్థి అని కోలా ఆనంద్ కుమార్ ఆర్నెల్లుగా ప్రచారాల్లో నిమగ్నమై ఉన్నారు. ఇలా ' పతులు ఎన్నికల్లో పోటీ చేస్తుండగా సతులు ప్రచారాల్లో నిమగ్నమయ్యారు.' మండే ఎండలు చల్లగా ఏసిలలో ఉండే ఇల్లాలు చెమటలు కక్కించుకుంటూ ఎత్తు పల్లాం చూడకుండా కొండ గుట్టల్లో పర్యటిస్తూ ప్రచారాలు నిర్వహిస్తున్నారు.

# కానిస్టేబుల్ గణేష్‌కు కన్నీటి వీడ్కోలు


## అధికార లాంఛనాలతో అంత్యక్రియలు, రాజకీయ ప్రముఖుల నివాళి



గణేష్ భౌతిక కాయంపై గజమాలవేస్తున్న డిఐజి

**ధర్మవరం టౌన్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త** ఎర్రచందనం స్మగ్లర్ల ఘాతుకానికి బలైన పోలీసు కానిస్టేబుల్ గణేష్‌కు కుటుంబ సభ్యులతో పాటు పలువురు రాజకీయ ప్రముఖులు, ప్రజలు విశేషంగా పాల్గొని కన్నీటి వీడ్కోలు పలికారు. మంగళవారం తెల్లవారు జామున పలమనేరు నియోజకవర్గంలో ఎర్రచందనం స్మగ్లర్ల వాహానాన్ని ఆపేప్రయత్నం చేసిన గణేష్‌ను కారుతో గుద్దించి చంపిన విషయం తెలిసిందే.. ఈ విషయం తెలియగానే ధర్మవరం దుఃఖసాగరంలో మునిగింది. శోకపూరితమైన వాతా వరణంలో బుధవారం ధర్మవరంలో గణేష్ అంత్యక్రియలు అధికారిక లాంచనాలతో జరిగాయి. నాలుగవ బెటాలియన్ డిఐజి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పోలీసులు గాలిలోకి కాల్పులు జరిపి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పోలీసులు అంతిమంగా సెల్యూట్ చేసి తమ సంతాపాన్ని ప్రకటించారు. ధర్మవరం చేరుకున్న గణేష్ భౌతిక కాయంపై పడి గణేష్ తల్లి అలివేలమ్మ, భార్య అనూష, చిన్నారి కుమారులతో పాటు కుటుంబ సభ్యులు, బంధువులు బోరున విలపించారు. కన్నీటి పర్యంతమైన వారిని ఓదార్చడం ఎవరితరమూ కాలేదు. బాదిత కుటుంబం వారు చేసిన ఆర్తనాదాలు అక్కడ ఉన్నవారందరికీ కన్నీరు పెట్టించింది. చిన్నారి పిల్లల భవిష్యత్తును తలచుకుంటూ పలువురు ఎక్కిఎక్కి ఏడ్చారు. లే నాన్నా అంటూ పిల్లలు గణేష్ శవంపై పడి రోదించడం అందరినీ కలచివేసింది. పూలవాన మధ్య గణేష్ అంతిమయాత్ర సాగింది. అంత్యక్రియల సందర్భంగా అక్కడ చోటుచేసుకున్న రోదనలతో ఆ ప్రాంతం మారుమ్రోగింది. ఈ సందర్భంగా మాజీ ఎంఎల్ఏ గోనుగుంట్ల సూర్యనారాయణ, టిడిపి నాయకులు పరిటాల శ్రీరామ్, బికె పార్థసారధి, స్థానిక ఎంఎల్ఏ సోదరుడు కేతిరెడ్డి వెంకటక్రిష్ణారెడ్డిలతో పాటు పలువురు పుష్పగుచ్చాలతో నివాళులు అర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అంత్యక్రియల నిమిత్తం గోనుగుంట్ల సూర్యనారాయణ లక్ష రూపాయల ఆర్థికసాయం అందజేశారు. అంత్యక్రియల సందర్భంగా రాష్ట్రంలో రక్షకబటులకే రక్షణ లేకపోవడం దురదృకరమని పలువురు ప్రభుత్వాన్ని తిట్టి పోశారు. ఎర్రచందనం స్మగ్లర్లను అణచివేయలేని ప్రభుత్వ చేతకానితనాన్ని వారు ప్రశ్నించారు. గణేష్ హత్యకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# చంద్రబాబు డర్టీ పొలిటీషియన్ : మంత్రి ఆర్కే రోజా



**విజయవాడ ఫిబ్రవరి 07 ప్రభాతవార్త ప్రతినిధి :** ఈ దేశంలోనే చంద్రబాబు డర్టీ పొలిటీషియన్ అని మంత్రి ఆర్కే రోజా మండిపడ్డారు. ఆమె బుధవారం విజయవాడలో మీడియాతో మాట్లాడారు. ప్రధాని మోదీ తల్లి, భార్యని తిట్టిన వ్యక్తి చంద్రబాబు, మోదీని తిట్టి, నల్ల జెండాలు ఎగురవేశాడు. మళ్ళీ ఇప్పుడు మోదీ కాళ్ళు పట్లుకోవడానికి సిద్దపడ్డాడు. మోదీని దేశంలో లేకుండా చేస్తానని చంద్రబాబు గతంలో అన్నాడు. అమిత్ షాపై తిరుమలలో చంద్రబాబు రాళ్లు వేయించాడు. ఇప్పుడు అమిత్ షా కాళ్ళు పట్టుకుంటున్నారు. చంద్రబాబు జైల్లో ఉన్నప్పుడు కాళ్ళు పట్టుకోవడానికి తన కొడుకు లోకేష్‌ను పంపాడు. ఇప్పుడు చంద్రబాబుతో కలిస్తే బీజేపీకే నష్టం అని రోజా దుయ్యబట్టారు. చంద్రబాబుకు ఒక విధానం,సిద్దాంతం లేవన్నారు. విజన్ అంటూ జనాన్ని మోసగించాడన్నారు. ఈ విజన్ అనే పదాన్ని ఆమన మరో మహానేత నుంచి కాపీ కొట్టాడన్నారు. ఆయన పరోక్షంగా ఏ జాతీయ పార్టీ పొత్తులో ఉన్నారో అందరికి తెలుసునన్నారు.అవసరాల కోసం బీజేపీ ప్రాపకానికి నానా యాతన పడుతున్నారన్నారు.చంద్రబాబు ఎవ్వరి కాళ్ళు పట్టుకుని ఎన్నికల బరిలోకి వచ్చినా గెలుపు తమ పార్టీదేనన్నారు.పదే.పదే అసత్యాలు చెబితే జనం వాస్తవం ఏమిటో తెలికగా తెలుసుకుంటారన్నారు. ఇక వచ్చే ఎన్నికల్లో ఎన్ని పార్టీలు కలిసినా వైఎస్ జగన్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని మంత్రి రోజా ధీమా వ్యక్తం చేశారు.

# విఐపి బ్రేక్ దర్శన టిక్కెట్లకు ఆన్‌లైన్‌లో నగదు చెల్లింపు

## -ఎస్ఎంఎస్ పే విధానంలో ఉన్నచోటనుండే భక్తులకు అవకాశం

**తిరుమల,ఫిబ్రవరి 7ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనంలో అమలవుతున్న ప్రముఖుల సిఫార్సులేఖలపై విచక్షణ కోటాలో జారీచేసే విఐపి బ్రేక్ దర్శనాల టిక్కెట్లను భక్తులు ఆన్‌లైన్‌ద్వారా నగదు చెల్లించి ఉన్నచోటనే టిక్కెట్ పొందే సౌకర్యాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం అమలుచేసింది. భక్తుల నుండి వచ్చిన వినతులు, సూచనల మేరకు టిటిడి నూతనంగా ఎస్ఎంఎస్ పేసిస్టమ్ విధానాన్ని ప్రవేశపెట్టింది. ఈనెల 1వతేదీ నుండి ఈ విధనం అమలవుతోంది. దీనివల్ల విఐపి బ్రేక్ దర్శనాలకు సిఫార్సులేఖలు సమర్పించిన భక్తులు సాయంత్రానికి అందిన సంక్షిప్త సమాచారంతో నగదు చెల్లింపు కూడా ఉన్న కాటేజీలు, బస చేసిన వసతిగృహాల వద్దనుండే బ్రేక్ దర్శన టిక్కెట్ పొందవచ్చు. నూతన విధానంలో ఎస్ఎంఎస్ ద్వారా పేలింక్‌ను పంపుతారు. భక్తులు ఆ లింక్‌పై క్లిక్‌చేసి యుపిఐ,క్రెడిగ్ కార్డు,డెబిట్‌కార్డు ద్వారా ఆన్‌లైన్‌లో సొమ్ము చెల్లించవచ్చు. ఈ టిక్కెట్ల కోసం కన్‌ఫర్మేషన్ సమాచారం అందిన తరువాత ఎంబిసి 34 కౌంటర్ వద్దకు వెళ్ళాల్సిన అవసరం ఉండదు. బ్రేక్ దర్శనం టిక్కెట్లు ప్రింట్ తీసుకోవచ్చు. ఇప్పటికే తిరుమలలో ఆఫ్‌లైన్‌లో సిఆర్‌ఓలో లక్కీడిప్‌ద్వారా ఆర్జిత సేవా టిక్కెట్లు పొందుతున్న భక్తులకు ఈ ఎస్ఎంఎస్ పేమెంట్ విదానం అమలవుతున్న విషయం విదితమే. భక్తులకు ఎంతగానో ఈ విధానం సంతృపి కలిగిస్తోంది. ప్రతిరోజూ సరాసరి 2వేలమంది వరకు భక్తులు విఐపి బ్రేక్ దర్శనాలకు తమతమ సిఫార్సులేఖలను తిరుమలలోని అదనపు ఇఓ కార్యాలయంలో సమర్పించి సాయంత్రానికి చరవాణిలకు ఎస్ఎంఎస్ అందిన తరువాత ఎంబిసి 34 కౌంటర్ వద్దకు వెళ్ళి టిక్కెట్లు పొందడంలో కొంత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

# నీతిమంతుడని నిరూపించుకునేందుకు సిబిఐ విచారణకు సిద్ధపడాలి

## చంద్రబాబుకి మంత్రి కాకాణి సవాల్



**విజయవాడ ఫిబ్రవరి 07 ప్రభాతవార్త ప్రతినిధి** :చంద్రబాబుకి నీతిమంతుడని నిరూపించుకునే అవకాశం ఇచ్చారు. ఏపీ వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి బాబుపై ఉన్న కేసుల్లో ఓ ఒక్కదానికైనా సీబీఐ విచారణకు సిద్ధపడాలని. 24 గంటల్లో దీనికి స్పందించాలని మంత్రి కాకాణి చంద్రబాబుకి సవాల్ విసిరారు. నెల్లూరు న్యాయస్థానంలో ఫైళ్ల గల్లంతైన కేసులో వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి దర్యాప్తు సంస్థ సీబీఐ క్లీన్ చిట్ ఇచ్చింది అయితే.. ఆరోపణలన్నీ అవాస్తవమని సీబీఐ తేల్చినా కూడా తనపై కొందరు సామాజిక మాధ్యమాల్లో పనిగట్టుకుని ప్రచారం చేస్తున్నారాయన. గతంలో నాపై వచ్చినఆరోపణలపై సిబిఐ ఛార్జిషీట్ ని కూడా కొన్ని పత్రికలు తప్పుపడుతున్నాయి. సీబీఐ విచారణకి ఎటువంటి అభ్యంతరం లేదని హైకోర్టుకి చెప్పా. సీబీఐ విచారణ గత ఏడాదిగా విచారణ జరిపింది. ఛార్జి షీట్‌లో స్పష్టంగా నా ప్రమేయం లేదని తేలింది. పోలీసులపై సోమిరెడ్డి పదేపదే చేసిన ఆరోపణలు అవాస్తవాలని స్పష్టమైంది. సిబిఐ అంటే సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్విస్టిగేషన్.. అంతేగానీ చంద్రబాబు ఇన్వెస్టిగేషన్ కాదు. రెండేళ్లగా పదే పదే తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని రుజువైంది. దీనిపై చంద్రబాబు లోకేష్ నేల టిక్కెట్ సమాధానం చెప్పాలి.

8- 2pg6exHMNWJQE.qxd P:8- 2pg6exHMNWJQE.qxd 1/1/02 7:23 AM Page 1





# అణిచివేసే కొద్దీ ఉవ్వెత్తున లేస్తాం!

## - చలో అసెంబ్లీ ముట్టడి విజయవంతం
## - ఉమ్మడి తూర్పు జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షురాలు శాంతకుమారి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 7, (ప్రభాతవార్త):** వైసిపి ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినా, పోలీసులతో రెండు రోజుల ముందే హౌస్ అరెస్టులు చేయించినా మా సర్పంచుల ఉద్యమ స్ఫూర్తి ముందు అవి నిలవలేవని, అణచివేసే కొద్దీ ఉవ్వెత్తున లేస్తాం.. అని మాచవరం గ్రామ సర్పంచి, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షురాలు నాగాబత్తుల శాంతకుమారి అన్నారు. సర్పంచి శాంతకుమారి అంబాజీపేటలో బుధవారం ప్రెస్‌నోట్ విడుదల చేశారు. 3.5 కోట్ల గ్రామీణ ప్రజల సమస్యలు పరిష్కారం అయ్యే వరకు రాష్ట్ర సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో రాజీలేని పోరాటాలు చేస్తామన్నారు. ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్, రాష్ట్ర సర్పంచుల సంఘం పిలుపు మేరకు " ఛలో అసెంబ్లీ " ముట్టడి విజయవంతం అయ్యిందన్నారు. నవ్యాంధ్రప్రదేశ్ చరిత్రలో ఇంతవరకు అసెంబ్లీ గేటు వద్దకు వెళ్లి నిరసన తెలిపిన మొట్ట మొదటి సంఘం మా సర్పంచులదేనని రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు వై.వి రాజేంద్రప్రసాద్ తెలిపారని శాంతకుమారి చెప్పారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులకు గురిచేసినా, పోలీసులతో రెండు రోజుల ముందే హౌస్ అరెస్టులు చేయించినా వాటన్నింటిని దాటుకుని " ఛలో అసెంబ్లీ " కార్యక్రమాన్ని రాజకీయాలకతీతంగా అన్ని పార్టీల వారు వచ్చి విజయవంతం చేసిన రాష్ట్రంలోని సర్పంచులు, పంచాయతీరాజ్ ఛాంబర్ నాయకులందరికీ అభినందనలు తెలియ జేస్తున్నామని తెలిపారు. అదేవిధంగా మన ఉమ్మడి తూర్పు జిల్లాలో తనతో పాటు ఎంతో మంది సర్పంచ్లను ముందస్తుగా గృహ నిర్బంధం చేశారని, అయినా కొంతమంది సర్పంచులు ముందుగా విజయవాడకు చేరుకుని ఛలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో పాల్గొనడం అభినందనీయమన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని ఉద్యమాలు చేపట్టి తమ కోర్కెలు సాధించుకునే వరకు రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తూనే ఉంటామన్నారు.



చంద్రబాబు అరెస్టును తట్టుకోలేక మృతిచెందినవారి కుటుంబాలకు రూ.3లక్షల చెక్కుతో ఆర్థికసాయం అందించిన భువనేశ్వరి

# పల్నాడు జిల్లాలో భువనేశ్వరి 'నిజం గెలవాలి'

## - మృతిచెందిన కార్యకర్తల కుటుంబాలకు ఆర్థికసాయం

**అమరావతి,ఫిబ్రవరి 7, ప్రభాతవార్త ప్రతినిధి:** 'నిజం గెలవాలి' కార్యక్రమంలో భాగంగా బుధవారం టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి బుధవారం నరసరావుపేట పార్లమెంట్ పరిధిలో పర్యటించారు..తొలుత ఉండవల్లిలోని తన నివాసం నుంచి బయలుదేరిన భువనేశ్వరి ప్రత్తిపాడు, చిలకలూరిపేట, నరసరావుపేట ప్రాంతాల్లో 8 మంది కార్యకర్తల కుటుంబాలను పరామర్శించారు. ఒక్కో కుటుంబానికి రూ.3 లక్షల చెక్కును అందజేశారు. ప్రత్తిపాడు నియోజకవర్గం, గుంటూరు కార్పొరేషన్ 15వ డివిజన్ బుడంపాడులో కార్యకర్తల మైలా శివయ్యనాయుడు కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించారు. చంద్ర అక్రమ అరెస్టును తట్టుకోలేక గుండెపోటుతో గత ఏడాది సెప్టెంబర్ 9న శివయ్యనాయుడు మృతిచెందారు. శివయ్యనాయుడు కుటుంబాన్ని ఓదార్చి వారి యోగక్షేమాలను భువనేశ్వరి అడిగి తెలుసుకున్నారు. ఆయన కుటుంబ సభ్యులకు రూ.3లక్షల చెక్కుతో ఆర్థికసాయం అందించారు. ప్రత్తి పాడు నియోజక వర్గం, వట్టిచెరుకూరు మండలం అనంతవరప్పాడులో కార్యకర్త జేష్టాటి కోటేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శించారు. గుండెపోటుతో గత అక్టోబర్ 10న కోటేశ్వరరావు మృతిచెందారు. కోటేశ్వరరావు చిత్రపటానికి పూలమాల వేసి భువనేశ్వరి నివాళులర్పించారు. కోటేశ్వరరావు కుటుంబ సభ్యులను ఓదార్చి ఆ కుటుంబానికి రూ.3లక్షల చెక్కుతోఆర్థిక సాయం అందించారు. అనంతరం వింజనంపాడు చేరుకున్న భువనేశ్వరికి గ్రామస్థులు ఘనస్వాగతం పలికారు. ఈసందర్భంగా స్థానిక ఎన్టీఆర్ విగ్రహానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలోని కార్యకర్తల నార్నే విజయలక్ష్మి కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించారు.. చంద్రబాబు అరెస్టును తట్టుకోలేక విజయలక్ష్మి గత అక్టోబర్ 1న మృతి చెందింది. విజయలక్ష్మి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.3లక్షల చెక్కుతో ఆర్థికసాయం అందించారు. యడ్లపాడు గ్రామంలో కార్యకర్త మొగిలి సత్యనారాయణ కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులకు రూ.3లక్షల చెక్కును ఆర్థికసాయంగా అందించారు. చంద్రబాబు అరెస్టును తట్టుకోలేక సత్యనారాయణ గత సెప్టెంబర్ 19న గుండెపోటుతో మృతిచెందారు. నరసరావుపేట నియోజకవర్గం ములకలూరులో కార్యకర్తల షేక్ సైదా కుటుంబాన్ని పరామర్శించి రూ.3లక్షల చెక్కును అందించారు.. సైదా సెప్టెంబర్ 14న గుండెపోటుతో మృతిచెందారు.

# తాడిపత్రికి ప్రత్యేక మేనిఫెస్టో: జెసి ప్రభాకర్‌రెడ్డి

**అనంతపురం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం జిల్లా తాడిపత్రి నియోజకవర్గం యాడికి మండలంలో తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి, టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ జెసి అస్మిత్‌రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన యువ చైతన్య బస్సు యాత్ర బుధవారం ముగిసింది. యాడికి మండల కేంద్రంలో ఓం శాంతి నగర్ నుంచి కోన రోడ్డు సర్కిల్ వరకు జెసి ప్రభాకర్‌రెడ్డి, జెసి అస్మిత్‌రెడ్డి, టిడిపి శ్రేణులతో కలిసి ర్యాలీ నిర్వహించి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్‌రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ.. అనంతపురం జిల్లాలో జెసి కుటుంబానికి రెండు సీట్లు ఇవ్వలేమని టిడిపి అధినేత చంద్రబాబునాయుడు తమతో చెప్పలేదన్నారు. తాడిపత్రి అసెంబ్లీ సీటు తన కుమారుడు అస్మిత్‌రెడ్డికి, అనంతపురం లోక్ సభ సీటు మా అన్న కుమారుడు జెసి పవన్‌రెడ్డికి ఇవ్వాలని అడిగినట్లు ఆయన తెలిపారు. ఒక కుటుంబానికి ఒక సీటు అన్నది తమకి వర్తించదని ఒక ప్రశ్నకి సమాధానంగా ఆయన చెప్పారు. తాడిపత్రి అసెంబ్లీ సీటును మరో కుమారుడు జేసి పవన్‌రెడ్డిఅడిగినా ఇస్తా మన్నారు. అనంతపురంలో లోక్ సభ సీటు ఓసి జనరల్ సీట్ అని, బిసిలకు రిజర్వ్ చేయలేదని, గతంలో ఎప్పుడూ అనంతపురం లోక్ సభ నుంచి రెండ్లు, కమ్మసామాజిక వర్గం వారు గెలిచినట్లు.. ఒకసారి మాత్రమే బిసి సామాజిక వర్గానికి చెందిన కాలవ శ్రీనివాసులు గెలిచినట్లు ఆయన గుర్తు చేశారు. అనంతపురం లోక్ సభ నుంచి గతంలో అంతోస్‌రెడ్డి, నారాయణస్వామి, ధరూరి పుల్లయ్య, అనంత వెంకటేష్‌రెడ్డి, అనంత వెంకటరామిరెడ్డి, జెసి దివాకర్‌రెడ్డి, ఎంపిపిలుగా గెలిచినట్లు ఆయన ఇందులో భాగంగా అనంతపురం లోకసభ నుంచి టిడిపి తరుపున జెసి పవన్‌రెడ్డిని బరిలో నిలుపుతారని మేము ఆశిస్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలో తెలుగుదేశంతో బిజెపి పొత్తు ఉంటుందని భావిస్తున్నామని, అంత లేనిది డిల్లీ నుంచి చంద్రబాబుకు పిలుపురానున్నారు. పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షరిర్మలపై వైసీపీ ఎమ్మెల్యేలు వ్యక్తిగతంగా విమర్శించడం సరికాదని, ఈ విషయంలో వైఎస్.జగన్ తమ ఎమ్మెల్యేలను కట్టడి చేయాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయ పడ్డారు. వైసీపీ ప్రభుత్వ కాలంలో తాడిపత్రి నియోజకవర్గంలో యాడికి కాలువకు ఒకసారి కూడా నీళ్ల వదల్లేదని, పత్తిపంట పండించిన కొనుగోలు చేసే వారు లేరన్నారు. తద్వారా రైతులు ఇబ్బంది పడుతున్నారన్నారు. గ్రానైట్ పరిశ్రమ కూడా ఇబ్బందుల్లో ఉందన్నారు. తాడిపత్రి నియోజకవర్గంలో సాగునీరు రహదారులు విద్యుత్ సమస్యలు ఎక్కడికక్కడే నిలిచిపో యాయని ఎమ్మెల్యే ఏమి పట్టించు కోలేదని పేర్కొన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ తరపున తమ నేత చంద్రబాబునాయుడు ప్రజల కోసం ఒక మేనిఫెస్టో విడుదల చేస్తారని, తాడిపత్రికి మేనిఫెస్టోను విడుదల చేస్తామన్నారు.

# మౌలిక సదుపాయాలకు పెద్దపీట

>> మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనిచ్చామని వివరించారు. పేదరికం కారణంగా విద్యార్థులు చదువుకు దూరం కాకూడదనే ఉద్దేశంతో జగనన్న విద్యాకానుక పథకాన్ని అమలు చేస్తున్నట్లు మంత్రి బుగ్గన వివరించారు. ఈ పథకంతో రాష్ట్రం లోని 47లక్షల మంది విద్యార్థులు ప్రయోజనం పొందుతున్నారన్నారు. ఇందు కోసం రూ.3367 కోట్లు ఖర్చు చేసామని వివరించారు. మరో 34 లక్షల మంది విద్యార్థులకు ఉచితంగా ట్యాబ్‌లు అందించేందుకు జగన్ ప్రభుత్వం సంకల్పించిందని చెప్పారు. జగనన్న విద్యాదీవెన పథకానికి రూ.11,901 కోట్లు,జగనన్న వసతి దీవెన పథకానికి రూ.4,267 కోట్లు వెచ్చించినట్లు మంత్రి తెలిపారు. ఈ పథకాలతో 52 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి చేకూరిందన్నారు. స్కూళ్లలో గతంలో విద్యార్థుల డ్రాపౌట్ 20.37 శాతంగా ఉండగా,తమ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలు,తీసుకున్న చర్యలతో ఇది 6.62 శాతానికి తగ్గిందన్నారు. ఇక విదేశీ విద్యాదీవెన క్రింద ఇప్పటి వరకు 1,858 మంది విద్యార్థులు ప్రపంచంలోని ప్రముఖ విశ్వవిద్యాలయాల్లో చదువుతున్నారని మంత్రి బుగ్గన పేర్కొన్నారు.చదువు పూర్తి చేసుకున్న విద్యార్థులకు తగిన ఉద్యోగం సాధించుకునేలా వర్చువల్ ల్యాబ్‌లు ఏర్పాటు చేసి నైపుణ్య శిక్షణ అందించామని,దీంతో 95 శాతం మంది ఉద్యోగాలు లభించాయని తెలిపారు.

**రైతులకు నిరంతరసేవలు ,విత్తనం నుంచి ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించడంలో అండ**

వ్యవసాయరంగానికి సంబంధించిన అంశాలను వివరించే సందర్భంలో ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాధ్ మాట్లాడుతూ రైతులకు వైఎస్ఆర్ రైతు భరోసా, పిఎం కిసాన్ పథకం క్రింద 1.60 లక్షల మంది కౌలు రైతులకు,93వేల అటవీ భూములు సాగు రైతులతో సహా మొత్తం 53 లక్షల 50 వేల రైతుల ఖాతాల్లో 33,300 కోట్లు జమ చేశాం.కౌలు రైతులకు,అటవీ భూముల సాగుదారులకు ఆర్థిక సహాయం పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వమే అందిస్తుంది. డాక్టర్ వైఎస్ఆర్ ఉచిత పంటల భీమా పథకం క్రింద 54 లక్షల 55వేల మంది రైతుల ఖాతాల్లో 7,802 కోట్లు భీమా మొత్తాన్ని అందించాం.వైఎస్ఆర్ సున్నా వడ్డీ పంట రుణాల క్రింద 73 లక్షల 88 వేల మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో 1,836 కోట్లు జమచేశాం. 10,778 వైఎస్ఆర్ రైతు భరోసా కేంద్రాలు,ఉచిత వ్యవసాయ విద్యుత్‌పై 37,374 కోట్లు సబ్సిడీని అందించాం.3వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేశాం.ఇన్‌పుట్ సబ్సిడీ క్రింద పంట నష్టపోయిన 22.65 లక్షల మంది రైతులకు 1,977 కోట్లు అందించాం. మరో 1200 కోట్లు ఈ నెలలో అందించబోతున్నాం. 127 కొత్త వైఎస్ఆర్ వ్యవసాయ పరీక్షా కేంద్రాల ఏర్పాటు, ఉద్యానవన రంగంలోని వివిధ పథకాల ద్వారా 17 లక్షల 27 వేల మంది రైతులకు లబ్ధి జరిగేలా 4,363 కోట్లు అందించాం. 2,356 మంది గ్రామ స్థాయి ఉద్యానవన సహాయకులను రైతు భరోసా కేంద్రాల్లో నియమించాం. జగనన్న పాల వెల్లువ ద్వారా అమూల్ సంస్థ సహకారంతో 365 కోట్ల రూపాయల పెట్టుబడితో చిత్తూరు డెయిరీ పునరుద్ధరణ చేశాం.5వేల మందికి ప్రత్యక్షంగా,2 లక్షల మందికి పరోక్షంగా ఉపాధి కల్గుతుంది. 340 సంచార పశు వైద్యశాలల సేవలను అందుబాటులోకి తెచ్చాం. వైఎస్ఆర్ మత్స్యకార భరోసా క్రింద 2 లక్షల43 వేల మంది మత్స్యకార కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని 4వేల నుండి 10 వేలకు పెంచాం.20,034 మత్స్యకారుల పడవలకు వాడే డీజిల్,ఆయిల్‌పై సబ్సిడీని పెంచాం.10 ఫిషింగ్ హార్బర్‌ల నిర్మాణం చేపట్టాం. 2వేల ఫిష్ ఆంధ్రా రిటైల్ దుకాణాలు స్థాపించాం. 2 లక్షల 12 వేల హెక్టార్ల విస్తీర్ణాన్ని ఆక్వా కల్చర్ క్రింద తీసుకొచ్చాం.15 లక్షల 5 వేల మందికి కొత్త జీవనోపాధి అవకాశాలు కల్పించి, రాష్ట్రాన్ని దేశానికే ఆక్వా హబ్‌గా తీర్చిదిద్దాం.వైఎస్ఆర్ పెన్షన్‌ను మూడువేలకు పెంచాం.66.35 లక్షల మందికి పెన్షన్ ఇస్తున్నాం. పెన్షన్లకు ఐదేళ్లలో 84,731 కోట్లు ఖర్చు చేశాం.9260 వాహనాల ద్వారా ఇంటికే రేషన్ పంపిణీ వైఎస్ఆర్ భీమా క్రింద 650 కోట్లు ఖర్చు, ఇబిసి నేస్తం క్రింద రూ.1257 కోట్లు పంపిణీ. కళ్యాణమస్తు,షాదీ తోఫా క్రింద రూ.350 కోట్ల పంపిణీ,కాపు నేస్తం క్రింద రూ.39.247 కోట్ల పంపిణీ.నేతన్న నేస్తం క్రింద రూ.983 కోట్లు, జగనన్న తోడు క్రింద రూ.3374 కోట్లు, జగనన్న చేదోడు క్రింద రూ.1268 కోట్లు, వాహన మిత్ర క్రింద రూ.1305 కోట్లు, బిసి సంక్షేమం కోసం రూ.71,170 కోట్లు ఖర్చు, బిసిలకు 56 కొత్త కార్పొరేషన్ల ఏర్పాటు చేసామన్నారు.

# వైఎస్ఆర్ వారసులు ఎవరన్నది ప్రజలే నిర్ణయిస్తారు

## - బిజెపితో చంద్రబాబు కలయిక ఊహించిందే!: మంత్రి పెద్దిరెడ్డి

**అనంతపురం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త బ్యూరో** రాష్ట్రంలో వైఎస్.రాజశేఖర్‌రెడ్డి అసలైన వారసులు ఎవరన్నది ప్రజలే నిర్ణయిస్తారని రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి స్పష్టం చేశారు. జిల్లా పర్యటనలో భాగంగా ఆయన రాప్తాడు వద్ద జరగనున్న సిద్ధం బహిరంగ సభ ఏర్పాట్లను పార్టీ నేతలతో కలిసి మంగళవారం పరిశీలించారు. సభ వేదిక, పార్కింగ్, ఇతరాత్ర ఏర్పాట్లపై నాయకులు, అధికారులతో అడిగి తెలుసకుని పలు విషయాలపై సూచనలు చేశారు. అనంతరం నగరంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 11న జరగాల్సిన సిద్ధం బహిరంగ సభను 18న నిర్వహించడం జరుగుతుందన్నారు. వైసీపీ శ్రేణులతో ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సమావేశం నిర్వహించడానికై రీజనల్ వారీగా సిద్ధం సభలను నిర్వహిస్తున్నారన్నారు. ఇప్పటికే బీమిలి, ఏలూరులలో సభలు నిర్వహించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి సొంత ప్రాంతమైన రాయలసీమ రీజనల్ సమావేశాన్ని 18న నిర్వహించడం జరుగుతుంది. మధ్యాహ్నం 1 గంటకు ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సభకు హాజరు అవుతారన్నారు. 2014, 2019 ఎన్నికల్లో రాయలసీమ ప్రాంత ప్రజలు వైసీపీకి అత్యధిక స్థానాలు అందించారన్నారు. గత ఎన్నికల్లో రాయలసీమలో మూడు స్థానాలకు మాత్రమే ఈ ప్రాంత ప్రజలు టిడిపిని పరిమితం చేశారన్నారు. రానున్న ఎన్నికల్లో రాయలసీమలో అన్ని స్థానాలు గెలిచే లక్ష్యంగా మంత్రి స్పష్టం చేశారు. చంద్రబాబునాయుడు పొత్తుల కోసం తహతహలాడుతున్నారని అందులో భాగంగానే బిజెపి పొత్తులతో సమావేశం అవుతున్నారన్నారు. బిజెపి నేతలతో చంద్రబాబు సమావేశం తమకు ఆశ్చర్యం అనిపించ లేదని, తాము ఊహించిందే నన్నారు. ఇప్పటికే అన్ని పార్టీలతో చంద్రబాబు టచ్‌లో ఉన్నారని, పరోక్షంగా కాంగ్రెస్ కూడా చంద్రబాబు వెనకే ఉందన్నారు. బిజెపిలో కూడా టిడిపి నేతలే ఉన్నారని ఎంత మంది కలిసి వచ్చినా మాకు ఇబ్బంది లేదని ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి సింగిల్‌గానే వస్తారన్నారు. వాలెంటీర్లపై చంద్రబాబు వ్యాఖ్యలు సమంజసం కాదన్నారు. కరోనా సమ్యంలో చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌లు ఇళ్లల్లో దాక్కుంటే ప్రజలకు సేవలు అందించింది వాలెంటీర్లు మాత్రమే అన్నారు. వాలెంటీర్లు అందించిన సేవలు రాష్ట్ర ప్రజలంతా చూశారని స్పష్టం చేశారు. భద్రత లేదని షర్మిల మాట్లాడారని కిరణ్‌కుమార్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మా మద్దతుతో గెలిచి మమ్మల్ని ఇబ్బందిపెట్టాలని చూశారని, తమ నాయకుడిని జైల్లో పెట్టి ఇబ్బంది పెట్టిన అంశాన్ని గుర్తుంచుకోవాలన్నారు. పాదయాత్ర సమయంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి భద్రత కల్పించలేదని పేర్కొన్నారు. ఆయా కార్యక్రమాల్లో రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, సీఎం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్, ఎమ్మెల్సీ తలసీల రఘురామ్, జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, నగర మేయర్ వసీం, ఆర్టిసి రీజనల్ చైర్మన్ మాల్యవంతం మంజుళ, హిందూపురంపార్లమెంట్ సమన్వయ కర్త శాంతమ్మ, రాయదుర్గం, మడకశిర, అసెంబ్లీ సమన్వయ కర్తలు మెట్టు గోవిందరెడ్డి, ఈరలక్కప్ప, డిప్యూటీ మేయర్ కొగటం విజయభాస్కర్‌రెడ్డి, అధ్యక్షులు సైఫుల్లా బేగ్, ఉమ్మడి మధన్ మోహన్‌రెడ్డి, శ్రీదేవి పాల్గొన్నారు.



సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

# వ్యవసాయం, నీటిపారుదల దుస్థితిపై చర్చించే ధైర్యం ప్రభుత్వానికి లేదు: టిడిపి

**అమరావతి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త ప్రతినిధి:** వాస్తవాలు బయటకొసేనత రైతులు తనను, తన ప్రభుత్వాన్ని ఛీకొడతారన్న భయంతోనే జగన్‌రెడ్డి టిడిపి వాయిదా తీర్మానంపై చర్చలేకుండా చేశారని టిడిపి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ధ్వజమెత్తారు. రైతు ఆత్మహత్యల్లో రాష్ట్రం దేశంలోనే 3వ స్థానంలో ఉంటే, కౌలు రైతుల ఆత్మహత్యల్లో 2వ స్థానంలో ఉందన్నారు. ఇక రైతు కుటుంబాలపై ఉన్న అప్పుల్లో ఎపి ఏకంగా దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందని పేర్కొన్నారు. బుధవారం అసెంబ్లీ సమావేశాల నుంచి సస్పెండ్ అయిన టిడిపి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అసెంబ్లీప్రాంగణంలో మీడియాతో మాట్లాడారు.. జగన్‌రెడ్డి వచ్చాక ఒక్కో కుటుంబంపై రూ.2.45 లక్షల కోట్లు అప్పులభారం వేసి సరికొత్త రికార్డు నెలకొల్పారన్నారు. వైకాపా ప్రభుత్వంలోఇప్పటి వరకు 4 వేలకు పైగా అన్నదాతలు, ఆత్మహత్యలకు పాల్పడ్డారన్నారు. రైతు సమస్యలపై ఉభయ సభల్లో గంటసేపు చర్చకు కూడ ఇష్టపడలేదంటే ఈ ప్రభుత్వం ఈసిఎం రైతుద్రోహులు కాక ఏమవుతారని నిలదీశారు. సంక్షోభంలో ఉన్న వ్యవసాయరంగం, నిర్వీర్యమైపోయిన సాగునీటి ప్రాజెక్టులపై టిడిపి ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని స్పీకర్ తిరస్కరించటం చూస్తే, రైతుల సమస్యలపై, ఇరిగేషన్ రంగం దుస్థితిపై చర్చించటానికి జగన్ సర్కార్ ఇష్టపడటం లేదని తెలిపోయిందన్నారు. 5 ఏళ్ల క్రితం జగన్‌రెరడినడ పాలన మొత్తం వ్యవసాయరంగ వ్యతిరేక విధానాలతో సాగిందనేది కాదనలేని వాస్తవం అన్నారు.. కౌలు రైతుల ఆత్మహత్యల్లో ఎపి దేశంలోనే 2వ స్థానంలో ఉంటే, రైతుల ఆత్మహతనయల్లో 3వ స్థానంలో ఉండటాన్ని బట్టే జగన్ ప్రభుత్వం ఎంతటి రైతు వ్యతిరేక విధానాలు అవలంభిస్తుందో అర్థం అవుతోందన్నారు. దేశవ్యాప్తంగా రైతు కుటుంబాలపై ఉన్న అప్పుల్లో కూడ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమే ముందువరుసలో ఉందన్నారు. రాష్ట్రంలోని ఒక్కో రైతు కుటుంబంపై రూ.2.45 లక్షల అప్పు ఉందన్నారు.

**ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం ఘోర వైఫల్యం:**

టిడిపి ప్రభుత్వం ఉచితంగా రైతులకు నాణ్యమైన విద్యుత్ అందిస్తే, జగన్‌రెడ్డి దాన్ని ఎత్తేసి రైతుల మోటార్లకు మీటర్లు పెట్టటానికి సిద్ధమయ్యారన్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే కేంద్ర ప్రభుత్వ నిబంధనలకు తలొగ్గి, రైతుల మెడలకు ఉరితాళ్లు బిగించటానికి సిద్ధపడ్డారన్నారు. ఏటా రైతుకి రూ.13,500 ఇస్తానన్న జగన్‌రెడ్డి చివరకు అధికారంలోకి వచ్చాక కేవలం రూ.7,500తో సరిపెట్టారన్నారు. జగన్ నిర్వాహంతో ఒక్కోరైతు ఏడాదికి రూ.6వేల చొప్పున ఐదేళ్లలోరూ.30వేలు నష్టపోయాడన్నారు.ధాన్యం కొనుగోళ్లలో జగన్ సర్కార్ ఘోరంగా విఫలమైందన్నారు. తెలంగాణ ప్రభుత్వం 2022-23లో 1.31 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం కొంటే.. జగన్‌రెడ్డి ప్రభుత్వం కొనుగోలుచేసింది కేవలం 49.54 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే అన్నారు. ధాన్యాగారంగా పిలవబడే గోదావరి జిల్లాల్లో ధాన్యం కొనుగోళ్ల పేరుతోరైతుల్ని దోచుకున్నారన్నారు. 75 కేజీలకు అదనంగా 10 కేజీల ధాన్యం ఇస్తేనే కొంటామనే నిబంధన పెట్టి రైతుల కష్టాన్ని వైకాపా నేతలు దోచుకున్నారని దుయ్యబట్టారు. రైతు భరోసా కేంద్రాలు రైతు దోపిడీ కేంద్రాలుగా మారాయన్నారు.

# పాక్‌లో పేలుళ్లు
## 26 మంది మృతి

**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 7:** నైరుతి పాకిస్థాన్‌లో బలూచిస్తాన్ ప్రావిన్స్‌లో రెండు బాంబుల పేలుళ్ల బుధవారం చోటుచేసుకున్నాయి. ఈ పేలుళ్లలో 26 మంది మృతిచెందినట్లు ప్రభుత్వ ప్రతినిధి జన్ అచక్జాయ్ తెలిపారు. ఈ ఘటనలో సుమారు 24 మందికిపైగా తీవ్రంగా గాయపడ్డారు.క్షతగాత్రులను స్థానిక అస్పత్రికి తరలించారు.వారిలో కొందరి పరిస్థితి విష మంగా ఉందని తెలిపారు. ఇక దేశంలో సార్వత్రిక ఎన్నికలు పోలింగ్ రేపు జరగనున్న ఈ పేలుళ్ల స్వతంత్ర అభ్యర్థి ఎన్నికల కార్యా లయం వద్ద జరగటం గమనార్హం. మరోవైపు ఈ బాంబుదాడులకు ఎవరు బాధ్యత వహిస్తూ ప్రకటన వెల్లడించలేదు.

# తొలిఓటు టిడిపికే వేస్తాం
## కాలవ శ్రీనివాసులుతో యువ ఓటర్లు

**అనంతపురం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త బ్యూరో** జీవితంలో తొలిసారి ఓటింగ్‌లో పాల్గొనబోతున్నామని, టిడిపి గెలుపులో తాము కూడా భాగస్వాములవుతామని పలువురు విద్యార్థులు ప్రకటించారు. బుధవారం సాయంత్రం నగరంలోని ఓ ప్రైవేటు కళ్యాణ మండపంలో రాయదుర్గం నియోజకవర్గ విద్యా ర్థులతో మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. అనం తపురంలోని వివిధ కాలేజీల్లో చదువుకుటున్న రాయదుర్గం విద్యార్థులు ఇందులో పాల్గొన్న సమకాలిన రాజకీయాలపై వారి అభిప్రాయాలను కాలవ శ్రీనివాసులుతో పంచుకున్నారు. ఈ సందర్భంగా కాలవ మాట్లాడుతూ.. జగన్‌రెడ్డి అనే ఆరాచకశక్తి రాష్ట్రంలో రాజ్యాంగ వ్యవస్థలను భ్రష్టు పట్టించిందన్నారు. ప్రజల ఆశయాలను వమ్ముచేస్తూ, పేదల జీవితాలతో చెలగాట మాడుతున్న వైసీపీని చిత్తుగా ఓడించడానికి యువత నడుం బిగించాలన్నారు. నాలుగున్నరేళ్ల జగన్‌రెడ్డి పాలనలో రాష్ట్రానికి పెట్టుబడులు రాలేదన్నారు. పరిశ్రమలు రాని కారణంగా కొత్తఉద్యోగాల కల్పన కలగానే మిగిలిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈసారి ఎన్నికలు చితికిపోయిన ఆంధ్రప్రదేశ్ దుస్థితిని మార్చేవిగా ఉండాలన్నారు. దాని కోసం యువత చంద్రబాబు నాయకత్వాన్ని బలంగా సమర్థించాలని కోరారు. టిడిపి-జనసేన కూటమి కొలువుదీరిన తరువాత రానున్న ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనకు కార్యచరణ ఉంటుందన్నారు.

# అవాస్తవాలు, అంకెల గారడీ,అభూత కల్పనలు

## -ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో కొత్తదనం శూన్యం, కరవు మండలాల ఊసేలేదు

### - టిడిపి ఎమ్మెల్సీలు రామ్‌గోపాల్‌రెడ్డి, శ్రీకాంత్, చిరంజీవిరావు ధ్వజం



బుధవారం మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీలు రామ్‌గోపాల్‌రెడ్డి, శ్రీకాంత్, చిరంజీవిరావు

**అమరావతి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాపా ప్రభుత్వ ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో ఆత్మస్తుతి పరనింద తప్ప ప్రజలకు, రాష్ట్రానికి అందించిన కొత్తదనం శూన్యమని టిడిపి ఎమ్మెల్సీలు భూమిరెడ్డి రామ్‌గోపాల్‌రెడ్డి, కంచర్ల శ్రీకాంత్, వేపాడ చిరంజీవిరావు పేర్కొన్నారు. టిడిపి ప్రభుత్వంలో వచ్చిన పరిశ్రమలు, కంపెనీలు, తరమేసిన జగన్‌రెడ్డి చివరకు చంద్రబాబు యువతకోసం ఏర్పాటు చేసిన స్కిల్‌డెవలప్‌మెంట్ కేంద్రా మూసివేయించి, నిరుద్యోగ భృతి తీసేసి రాష్ట్ర యువత నోట్లో మట్టి కొట్టారన్నారు. జగన్ సర్కార్ ఉభయ సభల్లో చేసిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ఆత్మస్తుతి పరనిందలా సాగిందన్నారు..బడ్జెట్‌పై వైకాపా నేతలే అసంతృప్తితో ఉన్నారన్నారు. వైకాపా ప్రభుత్వంలో ఏ బడ్జెట్ చూసినా ఏమున్నది గర్వకారణమని, అవాస్తవాలు, అంకెల గారడీ, అభూత కల్పనల మేళవింపు తప్ప అంటూ వ్యాఖ్యానించారు.. సిఎం సహా వైకాపా నేతల దోపిడీ సామర్థ్యం పెరిగిందని, ప్రభుత్వం తాజా బడ్జెట్‌లో సామర్థ్య ఆంధ్రా అనే ప్రస్తావన చేయలేదన్నారు. జగన్‌రెడ్డి సర్కార్ బుధవారం అసెంబ్లీ , కౌన్సిల్‌లో బడ్జెట్ ప్రవేశపెట్టిందని బడ్జెట్ ప్రవేశపెట్టే ముందు సభలో చెప్పిన సూక్తుల్లో ఎన్ని పాటిస్తున్నారో గుండెలపై చేయి వేసుకుని సిఎం ఆలోచించుకోవాలన్నారు. అన్నిరంగాల్లో రాష్ట్రం పురోగమిస్తోందని ప్రభుత్వం చెప్పుకోవటం సిగ్గుచేటని అన్నారు. వ్యవసాయరంగం మేలుకోసం రైతాంగం సంతోషం కోసం ఏ చేయబోతున్నారో బడ్జెట్‌లోప్రభుత్వం పేర్కొనకపోవటం నిజంగా బాధాకరమని అన్నారు. బడ్జెట్ ప్రసంగంలో కరవు మండలాల గురించి, కరవు వల్ల నష్టపోయిన రైతుల్ని ఆదుకోవటానికి ప్రభుత్వం ఏం చర్యలు తీసుకుంటుందనేది చెప్పలేదన్నారు. జగన్‌రెడ్డికి నిజంగా దమ్ము, ధైర్యం ఉంటే తన సొంత నియోజకవర్గం పులివెందులో రైతుల అభిప్రాయాలు సేకరించాలన్నారు. ఐవీఆర్ఎస్ ద్వారా గానీ, స్వచ్ఛంద సంస్థ ద్వారాగానీ వైఎస్సార్ పంటల బీమా పథకం తీరుతెన్నులు, రైతు భరోసా కేంద్రాల పనితీరుపై సిఎం అభిప్రాయ సేకరణ జరపాలన్నారు.. మెజారిటీ రైతులు తమ విషయంలో జగన్ ప్రభుత్వం పనితీరు బాగుందని చెబితే బహిరంగంగా క్షమాపణలు చెప్పటానికి తాను సిద్ధమని ఎమ్మెల్సీ రామ్‌గోపాల్‌రెడ్డి అన్నారు.

**పోలవరం ఎపుడు పూర్తవుతుందో స్పష్టత ఇవ్వని బడ్జెట్ ప్రసంగం:**

పోలవరం ప్రాజెక్టు ఎపుడే పూర్తిచేస్తారనేది కూడ ప్రభుత్వం బడ్జెట్ ప్రసంగంలో చెప్పలేకపోయిందన్నారు. గతంతో జగన్‌రెడ్డి 2021, 2022, 2023 అని తేదీలు మార్చి చెబుతూ రైతుల్ని వంచించారన్నారు. కర్నూలు, కడప జిల్లాలోని రైతులకు తాము నీళ్లు ఇవ్వలేమని చెప్పిన ప్రభుత్వం ఆ అంశాన్ని బడ్జెట్ ప్రసంగంలో ఎందుకు చెప్పలేదు? అంటూ నిలదీశారు.. రాయలసీమ ఎత్తిపోతల పథకం నిర్మాణంపై గ్రీన్ ట్రిబ్యునల్‌లో కేసులుంటే ప్రభుత్వం దాన్నిపూర్తిచేస్తానని బడ్జెట్ ప్రసంగాల్లో చెప్పటం రైతుల్ని మోసగించటం కాదా? అని ప్రశ్నించారు.. 2019 తర్వాత ఒక్క ఎకరానికైనా జగన్‌రెడ్డి సర్కార్ నీళ్లిచ్చిందా?, అని నిలదీశారు. ఒక్క కిలోమీటర్ అయినా అదనంగా పంటకాలువలు తవ్విందా? అంటూ ప్రశ్నించారు.. కేవలం అంకెలగారడీ, అబద్ధాలతో ప్రజల్ని మోసగించటానికే ప్రాధాన్యత ఇచ్చారు తప్ప, వాస్తవాలు చెప్పలేదన్నారు. కాంట్రాక్టు ఉద్యోగుల్ని రెగ్యులరైజ్ చేయకుండా మోసగించిన జగన్‌రెడ్డి బడ్జెట్ ప్రసంగంలో వారిని ఉద్ధరించినట్టు చెప్పుకోవటం సిగ్గుచేటన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రోడ్లన్నీ గుంతలమయం అయితే.. బడ్జెట్ ప్రసంగంలో రోడ్లనిర్మాణం చేపట్టినట్టు చెప్పుకోవటం సిగ్గుచేటని అన్నారు. రోడ్లనిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధుల్ని కూడా వైకాపా ప్రభుత్వం దారిమళ్లించిందన్నారు.

# విశాఖ ఉక్కు అమ్మవానికి ఇఒఐ జారీ చేయలేదు: విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త** విశాఖపట్నం ఉక్కు కర్మాగారం (ఆర్ఐఎన్ఎల్) అమ్మకానికి ఈవోఐ (ఆసక్తి వ్యక్తీకరణ) జారీ చేయలేదని కేంద్ర ఉక్కు శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా స్పష్టం చేశారు. సేలం స్టీల్ ప్లాంట్ దుర్గాపూర్ అల్లాయ్ స్టీల్ ప్లాంట్ భద్రావతిలోని విశ్వేశ్వరాయ స్టీల్ ప్లాంట్ లలో పెట్టుబడుల ఉపసంహారణను ప్రభుత్వం ఉపసంహారించుకున్న నేపధ్యంలో విశాఖ ఉక్కు కర్మాగారం విక్రయానికి సంబంధించి కొనుగోలుదార్ల నుంచి ఆసక్తి వ్యక్తీకరణ (ఈవోఐ) జారీ చేసే ప్రక్రియనను ప్రభుత్వం విరమించుకున్నదా అని రాజ్యసభ లో సోమవారం వైఎస్సార్సీపీ సభ్యులు విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ విశాఖ ఉక్కు విక్రయానికి ఈవోఐ జారి చేయలేదని తెలిపారు. పెట్టుబడుల ఉపసంహారణ చేపట్టే సమయం అందుకు నిర్ధేశించిన ధర విక్రయానికి సంబంధించిన నియమనిబంధనలు నాక్ కోర్ అసెట్స్ మైన్స్ అనుబంధ పరిశ్రమలు యూనిట్లు జాయింట్ వెంచర్లలో ఆర్ఐఎన్ఎల్ వాటా వంటి అనుబంధ పరిశ్రమలు యూనిట్లు, జాయింట్ వెంచర్లలో ఆర్ఐఎన్ఎల్ వాటా వంటి అంశాలు పరిగనలోనికి తీసుకున్న తర్వాత మాత్రమే విశాఖ ఉక్కు లో పెట్టుబడుల ఉపసంహారణ ప్రక్రియను శ్రీకారం చుట్టాలని ప్రభుత్వం స్పష్టం చేసినట్లు మంత్రి చెప్పారు. సేలం స్టీల్ దుర్గాపూర్ స్టీల్ ప్లాంట్ భద్రావతి స్టీల్ ప్లాంట్ లలో పెట్టుబడుల ఉపసంహారాణపై బిడ్డర్లు ఆసక్తి చూపనందుకే ఆయా స్టీల్ ప్లాంట్ విక్రయ ప్రతిపాదనలను ఉపసంహారించుకున్నట్లు మంత్రి వెల్లడించారు. ఏపీలో 32754 టన్నుల ముడి ఇనుము ఉత్పత్తి ఆంధ్రప్రదేశ్ లో గడిచిన ఐదేళ్లలో 32754 టన్నుల ముడి ఇనుమును ఉత్పత్తి చేసినట్లు కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి ఫగ్గన్ సింగ్ కులస్తే వెల్లడించారు రాజ్యసభలో విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా బదులిస్తూ ఏపీలో 2018-19లో 6933 టన్నులు 2019-20 లో 6539టన్నులు 2020-21 లో 5898టన్నులు, 2021-22లో 7096టన్నులు ముడి ఇనుము ఉత్పత్తి జరిగినట్లు మంత్రి తెలిపారు. ముడి ఇనుము ఉత్పత్తిలో 2014లో నాల్గవ స్థానంలో ఉన్న ఇండియా 2018 లో జపాన్ ను అధిగమించి ప్రపంచంలోనే రెండవ స్థానానికి చేరిందన్నారు.

## గవర్నమెంట్ ఐటిఐ కళాశాలలో స్కిల్ హబ్స్ ద్వారా క్రింది కోర్స్‌లకు ఉచిత శిక్షణ

### విశాఖపట్నం జిల్లా యువతకు సువర్ణ అవకాశం

మాధవధార, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉద్యోగ కల్పనలో భాగంగా విశాఖపట్నంలో విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో కంచరపాలెంలో ఉన్న గవర్నమెంట్ ఐటిఐ కాలేజ్ నందు ఉన్న స్కిల్ హబ్స్ ద్వారా పిఎంకెవివై 4.0లో భాగంగా నిరు ద్యోగ యువతులుకు డేటా ఎంట్రీ ఆపరేటర్ షార్ట్ టర్మ్ కోర్స్‌లలో శిక్షణ ఇస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ జె.శ్రీకాంత్, జిల్లా నైపుణ్యాధికారి సాయికృష్ణ చైతన్య తెలిపారు. ఆసక్తి కలిగి మినిమం 10వ తరగతి ఆపైన చదువుకున్న 30సం.ల లోపు యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ శిక్షణకు ఆసక్తి కలిగిన అభ్యర్థులు 7981022453ను సంప్రదించగలరని తెలిపారు. పరిమిత సీట్స్ శీమాత్రమే ఉన్నాయని యువత నేరుగా ప్రభుత్వ ఐ.టీ.ఐ నందు ఫిబ్రవరి 20వ తేదీ లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు.

## కూర్మన్నపాలెం జంక్షన్‌లో రోడ్డు భద్రత సేఫ్టీ కార్యక్రమం

మాధవధార, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త



ఆర్టీవో జయప్రకాష్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత సేఫ్టీ కార్యక్రమాన్ని గాజువాక మండలం కూర్మన్నపాలెం జంక్షన్‌లో చేపట్టారు ఈ కార్యక్రమంలో తన సహచర సిబ్బంది ఎంవీఐ ఇన్‌స్పెక్టర్లు టి.హరి ప్రసాద రావు జి.సత్యమనాయుడు జి.సుజనా ఏవో కృష్ణ మోహన్ హెడ్ కానిస్టేబుల్ నాగరాజు కూర్మన్నపాలెం ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది, నగర పౌరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రక్తదానం చేయాలి : ఎస్పి తుహిన్ సిన్హా



హుకుంపేట, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

అపోహలు విడనాడి రక్తదానం చేసి సాటి వ్యక్తుల ప్రాణాలు కాపాడడానికి ముందుకు రావాలని ఎస్పి తుహిన్ సిన్హా కోరారు. మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఐటీడీఏ పీవో అభిషేక్ ఆదేశాల మేరకు స్థానిక ఎంపీడీవో వెంకటరావు ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారు నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం కార్యక్రమంలో ఆయన పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో రక్తపు నిలువలు పెంచేందుకు, అత్యవసర సమయంలో సాటి వ్యక్తులకు రక్తదానం ద్వారా ప్రాణాలు నిలిపేందుకు వీలవుతుందన్నారు. ఉత్సాహవంతులైన యువకులు ఉద్యోగులు సహకరించి రక్తదానం చేయాలని కోరారు. ప్రమాద సమయంలో ఉన్న రోగులకు, గర్భిణులకు రక్తహీనతతో ఉన్న సికిల్ సెల్ ఎనీమియా రోగులకు తాము ఇచ్చిన రక్త దానం వలన వారి ప్రాణాలను కాపాడా కలిగే వారవుతామని అందువలన రక్తదానం చేసి ప్రాణాలను కాపాడి ప్రాణదాతలు కావాలని పిలుపునిచ్చారు. రక్తదాన శిబిరం ద్వారా 53 యూనిట్ల రక్తాన్ని సేకరించడంతో స్థానిక ఎంపీడీవో సభ్యులకు జిల్లా కలెక్టర్‌కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ సెల్ సోషల్ మీడియా సీఐ సుధాకర్, పంచాయితీరాజ్ ఏఈ ఎస్ సంజీవరావు, ట్రైబల్ వెల్ఫేర్ జైఈ ధృవకుమార్, ఎంఈవో కోడా ఈశ్వరరావు, ఈవోపీఆర్డి ఎం.అప్పలరాజు, పంచాయితీ కార్యదర్శి అశోక్ కుమార్, రెడ్ క్రాస్ సభ్యులు పి.సూర్యారావు జిల్లా కో–ఆర్డినేటర్ లోహి తాస్, డాక్టర్ రాజీవ్, సిబ్బంది పాల్గొన్నారు.

## రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం తధ్యం..

హుకుంపేట, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త



రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం తధ్యమని అరకు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పాచిపెంట శాంతకుమారి తెలిపారు. ఈనెల 10న ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ చీఫ్ వైఎస్ షర్మిల చింతపల్లిలో జరగబోవు కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభకు జన సమీకరణ నిమిత్తం మండలంలో గల తీగల వలస ఓలుబిడ్డ గ్రామాలలో బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో గిరిజనులు కాంగ్రెస్ పార్టీని అధికారంలో తీసుకురావడానికి ఎదురుచూస్తున్నారని అత్యధిక మెజారిటీతో కాంగ్రెస్ పార్టీని గెలిపించడానికి కంకణం కట్టుకున్నారని ఆమె తెలిపారు. ఆంధ్రప్రదేశ్ అన్ని విధాల అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ రావాలని గిరిజన ప్రజలు కోరుకుంటున్నారని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమం ద్వారా వైసిపి పార్టీ నుండి 60 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారనీ వారిని సాధా రంగా పార్టీ కండువా కప్పిపార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పి.చిన్నస్వామి, ఆదివాసి కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కిముడు ఆదినారాయణ, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు సిదరి రాధా లక్ష్మి, నాయకులు పెనుమల కాంతి రాజు జంపరంగి వెంకట బాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పోలింగ్ బూత్‌లో మౌలిక సదుపాయాలు కల్పించాలి : సబ్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్



రంపచోడవరం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన ప్రతి పోలింగ్ బూత్‌లో మౌలిక సదుపాయాలు ఉండే విధంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని రంపచోడవరం సబ్ కలెక్టర్ ఎస్.ప్రశాంత్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం సాయంకాలం స్థానిక తహశీల్దారు వారి కార్యాలయంలో సెక్టార్ అధికారులతో, బూత్ స్థాయి అధికారులతో పోలింగ్ బూతులలో మౌలిక సదుపాయాలు ఉండేటట్లు చేసే విధంగా సబ్ కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రంపచోడవరం సబ్ కలెక్టర్ ఎస్.ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ ఈ మండలానికి చెందిన అన్ని పోలింగ్ బూతుల లో మరుగుదొడ్డు, కరెంటు, రన్నింగ్ వాటర్ తదితరవి వచ్చే సార్వత్రిక ఎన్నికలకు సిద్ధం చేయాలని ఆయన అన్నారు. సమస్యాత్మకమైన పోలింగ్ బూతులు ఎక్కడైనా ఉన్నాయేమో తెలియజేయాలని ఆయన అన్నారు. అదేవిధంగా ఈ మండలానికి సంబంధించిన సెక్టార్ అధికారులు ఎప్పటికప్పుడు పోలింగ్ బూతులు పరిశీలించి ఎక్కడైనా మౌలిక సదుపాయాలకు సంబంధించిన సమస్యలు ఉన్న యెడల తెలియజేయాలని ఆయన అన్నారు. సెక్టార్ అధికారులు పోలింగ్ బూతులు పరిశీలించినప్పుడు ఫోటోలు తీసి సమర్పించాలని ఆయన అన్నారు, వచ్చే సార్వత్రిక ఎన్నికలకు ఎన్నికల సంఘం నిబంధన మేరకు సెక్టార్ అధికారులు, బూతు స్థాయి అధికారులు, జోనల్ అధికారులు పనిచేయాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో తహశీల్దార్ ఎ.శ్రీపు జ్యోతి, డిప్యూటీ తహశీల్దారులు ఎన్వివి సత్యనారాయణ, బి.రాజు, సీనియర్ అసిస్టెంట్లు డి.ఇందిరా బాయ్, టి.లక్ష్మణ్, చెల్లాయమ్మ, మండల రివెన్యూ ఇన్‌స్పెక్టర్ ఎన్.విశ్వేశ్వర్ సెక్టార్ అధికారులు, బూతు స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## లా విద్యార్థులకు గిరిజనుల ప్రత్యేక చట్టాలు వివరిస్తున్న ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే

రంపచోడవరం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త



లా చదివి పట్టభద్రులు అయిన తర్వాత పేద బడుగు బలహీన వర్గాలవారికి వారి అర్హతలను బట్టి కోర్టులో న్యాయం జరిగే విధంగా సహాయపడాలని రంపచోడవరం ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి సూరజ్ గనోరే లా విద్యార్థులను కోరారు. బుధవారం స్థానిక ఐటీడీఏ సమావేశపు హాలులో కాకినాడ పిఎస్ఆర్ లా విద్యార్థులు ఏజెన్సీ చట్టాలు తెలుసుకొనే విధంగా ప్రాజెక్ట్ అధికారి వారిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే మాట్లాడుతూ ఏజెన్సీలోని గిరిజనులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకమైన యాక్టులు, ప్రత్యేకమైన గవర్నమెంట్ ఉత్తర్వులు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ చట్టాల ద్వారా ఏజెన్సీలోని గిరిజనులను అభివృద్ధి చేసే విధంగా ఐటీడీఏ ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు, ఏజెన్సీలోని గిరిజనుల కొరకు భూములపై 1917 సంవత్సరంలో బ్రిటిష్ కాలంలో ఒక చట్టం ఏర్పాటు చేయడం జరిగిందని మరలా స్వతంత్రం వచ్చిన తర్వాత 1959 సంవత్సరంలో ఏజెన్సీ భూములపై మోడిఫికేషన్ తీసుకురావడం జరిగిందని ఆయన తెలిపారు. ఏజెన్సీలోని గిరిజనులకు ఉన్నటువంటి భూములు గిరిజనులకు మాత్రమే అమ్ముకొనవచ్చని అదేవిధంగా ఇటువంటి భూములకు ఐటీడీఏ అనుమతితో రిజిస్ట్రేషన్ కూడా తీసుకోవచ్చని ఆయన తెలిపారు. ఏజెన్సీలోని భూములకు సంబంధించిన తగాదాలు ఉన్న యెడల నిబంధన ప్రకారం వారి అర్హతను బట్టి పూర్తిస్థాయిలో విచారణ చేసి ఐటీడీఏ పరిధిలో గల మొబైల్ మెజిస్ట్రేట్ ద్వారా జడ్జిమెంట్లు ఇవ్వవచ్చునని ఆయన తెలిపారు. గిరిజన ప్రాంతంలో భూములకు సంబంధించిన గొడవలు ఉన్న వాటిని సబ్ జిల్లాలో గల సబ్ కలెక్టర్ లేదా రెవెన్యూ డివిజనల్ అధికారులు ఉంటారని ఆయన తెలిపారు. ఏజెన్సీలోని మారుమూల గ్రామాలకు సంబంధించిన గిరిజనుల భూములు ఎవరికి దగ్గరలో ఉన్న సంతలకు వారం వారం వస్తూ ఉంటారని అటువంటి వారికి సంబంధించిన భూ తగాదాలు ఉన్న వాటిని మొబైల్ మెజిస్ట్రేట్ వారు విచారణ చేయు నిమిత్తం ఏజెన్సీలో మొబైల్ మెజిస్ట్రేట్ ఉంటారని ఆయన తెలిపారు. జిల్లాలో మెజిస్ట్రేట్ గవర్నమెంట్ జిల్లా కలెక్టర్ వారు ఉంటారని, ఐటీడీఏ పరిధిలో ప్రాజెక్ట్ అధికారి ఉంటారని ఆయన తెలిపారు. ఐటీడీఏ పరిధిలోని గిరిజనులకు సంబంధించిన సివిల్ కేసులు కూడా పరిష్కరించవచ్చని ఆయన తెలిపారు. ఐటీడీఏ పరిధిలో వివిధ శాఖల ద్వారా అభివృద్ధి పనులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అమలు చేయుచున్న పథకాలు ఎప్పటికప్పుడు ఐటీడీఏ అమలు చేరవేయడం జరుగుతుందని అదేవిధంగా విద్య, వైద్యం, రహదారులు వివిధ రకాలైన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసే విధంగా ఐటీడీఏ పనిచేస్తుందని ఆయన తెలిపారు. లా కు సంబంధించిన చట్టాలను పూర్తిస్థాయిలో చదివి అవగాహన చేసుకొని ముందుకు సాగాలని లా విద్యార్థులను ఆయన కోరారు. రంపచోడవరం మొబైల్ మెజిస్ట్రేట్ జానోరాజు మాట్లాడుతూ కాకినాడ పిఎస్ఆర్ లా విద్యార్థులు ఏజెన్సీ చట్టాలపై ప్రత్యేకమైన దృష్టి పెట్టాలని ఆయన తెలిపారు. రంపచోడవరం, చింతూరు డివిజన్లకు 11 మండలాల్లోని గిరిజనులకు భూ సమస్యలు వారి అర్హతను బట్టి జడ్జిమెంట్లు ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. గవర్నర్ వారి ఉత్తర్వుల ప్రకారం జీవో ఎంఎస్ నెంబర్ 406 ప్రకారం చట్టాలు అమలు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. జిల్లాస్థాయిలో గిరిజనులకు సంబంధించిన భూ సమస్యలు జిల్లా కలెక్టర్ వారు ఏజెంట్ గవర్నమెంట్ జిల్లా మెజిస్ట్రేట్ వారి అధికారం ప్రకారం అర్హులైన వారికి పూర్తిస్థాయిలో విచారణ చేసి సంబంధిత బాధితులకు తగు న్యాయం చేయవచ్చని ఆయన తెలిపారు. ఏజెన్సీలోని గిరిజనులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఉత్తర్వుల ప్రకారం గిరిజనులకు వారి అర్హతలను బట్టి తగు న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని లా విద్యార్థులకు ఆయన తెలిపారు. కాకినాడ పీఎస్ఆర్ లా కళాశాల ప్రిన్సిపాల్ డా.సంగీత, 50 మంది లా విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం : సిఐటియు

రంపచోడవరం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

ఆశా కార్మికులను ఎన్నికల్లో ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, పనిభారం తగ్గించాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని గత ఐదు సంవత్సరాలుగా ఆశవర్కర్లు కోరుతున్నారని కానీ ప్రభుత్వం ఏమాత్రం స్పందించడం లేదని, సమస్యలు పరిష్కారం కోసం రేపు ఎనిమిదో తారీఖున విజయవాడలోని ధర్నా చౌక్‌లో శాంతియుతంగా చేస్తున్న ధర్నాకి ఆశవర్కర్లను వెళ్లానివ్వకుండా పోలీస్ నిర్బంధాలతో ప్రభుత్వం బెదించడం సరికాదని నిరసన తెలియజేయాలని వెళ్తున్న ఆశా కార్మికులను, సిఐటియు నాయకత్వాన్ని ప్రభుత్వం పోలీసు వారిని ప్రయోగించి అక్రమంగా అరెస్టు చేస్తూ నిర్బంధాలను ప్రయోగిస్తుందని ఇది చాలా దుర్మార్గమైన చర్య అని సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి మట్ల వాణిశ్రీ, పల్లపు.వెంకట్ లు ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వం వెంటనే ఆశవర్కర్ల సమస్యలు పరిష్కరించి పోలీస్ నిర్బందాలు అపకపోతే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన బాట పట్టాల్సి వస్తుందని వారు హెచ్చరిక చేశారు. తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని అడిగితే ఈ ప్రభుత్వం అరెస్టులు చెయ్యటం సిగ్గుచేటని వారు హేద్దేవా చేశారు.

### ముంచంగిపుట్టు సిహెచ్‌సిని సందర్శించిన ముంచంగిపుట్టు మండల

## టీ.డీ.పీ అరకు పార్లమెంట్ మహిళ ఉపాధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ

### ఆసుపత్రిలో పలువురు గర్భిణులు, బాలింతలను పరామర్శ

ముంచంగిపుట్టు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త



మండల కేంద్రంలో గల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ముంచంగిపుట్టు మండల తెలుగుదేశం పార్టీ అరకు పార్లమెంట్ మహిళా ఉపాధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో గల పలువురు గర్భిణులను బాలింతలను ఆమె పరామర్శించి వారికి అందుతున్న ఆరోగ్య సేవలపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మండల కేంద్రంలో గల సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి మంగళవారం, గురువారాల్లో గర్భిణులకు ఆరోగ్య పరీక్షలతో పాటు స్కానింగ్ నిర్వహిస్తున్నారని ఈ అవకాశాన్ని మండలంలో గల 23 పంచాయితీల్లో గల గర్భిణులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. అదేవిధంగా మండల కేంద్రంలో ఉన్న సామాజిక ఆరోగ్య కేంద్రంలో వైద్యుల కొరత కారణంగా కొంత సమయం వరకే పరీక్షలు నిర్వహిస్తున్నారని అయితే సిహెచ్‌సిలో గర్భిణుల పరీక్షల నిమిత్తం నిపుణులైన గైనిక్ మహిళా వైద్యురాలని నియమించి 24గంటలు అందుబాటులో ఉండేలా సంబంధిత అధికారులు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఆమె డిమాండ్ చేశారు.

## సిఐటియు జిల్లా అధ్యక్షుడు నాయకుల అక్రమ అరెస్టును ఖండించండి

పాడేరు, ఫిబ్రవరి7, ప్రభాతవార్త

ఆశ వర్కర్స్, సిహెచ్‌డబ్ల్యు నిర్వహిస్తున్న ఛలో విజయవాడ కార్యక్రమాన్ని అడ్డుకోవడాన్ని సిపిఎం పార్టీ అల్లూరి సీతారామరాజు జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని జిల్లా కార్యదర్శి పి.అప్పలనరస తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సమస్యలు పరిష్కరించకుండా నిర్బంధం ప్రయోగించి అక్రమ అరెస్టులతో ఉద్యమ ఆపలేరని విమర్శించారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు బోనంగి చిన్నయ్య పడాల్, జిల్లా ఉపాధ్యక్షులు బొండ సన్నిబాబు తదితరులను గృహ నిర్బంధించడం జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వమే తగదన్నారు. రాబోయే ఎన్నికల్లో కార్మిక వర్గం నుండి తీవ్రమైన ప్రతిఘటన ఉంటుందని ఇప్పటికి ఆదివాసి హక్కుల చట్టాలు కాలరాస్తూ ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తుందన్నారు.

## రేపటి స్పందన రద్దు

పాడేరు, ఫిబ్రవరి7, ప్రభాతవార్త

ఈ నెల తొమ్మిదవ తేదీ శుక్రవారం పాడేరులో జరగనున్న జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం కొన్ని పరిపాలనా పరమైన కారణాల వల్ల రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. స్పందన కార్యక్రమానికి విజ్ఞప్తులు అందించదలచిన ప్రజలు గమనించి స్పందనకు రావద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## పోలింగ్ కేంద్రాలు సందర్శించండి : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



పాడేరు, ఫిబ్రవరి7, ప్రభాతవార్త

తహశీల్దారులు స్వయంగా పోలింగ్ కేంద్రాలను సందర్శించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. కొత్తగా బదిలీపై వచ్చిన పాడేరు డివిజన్ 11 మండలాల తహశీల్దారులతో కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో పాల్గొంటున్న అభ్యర్థుల ఖర్చులను పక్కాగా నమోదు చేయాలని సూచించారు. మీడియాలో ప్రచురిస్తున్న ప్రకటనలు, కరపత్రాలు, గోడపత్రికలు, ప్రసార మాధ్యమాలలో ప్రకటనలను తప్పని సరిగా పరిశీలించి ఖర్చులను గుర్తించి నమోదు చేయాలని చెప్పారు. పోలింగ్ కేంద్రాలను తహశీల్దారులు పరిశీలించి నివేధించాలని సూచించారు. నిరంతరం అప్రమత్తంగా ఉంటూ సజావుగా ఎన్నికల ప్రక్రియ నిర్వహించాలని స్పష్టం చేశారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలు తూచా తప్పకుండా అమలు చేయాలన్నారు. జోనల్ అధికారులు, బూత్ స్థాయి అధికారులతో సమావేశాలు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ భావన, ఐటిడిఏ వి.ఓ.వి. అభిషేక్, సబ్ కలెక్టర్ ధాత్రి రెడ్డి, ఎన్డీసిలు పి.అంబేద్కర్, వి.వి.ఎస్. శర్మ, 11 మండలాల తహశీల్దారులు, డిప్యూటీ తహశీల్దారులు పాల్గొన్నారు.

## పెదబయలు నూతన తహశీల్దార్‌గా బి.రామ్మోహన్‌రావు బాధ్యతలు స్వీకరణ



పాడేరు, ఫిబ్రవరి7, ప్రభాతవార్త

పెదబయలు నూతన తహశీల్దార్ బి.రామ్మోహన్ రావు, మండల నూతన తహశీల్దార్‌గా బి.రామ్మోహన్ రావు మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో అయన మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లా టెక్కలిలో అడ్మినిస్ట్రేషన్ అధికారిగా విధులు నిర్వర్తించేవారు 2024 ఎన్నికల దృష్టిలో పెట్టుకొని అల్లూరి జిల్లా పెదబయలు తహశీల్దార్ కార్యాలయంలో ప్రభుత్వం బదిలీ చేశారని ఎన్నికల్లో రెవెన్యూ పనుల్లో పాత్రికేయుల సహకారం ఎంతో అవసరం ఉందని ఈ ఏడాది ఎడవ నెలలో తాను పదవి విరమణ చేయబోతున్నానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిటి రంగా రావు, మండల ఆర్ఐ ఆర్.సింహాచలం, విఆర్‌ఓలు పాల్గొన్నారు.

## గృహ నిర్భంధంలో సిఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు బొండ సన్నిబాబు



పాడేరు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

ప్రభుత్వం పిరికిపంద విధానం మానుకోవాలనీ, నిర్బంధాలతో ఉద్యమాలు ఆపలేరనీ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొండా సన్నిబాబు అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలులో సిఐటియు అల్లూరి జిల్లా ఉపాధ్యక్షులు బొండా సన్నిబాబును బుధవారం ఉదయం 5గంటల నుండి పోలీసులు గృహనిర్బంధం చేయడానికి తీవ్రంగా మండిపడ్డారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపా ధ్యక్షులు బొండా సన్నిబాబు మాట్లాడుతూ ఈనెల 8న కమ్యూనిటీ హెల్త్ వర్కర్ల సమస్యలపై ఛలో విజయవాడ కార్యక్రమానికి ప్రభుత్వం భగ్నం చేయుటకు రాష్ట్రవ్యాప్తంగా ప్రజా సంఘ నాయకులను ఎక్కడికక్కడ గృహనిర్బంధం చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఆశా వర్కర్లు, కమ్యూనిటీ హెల్త్ వర్కర్ల గత 30, 40సం.ల క్రితం నుండి గ్రామాల్లో వైద్యం అందిస్తున్నప్పటికీ ప్రభుత్వం వారి, శ్రమను గుర్తించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది. లా న్యాయమైన సమస్యలు పరిష్కారం చేయకుండా పిరికిపంద విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తుందని, ఇటువంటి నిర్భంధాలతో ప్రజా ఉద్యమాలు ఆపలేరని, ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి సన్నిబాబు హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి సిహెచ్‌డబ్ల్యులను ఆశ వర్కర్లుగా ప్రమోట్ చేయాలని, శ్రమకు పడ్డ వేతనం పెంచాలని ఉద్యోగ భద్రత కల్పించాలని, డిఏడిఏలు ఇవ్వాలని, జనాభాకు తగ్గట్టుగా మందులు సరఫరా చేయాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

## సబ్ జూనియర్ బాలుర జిల్లా జట్టు ఎంపిక



యలమంచిలి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

14వ అంతర్ జిల్లాల సబ్ జూనియర్ బాయ్స్ హాకీ పోటీలకు ఈ నేల 10వ తేది నుంచి కర్నూలులో జరగబోవు పోటీలకు జిల్లా జట్టును ఎంపిక చేయడం జరిగిందని అనకాపల్లి జిల్లా హాకీ ఆడాక్ కమిటి వైస్ చైర్మన్ కె.నరేశ్ అన్నారు. బుధవారం యలమంచిలి పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో జట్టు ఎంపిక నిర్వహించారు ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ అనకాపల్లి జిల్లా హాకీ చైర్మన్ ఆడారి వీరు నాయుడు సహాయ సహకారంతో అంతర్ జిల్లాల హాకీ పోటీలకు క్రీడా కారులను పంపించడం జరుగుతుంది అన్నారు, క్రీడాకారుల క్రమశిక్షణతో పోటీలో ప్రతిభ కనబరిచి అనకాపల్లి జిల్లా మొదటి స్థానంలో ఉండేందుకు కృషి చేయాలని క్రీడాకారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రాజు, నరసింహారావు, రాంబాబు, సీనియర్ కోచ్ శెట్టి రమేష్ పాల్గొన్నారు.




నక్కపల్లి మండలం వేంపాడు కాగిత టోల్ ప్లాజా వద్ద ఐఎంటి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరంలో కంటి పరీక్షలు పరీక్షలు చేయించుకుంటున్న రాష్ట్ర వైకాపా నేత వీసం రామకృష్ణ, ఆయనతోపాటు డా.సౌమ్య, నక్కపల్లి సిఐ అంబటి విజయకుమార్, సర్కిల్ సిఐ జి.అప్పన్నలు ఉన్న దృశ్యం (నక్కపల్లి- ప్రభాతవార్త)

## ఎన్నికల ప్రక్రియలో అలసత్వం ప్రదర్శిస్తే ఉపేక్షించను

### అరకు ఆర్‌ఓ, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి వి.అభిషేక్

పాడేరు, ఫిబ్రవరి7, ప్రభాతవార్త



ఎన్నికల ప్రక్రియలో అలసత్వం ప్రదర్శిస్తే ఉపేక్షించనని అరుకు నియోజక వర్గం రిటర్నింగ్ అధికారి, ఐటిడిఏ పి.ఓ వి.అభి షేక్ అన్నారు. ఆయన కార్యాలయంలో నియోజక వర్గంలోని ఆరుగురు సహాయ ఎన్నికల అధికారుల (తహశీల్దారులు) తో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు రానున్న సార్వత్రిక ఎన్ని కలను విజయవయంగా నిర్వహించి జిల్లాకు మంచి పేరు తీసుకుని రావాలన్నారు. ప్రతీ పోలింగ్ కేం ద్రంలో ఓటింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. సకాలంలో ఓటింగ్ యంత్రాలను, ఎన్నికల సిబ్బందిని పోలింగ్ కేంద్రాలకు తరలించడానికి ఏర్పాట్లు చేయాలన్నారు. ఆమేరకు అన్ని ఏర్పాట్లును తహశీల్దారులు స్వయంగా పరిశీలించి లోపాలుంటే సరిచేయాలని చెప్పారు. ఏజెన్సీలో భౌగోళిక, సామా జిక పరిస్థితులు మైదాన ప్రాంతానికి భిన్నంగా ఉంటుందని సానుకూల దృక్పదంతో విధులు నిర్వహిం చాలని స్పష్టం చేశారు. పోలింగ్ కేంద్రాలను సహాయక సిబ్బందితో కలిసి పరిశీలించి సమస్యలుంటే తనదృష్టికి తీసుకుని వస్తే పరిష్కరిస్తామన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి సజావుగా ఓటింగ్ జరిగేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల సమీపంలో ఉన్న రైతు భరోసా కేంద్రాలు, గ్రామ సచివాలయం భవనాలలో ఉన్న మరుగుదొడ్లను వినియోగించుకోవాలని సూచించారు. అవసరమైన చోట మరుగుదొడ్లు, ర్యాంపులు నిర్మాణాలకు చర్యలు చేపట్టడం జరిగింద న్నారు. అవసరమైన మేరకు వాహనాలకు ప్రతిపాదనలు సమర్పించాలని చెప్పారు. ఎన్సి, వి.వి.ఎస్. శర్మ, అరుకు నియోజవర్గం పరిధిలోని ఆరు మండలాల తహశీల్దారులు, డిప్యూటీ తహశీల్దారులు పాల్గొన్నారు.

## కుళ్ళిన మేక మాంసం తిని పదిమంది గిరిజనుల అస్వస్థత

గూడెంకొత్తవీధి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

మండలంలో అతి మారుమూల ప్రాంతమైన మూలగరువు అనే కుగ్రామంలో విషాద సంఘటన చోటు చేసుకుంది. కుళ్ళిన మేక మాంసం తిని అస్వస్థతకు గురైన సంఘటన వెలుగులోకి వచ్చింది. స్థానికుల కథనం ప్రకారం పాంగి అప్పారావు(50) పాంగి మలితి(22) పాంగి జ్యోతి(20) పాంగి చిలకమ్మా(48) రాంగి మల్లేశ్వరరావు (22) మర్రి కేశవరావు(50) మర్రి రాజారావు(51) కొర్ర రమణ(54) మర్రి రవి(6) మర్రి కమల(47) కొర్ర సోఫ్లి(50) అనే గిరిజనులు మృతి చెంది కూళ్ళిపోయిన మేక మాంసాన్ని మంగళవారం సాయంత్రం వండుకొని తినడంతో వాంతులు విరేచనలతో తీవ్రంగా ఇబ్బంది పడ్డారు. విషయం తెలుసుకున్న వైద్య సిబ్బంది హుటా హుటిన అంబులెన్స్‌తో గ్రామానికి చేరుకోవాలని ప్రయత్నించినప్పటికీ గ్రామంలో రహదారి సౌకర్యం లేకపోవడంతో కాలినడకన గ్రామానికి చేరుకుని అస్వస్థతకు గురైన గిరిజనులకు వైద్య సేవలు అందించారు. పరిస్థితి విషమించిన కొందరిని డోలి మోతల సహాయంతో రహదారి వరకు చేర్చి అంబులెన్స్‌లో ఆర్వి నగర్ ప్రాథమిక వైద్య కేంద్రానికి తరలించారు. అస్వస్థతకు గురైన వారిని పరిశీలించిన వైద్యులు ప్రస్తుతం పరిస్థితి నిలకడగానే ఉందని ప్రాణాపాయమేమి లేదని ఒకరి పరిస్థితి విషమంగా ఉందని చింతపల్లి ఏరియా ఆసుపత్రికి తరలిస్తామని తెలిపారు.

### చెడిన మాంసాహారాలు తినుటకు గిరిజనులు దూరంగా ఉండాలి...

కుళ్ళిన మాంసము ఇతర పదార్థాలు తినుటకు గిరిజనులు దూరంగా ఉండాలని ఇలాంటివి సేవించడం వల్ల రోగాల బారిన పడి ప్రాణాలు పోయే పరిస్థితి ఏర్పడుతుందని సూచించారు. గిరిజనులు పరిశుభ్రంగా ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని సలహాలు సూచనలు ఇచ్చారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన...

### ఇది మంచి ప్రయోగం.. సేవలను కొనియాడిన వైకాపా రాష్ట్ర నేత వీసం...

నక్కపల్లి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త



జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలు సందర్భంగా నక్కపల్లి మండలం వేంపాడు– కాగిత టోల్ ప్లాజా వద్ద ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. బుధవారం ఎస్ బ్ల్యూఎస్ ప్రాజెక్టు మేనేజర్ నాగేశ్వరరావు ఏజీఎం నూనె శ్రీనివాస్, సేఫ్టీ మేనేజర్ రాహుల్, టోల్ ప్లాజా మేనేజర్ కృష్ణ, ఐఎంటి మేనేజర్ సత్యనారాయణల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ శిబిరాన్ని రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, నక్కపల్లి 50 పడుకుల ఆసుపత్రి వైద్యురాలు సౌమ్య, నక్కపల్లి సర్కిల్‌తోపాటు స్టేషన్ హౌస్ ఆఫీసర్లు జి.అప్పన్న, అంబటి విజయకుమార్‌ల చేతుల మీదుగా ప్రారంభిం చారు. అనంతరం జాతీయ రహదారిపై పనిచేస్తున్న టోల్ ప్లాజా సిబ్బంది ఐఎంటి సిబ్బంది, పలువురు వాహనదారులు, జాతీయ రహదారి ప్రయాణికులు ఈ శిబిరాన్ని ఉపయోగించుకొని కంటి పరీక్షలు పలు పరీక్షలు చేయించుకున్నారు. ఉచితంగా మందులు అందజేశారు. కంటి పరీక్షలు చేయించుకున్న వారికి అవసరమైతే ఆపరేషన్ చేయించేందుకు సిద్ధంగా ఉన్నామని టోల్ ప్లాజా నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా రామకృష్ణ టోల్ ప్లాజా యాజమాన్యం ఐఎంటి సౌజన్యంతో ఇటువంటి శిబిరాలను ఏర్పాటు చేయడం వారి సేవలో అమోఘమని అన్నారు. జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాల నివారణ విషయంలో ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వాహనాలను నడిపే వారు మంచి చూపు కలిగి ఉండాలని అన్నారు. టోల్ ప్లాజా మేనేజర్ కృష్ణ మాట్లాడుతూ భద్రత వారోత్సవాల్లో భాగంగా పలు అవగాహన కార్యక్రమాల్లో వాహనదారులకు సూచనలు ఇవ్వడంతో పాటు ఇటువంటి మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రేమ్ కుమార్ పారామెడికల్ సిబ్బంది ఉన్నారు.

## నులి పురుగుల నివారణపై అవగాహన కల్పిద్దాం

### మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ...

నక్కపల్లి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త



జాతీయ నులిపురుగుల దినోత్సవం పరిష్కరించుకొని నిర్మూలనపై ప్రజల్లో అవగాహన కల్పిద్దామని మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ పిలుపునిచ్చారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయం నందు జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం పురస్కరించుకొని విజయవంతం చేసేందుకు సంబంధించిన గోడ పత్రికను విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ అన్ని ప్రాంతాల్లోని నులుపురుగుల నివారణపై ప్రతి ఒక్కరిలో అవగాహన కల్పించాలని 2సం.ల నుంచి (19)సం.ల వయస్సు కలిగిన పిల్లలకు ఈ నులిపురుగులు నివారణ మాత్రలు వాడించాలని కోరారు. 9న మధ్యాహ్నం మండలంలోని అన్ని పాఠశాలలు అంగన్వాడి కేంద్రాల్లో భోజనం తరువాత వేయుటకు అన్ని ఏర్పాట్లు చేశామని ఎండిఓ వీ.శ్రీనివాసరావు, ఎంఈఓ నరేష్, ఏవో దెందుకూరి సీతారామరాజులు తెలిపారు. మండల పరిషత్ కార్యాలయం నందు సుమారు 15000 మాత్రలు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. ఈ గోడపత్రిక విడుదల కార్యక్రమంలో డా.సుకన్య, డా.కిరణ్ ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## నాగబాబును సత్కరించిన మీగడ



నక్కపల్లి/పాయకరావుపేట, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు, సినీ నిర్మాత నాగబాబును చిరంజీవి మెగా యూత్ ఉమ్మడి విశాఖ జిల్లా నాయకులు మీగడ సత్యనారాయణమూర్తి ఆయనను ఉపమాక వెంకటేశ్వర స్వామి చిత్రపటం అందజేశారు. పాయకరావుపేట మండలం గుంటపల్లి గ్రామానికి వచ్చిన ఆయనను మర్యాదపూర్వకంగా కలసి సత్కరించారు.

## పేట సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావన ...

### ముఖ్యమంత్రి జగనన్నకు ధన్యవాదాలు... ఎమ్మెల్యే గొల్ల బాబురావు



నక్కపల్లి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

పాయకరావుపేట నియోజకవర్గంలో గృహాలు నిర్మించుకునేందుకు అర్హులైన పేద వర్గాలకు న్యాయం చేయాలని కోరుతూ బుధవారం జరిగిన శాసనసభ సమావేశాల్లో ఎస్సీ, ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్, పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబూరావు సభ దృష్టికి తీసుకువచ్చారు. పాయకరావుపేట నియోజకవర్గం ఇప్పటికే భారత దేశంలో ఏ ఒక్కరూ చేయని విధంగా 30 లక్షలు గృహాలను రాష్ట్రంలో మంజూరు చేస్తే ఒక్క పాయకరావుపేట నియోజకవర్గంలోని 10000 గృహాలు మంజూరు చేశారని ఇది మరిచిపోలేని విషయం అన్నారు. అదే దశలో మరో 10,000 మంది వరకు సొంత స్థలాల నుండి ఇల్లు నిర్మించుకునేందుకు సిద్ధంగా ఉన్నారని అటువంటి వారికి అవకాశం కల్పించాలని హౌసింగ్ అధికారులు చేత విచారణ జరిపించి అవకాశం కల్పించాలని కోరారు. ఇది ఒక భాగం అయితే విజయవాడలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పెద్ద ఎత్తున లైటింగ్ ఏర్పాటు చేయాలని ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తనను రాజ్యసభకు పంపుతున్నట్లు తెలిసిందని చాలా సంతోషంగా ఉందని పాయకరావుపేట నియోజకవర్గం నుంచి ఇటువంటి గొప్ప అవకాశం లభించినందుకు తన తరఫునుంచి పాయకరావుపేట ప్రజల నుంచి ధన్యవాదాలు అని ప్రస్తావనకు తెచ్చారు. ఆంధ్ర రాష్ట్ర సమస్యలను ఒకవేళ రాజ్యసభలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అవకాశం కల్పిస్తే తప్పనిసరిగా మాట్లాడుతానని బాబురావు శాసనసభలో మాట్లాడారు. ఈ సందర్భంగా బుధవారం రాత్రి విలేకరులతో బాబురావు మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్ రెడ్డి రుణం తీర్చుకోలేనని ఇప్పటికీ ఎప్పటికీ కంఠంలో ప్రాణం ఉన్నంతవరకు జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నడుచుకుంటామని అన్నారు.

## గిరిజన గ్రామాలలో గీతం వైద్య విద్యార్థుల శిబిరం

విశాఖపట్నం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త




అల్లూరి సీతారామరాజు మన్యం జిల్లాలోని మారుమూల ప్రాంతాలలో గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చి (జిమ్సర్) వైద్య కళాశాల మరియు ఆసుపత్రికి చెందిన వైద్య విద్యార్థులు ప్రత్యేక వైద్య శిబిరాలను గత వారం రోజులపాటు నిర్వహించారు. జాతీయసేవా పథకం (ఎన్ఎస్ఎస్) ప్రోగ్రామ్‌ఆఫీసర్ ,గీతం వైద్య వైద్య కళాశాల సామాజిక వైద్య విభాగం డాక్టర్ ఆర్ రమణరావు నేతృత్వంలో విద్యార్థులు బృందాలుగా ఏరపడి పాడేరు నుంచి దాదాపు ఏడు కిలోమీటర్ల కాలినడకన కొండలు, గుట్టలను దాటిమారుమూల గిరిజన ప్రాంతాలను చేరడమే కాక అక్కడ గిరిజన ప్రాంతంలో వారంరోజుల పాటు ఉండి వైద్య శిబిరాలను నిర్వహించారు. అలాగే స్థానిక గిరిజనులకు వైద్య ఆరోగ్య అంశాలపై సూచనలను వివిధ రోగాలకు గల కారణాలను, తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియజేవారు. వంజంగి కొండ ప్రాంతం మరియు మత్స్యగుడం ప్రాంత ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. గీతం అధ్యక్షుడు ఎమ్ శ్రీభరత్ సూచనల మేరకు మారుమూల ప్రాంత ప్రజలకు వైద్య సహాయం అందేలా ఈకార్యక్రమంచేపట్టినట్లు డాక్టర్ రమణరావుతెలిపారు. కాగా విద్యార్థుల సేవా భావాన్ని జిమ్సర్ ప్రొవైస్ ఛాన్సలర్ డాక్టర బి గీతాంజలి డీన్ డాక్టర్ ఎస్ పి రావు అభినందించారు.

## ఫిబ్రవరి 10 నుంచి 4రోజుల ప్రత్యేక ఆయుర్వేద శిబిరం

విశాఖపట్నం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త



ఆయుర్వేద పంచకర్మ విధానం ద్వారా దీర్ఘకాల రోగాలకు చికిత్స అందించేందుకు ఫిబ్రవరి 10, నుంచి 13వ తారీఖు వరకు ప్రత్యేక ఆయుర్వేద కేంద్రం వైద్యరాజ్ ఔషధాలయ మేనేజర్ దినుప్ తెలిపారు. ప్రముఖ కేరళ వైద్యులు డాక్టరు కకే యం ఉన్నికృష్ణన్ నాయర్ నాలుగు రోజుల పాటు ఈ కేంద్రంలో అందుబాటులో ఉంటారని తెలిపారు. చర్మ వ్యాధులు ఆర్థరైటిస్, సైనసైటిస్, పోరియాసిస్ ,వత్తిడి ఈఎన్‌టి సమస్యలు, హైపర్ టెన్షన్ (ఆందోళన) ఆర్థరైటీస్ (కీళ్ళ వ్యాధులు) నడుం నొప్పి, స్పాండిలైటిస్, మానసిక వత్తిడి నిద్రలేమ రుమాటిజం వంటి సమస్యలతో బాధపడే వారికి ప్రత్యేక వైద్య శిబిరం లో డాక్టర్ నాయర్ అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. మురళినగర్ శ్రీదేవి పార్క సమీపంలో గల తమ కేంద్రంలో డాక్టర్ ను సంప్రదించాలనుకే వారు అపాయింట్మెంట్ కొరకు 7675861446,లేదా ల్యాండ్ లైన్‌లో 0891-2568264 నెంబర్‌లో సంప్రదించవచ్చునన్నారు.

## గెలాక్సీ ఎక్స్‌కవర్ 7ని ఆవిష్కరించిన సామ్‌సంగ్

విశాఖపట్నం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

భారతదేశపు అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన సామ్‌సంగ్ ఈరోజు తన మొట్టమొదటి ఎంటర్‌ప్రైజ్ ఫోకస్డ్ స్మార్ట్‌ఫోన్ గెలాక్సీ ఎక్స్ కవర్ 7ని మార్కెట్‌లోకి ప్రవేశపెట్టింది. ఇది దృడంగా ఉంటుంది. అసాధారణమైన వినియోగాన్ని అందిస్తుంది. అసాధారణమైన వినియోగాన్ని అందింస్తుంది. గెలాక్సీ ఎక్స కవర్ 7, విపరీతమైన పరిస్థితులను తట్టుకునేలా రూపొందించడింది. నిపుణుల జీవితాలను సులభతరం చేయడం, వేగవంతంమైన కనెక్టివిటీ , తిరుగులేని కొనసాగింపును అందిస్తుంది. బాహ్య కారకాల వల్ల కలిగే అంతరాయాలను తగ్గింస్తుంది వారు వేగంగా తెలివిగా పని చేయడానికి వీలు కల్పిస్తుంది. గెలాక్సీ ఎక్స్ కవర్ 7 అనేది 5జీ కనెక్టివిటీ, అప్‌గ్రేడ్ చేసిన మొబైల్ ప్రాసెసర్ పనితీరు , పెరిగిన మెమరీతో మెరుగైన మొబిలిటీని అందిస్తుంది. అదనంగా గెలాక్సి ఎక్స్ కవర్ 7 ఒకే , బహుళ బార్‌కోడ్/క్యూ ఆర్ కోడ్ స్కానింగ్, విస్తరించిన డిస్ప్లేత పరిమాణం రిజల్యూషన్ కోసం ఆప్టిమైజ్ చేయబడిన కొత్త శక్తివంతమైన బ్యాక్ కెమెరాతో వస్తుంది వినియోగదారులకు వివిధ సెట్టింటులలో పని చేసే సామర్థ్యాన్ని అందిస్తుంది.

## జాతీయ రహదారి డివైడర్‌లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని సందర్శన

ఆర్టికల్చర్ సొసైటీ ప్రతినిధులు

అగనంపూడి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త



అగనంపూడి టోల్ గేట్ దరి కడియం నుంచి తెచ్చిన మొక్కలు జీవీఎంసీ వారు డివైడర్ మధ్యలో నాటు కార్యక్రమాన్ని అగనంపూడి హార్టికల్చర్ సొసైటీ గౌరవ అధ్యక్షులు బలిరెడ్డి సత్యనారాయణ అధ్యక్షులు నెల్లి శ్రీనివాసరావు, సందర్శించారు. ఈ సందర్భంగా బలిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ కాలుష్యంతో కూడిన గాలి ధూళితో విశాఖ నగర ప్రజలు సతమవుతున్న సమయంలో విశాఖ సిటీలో మాత్రమే గ్రీనరీ నివారణ కొరకు డివైడర్లు మాత్రమే గ్రీనరీ నివారణ కొరకు డివైడర్లు జీవీఎంసీ వారు మొక్కలు నాటుతున్నారు. జీవీఎంసీ వీలిన ప్రాంతాల్లో కూడా గాజమొక్కలు నాటాల అని జీవీఎంసీ ఉన్నతి ఆధికారుల దృష్టికి తీసుకువెళ్లిన నేపథ్యంలో గాజువాక నుంచి అనకాపల్లి వరకు డివైడర్ మధ్యలో మొక్కలు వేయడానికి జివిఎంసీ కార్యచరణ చేస్తున్నందుకు హర్షం వ్యక్తం చేశారు. ఇప్పటికే స్టీల్ ప్లాంట్ యాజమాన్యం కాలుష్య నివారణ కొరకు భీమిలి నుంచి అనకాపల్లి వరకు జాతీయ రోడ్లు ఇరుపక్కల లక్షలాది మొక్కలు నాటడం జరిగింది. మొక్కలు నాటే కార్యక్రమం స్టీల్ ప్లాంట్ నిర్వాసిత హార్టికల్చర్ సొసైటీ సభ్యులు చాలామంది ఉన్నారని ఈ పనులు ఈ సొసైటీలకు అప్పు చెప్పాలని కోరారు..

## జగన్‌రెడ్డి ఈ రాష్ట్రాన్ని సర్వనాశనం చేసేసాడు

టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వి ఎస్ ఎన్ మూర్తి యాదవ్

విశాఖపట్నం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త



జగన్‌రెడ్డి ఈ రాష్ట్రాన్ని సర్వనాశనం చేసేశాడు అని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి విఎస్ ఎన్ మూర్తి యాదవ్ అన్నారు. బుధవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలోజరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ రాష్ట్రాన్ని తునాతునకలు చేశారు. ఫైనాన్సియల్ రాజధానిగా వుండే విశాఖను దోచుకున్నారు. 11లక్షల కోట్ల అప్పులు తెచ్చాడు విశాఖలో ప్రభుత్వం కార్యాల యాలు ఇతర స్థిరాస్తులపై 25వేల కోట్ల అప్పులు తెచ్చారు. ఏపీకి ఎంత కడుతున్నాడో ఆర్బీఐ చెల్లింపులు చేస్తే సమాచారం లేదని చెప్పారు. బీపీఎస్ కోసం చేసిన వసూళ్లు ఏమి చేశారో తెలీదు వాటికి ఆధరైజేషన్ లేదని తెలిసింది అని అన్నారు. వాటికి ఆధరైజేషన్ లేదని తెలిసింది అని అన్నారు. జీవీఎంసీ పరిధిలో వాటికి సంబంధించిన లెక్కలు లేవు విశాఖలో 50వేల కోట్ల ఆస్తులు తాకట్టు పెట్టారు అని ఆరోపించారు. ఈ నష్టం ఎవరు భరిస్తారు అని ప్రశ్నించారు. ఇటువంటి ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న సీకు ప్రజలు తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు.

## మై ఫస్ట్ ఓట్ సిబిఎన్ సమీక్షించిన టీడీపీ అనుబంధ సంఘాల నాయకులు



విశాఖపట్నం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

మై ఫస్ట్ ఓట్ సిబిఎన్ సమీక్షించిన టీడీపీ అనుబంధ సంఘాల నాయకులు బుధవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు ఎమ్ వి ప్రణవ్‌గోపాల్ అధ్యక్షతన సమీక్ష సమావేశం జరిగింది. ఈసందర్భంగాప్రణవ్‌గోపాల్ మాట్లాడుతూ ఈ రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ చేపట్టిన మై ఫస్ట్ ఓట్ సిబిఎన్ పట్ల యువతకు అవగాహన కల్పించాలని చెప్పారు. ప్రతినియోజకవర్గంలో ప్రధాన కూడళ్లలో ప్రచారం చేయాలని సూచించారు. కొన్ని ప్రాంతాల్లో సదస్సులు నిర్వహించాలని చెప్పారు చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చేసినటువంటి అభివృద్ధి సంక్షేమాలు ప్రతి యువతకు వివరించి తద్వారా తెలుగుదేశం పార్టీకి ఓటు వేసే విధంగా కృషి చేయాలని అన్నారు.తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పుచ్చా విజయకుమార్ మాట్లాడుతూ అనుబంధ సంఘాలన్నీ సమిష్టిగా మై ఫస్ట్ ఓట్ ఫర్ సిబిఎన్ అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని చెప్పారు యువత వేసే ఓటు రేపు చంద్రబాబునాయుడుని గెలుపుకి కారణమవ్వాలని చెప్పారు. ఈకార్యక్రమంలో ఐటి డిపి రాష్ట్ర కార్యదర్శి వల్లేపల్లి హర్ష వైదరి అనుబంధ సంఘాల నాయకులు లక్ష్మణరెడ్డి అనంతలక్ష్మి రతన్ కాంత్ టిడిపి మహిళ నాయకులు మొల్లి పెంటిరాజు లోడగల జానకిరామ్‌బాయి రమాదేవి అనూష నరవ పల్లా ఉమా రాణి మాకిరెడ్డి శ్రీలక్ష్మి, గణగళ్ల సత్య పాలేపు ధనాజోగ్‌గౌడ్ గంటా శ్రీను, ఎ కిరణ్‌కుమార్ గాలిపాటి సత్యనారాయణ ఇనపర్తి కిషోర్ సింగరాజు సుజాత పీల అవినాష్, డెక్క ఈశ్వర్ బి మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా మై ఫస్ట్ ఓట్ ఫర్ గోడ పత్రిక ను ఆవిష్కరించారు.

## జోగంపేట హాస్టల్‌లో చనిపోయిన విద్యార్థి కుటుంబాన్ని పరామర్శించిన ఎస్టీ కమిషన్

అనకాపల్లి , ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం, జోగంపేట హాస్టల్‌లో ఏడవ తరగతి విద్యార్థి డేవిడ్ రాజు కరెంట్ షాక్ కొట్టి మృత్యువాత పడినట్లు పత్రికల ద్వారా తెలుసుకున్న ఎస్టీ కమిషన్ చైర్మన్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు వెంటనే ఆ జిల్లా అధికారులను సంఘటన పై పూర్తి నివేదిక కోరారు. ఇటువంటి దుర్ఘటన పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. వారం రోజుల్లో సంఘటనపై నివేదిక ను ఈసినట్లు చర్యలను తెలియజేయాలని కలెక్టర్ ని కమిషన్ కోరింది. త్వరలో ఆ కుటుంబాన్ని కమిషన్ చైర్మన్ పరామర్శ చేయనున్నారు.

## నేడు పెందుర్తి నియోజకవర్గం జనసేన పార్టీ కుటుంబ సభ్యుల ఆత్మీయ సమావేశం

విశాఖపట్నం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త



ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు పెందుర్తి నియోజకవర్గం స్థాయి ముఖ్య నాయకులతో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీఏసీ సభ్యులు కొణిదల నాగబాబుతో ఆత్మీయ సమావేశం నిర్వహించబడుతుందన్నారు. కావున పెందుర్తి నియోజకవర్గం జనసేన పార్టీ మండల అధ్యక్షులు, కార్యదర్శులు,సంయుక్త కార్యదర్శులు, జీవీఎంసీ వార్డు అధ్యక్షులు నియోజకవర్గం స్థాయి ముఖ్య నాయకులు, వీర మహిళలు ఇంద్రాణి ఫంక్షన్ హాల్ సుజాతనగర్ లో గురువారం ఉదయం 9.30గంటలకు జరగనున్నదరి ఒక కార్యక్రమం లో తెలిపారు.

## కోహోల్, లాప్రోస్కోపిక్ సర్జరీలతో క్యాన్సర్ నయం చేయవచ్చు



జగదాంబ, ఫిబ్రవరి 7,ప్రభాతవార్త

మెడికవర్ హాస్పిటల్స్, సీతమ్మధార స్నిపర్స్ మహిళల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరంను నిర్వహించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు సమారు 500 మంది ఈ ఉచిత మెగా వైద్య శిబిరంలో పాల్గొని విజయంతంచేసారు. బిపి, షుగర్, ఇసిజీ, గర్భాశయ పరీక్ష పాప్‌మీయర్,మమ్మోగ్రఫీ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికవర్ హాస్పిటల్స్ క్యాన్సర్ చిత్స విభాగం వైద్యులు, క్యాన్సర్ క్యూర్ ట్రస్ట్ ఫౌండర్ డాక్టర్.రామావత్‌దేవ్ మాట్లాడుతూ సాధారణంగా శరీరంలో కణ విభజనలు క్రమపద్దతిలో జరుగుతాయని, కొన్ని కారణాల వల్ల ఆ కణాలు నియత్రణ కోల్పోయి చాలా వేగంగా, అస్తవ్యస్థంగా విభజనచెంది కణ సమూహాలను ఏర్పారుస్తాయని, అవే కాన్సర్ అంటారు. ఈకణ సమూహాలను కణితి అంటారన్నారు. వ్యాధుల్లో మొదటిస్థానం గుండెజబ్బులది,రెండోస్థానం క్యాన్సర్‌దేనన్నారు.మనదేశంలో క్యాన్సర్‌తో పదకొండు లక్షల మందికి క్యాన్సర్ సోకుతున్నట్టు నిర్థారణ అయ్యిందన్నారు.క్యాన్సర్‌పై అవగాహన లేకపోవడం, నిరక్షరాస్యత, భయం, వివిధ రకాల అపోహాలవల్లే క్యాన్సర్ నిర్థారణ ఆలస్యం అవుతుందనిక్యాన్సర్ మరణాల్లో దాదాపు మూడింట ఒక వంతు అడ్డుకోవచ్చున్నారు.తొలి దశలో క్యాన్సర్ లక్షణాలు కనిపించవని,వ్యాధి సోకిన అవయవాన్ని బట్టి వేర్వేరుగా వైద్యపరీక్షలు ఉంటాయన్నారుచికిత్సలో భాగంగా లేదా ప్రమాదవశాత్తూ రేడియేషన్‌కు గురికావడం, తరచు వేధించే ఇన్ఫెక్లన్లు క్యాన్సర్‌కి కారకాలన్నారు.కీహోల్ సర్జరీలు,ల్యాప్రోస్కోపిక్ పద్దతిలో నయం చేయవచ్చన్నారు.బయాప్సీ, యఫ్‌యన్ఎ టెస్ట్, బ్లడ్ మార్కర్స్,ఎక్స్ రే, సిటీస్కాన్,యంఆర్ఐ, పిఇటి స్కాన్ వంటివి అవసరాన్ని బట్టిచేస్తారు. అయితే సర్వైకల్‌క్యాన్సర్‌ను పాప్‌స్మియర్ ద్వారా ముందుగా గుర్తించవచ్చున్నారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరంలోడాక్టర్ సాహిత్య హెమటాలజిస్ట్ స్నిపర్స్ పార్క్ వైస్‌ప్రెసిడెంట్ బాలాజీ, సెక్రటరీ వర్మగురులెండి కాలేజ్ చైర్మన్ మధుసూదన్, నిర్వాహకురాలు కటారి శ్రీలత, జానకీరామారావు, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్రలో వెలమ సామాజిక వర్గానికి రాజకీయ ప్రాధాన్యత కల్పించాలి

### సార్వత్ర ఎన్నికల్లో 13అసెంబ్లీ, 3 పార్లమెంటు స్థానాలు-వెలమ సంక్షేమ సంఘం డిమాండ్

విశాఖపట్నం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త



రాబోయే అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు వెలమ సమాజాకి వర్గానికి రాబోయే సార్వత్ర ఎన్నికల్లో ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి 13 అసెంబ్లీ మూడు పార్లమెంటు స్థానాలు కేటాయించాలన వెలమ సంక్షేమ సంఘం సెంట్రల్ ఆర్గనైజేషన్ విశాఖపట్నం అధ్యక్షులు చుక్క చినబాబు, వెలమ పెద్దలు అన్ని రాజకీయ పార్టీ నాయకులు డిమాండ చేశారు. బుధవారం డాబాగార్డెన్స్ వీజేఎఫ్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వెలమ సంక్షేమ సంఘం సెంట్రల్ ఆర్గనైజేసన్ అధ్యక్షులు చుక్క చినబాబు మాట్లాడుతూ త్వరలో జరగబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో 32లక్షలు జనాభా కలిగిన వెలమలుకు పార్లమెంట్ అసెంబ్లీ ఎన్నికలలో ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తిచేశారు. విశాఖ పార్లమెంట్ అనకాపల్లి పార్లమెంటు గాని ఒకటి వెలమలకు కేటాయించాలన్నారు ఉమ్మడి విశాఖలో ఐదు ఎమ్మెల్యే స్థానాలు కల్పించాలని, అర్బన్ జిల్లాలో అసెంబ్లీ స్థానాలను విశాఖ ఉత్తర నియోజకవర్గం, దక్షిణ నియోజకవర్గం గాజువాక, భీమునిపట్నం నియోజకవర్గంలో రెండు అసెంబ్లీ స్థానాలలో కేటాయించాలని డిమాండ్ చేశారు. అనకాపల్లి జిల్లాలో పెందుర్తి, చోడవరం, మాడుగుల, నర్సీపట్నం, వెలమ సమాజిక వర్గానికి కేటాయించాలని అన్ని రాజకీయ పార్టీలను కోరుతున్నట్లు తెలిపారు. పార్వతీపురం సాలూరు, కురుపం, పాలకొండ, రిజర్వ్ అయ్యాయని ఈ నాలుగు నియోజకవర్గంల్లో 60శాతం వెలమ జనాభా ఉందని అందువల్ల ఆయా నియోజకవర్గాలలో జరిగిన నష్టన్ని ఎమ్మెల్సీ రాజ్యసభ, జిల్లా పరిషత్ చైర్మన్ వంటి పదవులు నామినేటెడ్ పదవులు ఇవ్వాలని కోరారు. కార్యదర్శి బండారు రామకృష్ణ ఆర్గనైజేషన్ సెక్రటరీ మిడతాన బాపునాయుడు, వెలమ సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షులు ఎర్ర సన్యాసినాయుడు, ఉత్తర నియోజకవర్గం వెలమ సంక్షేమ సంఘం అధ్యక్షులు కుంద్రపు సోమేశ్వరరావు,సంఘ ఉపాధ్యక్షులు పాశల సూర్యనారాయణ, అనకాపల్లి వెలమ సంక్షేమ సంఘం అధ్యక్షులు కుంద్రవు సోమేశ్వరరావు, సంఘం ఉపాధ్యక్షులు సిరికి పోతురాజు, మూడేడ్ల తమ్మునాయుడు సిరికి కొండలరావు, గూనూరు వెంకటరమేష్, పోలా ప్రసాద్, రంధి పరదేశి నాయుడు, చొక్కాకల రామకృష్ణ, మీడియా కన్వీనర్ తమటపు కృష్ణమూర్తినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాదం హృదయాన్ని కలచివేసింది..!

బాధితులకు టిడిపినేత ఎంవివి ప్రసాద్ ఆర్థిక సాయం


కొయ్యూరు, ఫిబ్రవరి7, ప్రభాతవార్త



మండలంలోని కంతారంలో అగ్నిప్రమాదం జరిగి, మూడుకుటుంబాలు నిరాశ్రయులుగా మారడం తన హృదయాన్ని ఎంతో కలచి వేసిందని టిడిపినేత, జిసిసిమాజీచైర్మన్ ఎంవివిప్రసాద్ అన్నారు. మండలంలోని కంతారంలో ఈ సోమవారం అర్ధరాత్రి జరిగిన ఒకఅగ్నిప్రమాదంలో గ్రామానికిచెందిన డొంకాలక్ష్మి, డొంకా.షన్ముఖాచారి,పెదగాడిసూర్యకాంతం కుటుంబాలకు చెందిన పూరిళ్లు దగ్ధమవడంతోపాటు ఇంట్లోని గృహోపకరణసామాగ్రి, పప్పుదినుసులు, బట్టలు కాలిపోయి కట్టుబట్టలతో మిగిలి, నిరాశ్రయులుగా మారిన విషయం తెలిసిందే. దీనిపై స్పందించిన ఎంవివిప్రసాద్ బుధవారం గ్రామానికి తనసోదరుడు మొట్టడంఅశోక్, టిడిపినేతలు మాజీజెడ్పీటిసి గాడిశ్రీరామ్మూర్తి, మాజీఎంపిపిచైర్మన్ దుచ్చరిచిట్టిబాబు, లోతాభీమరాజు,కొయ్యూరు సర్పంచ్ మాకాడబాలరాజు, కాకూరుచంద్రరావు, రొంగలగోవిందు,మొట్టడంవీరయ్యదొర, చింతలకిచ్చయ్య, మాజీసర్పంచ్ నూకరాజు, శ్రీనివాస్ తదితరులను పంపించి తనవంతుగా బాధితులకు రూ.10వేలు ఆర్థికసాయమందింపచేసారు. అలాగే మాజీజెడ్పీటిసి గాడిశ్రీరామ్మూర్తి రూ.5వేలు అందించి తమ ఉదారతను చాటుకున్నారు.ఈ సంధర్భంగా జిసిసిమాజీచైర్మన్ ఎంవివిప్రసాద్ మాట్లాడుతూ-బాధితులకు సానుభూతిని తెలియజేసారు. ప్రభుత్వం బాధితులను ఆదుకోవాలని డిమాండ్ చేసారు.

## ఏడు పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలను తహాశీల్దారు పరిశీలన

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలంలో గల నూతన తహాశీల్దారు డి.వి.సత్యనారాయణ బుధవారం ఏడు పోలింగ్ కేంద్రాలను తనిఖీలను నిర్వహించారు. చెరుకుంపాలెం, ఉర్లాకులపాడు, వట్టిగడ్డ, తంటికొండ గ్రామాల్లో ఉన్న పోలింగ్ కేంద్రాలకు విద్యుత్, ర్యాంపు, త్రాగునీరు, మరుగుదొడ్లు,రహదారి ప్రాంతాలను పరిశీలించారు. తంటికొండ పాఠశాల పోలింగ్ కేంద్రం వద్ద మరుగుదొడ్డి నిర్మాణ పనులు చూసి వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. వట్టిగడ్డ గ్రామంలో సచివాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసారు. ఈకార్యక్రమంలో తహాశీల్ధారు డి.వి.సత్యనారాయణ, తంటికొండ పంచాయతీ సర్పంచ్ ఆగూరి శుభలక్ష్మి, విఆర్వో భారతి, చెరుకుంపాలెం పంచాయతీ కార్యదర్శి షేక్ నాగూర్‌వల్లీ, త్రినాధ్ పాల్గొన్నారు.

## తూర్పులో అసెంబ్లీ టికెట్ యాదవులకే కేటాయించాలి

ఆరిలోవ, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త



విశాఖ తూర్పు నియోజకవర్గంలో అసెంబ్లీ టికెట్ అన్ని రాజకీయ పార్టీలు యాదవులకే కేటాయించాలని తోటగరువు యాదవ సంఘం సభ్యులు పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం తోటగరువులో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో సంఘం అధ్యక్షులు ఒమ్మి చిన్నారావు మాట్లాడుతూ సుమారు 70శాతం సామాజిక వర్గం బలం ఉన్న యాదవ సామాజిక వర్గానికి కాకుండా మరే ఇతర వర్గానికి టికెటు కేటాయించినా వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో సహాకరించేదిలేదన్నారు. గత 15 ఏళ్ళుగా యాదవ సామాజిక వర్గానికి తూర్పులో అనా యం అన్ని రాజకీయ పార్టీలు చేస్తూనే ఉన్నాయని ఇప్పటికైనా తూర్పు సీటును యాదవ సామాజిక వర్గానికి కేటాయిస్తే అసెంబ్లీలో మా సమస్యలపై, హోక్కులపై పోరాటం చేయడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో యాదవ సంఘం సభ్యులు కొల్లి వెంకటరమణ, మొల్లి జగ్గారావు, మన్యాల వెంకటరమణ, సర్వసిద్ధి వెంకటరావు పాల్గొన్నారు.

## వలస గిరిజనులకు కులధృవపత్రాలు ఇచ్చే ముందు గ్రామసభలు నిర్వహించాలంటూ భారీ సభ

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా పాడేరు డివిజన్ నుండి రంపచోడవరం డివిజన్‌లో రాజవొమ్మంగి మండలాలకు వలస వచ్చిన గిరిజనులకు కులధ్రువపత్రాలు ఇచ్చేముందు గ్రామసభలను తప్పనిసరిగా నిర్వహించాలంటూ బుధవారం జెడ్డంగి సచివాలయం వద్ద ఆదివాసీ నేత తెడ్ల రాంబాబు ఆధ్వర్యంలో భారీసభ జరిగింది. ఈసందర్భంగా నిర్వహించిన సభలో జెడ్డంగి సర్పంచ్ కొంగర మురళీకృష్ణ మాట్లాడుతూ వలస గిరిజనులకు కులధ్రువపత్రాల జారీకి ఇక్కడ వారి సహాకారం ఉంటేనే ఇస్తారన్నారు. తెడ్ల రాంబాబు మాట్లాడుతూ ఒక్కసారి కులధ్రువపత్రం పొందితే పివిటిజీలుగా లబ్ధి పొంది ఇక్కడవారికి అన్ని విధాలుగా నష్టం జరుగుతుందన్నారు. బిజెపి అల్లూరి జిల్లా కార్యదర్శి ఈరోజు స్వప్నకుమారి మాట్లాడుతూ పాడేరు డివిజన్‌లోగల వారి గ్రామాల్లో అక్కడ సంపద ఆదాయ వనరులు ఉండి, మరలా ఇక్కడకు వచ్చి అన్ని విధాలుగా లబ్ధిపొందటం వలన ఈప్రాంతం గిరిజనులకు నష్టం జరుగుతుందన్నారు. వలస వచ్చిన వారికి కులధ్రువపత్రం జారీ చేయాలంటే కనీసం



ఈప్రాంతంలో 20సం.లు నివాసం ఉండాలన్నారు, కులధ్రువపత్రాలు ఇచ్చేటప్పుడు గ్రామసభలను నిర్వహించాలన్నారు. గూడెం లక్ష్మి మాట్లాడుతూ ఇక్కడ గిరిజనులకు భూమిని ఇవ్వడానికి పట్టించుకోని అధికారులు, వలస గిరిజనులకు కొండపోడు హక్కుపత్రాలను కల్పిస్తున్నారని అన్నారు. వలస గిరిజనులకు మొదట్లో నివారిస్తే ఈసమస్య వచ్చే అవకాశం లేదని గణజాల తాతారావు అన్నారు. అనంతరం సభ వద్దకు వచ్చిన రాజవొమ్మంగి డిప్యూటీ తహాశీల్దారు అల్లు సత్యనారాయణ మాట్లాడుతూ ఉన్నతస్థాయి అధికారులు ఆదేశాలు ప్రకారం కులధ్రువపత్రం జారీ నిబంధనలను అనుసరించి మైగ్రేషన్ సర్టిఫికెట్‌ను పరిశీలించి ఎస్టీ కులధ్రువపత్రం జారీ చేస్తామని అన్నారు. ఇక నుండి గ్రామసభలు ప్రకారం ఇవ్వడం జరుగుతుందన్నారు. వలస గిరిజనులకు కులధ్రువపత్రాలు ఇచ్చేటప్పుడుగ్రామసభ నిర్వహించాలని అర్జీని డిప్యూటీ తహాశీల్ధారుకు ఆదివాసీ నేతలు ఇచ్చారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, ఉపసర్పంచ్ లోతా దుర్గ, యంపిటిసి కానెం అచ్చియ్యమ్మ, ఆదివాసీ నేతలు తెడ్ల అబ్బాయి, తెడ్ల రాంబాబు, అల్లూరి జిల్లా బిజెపి కార్యదర్శి ఈరోజు స్వప్నకుమారి, కానెం బాబ్జీ, కోపూరి రత్నం, గూడెం లక్ష్మి,దబ్బకోట కాసులమ్మ, మంత్రిప్రగడ రాజారావు, చీడెం తమ్మారావు, గణజాల తాతారావు, వాశంశెట్టి గంగాధర్, సాయిన దుర్గాప్రసాద్, తాటికొండ శ్రీనుబాబు, తాటికొండ పెంటయ్య, పొడుగు మల్లిబాబు, పూసం లోవకుమార్, గూడెంసత్తిబాబు, లోతా నాగార్జున, కాకూరి చిన్నబాబు, కొరకూటి శివ, మాడెం రాంబాబు, మోడిద రాజు. పాతర సత్యనారాయణ, 140 మంది గిరిజనులు పాల్గొన్నారు.

## నేడు రెండు గ్రామాలకు విద్యుత్ అంతరాయం

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

అల్లూరిజిల్లా రాజవొమ్మంగి మండలంలో రాజవొమ్మంగి, అప్పలరాజుపేట గ్రామాల్లో గురువారం ఉదయం 10 గంటలు నుండి సాయంత్రం నాలుగు గంటలు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని వినియోగదారులకు ఇన్‌చార్జి డిఇ వై.మల్లిఖార్జునరావు తెలియజేస్తున్నారు. విద్యుత్ వైర్లుపై చెట్టు కొమ్మలు తొలగింపు, జాతీయ రహదారి విస్తరణ పనుల్లో విద్యుత్ స్థంబాలు మార్పువల్ల విద్యుత్ అంతరాయం జరుగుతుందని ఏఇ చినబాబు, సబ్‌ఇంజనీర్ సురేష్‌కుమార్ అన్నారు,

## లిప్ పోగ్రామ్‌ని ఈలక్ష్య యాప్‌లో అప్లోడ్ చెయ్యాలి

రాష్ట్ర సమగ్ర శిక్ష అకడమిక్ మోనిటరింగ్ అధికారి కల్పన

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త



లాగ్వేంజి ఇంప్రూమెంట్ పోగ్రామ్‌ని (భాష అబ్యాసన సామర్థ్యాలపై మదింపు) రిసోర్సు పర్సన్‌లు ఈలక్ష్య యాప్‌లో అప్‌లోడ్ చెయ్యాలని రాష్ట్ర సమగ్ర శిక్షాబియాన్ అకడమిక్ మోనటరింగ్ అధికారి కల్పన అన్నారు. అల్లూరిజిల్లా రాజవొమ్మంగి మండల విద్యాశాఖ కార్యాలయాన్ని బుధవారం ఆమె సందర్శించారు. లిప్ పోగ్రామ్‌లో శిక్షణ పొందిన ఉపాధ్యాయులు పాఠశాలలో ఏవిధంగా అమలు చేస్తున్నారని చర్చించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఏయంఓ కల్పన, జిల్లా ఏయల్ఎస్ఓ కూర్మారావు, యంఇఓ.2 తూము సూరయ్యరెడ్డి, సిఆర్పీలు సతీష్, శ్రీనివాస్,,మంగరాజు, విష్ణువర్ధన్, ఆదినారాయణరెడ్డి, ఇడిఓ సుజాత, యంఐయస్ ఉషాబాల,సిబ్బంది ఏసుబాబు పాల్గొన్నారు.

## నేడు గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్ర ఆలయం వద్ద ప్రత్యేక హోమాలు

మాకవరపాలెం ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



విశ్వజనహితం-శ్రీవీరబ్రహ్మేంద్రుల సందేశం శ్రీఈశ్వరాదేవి మఠం అస్థాన పీఠం దార్మిక పర్యటనలో భాగంగా మాకవరపాలెం వీరబ్రహ్మంగారి అలయంలో ప్రత్యేక హోమకృతులు చేయనున్నట్లు అలయ కమిటి అధ్యక్షులు పంతం అదినారాయణ తెలిపారు. ఈమేరకు బుదవారం అయన స్థానిక విలేకరులకు అందించిన సమాచారం మేరకు మాకవరపాలెం అర్‌టిసి బస్-స్టాప్ వెనుక వేంచేసిన గోవిందమాంబ సమేత బ్రహ్మంగారి అలయంలో గురువారం ఉదయం 8గంటల నుంచి పలు అధ్యాత్మిక కార్యక్రమాలు ప్రారంబౌతున్నట్లు తెలిపారు.పూజ్య మతాధిపతులు శ్రీవీరశివకుమార స్వాములవారు పర్యవేక్షణలో విశ్వజనీయమైన సనాతన సంస్రృతి అందించు జనహితమగు మానవతా విలువలు దైవభక్తితోపాటు దేశభక్తి అలవరుచు విదానంపై వీరశివకుమార్ స్వాములు అనుగ్రపాసం చేస్తారని తెలిపారు. దీనిలో భాగంగా అలయలం వద్ద ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన మండపాల్లో మహాగణపతి పూజ కలశస్థాపన అభిషేకం సామూహిక కుంకుమార్చనలు శాంతిహోమం అనుగ్రహభాషణం తీర్ధప్రసాదవితరణ మహోదాశీర్వచనము మొదలకు కార్యక్రమాలు జరగనున్నట్లు నిర్వహుకులు తెలిపారు.గురువారం ఉదయం నుంచి జరుగు ఇత్యాధి కార్యక్రమాల్లో భక్తులు పాల్గొని శ్రీగోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్ర స్వాయి అనుగ్రహం పొందాలని నిర్వహకులు కోరుతున్నారు.

## అగిగర్ల సత్తిబాబు మృతి కుటుంబంతోపాటు పార్టీకి తీరని లోటు:అయ్యన్న


మాకవరపాలెం ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



స్వర్గీయఅడిగర్ల సత్యన్నారాయణ (సత్తిబాబు) కుటుంబంతోపాటు తెలుగుదేశంపార్టీకి తీరని లోటని మాజీ మాజీ మంత్రి చింతకాలయ అయ్యన్నపాత్రుడు అన్నారు. ఈమేరకు బుదవారం మండలంలోని కొండల అగ్రహారంలో ఫిబ్రవరి 3తేదిన అనారోగ్యంతో మృతిచెందిన తెలుగుదేశంపార్టీ నాయకులు అడిగర్ల సత్తిబాబు కుటుంబాన్ని అయ్యన్నపాత్రుడు పద్మావతి దంపతులు పరామర్శించారు. ఈసందర్భంగా భార్యను కుమారుడు నాయుడులకు అయ్యన్న దంపతులు తన ప్రగాడసానుభూతిని తెలియజేసారు. ఈసందర్భంగా అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ కొండల అగ్రహారంలో తెలుగుదేశంపార్టీ అవిర్భావం నుంచి మంచి గుర్తింపు ఉన్న నాయకుడుగా ఉన్నారన్నారు. కొండల అగ్రహారంలో దీర్ఘకాలంగా ఉన్న ప్రదాన సమస్యలుపై అలుపెరగని పోరాటం చేసిన సత్తిబాబును సేవలు గ్రామంతోపాటు పార్టీ ఎప్పుడూ గుర్తించుకోవడం జరుతుందన్నారు. అడిగర్ల సత్తిబాబు మృతిగల కారణాలను స్థానిక టిడిపి సీనియర్ నాయకులు సుర్ల గౌరీశంకరరావును అడిగి అయ్యన్న తెలుసుకున్నారు.ఏది ఏమైనా సత్తిబాబు మరణం అకుటుంబానికే కాదు టిడిపి తీరనిలోటని అయ్యన్న తెలిపారు. కార్యక్రమంలోటిడిపి నాయకులు సుర్లగౌరీశంకరరావు గవిరెడ్డిబాబులు కామిరెడ్డికొండలరావు సుర్లబెన్నియ్యనాయుడు మండలటిడిపి సీనియర్‌నాయకులు అల్లురామునాయుడు సబ్బవరపు వెంకటరమణ కేతిరెడ్డి చిరంజీవి తమనార అప్పలనాయుడు శింగంపల్లి రమణ శీరంరెడ్డి వెంకటరమణ మండల టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వివక్షత లేకుండా మండలంలో తహాశీల్దార్ సేవలు అందించాలి..

మాకవరపాలెం ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



మండల తహాశీల్దార్ బి.మురళీమోహన్‌రావును స్థానిక తెలుగుదేశంపార్టీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకుబుదవారంమండల రెవిన్యూకార్యాలయంలో మండల తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు అల్లురామునాయుడు అధ్వర్యంలోటిడిపి నాయకులు కలిసి తహాశీల్ధార్‌కు స్వాగతం పలికారు. ఈసందర్భంగా తహాశీల్ధార్‌తో అల్లు రామునాయుడు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల సయమంలో ఎటువంటి వివక్షత చూపకుండా మీసేవలు అందజేస్తారని చేయాలి కోరారు. అదే క్రమంలో కార్యాలయం పరిదిలో ఎటువంటి అవకతవకులు జరకుండా నిబంధనలకు అనుగునంగా పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మండల తెలుగుదేశంపార్టీ తరుపున తహాశీల్ధార్ వారికి ఎటువంటి సహకారం కావాలన్న అందించేందుకు సిద్దంగా ఉన్నామని తెలియజేసారు.కార్యక్రమంలో టిడిపి తరుపున నాయకులుతహాశీల్ధార్‌ను శాలువతో సత్కరించారు.కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు కేతిరెడ్డి చిరంజీవి లాలంరాము వబ్బులిరెడ్డి గోవింద శీరంరెడ్డి రమణ తమనార అప్పలనాయుడు లగుడుశ్రీను పైలశ్రీను రుత్తలజోగిపాత్రుడు శింగంపల్లిరమణ దుబాసివెంటగిరి లక్ష్మినాయుడు కోసూరుశ్రీను దుంగలరమణ తదితరులు పాల్గొన్నారు.

## రాజవొమ్మంగి గురుకుల బాలికల పాఠశాలలో ఇంగ్లీషు అధ్యాపక పోస్టులకు అర్జీలు చేసుకోండి

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి ఎపి గిరిజన సంక్షేమ గురుకుల బాలికోన్నత పాఠశాలలో ఔట్ సోర్సింగ్ పద్ధతిలో మహిళా ఇంగ్లీషు భోదించడానికి అర్హత గల వారు ఈనెల 10 తేదీలోపు అప్లికేషన్లును రంపచోడవరం ఐటిడిఏలో గల గురుకుల సెల్ అందించాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సూరజ్‌గనోరే పత్రికా ప్రకటనలో వెల్లడించారు. సంబందిత సబ్జెక్‌లో గ్రాడ్యుయేషన్, పోస్టుగ్రాడ్యుయేషన్, బిఇడిలో 50 శాతం మార్కులతో ఉత్తీర్ణత పొంది ఉండాలన్నారు.ఏపి టెట్‌లో అర్హత పొంది ఉండాలన్నారు.రెండు లెవిల్స్ లో ఇంగ్లీషు మీడియంలో చదివి ఉండాలన్నారు. విద్యార్హతలు ఎంపిక ఉంటుందన్నారు. మహిళా అభ్యర్థులు మాత్రమే అప్లై చేసుకోవాలన్నారు. ఈనెల 12 తేదీ మద్యాహ్నం 3గంటలకు ఇంటర్వ్యూలు జరుగుతాయని ప్రకటనలో వివరించారు.





# విశాఖ ఉక్కు అమ్మకానికి ఈఓఐ జారీ చేయలేదు

## రాజ్యసభలో విజయసాయిరెడ్డి ప్రశ్నకు మంత్రి జవాబు

విశాఖపట్నం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

విశాఖపట్నం ఉక్కు కర్మాగారం (ఆర్ఐఎన్ఎల్) అమ్మకానికి ఈవోఐ (ఆసక్తి వ్యక్తీకరణ) జారీ చేయలేదని కేంద్ర ఉక్కు శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా స్పష్టం చేశారు. సేలం స్టీల్ ప్లాంట్ దుర్గాపూర్ అల్లాయ్ స్టీల్ ప్లాంట్ భద్రావతి లోని విశ్వేశ్వరాయ స్టీల్ ప్లాంట్‌లలో పెట్టుబడుల ఉపసంహరణను ప్రభుత్వం ఉపసంహరించుకున్న నేపథ్యంలో విశాఖ ఉక్కు కర్మాగారం విక్రయానికి సంబంధించి కొనుగోలుదార్ల నుంచి ఆసక్తి వ్యక్తీకరణ (ఈవోఐ) జారీ చేసే ప్రక్రియనను ప్రభుత్వం విరమించుకున్నదా అని రాజ్యసభ లో సోమవారం వైఎస్సార్సీపీ సభ్యులు విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ విశాఖ ఉక్కు విక్రయానికి ఈవోఐ జారి చేయలేదని తెలిపారు. పెట్టుబడుల ఉపసంహరణ చేపట్టే సమయం అందుకు నిర్దేశించిన ధర విక్రయానికి సంబంధించిన నియమనిబంధనలు నాన్ కోర్ అసెట్స్ మైన్స్ అనుబంధ పరిశ్రమలు యూనిట్లు జాయింట్ వెంచర్లలో ఆర్ఐఎన్ఎల్ వాటా వంటి అనుబంద పరిశ్రమలు యూనిట్లు, జాయింట్ వెంచర్లలో ఆర్ఐఎన్ఎల్ వాటా వంటి అంశాలు పరిగనలోనికి తీసుకున్న తర్వాత మాత్రమే విశాఖ ఉక్కులో పెట్టుబడుల ఉపసంహారణ ప్రక్రియను శ్రీకారం చుట్టాలని ప్రభుత్వం స్పష్టం చేసినట్లు మిగతా 8లో

## దక్షిణకోస్తా రైల్వే ఏర్పాటుకు
# స్థలం అందుబాటులో ఉంది..

### రైల్వే అధికారుల పెత్తనంతో నిలుస్తున్న నిర్మాణాలు..
### -రాజకీయ జోక్యం అత్యవసరమంటున్న ప్రముఖులు..

జ్ఞానాపురం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త

దక్షిణకోస్తా జోన్ ఏర్పాటుకు రాజకీయ గ్రహణం పట్టుకుంది. లేని నిబందనలు ఒరిస్సా అధికారులు తెరమీదకు తీసుకొచ్చి ప్రజాప్రతినిధులను బోల్తా కొట్టిస్తున్నా ఉత్తరాంధ్ర జిల్లాల ప్రజాప్రతినిదులు కిమ్మనడం లేదు. వాల్తేరు డివిజన్ పరిధిలో ఉన్నత అధికారగణములో 90 శాతం మంది ఒరిస్సాకు చెందిన వారే ఉన్నట్టు రైల్వే యూనియన్లు పేర్కొంటున్నాయి. విశాఖ కేంద్రంగా జోన్ ఏర్పాటు జరిగితే ప్రస్తుతం ఉన్న వాల్తేరు డివిజన్‌లో ఉన్న డిఆర్ఎం కార్యాలయం కొత్తగా ఏర్పాటుకానున్న రాయఘడకు తరలిపోవాల్సి ఉంటుంది. అలాగే వాల్తేరు డివిజన్ ద్వారా వస్తున్న ఆదాయం కూడా ఈస్ట్‌కోస్ట్‌రైల్వేకు తగ్గిపోనుంది. ఈ కారణాలను సాకుగా చూపించి దక్షిణకోస్తా జోన్ ముందుకు వెళ్ళకుండా రైల్వే అధికారులు అడ్డుపడుతున్నారు. తెలివిగా జోన్ ఏర్పాటుకు సుమారు 50 ఎకరాలపైగా అవసరమంటూ తెగబిల్డప్ మిగతా 8లో

# సీఎం పర్యటన నేపథ్యంలో యాంపీ థియేటర్ను పరిశీలించిన కలెక్టర్, కమిషనర్

### ఏయూ వీసీ, రిజిస్ట్రార్ , జీవీఎంసీ కమిషనర్, ఏడీసీపీ, ఏడీసీలతో చర్చ

విశాఖపట్నం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

ఆడుదాం ఆంధ్ర రాష్ట్ర స్థాయి క్రీడాపోటీల ముగింపు వేడుకల సందర్భంగా ఈనెల 13వ తేదీన విశాఖకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వచ్చేస్తున్న నేపథ్యంలో ఆంధ్రా యూనివర్సిటీలోని కె వి గోపాలస్వామి యాంపీ థియేటర్ను జిల్లా కలెక్టనర్ డా. ఎ మల్లికార్జున పరిశీలించారు ముఖ్యమంత్రి రాక నేపథ్యంలో ఏయూ వీసీ కార్యాలయ సమీపంలో ఉన్న ఓపెన్ ఎయిర్ థియేటరున ఏయూ వీసీ పీవీజీడీ ప్రసాద్‌రెడ్డి రిజిస్ట్రార్ స్టీఫెన్, జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్‌వర్మ, పోలీసు ఏడీసీపీ మణికంత, ఏడీసీ కె ఎస్ విశ్వనాధన్‌లతో కలిసి బుధవారం పరిశీలించారు అక్కడున్న పరిస్థితులను సమీక్షించారు. ఆడుదాం ఆంధ్ర ముగింపు వేడుకల సందర్భంగా పీఎం పాలెంలోని ఏసీఏ క్రికెట్ స్టేడియం ఏయూలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించేందుకు అధికార యంత్రాంగం సన్నాహాలు చేస్తోంది ఈక్రమంలో ఓపెన్ ఎయిర్ థియేటర్లో ఉన్నపరిస్థితులను ఆయన గమనించారు. థియేటర్ సామర్థ్యం ఎంట్రీ ,ఎగ్జిట్ మార్గాలు, సభ ఏర్పాటు తదితర అంశాలపై ఏయూ వీసీ, రిజిస్ట్రార్ జీవీఎంసీ కమిషనర్, పోలీసు ఏడీసీపీ , ఏడీసీలతో కాసేపు చర్చించారు. ముఖ్యమంత్రి కార్యక్రమం నిర్వహించేందుకు అన్ని విధాలుగా థియేటర్ అనువైనిదా కాదా అనే అంశాలపై కలెక్టర్ సమీక్షించారు.



# రెవెన్యూ సిబ్బంది రక్షణకు ప్రత్యేక చర్యలు



8లో

గ్రామీణ తహశీల్దార్ కార్యాలయం వద్ద పోలీసు సెక్యూరిటీకి నిర్ణయం -కార్యాలయాన్ని సందర్శించి, సిబ్బందిలో ధైర్యం నింపిన కలెక్టర్ -చర్యల నిమిత్తం ఇప్పటికే పోలీసు కమిషనర్‌కు లేఖ రాశామని వెల్లడి -ముఖ్యంగా కార్యాలయం పనుల నిమిత్తం ఎరినీ ఇంటికి ఆహ్వానించవద్దని హితవు

# మార్చి 1 నుంచి 15వరకు ఇంటర్ పరీక్షలు

8లో

ఇంటర్ ప్రయోగ పరీక్షలకు 150 కేంద్రాలు ఏర్పాటు -విద్యార్థుల సందేహాలకు 891-2567561 హెల్ప్ లైన్ నెంబర్ -ఇంటర్మీడియట్ బోర్డు ప్రాంతీయ తనిఖీ అధికారి పి.మురళీధర్ వెల్లడి

### విశాఖ ప్రజలకు స్థానికులకు అధిక భారమైన
# అగనంపూడి టోల్ ప్లాజాను తొలగించాలి
### బిజెపి ఎంపీ జీవీఎల్ నరసింహారావు డిమాండ్






8లో

# ఇలా మాట్లాడడానికి సందీప్ ఎంత ప్యాకేజీ తీసుకున్నారు..

### 6వ వార్డు అధ్యక్షులు బొట్టా అప్పలరాజు - పీఎంపాలెంలో ఉన్న వైఎస్సార్సీపీ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం -సందీప్ అనే అడ్రస్ లేని వ్యక్తి వచ్చి ఎమ్మెల్యే ముత్తంశెట్టిపై మాట్లాడటం కరెక్ట్ కాదు...

విశాఖపట్నం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

పీఎం పాలెంలో ఉన్న వైఎస్సార్సీపీ పార్టీ కార్యాలయంలో 6వార్డు వైసీపీ నేతలు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ 6వ వార్డు అధ్యక్షులు బొట్టా అప్పలరాజు కామెంట్స్ సందీప్ అనే అడ్రస్ లేని వ్యక్తి వచ్చి బుధవారం ఎమ్మెల్యే ముత్తంశెట్టి పై మాట్లాడటం కరెక్ట్ కాదు. ఇలా మాట్లాడటానికి సందీప్ ఎంత ప్యాకేజీ తీసుకున్నారు. సందీప్ అనే వ్యక్తి కార్పొరేటర్ కి ఎక్కువ కూలోడికి తక్కువ వార్డులో జరిగిన అభివృద్ధి చూపించడానికి మేము సిద్ధం అని ఆన్నారు. మీలాగే మేము సందులో ఎక్కొడో తిరగలేదు....మేము గపడగడపకు వెళ్ళాం సోమవారం పార్క్ ప్రారంబం ఉంది దానికి మీరు తప్పకుండా రావాలి...10మంది కూడా సందీప్ సమావేశానికి వెళ్ళడం లేదు.పిఎం పాలెంలో పార్టీ ఆఫీస్‌లో ఫేస్ టు ఫేస్‌కి ముందుకి రండి అని సవాల్ ఇసిరావు. 8వ వార్డు అధ్యక్షులు పోలిరెడ్డి కామెంట్స్ 8వ వార్డు అధ్యక్షులు పోలిరెడ్డి మాట్లాడుతూ జనసేన అభ్యర్ది అని చెప్పుకుని తిరిగే వ్యక్తి ముత్తంశెట్టి శ్రీనివాసరావు నియోజకవర్గం లో అభివృద్ధి జరగలేదని మాట్లాడుతూ కనీసం అతనికి ఎం తెలుసు...మీది ఎమ్మెల్యే స్థాయి కాదు అని ఎవరు అభ్యర్థి లేకపోతే మిమ్మల్ని పెట్టారు. వైసీపీ హయాంలో అభివృద్ధి మిగతా 8లో



# గుండెపోటులో రిమాండ్ ఖైదీ మృతి



ఆరిలోవ, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

కేంద్రకారాగారంలో రిమాండ్ ఖైదీ కోడా పోతన్న(45) కెజిహెచ్‌లో గుండెపోటుతో మృతిచెందాడని జైలు సూపరిండెంటెంట్ ఎస్ కిషోర్‌కుమార్ తెలిపారు. ఎఎస్ఆర్ జిల్లా పెదబయలు మండలం, బద్దంబూరు గ్రామానికి చెందిన పోతన్న గత ఏడాది జులై 23న గంజాయి రవాణా కేసులో పట్టుబడ్డాడు. మంగళవారం ఉదయం జైలులో ఆయన అస్వస్థతకు గురికాగా జైలు ఆసుపత్రికి తీసుకువెళ్ళారు. జైలు వైద్యులు ఆయనను పరీక్షించి ఆరోగ్యం బాగులేదని గుండెకు సంబంధించిన వ్యాధిఉందని, గుండెపోటు వచ్చినట్లు ధృవకరించి ఆయనను మెరుగైన వైద్యం కోసం కెజిహెచ్‌కు తరలించారు. కెజిహెచ్‌లో చికిత్స పొందుతున్న పోతన్నకు రెండోసారి గుండెపోటు రావడంతో మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారని జైలు సూపరింటెండెంట్ ఎస్ కిషోర్‌కుమార్ తెలిపారు. పోతన్న బంధువులు ఆసుపత్రి వద్ద అందోళన ...పోతన్న మిగతా 8లో

# జీవిఎంసీ నీరు నాలాల పాలు

విశాఖసిటీ, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

ప్రతీ నీటి చుక్కా ఎంతో విలువైందని అటువంటి నీటిని భద్రంగా వాడుకోవాలని ప్రభుత్వం తోపాటు స్వచ్ఛంద సంస్థలు కూడా తెలుపుతూ ఉంటారు. కానీ ఓల్డ్ సీబిఐ డౌన్ తమిళ స్ట్రీట్ లో మాత్రం కనీసం నీటికి విలువ లేకుండా పోయింది. జీవిఎంసీ నీరు ఉచితంగా వచ్చేదే కదా అనుకుంటారో లేదా మనకెందుకు అనుకుంటారో కానీ కొటాయి నీరు పోతున్నా వాటివైపు ఎవరూ చూసే పాపాన పోరు. ప్రతీ రోజు ఉదయం కొలాయిలో నీరు వచ్చిన తరువాత కొంత మంది నీటిని కావలసినంత తీసుకుంటు న్నారు. తరువాత ఆ కొలాయిని ఎవరూ పట్టించుకోకపోవడంతో వృదాగా కాలవలలోకి నీరు వెళ్ళిపోతుంది. కనీసం వాటికి అవసరమైనంత మేరకు కంట్రోల్ చేసేందుకు (ట్యాప్) లు కూడా వేయ్యకపోవడంతో ఈ నీరు పోతుంది. జీవిఎంసీ అధికారులు , సిబ్బంది అటుగానే తిరుగుతుంటారు కానీ వాటివైపు కనీసం చూడటం కూడా చూడకపోవడం అశ్చర్యకరంగా ఉంది. ప్రతీ ఒక్కరూ తమకెందుకు తమ డిపార్టుమెంట్‌కాదని వాటిని నీటి పారుదల వారు చూస్తారని మరికొంతమంది జీవిఎంసీ సిబ్బంది చెప్పుతున్నారు. వీటిపై జీవిఎంసీ అధికారులు తగిన చర్యలు తీసుకొని మంచినీరు కాలువలోకి పోకుండా వాటిని అరికట్టి కావలసినవారికి అందిస్తే బాగుంటుందని అటుగా వెళ్ళినవారు అనుకుంటున్నారు.





# కూడళ్ళ ట్రాఫిక్ నియంత్రణ సాంకేతికత వాడాలి

### జిల్లా కలెక్టర్ రవిపట్టన్‌శెట్టి



8లో

# కుళ్ళిన మేక మాంసం తిని పదిమంది గిరిజనుల అస్వస్థత

### సంఘటన స్థలానికి చేరుకుని వైద్యం అందించి ఆసుపత్రికి తరలించిన వైద్య సిబ్బంది-ఒకరి పరిస్థితి విషమం చింతపల్లి ఏరియా ఆసుపత్రికి తరలింపు



5లో

# జల్లెడ పట్టారు...

### విశాఖలో ఆకస్మిక నాకాబందీ-1200 మంది పోలీసులు 110 బృందాలుగా మారి తనిఖీలు -నేరస్తులు, అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం



9లో

**విశాఖలో దారుణం... ఆరేళ్ల బాలికపై మైనర్ బాలుడి అత్యాచారం** 8లో

## తమ సమస్యలు పరిష్కరించాలని స్పందనలో పివోకు ధరఖాస్తులు

చింతూరు డిశంబర్ 07 ప్రభాతవార్త



ప్రజా సమస్యలు పరిష్కార వేదికగా చింతూరు ఐటిడిఎలో ప్రతి బుధవారం స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తారు.బుధవారం చింతూరులో సంత కావటంతో తమ సమస్యలు ఏమైనా ఉంటె వాటి పరిష్కారానికి ఐటిడిఎ అందుబాటులో ఉండటంతో అధికశాతం ప్రజలు ఐటిడిఎకు వచ్చే అవకాశం ఉండటం,అలాగే సంతలో తమ పనులు చూసుకోవచ్చు అనే ఆలోచనతో చాలామంది చింతూరుకు వస్తూ ఉంటారు.బుధవారం చింతూరు ఐటిడిలో నిర్వహించిన స్పందన కార్యక్రమములో 23 మంది అర్జిదారులు తమ సమస్యలు పరిష్కరించాలని ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి కావూరి చైతన్యకు విన్నవించారు.అందులో భూ సమస్య పరిష్కరించాలని 5,ఆర్అండ్ఆర్ అందించాలని 1,జీవనోపాధి కల్పించాలని 2,వరద సహాయం అందజేయాలని 3,అటవి హక్కుల చట్టం క్రింద పట్టా ఇవ్వాలని 2,ఫెంక్షన్ ఇప్పించాలని 1,మరో 9 సమస్యలు పరిష్కరించాలని పివో అర్జిదారులు ధరఖాస్తులు అందజేశారు.దాంతో స్పందించిన పివో సమస్యలు సకాలంలో పరిష్కారం అయ్యేలా చూడాలని యూనిట్ అధికారులను ఆదేశించారు.

## వినియోగదారులకు చుక్కలు చూపిస్తున్న బిఎస్ఎన్ఎల్ సేవలు

**ఫోర్టుతో మరో నెట్ వర్క్‌కు మారుతున్న వినియోగదారులు**

చింతూరు డిశంబర్ 07 ప్రభాతవార్త

చింతూరు కేంద్రంగా గత కొంతకాలంగా బిఎస్ఎన్ఎల్ వినియోగదారులకు చుక్కలు కనిపిస్తున్నాయి.నిత్యం సెల్‌సిగ్నల్ పోవటం,బ్రాడ్‌బ్యాండ్ పనిచేయకపోవటం పరిపాటిగామారింది. కమ్యూనికేషన్ వ్యవస్థ మెరుగుపడాల్సిందిపోయిఇక్కడ మరుగునపడుతుంది .చెప్పినా పట్టించుకునే దిక్కు లేదు.నిత్యం ఆటంకాల మయం.దాంతో మొబైల్ వినియోగదారులు విసిగి వేసారిపోయి చివరకు వేరే నెట్‌వర్కుకు పోర్టు పెట్టుకోని ఇతర మొబైల్ సేవలకు మారిపోతున్నారు.మరి కొన్ని చోట్ల కొత్త టవర్ల నిర్మాణం జరుగుతుంది.ఉన్న వినియోగదారులు ఊడిపోతున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఉన్న వినియోగదారులకు అయినా నాణ్యమైన సేవలు అందించాలని వినియోగదారులు మొరపెట్టుకుంటున్నారు.ఇది ఇక్కడి తాజా పరిస్దితి.అధికారులు కాస్త స్పందించి మన బిఎస్ఎన్ఎల్ సేవలను మెరుగుపర్చండి.

## కోడిపందాలపై దాడి.. ఆరుగురు అరెస్టు

కొయ్యూరు, ఫిబ్రవరి7, ప్రభాతవార్త



మండలంలోని బకులూరులో నిర్వహిస్తున్న కోడిపందాల స్థావరాలపై ముందస్తు సమాచారంతో బుధవారం కొయ్యూరుపోలీసులు దాడులు నిర్వహించారు. ఈ విషయమై కొయ్యూరు ఎస్ఐ రామకృష్ణ తెలియజేసిన వివరాలిలా ఉన్నాయి. కోడిపందాలపై జరిపిన దాడిలో ఆరుగురు వ్యక్తులు పట్టుబడగా, వారివద్దనుండి ఆరుకోళ్లు, రూ.3700లు నగదు స్వాధీనంచేసుకుని, వారిపై కేసునమోదుచేసినట్టు వివరించారు. కోడిపందాలకు, ఇతర జూదాలకు ప్రజలు దూరంగా ఉండాలని, జూదాలు నిర్వహించినవారిపై కఠినచర్యలు తప్పవని ఎస్ఐ రామకృష్ణ హెచ్చరించారు.

## ఎంతో పసందు..చూపరులకు 'కనువిందు'

### కమ్ముకున్న పొగమంచుతో పులకరించె ఏజన్సీ మనస్సు..!

కొయ్యూరు, ఫిబ్రవరి7, ప్రభాతవార్త



తెల్లారుజామున దర్శనమిస్తున్న దట్టమైన పొగమంచు మనస్సును ఒకింత పులకరింతకు గురిచేసింది. బుధవారం ఉదయం అల్లూరి సీతారామరాజు జిల్లా వ్యాప్తంగా దాదాపు అన్నిప్రాంతాల్లో దట్టమైన పొగమంచు కురియడంతో వాతావరణం కాశ్మీర్‌ను తలపించింది. ఈ పొగమంచు వీక్షించేందుకు ఆహ్లాదకరంగా ఉన్నప్పటికీ తెల్లారుజామున ప్రయాణంచేసిన వాహనచోదకులు దారి కనబడక ఇబ్బందులు పడ్డారు. మంచుతెరలు విడిచేవరకు ప్రయాణాలు ఆపుకోకతప్పని పరిస్తితి ఏర్పడింది. మండలంలోని బూదరాళ్ల, యు.చీడిపాలెం, మఠంభీమవరం, అంతాడ పంచాయితీల్లోని మారుమూల గ్రామాల్లో ఈ పొగమంచు మరింత ఎక్కువగా అలముకుని దర్శనమిచ్చి, చూపరులకు కనువిందు చేసింది.

## చినగదిలి రూరల్ తహశీల్దార్‌గా ఎన్.శివన్నారాయణ

ఆరిలోవ, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త



చినగదిలి రూరల్ తహశీల్దార్‌గా ఎన్.శివన్నారాయణ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. 2017 బ్యాచ్‌కి చెందిన ఈయన విజయనగరం జిల్లా గరివిడి, మన్యం జిల్లా పార్వతీపురంలో పనిచేశారు. గతంలో రూరల్ తహశీల్దార్‌గా పనిచేసిన సనపల రమణయ్య హత్యకు గురైన విషయం తెలిసిందే. రానున్న ఎన్నికల బదిలీలలో భాగంగా ఆయన స్థానంలో ఎన్. శివన్నారాయణను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో బుధవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు.

## తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ మల్లికార్జున

ఆరిలోవ, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త



చినగదిలి రూరల్ తహశీల్దార్ కార్యాలయాన్ని బుధవారం విశాఖ కలెక్టర్ మల్లికార్జున, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ సందర్శించారు. అనంతరం నూతన తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన ఎన్. శివన్నారాయణను కలెక్టర్‌తో పాటు ఆర్డీఓ భాస్కర్‌రెడ్డి కలిసి అభినందనలు తెలిపారు. రెవెన్యూ అధికారులు గాని, సిబ్బందిగాని ఎవరికి భయపడవల్సిన పనిలేదని, భూసంబంధిత విషయాల్లో మధ్యవర్తులను ఎవరిని తహశీల్దార్ కార్యాలయానికి అనుమతించ రాదని, హెచ్చరించారు. పనులు సంబంధించిన వారు దర్శనంబంధీకులు మాత్రమే అనుమతించాలని తెలిపారు. తహశీల్దార్ ఆఫీసు చుట్టు ప్రత్యేక సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి సిబ్బందికి రక్షణ కల్పిస్తున్నట్లు తెలిపారు.

## జూ పార్కులో చింపాంజీ మృతి

ఆరిలోవ, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త



ఇందిరాగాంధీ జంతు ప్రదర్శనశాలలో బుధవారం సాయంత్రం సుమారు 29 సంవత్సరాలు వయస్సుగల చీమ అనే ఆడ చింపాంజీ మృతిచెందిందని జూ క్యూరేటర్ నందని సలేరియా ఒక ప్రకటనలో తెలిపారు. చీమ 2016లో ఇజ్రాయెల్ జూ నుంచి విశాఖ జూ పార్కుకు తీసుకురావడం జరిగిందని, గత కొన్ని రోజులుగా తీవ్రమైన మయోకార్డియల్ ఇన్ఫ్రక్షన్ / కార్డియాక్ అరెస్ట్ కారణంగా చింపాంజీ మృతిచెందిందని జంతు ప్రదర్శనశాల వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ పోస్టుమార్టం నివేదిక సమర్పించినట్లు తెలిపారు. జూలో ప్రస్తుతం మరొక చింపాంజీ ఉందని తెలిపారు.

## ఆశా వర్కర్స్‌పై పోలీసు నిర్బంధాన్ని ఆపాలి సిఐటియు

విశాఖసిటీ, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



ఆశా వర్కర్స్‌కు కనీస వేతనం అమలు చేయాలని, కోవిడ్‌తో మృతి చెందిన వారికి నష్టపరిహారం చెల్లించాలని, సెలవులు ఇవ్వాలని, ప్రమాద భీమాసౌకర్యం కల్పించాలని గురువారం విజయవాడలో ధర్నా చేయాలని ఆశావర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపు నిచ్చింది. ఆశా వర్కర్స్ న్యాయమైన సమస్యలు పరిష్కరించవలసిన ప్రభుత్వం ఎక్కడికక్కడ అరెస్టులు చేసి తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించడానికి సిఐటియు జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. జగనన్న ఆరోగ్య సురక్ష డ్యూటీలో వున్న వారికి విశాఖ, పిహెచ్‌సి డ్యూటీలో వున్న వారికి అరెస్టులు చేసి పోలీసు స్టేషన్లకు బలవంతంగా తరలిస్తున్నారనివారు ఆవేదన వ్యక్తం చేశారు. నోటీసులు ఇచ్చి విజయవాడ వెళ్లవద్దని హెచ్చరిస్తున్నారని ఆశా వర్కర్స్‌కు భయభ్రాంతులకు గురిచేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తున్నారని కనీసవేతనం ప్రజాస్వామిక హక్కులను కూడా గౌరవించడం లేదని అన్నారు. గత 2 ఏళ్ళుగా క్రితం ఆశా వర్కర్స్ సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం సానుకూలంగా ఉందని యూనియన్ నాయకులతో చర్చిస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పటివరకు చర్చలకు పిలవ లేదని ఇక గత్యంతరం లేక ధర్నా చేయాలని రాష్ట్రకమిటీ పిలుపు నిచ్చింది అని చెప్పారు. ఆ పిలుపును విచ్చిన్నం చేయడానికి ప్రభుత్వం చూపిస్తున్న చొరవలో 100 వ భాగం సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తే ఎంతో మేలు జరిగేదని హితవుపలికారు. ఇప్పటికైనా ఈ నిర్బంధాన్ని ఆపి సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నామని ప్రజాస్వామిక వాదులందరూ ఈ నిర్బంధాన్ని ఖండించాలని కోరారు.

## అలరించిన సుమధుర స్వరాలు

జగదాంబ, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

ఘంటసాల సుమధుర స్వరాలు సంస్థ ఆధ్వర్యంలో హామ్ కాలే హాటేలో క్యా హువా శ్రీకన దాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో గాయకుడు,సంస్థ వ్యవస్థాపకుడు పి.టి.ఖాన్ నిర్వహించిన సినీ సంగీత విభావరి అందరిని అలరించింది.ఈ సినీ సంగీత విభావరిలో ఎండి.ఖాన్, భయ్యాశ్రీనివాస్, కెఎల్.రావు, సురేష్‌బాబ్బా, జి.బాని, సత్యనారాయణ, భాగ్యలక్ష్మి, మనువల్లా, గంటిపప్ప, సుజాత, నగ్గర, పి.ప్రసాద్, నాగేశ్వరరావు, రాము, శ్రీదేవిలు పలు తెలుగు, హిందీ చిత్రాల్లోని పాటలను మధురంగా ఆలపించారు. ఈ కార్యక్రమంలో సంగీత అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విశాఖ ఉక్కు అమ్మవానికి ఈవోఐ జారీ చేయలేదు

7వ పేజీ తరువాయి..

మంత్రి చెప్పారు. సేలం స్టీల్ దుర్గాపూర్ స్టీల్ ప్లాంట్ భద్రావతి స్టీల్ ప్లాంట్‌లలో పెట్టుబడుల ఉపసంహారణపై బిడ్డర్లు ఆసక్తి చూపనందుకే ఆయా స్టీల్ ప్లాంట్ విక్రయ ప్రతిపాదనలను ఉపసంహరించుకున్నట్లు మంత్రి వెల్లడించారు. ఏపీలో 32754 టన్నుల ముడి ఇనుము ఉత్పత్తి ఆంధ్రప్రదేశ్‌లో గడిచిన ఐదేళ్లలో 32754 టన్నుల ముడి ఇనుమును ఉత్పత్తి చేసినట్లు కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి ఫగ్గన్ సింగ్ కులస్తే వెల్లడించారు రాజ్యసభలో విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా బదులిస్తూ ఏపీలో 2018-19లో 6933 టన్నులు 2019-20లో 6539టన్నులు 2020-21లో 5898టన్నులు, 2021-22లో 7096టన్నులు ముడి ఇనుము ఉత్పత్తి జరిగినట్లు మంత్రి తెలిపారు. ముడి ఇనుము ఉత్పత్తిలో 2014లో నాల్గవ స్థానంలో ఉన్న ఇండియా 2018లో జపాన్‌ను అధిగమించి ప్రపంచంలోనే రెండవ స్థానానికి చేరిందని మంత్రి తెలిపారు. ఇండియా 2018లో 109.3 మెట్రిక్ టన్నుల ఉత్పత్తితో రెండవ స్థానానికి చేరుకోగా, జపాన్ 104.3 మెట్రిక్ టన్నులు ఉత్పత్తి చేసి 3వ స్థానానికి పడిపోయిందని తెలిపారు. ఇండియా ఐదేళ్లలో ఇనుము ఉత్పత్తిలో 55.7శాతం వృద్ధి సాధించిందని 2013-14లో 81.69 మెట్రిక్ టన్నులు ఉత్పత్తి చేయగా 2022-23 లో 127.20మెట్రిక్ టన్నులు స్టీల్ ఉత్పత్తి చేసిందని తెలిపారు. గత 10ఏళ్ళుగా స్టీల్ ఉత్పత్తిలో ఇండియా 5శాతం సీఐజీఆర్ (కాంపౌండెడ్ మాన్యువల్ గ్రోత్ రేట్) సాధించిందని మంత్రి వెల్లడించారు. స్టీల్ క్రమబద్ధీకరించిన రంగం కావడంతో ఈ రంగం అభివృద్ధికి ప్రభుత్వం ఫెస్లిఇటేటర్‌గా వ్యవహరిస్తుందని జాతీయ స్టీల్ పాలసీ 2017కింద ఆశించిన లక్ష్యాలు చేరుకోవడానికి పలు చర్యలు చేపడుతుందని మంత్రి తెలిపారు.

### తాడేపల్లిగూడెంలో 71.24కోట్లతో అమృత్ పనులు

ఆంధ్రప్రదేశ్‌లోని తాడేపల్లిగూడెంలో కేంద్ర ప్రభుత్వం అమృత్ పథకం కింద 71.24 కోట్లతో చేపట్టిన ప్రాజెక్టులు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం అందించిన సమాచారం మేరకు ఈ ఏడాది డిసెంబర్ నాటికి పనులు పూర్తి కావచ్చని కేంద్ర గృహనిర్మాణ పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి కౌశల్‌కిషోర్ వెల్లడించారు. రాజ్యసభలో విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా జావాబిస్తూ పట్టణంలో పార్కులు, అభివృద్ధికి నాలుగు ప్రాజెక్టులు, నీటి సరఫరాకు 3ప్రాజెక్టులు మంజూరు చేసినట్లు తెలిపారు. పార్కుల అభివృద్ధికి కేటాయించిన నాలుగు ప్రాజెక్టుల్లో మూడు ప్రాజెక్టులు పూర్తికాగా మరో ప్రాజెక్టుకు సంబంధించి కాంట్రాక్ట్ ఖరారైనట్లు తెలిపారు. అలాగే నీటి సరఫరాలకు సంబంధించిన మూడు ప్రాజెక్టుల్లో ఒక ప్రాజెక్ట్‌కు సంబందించి కాంట్రాక్ట్ ఖారారైనట్లు తెలిపారు. అలాగే నిటి సరఫరాలకు సంబందించి మూడు ప్రాజెక్టుల్లో ఒక ప్రాజెక్ట్ పూర్తికాగా మిగిలిన రెండు ప్రాజెక్టులకు కాంట్రాక్ట్ ఖరారు చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందించిన సమాచారం మేరకు భూసేకరణలో జాప్యం కోవిడ్ మహామ్మారి ప్రభావంతో ప్రాజెక్టు పనుల్లో జాప్యం జరిగిందని ఈ ఏడాది డిసెంబర్ నాటికి అభివృద్ధి పనులు పూర్తి కావచ్చని మంత్రి తెలిపారు.

## విశాఖ ప్రజలకు స్థానికులకు అధిక భారమైన

విశాఖపట్నం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

విశాఖపట్నం ప్రజలకు స్థానికులకు అధిక భారమైన అగనంపూడి టోల్ ప్లాజా తొలగింపుకు పార్లమెంట్లో బిజెపీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు డిమాండ్ చేశారు. త్వరలో తొలగిస్తామని కేంద్రమంత్రి నితన్‌గడ్కరీ హామీ ఇచ్చారు.కేవలం ఈ ఏడాదిలోనే హైవేలకు 50000 కోట్లకు పైగా నిధులు మంజూరు చేసినందుకు కేంద్ర ప్రభుత్వానికి అభినందనలు తెలిపారు. విశాఖ సిటీ పాత జాతీయ రహదారిపై ఉన్న అగనంపూడి ప్లాజా వలన స్థానిక ప్రజలపై కొన్ని సంవత్సరాలుగా అధిక భారం పడుతుందన్నారు. సబ్బవరం, అనకాపల్లి మధ్య కొత్త జాతీయ రహదారిని ఇప్పటికే నిర్మించినప్పటికీ అగనంపూడి టోల్ ప్లాజా తీసివేయనుందు వల్ల విశాఖ ప్రజలపై అనవు భారం పుడుతుందని, కనీసం స్థానిక ప్రజలకు కూడా ఎలాంటి మినహాయింపు లేదు అని అన్నారు. ఫలితంగా వారు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు.వీలైనంత త్వరగా చర్యలు చేపట్టి అగనంపూడి టోల్ ప్లాజాను తొలగించాలి డిమాండ్ చేశారు. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి సమాధానం చెబుతూ ఈసందర్భంగా యూపీని ప్రభుత్వ హయాంలో అప్పటి నిబంధనలను అనుసరించి కాంట్రాక్టర్ కు టోల్ ప్లాజా మంజూరు చేయబడింది. నిబంధనలను అనుసరించి అతనికి ఉన్న కాలపరిమితి ముగియడానికి ముందే దీన్ని తొలగించినట్లయితే భారీ స్థాయిలో నష్టపరిహారం చెల్లించాల్సి ఉంటుందన్నారు. కానీ జీవీఎల్ లేవనెత్తిన అంశము సహేతుకమైనందువల్ల స్థానిక ప్రజలు ఈ భారాన్ని తొలగిస్తాము అని వివరించారు.

## మార్చి 1 నుంచి 15వరకు ఇంటర్ పరీక్షలు

విశాఖపట్నం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

జిల్లాలో మార్చి 1 నుంచి 15వరకు ఇంటర్మీడియెట్ పబ్లిక్ పరీక్షలు జరుగనున్నాయని ఇంటర్మీడియేట్ బోర్డు ప్రాంతీయ తనిఖీ అధికారి పి మురళీధర్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఫిబ్రవరి 11నుంచి 20వరకు ప్రాక్టికల్ పరీక్షలు మార్చి 1 నుంచి 15వరకు ఇంటర్మీడియేట్ ధియరి పరీక్షలు జరగనున్నాయని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రథమ సంవత్సరం ధియరి పరీక్షలకు 40,873 మంది విద్యార్థులు ద్వీతీయ సంవత్సరంకు 41,806మంది విద్యార్థులు హాజరు కానున్నారని తెలిపారు. అలాగే ప్రాక్టీకల్స్ కు 32,982మంది విద్యార్థులు హాజరు కానున్నారని తెలిపారు. అలాగే ప్రాక్టీకల్స్‌కు 32,982మంది ఎంపిసి విద్యార్థులు 4,945 మంది బైపిసి విద్యార్థులు హాజరుకానున్నట్లు చెప్పారు. ధియరి పరీక్షల కొరకు 93పరీక్షా కేంద్రాలు ప్రాక్టీకల్స్ కు 150కేంద్రానలు సిద్ధం చేసినట్లు స్పష్టం చేశారు. ధియరి పరీక్షలు ప్రతిరోజూ ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటలవరకు ప్రాక్టీకల్ పరీఓలు ఆయా రోజులలో ఉదయం , మధా ్యహ్నం జరుగుతాయని వివరించారు. విద్యార్థులు గంటా ముందుగా పరీక్షా కేంద్రం వద్దకు చేరుకోవాలని సూచించారు. పరీక్షల నిర్వహణాలో ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి ఈ ప్రక్రియను విజయవంతం గా పూర్తి చేయాలని కోరారు.

### విద్యార్థుల సందేహాల నివృత్తికి 08912567561హెల్ప్ లైన్ ఏర్పాటు:

జిల్లా వ్యాప్తంగా జరగనున్న ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు సందేహాలు ఉంటే నివృత్తి కొరకు కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఏమైనా సాంకేతిక సమస్యలు తలెత్తితే 08912567561 హెల్ప్ లైన్ నెంబర్ కు ఫోన్ చేసి నివృత్తి చేసుకోవచ్చుని పేర్కొన్నారు. ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు ప్రతి విద్యార్థికీ తప్పనిసరిగా హాల్‌టికెట్ మంజూరు చేయాలన్నారు. ప్రాక్టీకల్ పరీక్షల కోసం ప్రత్యేక రుసుం వసూలు చేయరాదన్నారు ఏవరైనా వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈసమావేశంలో డిఇఓ చంద్రకళ, డిఎంహెచ్ఓ ఏపీఈపిడిసిఎల్, ఏపీఎస్ఆర్టిసి, పోస్టల్, పోలీస్ , విద్యాశాఖ ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటులో రిమాండ్ ఖైదీ మృతి

7వ పేజీ తరువాయి..

ఆరోగ్యంగా ఉండేవాడనిజైలు సిబ్బంది కొట్టడం వలనే చనిపోయినట్లు మృతిని బంధువులు కెజిహెచ్ వద్ద అందోళన చేపట్టారు. మరో మూడు రోజుల్లో బెయిల్‌పై విడుదల కావాల్సిన వ్యక్తిపై జైలు సిబ్బంది దారుణంగా కొట్టారని, శరీరంపై గాయాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని, జరిగిన ఘటనపై మెజిస్టీరియల్ ఎంక్వైరీ జరపాలని మృతుడు బంధువులు అందోళన చేపట్టారు.

## కూడళ్ళ ట్రాఫిక్ నియంత్రణ సాంకేతికత వాడాలి

అనకాపల్లి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

ఆధునిక సాంకేతికత ఎక్కువగా ఉపయోగిస్తూ వాహనాల రద్దీ నియంత్రించాలని జిల్లా కలెక్టర్ రవిపట్టణ్ శెట్టి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన రహదారి భద్రతా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా గుండా వెళ్తున్న జాతీయ రహదారిలో ఎక్కువ ప్రమాదాలకు ఆస్కారం ఉన్న బ్లాక్ స్పాట్స్ వద్ద తగిన ముందస్తు భద్రతా చర్యలను చేపట్టాలన్నారు. అనకాపల్లి అచ్చుతాపురం రహదారి అభివృద్ధి వేగంగా చేపట్టాలన్నారు. అచ్యుతాపురం రాంబిల్లి అచ్యుతాపురం ఎలమంచిలి రోడ్లను మరింత అభివృద్ధి చేయాలన్నారు. ఆనందపురం అనకాపల్లి, అనకాపల్లి-రాజమండ్రి జాతీయ రహదారుల్లో కొక్కిరాపల్లి రేగుపాలెం లంకెలపాలెం పులపర్తి పురుషోత్తపురం ఉమ్మలాడ నరసింగపల్లి పలపర్తి ప్రాంతాలలో సిగ్నల్స్ లైటింగ్ మరింత మెరుగు పరచాలన్నారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ సీట్ బెల్ట్ లను ఉపయోగించేలా అందరికీ అవగాహన కలిగించలన్నారు. ప్రతి కూడలిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి తగిన చర్యలు చేపట్టాలన్నారు. పోలీసు సూపరిటెండెంట్ మాట్లాడుతూ పోలీసు రవాణా శాఖ సమన్వయంతో ట్రాఫిక్ ఎక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి తగిన చర్యలు చేపట్టాలన్నారు. రోడ్ల పరిస్థితులు గూర్చి ఆర్ అండ్ బి అధికారులకు తెలియజేసి తగిన మరమ్మత్తులు చేయించాలన్నారు. అంతకు ముందు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లాలో ట్రిఫిక్ నియంత్రణ, ప్రమాదాల పరిరక్షణకు సంబంధించి జిల్లా రవాణా అధికారి ప్రకాష్ రావు వివరాలను తెలియజేశారు. ఈకార్యక్రమంలో అడిషనల్ ఎస్పి విజయభాస్కర్ జిల్లా రవాణా అధికారి ప్రకాషరావు, డిఎంహెచ్వో డాక్టర్ ఏ హేమంత్ డిఆర్ డి ఎ పిడి శశచీదేవి జిల్లా పరిశ్రమల అధికారి జిఎం శ్రీధర్, అనకాపల్లి, పరవాడ డీఎస్పీలు సుబ్బరాజు, సత్యనారాయణ డిపిటిఓ కె పద్మవతి ఆర్ అండ్ బి ఈ.ఈ. రమేష్, ఎన్ హెచ్ ఏ.ఐ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సిబ్బంది రక్షణకు ప్రత్యేక చర్యలు

విశాఖపట్నం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

జిల్లాలో పని చేసే రెవెన్యూ సిబ్బంది రక్షణకు పూర్తిస్థాయిలో ప్రత్యేకమైన చర్యలు తీసుకుంటామని అందరూ ధైర్యంగా విధులు నిర్వహించే విధంగా పని వాతావరనాణాన్ని కల్పిస్తామని జిల్లా కలెక్టర్ డా. ఎ మల్లికార్జున భరోసా ఇచ్చారు. దీనిలో భాగంగా గ్రామీణ తహశీల్దార్ కార్యాలయం వద్ద నిత్యం పోలీసు సెక్యూరిట ఉండేలా నిర్ణయం తీసికున్నామని పేర్కొన్నారు. ఇప్పటికే కార్యాలయ అభివృద్ధి నిమిత్తం రూ. 5లక్షలు కేటాయించామని వాటిలో కొంత మొత్తం వినియోగించి కార్యాలయం ఆవరణలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. ఇటీవల గ్రామీణ తహశీల్దార్ కార్యాలయం పరిధిలో జరిగిన ఘటన నేపథ్యంలో జాయింట్ కలెక్టర్ కె మయూర్‌అశోక్, ఆర్డీవో భాస్కరరెడ్డిలతో కలిసి గ్రామీణ తహశీల్దార్ కార్యాలయాన్ని బుధవారం ఆయన సందర్శించారు. కార్యాలయ అధికారులు వీఆర్వోలు, సర్వేయర్లతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. విధుల నిర్వహణలో అప్పుడప్పుడు క్లిష్టమైన పరిస్దితులు ఎదురువుతాయని వాటిని ధైర ్యంగా ఎదుర్కొని ముందుకు వెళ్లాలని అధికారులు ఎట్టి పరిస్థితుల్లోనూ భయపడవద్దని సిబ్బందిలో ధైర్యం నింపారు. జాయింట్ కలెక్టర్ ఆర్డీవోలతో కలిసి కార్యాలయాన్ని సందర్శించిన ఆయన కాసేపు రెవెన్యూ సిబ ్బందితో మాట్లాడారు. తాజా ఘటనలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన స్పందిస్తూ విధుల నిర్వహణలో నిష్పక్షపాతంగా వ్యవహరించాలని కర్తవ్యాలను విధిగా నిర్వహించాలని కర్తవ్యాలను విధిగా నిర్వహించాలని చెప్పారు. కార్యాలయ పనులు నిమిత్తం ఎవరినీ ఇంటికి ఆహ్వానించవద్దని హితవు పలికారు. గ్రామీణ పరిధిలో జరిగే కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని పూర్తి స్థాయి రక్షణ చర్యలు చేపడతామని పేర్కొన్నారు. కార్యాలయ ఆవరనలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. వీర్వోలంతా ఒక చోట విధులు నిర్వహించుకునేందుకుఅనువుగా ప్రత్యేక కౌంటర్ ఏర ్పటు చేస్తామని త్వరలోనే కార్యాలయానికి ఆధునికీరణ పనులు చేపడతామని మల్లికార్జున పేర్కొన్నారు. కారా ్యలయం సందర్శన అనంతరం మీడియా తో కలెక ్టర్ మాట్లాడారు. ఇటీవల జరిగిన పరిణామాలపై స్పందించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె మయూర్ ఆశోక్, భీమిలి ఆర్డివో భాస్కరరెడ్డి స్దానిక రెవెన్యూ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇలా మాట్లాడడానికి సందీప్ ఎంత ప్యాకేజీ తీసుకున్నారు..

మిగతా 8లో

జరిగిందని వివరించారు. గతంలో ప్రభుత్వాలు అడ్డుపెట్టుకుని మీరు భూకబ్జాలు చేశారు అని తెలిపారు. అవాస్తవాలు మాట్లాడితే వార్డులో అడుగు కూడా పెట్టనీవ్వం అని హెచ్చరించారు. మా హాయాంలో ఎన్ని రోడ్లు వేసామో మీరు స్వయంగా చూడండి అని అన్నారు. ఋషికొండ బోడి గుండు చేశామని అంటున్నారు....జగన్మోహన్‌రెడ్డి 9ఎకరాల్లో భవనాలు నిరి ్మంచి అభివృద్ధి చేసి చూపిస్తున్నారు. సందీప్ ఎమ్మెల్యే సీటు కోసం తప్ప ప్రజల కోసం పాదయాత్ర చేయటం లేదన్నారు. మీకు అసలు సీటు ఇస్తారో లేదో తెలుసుకోండి అని ఎద్దేవా చేశారు. 5వ వార్డు అధ్యక్షులు ఈసందర్భంగా స్పందిస్తూ ఈ 9వ వార్డుల తిరగడానికి సందీప్ ఖాళీగా ఉన్నట్టు ఉన్నారు. పవన్‌కళ్యాణ్ పిలవనట్టు ఉన్నారు. అందుకే తిరగుతున్నారు. అలాంటి వ్యక్తి వచ్చి ముత్తంశెట్టి శ్రీనివాసరావు కోసం మాట్లాడటం హాస్యాస్పాదం గా వుందన్నారు. అధికారంలో కి వచ్చిన నాటి నుంచి నేటి వరకు నిత్యం ప్రజల్లో ఉండే వ్యక్తి భమీలి నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అని వివరించారు. చంద్రబాబు గంజాయి కోసం మాట్లాడటం హాస్యాస్పదంగా ఉంది.. గతంలో ఆ పార్టీ నేతలే విమర్శలు చేసుకున్నారు. ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ కోసం మాట్లాడుతున్నారు. కదా గతంలో ఎన్నడూ ఎందుకు మాట్లాడలేదు అని అన్నారు. సందీప్ కి గాని వారి గాలీ బ్యాచ్‌కి అవంతి కొరకు మాట్లాటే హక్కు లేదన్నారు. రానున్న ఎన్నికల్లో మళ్ళీ అవంతి శ్రీనివాసరావు పోటీ చేస్తారు....ఆయనే గెలుస్తారు అని అన్నారు. 7వ వారు అధ్యక్షులు పోతిన శ్రీనివాస్ కామెంట్స్ చేసిన నేపథ్యంలో అవంతి అంటే అభివృద్ధి అభివృద్ధి అంటే ముత్తంశెట్టి అన్నారు. గత ప్రభుత్వ హాయాంలో ఎప్పుడైనా వార్డులో పర్యటన చేశారా అని ప్రశ్నించారు. మీకు దమ్ముంటే వార్డులో ఎక్కడికి వెళ్ధాం రండి సవాళ్లు విసిరారు. నిన్న కాక మొన్న వచ్చి మాట్లాడటం కాదు ఏదైనా మాట్లాడితే దమ్ము ధైర్యం ఉండాలి అని 99శాతం సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత జగన్మోహన్‌రెడ్డికి చెందింది. మీకు అసలు టికెట్ వస్తదో లేదో తెలియదు మీరు కూడా ముత్తంశెట్టి కోసం మాట్లాడుతున్నారు!.. 8వ వార్డు కార్పొరేటర్ లొడగల అప్పారావు మాట్లాడుతూ గతంలో ఎమ్మెల్యేగా పోటీ చేశారు. కనుకనే సందీప్ అనే వ్యక్తి తెలిసింది. లేదంటే ఎవరికి కూడా తెలియదు అని గత ప్రభుత్వాలలో వైద్యాన్ని పూర్తిగా నిర్వీర్యం చేశారు అని తెలిపారు. ఆరోగ్య సురక్ష, పెట్టీ పేద ప్రజల వద్దకు వైద్యాన్ని తీసుకుని వెళ్లారు. అవంతి తప్పు చేయరు మమ్మల్ని తప్పు చేయనివ్వరు అని తెలిపారు. నియోజకవర్గంలో అభివృద్ధి చేసిన అవంతి నీ ఇలా మాట్లాడటం సరైనదది కాదు... అభివృద్ధి జరిగిందో లేదో ప్రజలకు తెలుసు మాపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారు. మీ ప్రభుత్వం అసలు అధికారంలోకి వస్తుందా...??? చప్పినవి కాకుండా చెప్పనవి కూడా రాష్ట్రంలో సంక్షేమాన్ని చేసి చూపించిన ఘనత జగన్మోహన్‌రెడ్డి చెందింది. 6వ వార్డు పోతీన ప్రసాద్ కామెంట్స్ సందీప్ అనే వ్యక్తి తప్పుడు మాటలు మాట్లాడుతూ 2019నుంచి జనసేన లో ఉన్నాను అని చెప్పుకుని తిరుగుతున్నారు. ఏనాడూ కూడా ప్రజల సమస్యలు కోసం పోరాడకుండా ఇప్పుడు వచ్చి మాట్లాడుతున్నారు అని ఎద్దేవా చేశారు. మీ స్థాయి తెలుసుకుని మాట్లాడండి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో 128సచివాలయలు పూర్తి చేసిన ఘనత ముత్తంశెట్టి కి దక్కుతుందన్నారు. ఎదో సభలు పెట్టీ పిచ్చి కూతలు కూయటం సరికాదు అని మా ఎమ్మెల్యే పై నీ స్థాయిని మార్చిపోయి మాట్లాడుతున్నారు. మీ సీటు కోసం మీరు ప్రాకలాడుతున్నారు. సింహాచలం ట్రస్ట్ బోర్డు మెంబర్ కృష్ణమూర్తి పాత్రుడు కామెంట్స్ అభివృద్ధి కోసం ప్రతిపక్షాలు అవాకులు చవాకులు మాట్లాడుతున్నారన్నారు. అభివృద్ధిపై వేదిక మీరు సిద్ధం చేస్తారా లేక మమ్మల్ని చేయమంటారా అని అన్నారు. సందీప్ అనే వ్యక్తి రాజకీయాల్లో ఓనమాలు నేర్చుకుంటున్నారు. భీమిలి లో బీసీల కు గత ప్రభుత్వంలో ఎన్ని పదవులు ఇచ్చారో వివరించారు.

## దక్షిణకోస్తా రైల్వే ఏర్పాటుకు...

7వ పేజీ తరువాయి..

ఇస్తున్నారు. వాస్తవానికి జోన్ కార్యాలయం ఏర్పాటు కోసం వైర్లస్ కాలనీలో శంకుస్థాపన ఏర్పాట్లు పూర్తి చేశారు. అర్ధాంతరంగా నిర్మాణపనులు ప్రారంభించకుండా నిలిపివేశారు. భువనేశ్వర్ కేంద్రంగా ఏప్రిల్ 1, 2003లో ఈస్ట్‌కోస్ట్ జోన్ ఆగ్నేయ రైల్వే నుంచి విడిపోయి ప్రత్యేకంగా ఏర్పాటైంది. ఈ జోన్ ఏర్పాటు చేసినప్పుడు హౌసింగ్ బోర్డు కాలనీలో ఇంటి సముదాల్లో జనరల్ మేనేజర్ నుంచి కిందిస్థాయి అదికారుల వరకు కూర్చుని విదులు నిర్వహించేలా ఏర్పాటు చేశారు. పదేళ్ళ తరా ్వత పూర్తిస్థాయి భవనంలోకి మారింది. ఈస్ట్‌కోస్ట్ జోన్ సుమారు 20 ఎకరాల్లో నిర్మితమైనట్టు తెలుస్తుంది. దీనిలోనే రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు (ఆర్ఆర్‌బి) కూడా నిలయమై ఉందని రైల్వే వర్గాలు చెబుతున్నాయి. వాస్తవాలు ఇంతలా ఉంటే విశాఖ కేంద్రంగా ఏర్పాటు కానున్న దక్షిణకోస్తా రైల్వే (ఎస్‌సిఒఆర్)కు మాత్రం 50 ఎకరాలు ఎందుకు అవసరమో వాల్తేరు డివిజన్ అదికారలు తెలపాల్సి ఉంది. ఈస్ట్‌కోస్ట్ రైల్వే ఏర్పాటు సమయంలో ఖుర్ధా డివిజన్ మాత్రమే ఈస్ట్‌కోస్ట్‌కు కేటాయించారు. అనంతరం విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం రోడ్డు వరకు పరిదిని విస్తరించారు. అంటే జోన్ ఏర్పాటు చేయాలని కేంద్రం అనుకుంటే ఎవరి ప్రమేయం లేకుండానే చేయడానికి అనుకూలంగా ఉంది. ఈ వాస్తవాలను వాల్తేరు డివిజన్ అదికారులు కప్పిపుచ్చుతూ వాల్తేరు డివిజన్ వద్ద జోన్ కార్యాలయ నిర్మాణానికి అనువైన స్థలం రాష్ట్ర ప్రభుత్వం కేటాయించడం లేదంటూ మెలికపెట్టే ప్రయ త్నం చేస్తున్నారు. ఒరిసా అదికారులకు విశాఖ మెట్రోపాలిటిన్ నగరంలో అవసరమై వసతులు, పిల్లలకు విద్య, ఇతర సదుపాయాలన్నీ లబించడంతో అదికారులు జోన్ ఏర్పాటుకు మొగ్గు చూపడం లేదని తెలుస్తోంది. వాల్తేరు డివిజన్‌ను పూర్తిగా విజయవాడ డివిజన్‌లో విలీనం చేయడంతో రాయఘడ కొత్తగా డివిజన్‌గా ఏర్పడనుంది. అంటే విశాఖలో ఉన్న డిఆర్ఎం కార్యాలయం రాయఘడకు తరలిపోవాల్సి ఉంది. దీంతో ఉన్నతాదికారులంతా రాయఘడకు తరలివెళ్ళాల్పి ఉంది, అలాగే ఉద్యోగులు కూడా రయఘడకు వెళ్ళా ల్సి ఉంది. వీరి వ్యక్తిగత అవసరాలను చూపించకుండా జోన్ కార్యాలయనికి అవసరమైన స్థలం ఇవ్వడం లేదని గొప్ప సాకును రైల్వే ఉన్నతాదికారులు డిల్లీకి సమాచారాం పంపడంపై రాజకీయ ప్రముఖులు ప్రశ్నిం చాల్సి ఉంది. రాయఘడకు వాల్తేరు డివిజన్ తరలిపోతే ప్రస్తుతం ఉన్న డిఆర్ఎం కార్యాలయం జనరల్ మేనేజర్ లేదా ఆర్ఆర్‌బి కార్యాలయాలకు వినియోగించే అవకాశాలున్నాయి. అంతేకాకుండా విశాఖ కేంద్రంగా దక్షిణకోస్తా జోన్ కార్యాలయాలు నిర్మించడానికి 20 ఎకరాలు లోపుల స్థలం అవసరం పడుతుంది. కాన్వెంట్ జంక్షన్ నుంచి జ్ఞానాపురం మీదుగా కంచరపాలెం వరకు వందల ఎకరాలు అందుబాటులో ఉన్నాయి. రెండు ఫాట్ ఫాంలు నిర్మించగా అవసరమైన ఆధునాతన ఏర్పాట్లు పూర్తిచేయగా కూడా జోన్‌కు అవసరమైన భవంతులు నిర్మించేందుకు అవసరమైన స్థలం అందుబాటులో ఉంది. అలాగే డిఆర్ఎం కార్యాలయం వెనుక వైర్‌లెస్ కాలనీలో కూడా సుమారు ఏభై ఎకరాల స్థలం అందుబాటులో ఉంది. వీటిని రైల్వే అదికారులు దాచి పెడుతున్నారు. ఎన్నికలు సమీపంలో ఉండటంతో ఈ సమస్యను మరో రెండు నెలలు వాయిదా పద్దతిలో నెట్టుకొస్తే మరో ఐదేళ్ళు జోన్‌పై ఎంత మాట్లాడినా ఫలితం ఉండదన్న వాస్తవాన్ని రైల్వే అదికారులు గుర్తిం చారు. దీంతో విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ ముందుకు వెళ్ళేలా లేదు. దీనిపై ఎన్నికల ముందే రాజకీయ ప్రముఖులంతా పార్టీలకు అతీతంగా కేంద్రంపై ఒత్తిడి తీసుకొస్తే ఎక్కడో ఒకచోట జోన్ ఏర్పాటుకు శంకు స్థాపన చేయడం, నిర్మాణాలకు నిదులు విడుదల జరిగేలా చేయాల్సిన బాధ్యత రాజకీయ ప్రతినిధులపై ఉంది.

## విశాఖలో దారుణం

విశాఖపట్నం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త



విశాఖలో బుధవారం మరో దారుణం చోటు చేసుకుంది. ఆరేళ్ల వయ్యస్సున్న బాలికపై 14 ఏళ్ల బాలుడు మూడ్రోజులుగా లైంగిక దాడికి పాల్పడుతున్నట్లు తేలింది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఇసుకతోట కృష్ణుడి గుడి సమీపంలో నివసిస్తున్న కూలీ దంపతులకు ఆరేళ్ల కుమార్తె ఉంది. మరో కూలీ దంపతులు కుమారుడు (14) స్థానిక పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్నాడు. మూడ్రోజులుగా ఎవరికి అనుమానం రాకుండా బాలికను ఇంటి మేడమీదకు తీసుకు వెళ్లి లైంగిక దాడికి పాల్పడుతున్నాడు. బుధవారం బాలిక తల్లి ఆ దృశ్యాన్ని చూసి నిర్ఘాంతపోయింది. బాలికను ఓదార్చి ప్రశ్నించగా జరిగిన విషయాన్ని తన తల్లికి చెప్పింది. దీంతో బాధితురాలి తల్లి ఎంవిపి సిఐ సంజీవరావుకు ఫిరా ్యదు చేసింది. బాలికను వైద్య పరీక్షలకు తరలించి, కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మైనర్లకు సంబంధించిన విషయాలు కావడంతో పోలీసులు ఈ విషయాన్ని కాస్త గుట్టుగా ఉంచారు.

## సిమ్మన్న కారాకథలు సామాజిక వాస్తవికత గ్రంథం ఆవిష్కరణ



జగదాంబ, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

ఆచార్య వెలమల సిమ్మన్న రాసిన కారాకథలుసామాజిక వాస్తవికత అనే గ్రంధాన్ని ఆకాశవాణి విశాఖపట్నం కార్యక్రమాల విభాగాధిపతి పివిరాంగోపాల్ ఆకాశాణి విశాఖపట్నం కేంద్రంలో ఆవిష్కరిం చారు. రాంగోపాల్ మాట్లాడుతూ కారా వైవిద్యాన్ని విశిష్టతను వివరించారు. కారా రాసిన సంకల్పం కథ చాలా గొప్పదని కొనియాడాం ఆచార్యసిమ్మన్న ఈ గ్రంధాన్ని ఆకాశవాణి విశాఖపట ్నం పూర్వ ఎనౌన్సర్ డాక్టర్ కానేటి మధుసూధన్‌కు అంకితం ఇచ్చారు.మధుసూదన్ కారా సుప్రసిద్ధ కథకులని ప్రశంసించారు. ఆచార్య సిమ్మన్నకు కృతజ్ఞుతలు తెలిపారు. గ్రంథకర్త సిమ్మన్న మాట్లాడుతూ కారా కథల గొప్పతనాన్ని వివరించారు.ఈసభలో ముఖ్యఅతిథిగా ఆంధ్రవిశ్వకళాపరిషత్ తెలుగువిభాగం ఆచా ర్యులు కొండపల్లి సుదర్శన్ రాజు మాట్లాడుతూ సిమ్మన్న అనేక రచనలు రాసి తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేసారని కొనియాడారు. విశిష్ట అతిథిగా ఆకాశవాణి విశాఖపట్నం సీనియర్ అనౌన్సర్ డాక్టర్ బండి సత్యనారాయణ మాట్లాడుతూ సిమ్మన్న ఇంకా మంచి మంచిగ్రంథాలు రాసి విద్యార్లుకు పరిశోధకులకు ఆచార్యులకు ఉపయోగపడాలని అన్నారు. ఆత్మీయ అతిధిగా విచ్చేసినుప్పల అప్పలరాజు (అరసరం ప్రధానకార్యదర్శి) గ్రంథకర్త సిమ్మన్నను ఘనంగా సత్కరించి, కార కథల్లో సామాజిక వాస్తవి కతను గురించి విపులీకరించారు. మరో ఆత్మీయత అతిధి (విశాఖ సంస్కృతి మాస పత్రిక సంపాదకులు) శిరేల సన్యాసిరావు, మధుని సిమ్మన్నను అబినందించారు. ఇంకా ఈ సభలో రాంభట్ల నృసింహాశర్మ, డాక్టర్ మోకా ప్రతాప్,బేతరామసూర్యప్రకాష్, ఎన్.సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్ర రాష్ట్రానికి ప్రమాదకరమైన వ్యక్తి వైఎస్ జగన్మోహన్ రెడ్డి...

### పేటలో నాగేంద్రబాబుకు స్వాగతం...



పాయకరావుపేట, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

జిల్లా పర్యటనలో భాగంగా మండలంలోని గుంటపల్లి గ్రామంలో ఉన్న అనకాపల్లి పార్లమెంట్ జనసేన పార్టీ నాయకులు గెడ్డం బుజ్జి నివాసానికి బుధవారం ఉదయం జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణిదల నాగేంద్రబాబు వచ్చారు బుజ్జి నాయకత్వంలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు జిల్లా పార్టీ అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబుతోపాటు పలువురు పాయకరావుపేట ఘన స్వాగతం పలికారు. అనంతరం ముఖ్య కార్యకర్తలతో నాగబాబు మాట్లాడుతూ ఆంధ్ర జాతికి ప్రమాదకర వ్యక్తి జగన్మోహన్ రెడ్డి పార్టీ వైసిపి అని విమర్శించారు. కరోనా వైరస్ తరువాత వచ్చిన వైరస్ వైసిపినే అన్నారు. ఆ వైరస్‌ను ఆంధ్రప్రదేశ్ నుండి సమూలంగా నిర్మూలించే వ్యాక్సిన్ జనసేన, టిడిపి మాత్రమేనన్నారు.



పవన్ కళ్యాణ్‌పై వ్యక్తిగత దూషణలు తప్ప వైసిపి ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి పెట్టారా అని ప్రశ్నించారు. విశాఖ రాజధాని అని ఇప్పుడు వై.సి.పి భూ కబ్జాల కోసం ఆర్థిక రాజధాని అని చెప్పాలా? విశాఖకు రాజధాని హోదా ఎప్పటినుండో ఉందన్నారు. పాయకరావుపేటకు డిగ్రీ కళాశాల లేకపోవడం దురదృష్టకరం అన్నారు. పాయకరావుపేట నియోజకవర్గ పరిధిలోని సమస్యలపై నాకు అవగాహన ఉందన్నారు. యువతకు ఉపాధి కల్పించకపోవడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. పవన్ కళ్యాణ్ తన 20 ఏళ్ల జీవితాన్ని ప్రజల కోసం అంకితం ఇచ్చిన వ్యక్తి, తన వ్యక్తిగత జీవితంను వదిలి ప్రజల కోసం బాధ్యత తీసుకోవడం సామాన్య విషయం కాదన్నారు. సాధారణ జీవితం గడుపు తున్న మనందరి ఆశయంతో నడుపుతున్న జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ కష్టం వర్ణనాతీతం అన్నారు. పవన్ కళ్యాణ్ కోసం నేను ఏమి చేయడానికి అయినా రెడీ అని తెలిపారు. అధికారం ఉంటే కొందరు ప్రముఖులకు, ప్రజలకు సర్వీస్ చేసే అవకాశం వస్తుంది. అద్భుతం జరిగేటప్పుడు అందరూ సహకరించాలని కోరారు. ఏపీలో తండ్రిని చూసి తనయుడుని గెలిపిస్తే ఎంత విధ్వంసం జరిగిందో అందరికీ తెలుసన్నారు. పవన్ కళ్యాణ్‌కు ఓటు వేసే ముందు మమ్మల్ని చూసి కాకుండా భావితరాల భవిష్యత్‌ను మీ బిడ్డలను చూసి పవన్ కళ్యాణ్‌కు ఓటెయ్యండని ప్రజలకు పిలుపు నిచ్చారు. అధికార అహంకారం ఉన్న వైసిపిని గద్దెదించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తెలంగాణాను తెచ్చిన కేసిఆర్‌నే అక్కడ ప్రజలు ఓడించారు. అలాంటిది ఎటువంటి అభివృద్ధి చేయని వై.సి.పిని గెలిపిస్తారా? అని ప్రశ్నించారు. ఏ స్వార్థంలేని పవన్ కళ్యాణ్ వంటి వ్యక్తిని ఎన్నుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గెడ్డం బుజ్జి ముందుగా మాట్లాడుతూ పాయకరావుపేట రాజకీయ ముఖచిత్రాన్ని ఉన్న పలు సమస్యలను ఆయన దృష్టిలో పెట్టారు. ఈ సమావేశంలో జనసేన ఉత్తరాంధ్ర జిల్లాల ఇంచార్జ్ సుందరపు సతీష్ కుమార్, యలమంచిలి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సుందరపు విజయ్‌కుమార్, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్తు, జనసేన రాష్ట్ర మీడియా కన్వీనర్ అజయ్, మాజీ ఎమ్మెల్సీ అంగూరి లక్ష్మి శివ కుమారి, పాయకరావుపేట, నక్కపల్లి ఎస్.రాయవరం, కోటవురట్ల యగదాసు నానాజీ, వెలగా సుధాకర్, పప్పల శివ, సింగంపల్లి శ్రీను, పాయకరావుపేట పట్టణ అధ్యక్షులు ఆచంట దొర సహ జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పలువురు పాల్గొన్నారు.

## ఎన్నికల మేనిఫెస్టోలో పాత పెన్షన్ హామీ చేర్చాలి..

### యుటిఎఫ్ ఆధ్వర్యంలో పోస్ట్ కార్డ్ ఉద్యమం..

నక్కపల్లి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త



యుటిఎఫ్ విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి టి.ఆర్.అంబేద్కర్ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం పెందుర్తి మండలంలో శాంతి నగర్ హైస్కులులో పోస్ట్ కార్డ్ క్యాంపెయిన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టి.ఆర్. అంబేద్కర్ మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో రాజకీయ పార్టీలు వారి మేనిఫెస్టోలో పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరణ చేస్తామని, అధికారంలోకి వచ్చిన వెంటనే చేసే తొలి సంతకాలలో ఓపిఎస్ ఒకటిగా ఉంటుందని స్పష్టమైన హామీ ఇచ్చినవారికి రానున్న ఎన్నికలలో మా కుటుంబాల మద్దతు ఇవ్వాలని నిర్ణయించుకున్నామని తెలియజేస్తూ ఉపాధ్యాయులు ప్రధాన పార్టీల అధ్యక్షులకు పోస్ట్ కార్డ్ క్యాంపెయిన్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ సీనియర్ నాయకులు సీతామహాలక్ష్మి, మండల సహధ్యక్షురాలు శోభారాణి, చిన గదిలి మండల ప్రధాన కార్యదర్శి పద్మావతి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## బల్క్ డ్రగ్స్ పరిశ్రమ ఏర్పాటుతో మత్స్యకారులకు తీవ్ర నష్టం



నక్కపల్లి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

బల్క్ డ్రగ్స్ పరిశ్రమ ఏర్పాటుతో మత్స్యకారులకు తీవ్ర నష్టం జరుగుతుందనీ జాతీయ మత్స్యకార సంఘం రాష్ట్ర అధ్యక్షులు మోసా అప్పలరాజు అన్నారు. బుధవారం రాజయ్యపేటలో మండల అధ్యక్షులు వాసుపల్లి శివ అధ్యక్షతన ఏర్పాటు జరిగిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు మోసా అప్పలరాజు మాట్లాడుతూ పార్టీలు ప్రక్కన పెట్టి మత్స్యకారులంతా ఒక్కటై సమస్యలపై పోరాటాలు చేయాలన్నారు. భవిష్యత్తులో పాయకరావుపేట నియోజక వర్గంలో తీర ప్రాంతం వెంబడి పలు కాలుష్య పరిశ్రమలు రావటం జరుగుతుందనీ, వీటిని అడ్డుకోవాలని అన్నారు. ఈ ప్రాంతంలో బల్క్ డ్రగ్స్ పరిశ్రమకు ఏర్పాటుకు ప్రభుత్వం చొరవ చూపిందనీ, మత్స్యకారులు ఇప్పటికే ఇక్కడ నెలకొల్పిన పరిశ్రమ కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఏ ప్రభుత్వం మత్స్యకారుల మొరను పట్టించుకునే స్థితిలో లేవని, పార్టీలకు మత్స్యకారులు కేవలం ఓటర్స్ గుర్తు ఉంటున్నారు తప్ప మా మత్స్యకారులా సంక్షేమ కోసం రాజకీయ పార్టీలు చెప్పే మాటలు పొంతన లేవన్నారు. మత్స్యకారులను పై దృష్టిలో వుంచి బల్క్ డ్రగ్స్ లాంటి కంపెనీలకు అనుమతులు ఇవ్వకూడదనీ తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ మత్స్యకార సంఘం రాజయ్యపేట గ్రామ శాఖ అధ్యక్షుడిగా ఎం.ప్రసాద్‌ను నియమిస్తూ నియామక పత్రాని అందజేశారు. మత్స్యకారుల సమస్యలపై పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ మత్స్యకార సంఘం జిల్లా అధ్యక్షులు కొవిరి వెంకటెష్, నియోజకవర్గ కన్వీనర్ పిక్కి కోదండరావు, ఎరిపిల్లి అప్పలరాజు, మండల వర్కింగ్ అధ్యక్షులు సిరిపిల్లి అప్పలరాజు, పిక్కి గంగరాజు, కోడ ఆదిరాజు, దోని గొపి, అమ్మోరియ్య తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర పథకాలతో పేదలకు మేలు

గాజువాక, ఫిబ్రవరి 7,ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ఉద్దేశ్యమని గాజువాక బీజేపీ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు అన్నారు. జీవీఎంసీ 66వ వార్డు, బీసీ రోడ్డు, యూనియన్ బ్యాంక్ వద్ద బుధవారం జరిగిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోదీ అమలు చేసిన ప్రతి పథకం పేదల దరి చేరిందన్నారు. పథకాల పట్ల ప్రజల్లో చైతన్యం తెస్తున్నామని చెప్పారు. కేంద్రం అనేక పథకాలకు నిధులు కేటాయిస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం దానిని ప్రజలకు తెలియజేయడం లేదన్నారు. ఉజ్వల పథకం ద్వారా ఉచిత గ్యాస్ కనెక్షన్లు, ఆయుష్మాన్ భారత్ కార్డు ద్వారా దేశ వ్యాప్తంగా వైద్యం పొందేలా పథకాన్ని అమలు చేశారన్నారు. పీఎం విశ్వకర్మ యోజన పథకం పేదలకు గొప్ప వరంలాం టిదని పేర్కొన్నారు. జల్ జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి కుళాయి కనెక్షన్లు ఇస్తున్నట్లు తెలిపారు. 2047 నాటికి దేశం ఆర్థికంగా మొదటి స్థానంకి చేరుకోనుందని తెలిపారు. ముద్ర రుణాలను, పీఎం స్వానిధిని ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళలు ఆర్థికంగా నిలద్రొక్కుకోవ దానికి కేంద్ర పథకాలు ఎంతగానో దోహదపడతాయని చెప్పారు. దువ్వాడ రైల్వే స్టేషన్ 26 కోట్లతో ఆధునీకరణ జరుగుతుంది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం భూములు కేటాయించకపోవడం వలనే రైల్వే జోన్ సాధ్యపడ లేదన్న విషయాన్ని ప్రతిఒక్కరు గుర్తించాలన్నారు. దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలంటే మరోసారి ప్రధానిగా మోదీ రావాలనేది ప్రజలందరి ఆకాంక్ష అని తెలిపారు. కార్యక్రమంలో జీవీఎంసి సిబ్బంది వనజా, రాము, మెడికల్ ఆఫీసర్ మానస, పోస్టల్ డిపార్‌మెంటు ఆఫీసర్ శ్రీనివాసరావు రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## రమాబాయి అంబేద్కర్ జీవితం ఆదర్శనీయం



గాజువాక, ఫిబ్రవరి 7,ప్రభాతవార్త

రమాబాయి అంబేద్కర్ జీవితం అందరికీ ముఖ్యంగా మహిళలకు ఆదర్శప్రాయం అని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి అన్నారు. మల్కాపురం సెయింట్ ఆన్స్ కళాశాలలో రమాబాయి అంబేద్కర్ జయంతి సందర్భంగా బుధవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె ముఖ్య వక్తగా మాట్లాడుతూ రమాబాయి అంబేద్కర్ 1898 ఫిబ్రవరి 7వ తేదీన జన్మించారని, ఎనిమిదేళ్ల వయసులోనే డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌ను వివాహం చేసుకున్నారని అన్నారు. ఆమెకు కలిగిన ఐదుగురు సంతానంలో ఒక్క యశ్వంత్ మాత్రమే బ్రతికారని, మిగిలిన నలుగురు పిల్లలు చిన్న వయసులోనే మరణించారని, దళిత ఉద్యమంపై దృష్టి పెట్టి తన బిడ్డలని త్యాగం చేసిన మహనీయురాలు రమాబాయి అంబేద్కర్ అని అన్నారు. అంబేద్కర్‌కు ఆమె అన్ని విధాలా చేదోడు వాదోడుగా ఉంటూ, దళిత ఉద్యమాన్ని ముందుకు నడిపారని అన్నారు. ఆమె అతి చిన్న వయస్సులోనే 1935లో తన 37వ ఏట మరణించారని అన్నారు. బతికిన కొద్ది కాలంలోనే త్యాగ పూరితమైన జీవితాన్ని గడిపిన రమాబాయి అందరికీ స్ఫూర్తి ప్రదాత అని ఆమె అన్నారు. జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రామ్ అధికారి వై.అనసూయాదేవి, గ్రంథాలయాధికారి జి.శిరీష, అధ్యాపకులు శాంతి, లక్ష్మీదేవి, సలోమి తదితరులు రమాబాయి జీవితంపై ప్రసంగించారు. విద్యార్థినిలు, జాతీయ సేవా పథకం వాలంటీర్లు పాల్గొన్నారు.

## జీకేవీధి మండలంలో బాబుకి ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం

### ఐదు సంవత్సరాల వైసిపి పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదు : విశాఖ ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి కొట్టగుల్లి సుబ్బారావు



గూడెంకొత్తవీధి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

ఐదేళ్ల వైసిపి ప్రభుత్వ పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదని విశాఖ ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి కొట్టగుల్లి సుబ్బారావు అన్నారు. బుధవారం జీకేవీధి మండలంలో లక్కవరపుపేట, పెదవలస పంచాయితీలో బాబుకు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ అనే కార్యక్రమం ఆయన ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5సం.ల జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్ర ప్రజలకు ఒరిగిందేమీ లేదని గిరిజన సబ్ ప్లాన్ నిధులు ఖర్చు పెట్టకుండా ఐటీడీఏ పాలకవర్గం సమావేశం జరపకుండా గిరిజనులకు అణగదొక్కుతున్నారని ఆయన అన్నారు. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత యువతకు భవిష్యత్తు లేకుండా పోయిందని ఆంధ్ర రాష్ట్రంలో ఎవరిని అడిగిన రాజధాని ఏదో చెప్పలేని పరిస్థితిలో రాష్ట్ర పరిస్థితి దిగజార్చిన ఏకైక ముఖ్యమంత్రిగా చరిత్రలో జగన్మోహన్ రెడ్డి నిలిచిపోతారని ఎద్దేవా చేశారు.రాబోయే 2024 సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అధినేత ప్రజల సంక్షేమం కోరే మహానేత నారా చంద్రబాబు నాయుడు ని అఖండ మెజారిటీతో గెలిపించేందుకు పార్టీ శ్రేణులు అందరూ కలిసికట్టుగా మూకుమ్మడిగా కృషి చేయాలని ఆయనన్నారు. అనంతరం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మొట్టడం రాంబాబు నేత్ర చికిత్స కోసం రూ. 5వేల, లక్కవరపుపేట సీనియర్ నాయకులు శెట్టి రామారావు సతీమణి కిడ్నీ సమస్యతో బాధపడుతుందనే విషయాన్ని తెలుసుకుని వైద్య ఖర్చుల నిమిత్తం రూ.5వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో జీకేవీది నాయకులు ముక్కలి మహేష్, ముక్కలి కళ్యాణి, దేవరపల్లి సర్పంచ్ బుజ్జిబాబు, సీనియర్ నాయకులు రామకృష్ణ, కంకిపాటి గోపాల్, పోతురాజు రాంబాబు, శెట్టి రామారావు, పెదవలస నాయకులు పంద్ర నూకరాజు, యామని శ్రీను, పాడేరు మాజీ సర్పంచ్ పిన్ అయ్యా దొర, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు వినోద్, వార్డు మెంబర్ గోపాల్, నూకాలమ్మ, మాజీ సర్పంచ్ బాబురావు, శ్రీనివాస్, నారాయణ పడాల్, భారీగా పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## పోలీసుల అదుపులో ఆశా కార్యకర్తలు

యలమంచిలి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త



యలమంచిలి రైల్వే స్టేషన్‌లో ఆశా కార్యకర్తలను యలమంచిలి టౌన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నేడు విజయవాడలో ధర్నా చౌక్‌లో జరగబోవు ఆశా కార్యకర్తలు ధర్నా కార్యక్రమానికి వెళుతున్న ఎస్.రాయవరం, యలమంచిలి మండలాలకు చెందిన నలుగురు ఆశా కార్యకర్తలను యలమంచిలి రైల్వే స్టేషన్లో ముందస్తు అరెస్టు చేయడం జరిగిందని సర్కిల్ ఇన్స్పెక్టర్ గఫూర్ తెలియజేశారు. పట్టణ ఎస్సై పాపినాయుడు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నికలకు అన్ని రాజకీయ పార్టీల వారు సహకరించాలి

### వి.ఆర్.పురం తహాశీల్దార్ మౌలానా ఫాజిల్



వి.ఆర్.పురం, ఫిబ్రవరి 7,ప్రభాతవార్త

అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలకు సమయం ఆసన్నమైందని, త్వరలో ఎన్నికల కోడ్ సైతం అమల్లోకి వచ్చే అవకాశం ఉన్నందున అన్ని రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు అధికారులకు సహకరించాలని, వి.ఆర్.పురం తహాశీల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్, తనను కలిసిన జనసేన పార్టీ నాయకులను కోరారు. ఇటీవల వి.ఆర్.పురం తహాశీల్దార్‌గా మౌలానా ఫాజిల్ బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే. బుధవారం జనసేన పార్టీ నాయకులు తహాశీల్దార్‌ను మర్యాద పూర్వకంగా కలుసుకున్నానన్నారు. ఆ పార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ తహాశీల్దార్‌కు పుష్పగుచ్ఛాలు అందించి, దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. తహాశీల్దార్ ఫాజిల్ జనసేన నాయకులతో మాట్లాడారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో తమశాఖ పరంగా ఎవరికి ఏ అవసరం ఉన్నా, నేరుగా సంప్రదించాలని కోరారు. జనసేన మండల నాయకులు బాగుల ప్రమీల, కెచ్చల పోసిరెడ్డి, బాగుల అంజన రావు, మండల యూత్ నాయకులు పెడ పెట్ల పవన్ కళ్యాణ్, కోట్ల సాయిబాబు, ముంజపు సాయి, పండు దుర్గా ప్రసాద్, వెంకన్న, వాళ్ళ సాగర్, నందు, సాయి, వంశీ కుమార్, శ్రవణ్ పాల్గొన్నారు.

## ప్రజల పక్షాన నిరంతరం పోరాడేవారికే ప్రజలు మద్దతివ్వాలి

### -సిపిఎం జిల్లా నేత పూనెం సత్యనారాయణ

వి.ఆర్.పురం,ఫిబ్రవరి 7, ప్రభాతవార్త



కేవలం ఎన్నికలు వచ్చినప్పుడే కాకుండా, నిత్యం ప్రజా సమస్యల పట్ల స్పందిస్తు, ప్రజల కోసం పోరాడే వారికే ప్రజలు అన్ని విధాలుగా మద్దతివ్వాలని, సిపిఎం జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ పిలుపు నిచ్చారు. ఎన్నికల సమయం ఆసన్నమైన తరుణంలో, సిపిఎం నాయకులు వివిధ కార్యక్రమాల్లో నిమగ్నమయ్యారు. ఇందులో భాగంగా బుధవారం ఆ పార్టీ నాయకులు రేఖపల్లి నుండి విఆర్ పురం వరకు ప్రచారం నిర్వహించారు. దారి పొడవునా షాపులు, నివాస గృహాలకు వెళ్లి కరపత్రాలు పంచుతు, గడిచిన అయిదేళ్ల కాలంలో ప్రభుత్వం పోలవరం ముంపు ప్రాంత ప్రజపట్ల ప్రదర్శించిన నిర్లక్ష వైఖరిని వివరించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి సోయం చిన్నబాబు మాట్లాడారు. అసమానతలు లేని అభివృద్ధి కోసం దేశంలో రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులు కలవరపరుస్తున్నాయని, ప్రజలందరూ ఐక్యంగా ఆలోచించవలసిన కాలం ఆసన్నమైందన్నారు. రాష్ట్రాన్ని విడగొట్టి పదేళ్లు పూర్తి కావస్తున్నా, ప్రత్యేక హోదా ఊసే లేదన్నారు. పోలవరం ప్రాజెక్ట్, కడప ఉక్కు ఫ్యాక్టరీ లాంటి విభజన హామీలు ఏ ఒక్కటి అమలు చేయలేదన్నారు. ఎంపి కారం లక్ష్మి, సిపిఎం మండల నాయకులు వడ్లాది రమేష్, జి.లక్ష్మణరావు, సత్యనారాయణ, కుంజా నాగిరెడ్డి, సుబ్బారావు పాల్గొన్నారు.

## బల్క్ డ్రగ్స్ పరిశ్రమ ఏర్పాటుతో మత్స్యకారులకు తీవ్ర నష్టం



నక్కపల్లి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

బల్క్ డ్రగ్స్ పరిశ్రమ ఏర్పాటుతో మత్స్య కారులకు తీవ్ర నష్టం జరుగుతుందనీ జాతీయ మత్స్యకార సంఘం రాష్ట్ర అధ్యక్షులు మోసా అప్పలరాజు అన్నారు. బుధవారం రాజయ్యపేటలో మండల అధ్యక్షులు వాసు పల్లి శివ అధ్యక్షతన ఏర్పాటు జరిగిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు మోసా అప్పలరాజు మాట్లాడుతూ పార్టీలు ప్రక్కన పెట్టి మత్స్య కారులంతా ఒక్కటై సమస్యలపై పోరాటాలు చేయాల న్నారు. భవిష్యత్తులో పాయకరావుపేట నియోజక వర్గంలో తీర ప్రాంతం వెంబడి పలు కాలుష్య పరిశ్రమ లు రావటం జరుగుతుందనీ, వీటిని అడ్డుకో వాలని అన్నారు. ఈ ప్రాంతంలో బల్క్ డ్రగ్స్ పరిశ్రమకు ఏర్పాటుకు ప్రభుత్వం చొరవ చూపిందనీ, మత్స్యకారులు ఇప్పటికే ఇక్కడ నెలకొల్పిన పరిశ్రమ కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటూరని అన్నారు. ఏ ప్రభుత్వం మత్స్యకారుల మొరను పట్టించుకునే స్థితిలో లేవని, పార్టీలకు మత్స్యకారులు కేవలం ఓటర్స్ గుర్తు ఉంటున్నారు తప్ప మా మత్స్యకారుల సంక్షేమం కోసం రాజకియ పార్టీలు చెప్పే మాటలు పొంతన లేవన్నారు. మత్స్యకారులను పై దృష్టిలో వుంచి బల్క్ డ్రగ్స్ లాంటి కంపెనీలకు అనుమతులు ఇవ్వకూడదనీ తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ మత్స్యకార సంఘం రాజయ్యపేట గ్రామ శాఖ అధ్యక్షుడిగా ఎం.ప్రసాద్‌ను నియమిస్తూ నియామక పత్రాని అందజేశారు. మత్స్యకారుల సమస్యలపై పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ మత్స్య కార సంఘం జిల్లా అధ్యక్షులు కొవిరి వెంకటెష్, నియోజకవర్గ కన్వీనర్ పిక్కి కోదండరావు, ఎరిపిల్లి అప్పలరాజు, మండల వర్కింగ్ అధ్యక్షులు సిరిపిల్లి అప్పలరాజు,పిక్కి గంగరాజు, కోడ ఆదిరాజు, దోని గొపి, అమ్మోరియ్య తదితరులు పాల్గొన్నారు.

## ఈ.ఆర్.ఓ. మాత్రమే ఓట్ల తొలగింపు చేస్తారు : జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి

అనకాపల్లి, జనవరి 7, ప్రభాతవార్త



ఇకపై ఓట్ల తొలగింపు అధికారం ఈఆర్ఓకు మాత్రమే ఉంటుందని ఎన్నికల కమిషన్ ఆదేశాలు ఇచ్చినట్లు జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ తెలిపారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన రాజకీయ పార్టీల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ, ఓటర్ల నమోదులపై వివిధ పత్రికలలో వచ్చిన ప్రతికూల వార్తల ననుసరించి వీఆర్వోలు, సంబంధిత అధికారులకు షోకాస్ నోటీసులు ఇవ్వడం జరిగిందన్నారు. జిల్లాలో 594 ప్రాంతాలలో ఈవీఎంల ప్రదర్శన వాటిని ఎలా వాడాలో తెలియపరచడం జరిగిందన్నారు. ఇప్పటివరకు 26, 783 మంది ఓటర్లు ఈవీఎంల పరిశీలన, ఓటింగ్ విధానం నేర్చుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్‌ఓ బి.దయానిధి ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ డి.రామ్మూర్తి డిటి రవికుమార్ ఎస్.ఏ. తులసీరామ్ వివిధ రాజకీయ పార్టీల నాయకులు కే హరినాధ బాబు (ఆమ్ ఆద్మీ) కొల్లి రావు (ఆమ్ ఆద్మీ) పి.నాగేశ్వరరావు (బిజెపి) తదితరులు పాల్గొన్నారు.

## జల్లెడ పట్టారు ..!

విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త

నేరస్తుల ఆగడాలకు విశాఖ పోలీసులు కళ్లెం వేశారు..అసాంఘిక శక్తులపై కొరడా ఝుళిపించారు. రానున్న సాధారణ ఎన్నికల దృష్ట్యా పోలీస్ కమిషనర్ డా.ఏ.రవి శంకర్ ఆదేశాలతో నగర జాయింట్ సిపి కే.ఫకీరప్ప ఆధ్వర్యంలో నగరమంతా ఆకస్మిక నాకాబంధీ నిర్వహించారు. మంగళవారం రాత్రి నగర వ్యాప్తంగా అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలో సుమారు 1200 మంది పోలీసు అధికారులు, సిబ్బంది 110 టీంలుగా ఏర్పడి ఉన్నతాధికారుల పర్యవేక్షణలో నిర్వహించిన ఈ నాకాబంధీ నిర్వహించారు. ప్రశాంతమైన వాతారణంలో సార్వత్రిక ఎన్నికలు జరిగేలా, నగరమంతా జల్లెడ పడుతూ అక్రమ మద్యం, నగదు, ఇతర అసాంఘిక, అనుమానిత వస్తువులను పూర్తిగా నివారించేలా ప్రతీ వాహనాన్ని ఆపి క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. ప్రత్యేకంగా ఈ నాకాబందీలో గంజాయి రవాణా పై ప్రత్యేక దృష్టి సారించారు. సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలను, నగదు, బంగారం, వెండి, అక్రమ మద్యం, బియ్యం వంటి వాటిని సీజ్ చేసి తగు విచారణ చేపట్టారు. పోలీసులు నిర్వహించిన నాకాబందీలో 14,220 వాహనాలు తనిఖీ చేయగా, సరైన ధృవపత్రాలు లేని 663 వాహనాలు సీజ్ చేశారు. పినగాడి జంక్షన్‌లో ఒక వ్యక్తిని అరెస్టు చేసి, 10 కేజీల గంజాయి, ద్విచక్ర వాహనం సీజ్ చేశారు. శనివాడ జంక్షన్‌లో 14.47 కేజీల బంగారం, 13.31 కేజీల వెండి స్వాధీనం చేసుకున్నారు. రైల్వే స్టేషన్ సమీపంలో 4.5 లక్షల నగదు, ఆరు మద్యం సీసాలు, మద్దిలపాలెం జంక్షన్‌లో 4.29 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. గోపాల పట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో భగత్ సింగ్ నగర్‌లో ఒక వ్యక్తిని అరెస్టు చేసి, సుమారు 860 కేజీల(18 బస్తాలు) బియ్యంను, ఒక ఆటోను సీజ్ చేశారు.

### స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో తనిఖీలు ...

విశాఖలో పోలీసులు మంగళవారం రాత్రి నిర్వహించిన నాకాబందీలో భాగంగా స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో తనిఖీలు చేపట్టింది. గంజాయి కేసులో ఒకరిని అరెస్టు చేసి 12కే.జీ.ల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. పలు ప్రాంతాలలో అక్రమ మద్యం కలిగిన 8 మందిపై కేసులు నమోదు చేసి 21.22 లీటర్ల అక్రమ మద్యం స్వాధీనం చేసుకున్నారు. సరైన ధృవపత్రాలు లేకుండా రూ. 5,97000లు తరలిస్తున్న ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. రానున్న సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఎవరైనా పెద్ద మొత్తం లో నగదు, బంగారం లేదా ఇతర విలువైన వస్తువులను తీసుకువెళుతున్నట్లయితే వాటితో పాటుగా తగు ధృవపత్రాలు జతగా తీసుకువెళ్లాలని, లేని యెడల వాటిని సీజ్ చేసి తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసులు స్పష్టం చేశారు. కావున పెద్దమొత్తంలో నగదు, బంగారంతో ప్రయాణిస్తున్నప్పుడు తగు ధృవపత్రాలు కలిగి ఉంచుకోవాలని ప్రజలకు పోలీసులు విన్నవించారు. ఎలక్షన్ల నేపథ్యంలో నగరంలో ఎటువంటి చట్టవిరుద్ధ రవాణాలు జరగకుండా కట్టడి చేసేందుకు, నగర పోలీసులు నిరంతరం శ్రమిస్తూ, ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రజలు ఎల్లవేళలా బాధ్యతగా వ్యవహరిస్తూ పోలీసులకు సహకరించాలని నగర పోలీసు శాఖ విజ్ఞప్తి చేసింది.

## జనసేన, టిడిపి కూటమి గెలుపే లక్ష్యంగా పని చేయండి

### జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు



నర్సీపట్నం, ఫిబ్రవరి 7,ప్రభాతవార్త

జనసేన, టిడిపి కూటమి విజయమే లక్ష్యంగా పని చేయాలని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు పిలుపునిచ్చారు. బుధవారం నర్సీపట్నంలోని వేదిక ఫంక్షన్ హాల్లో నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర ఆధ్వర్యంలో కార్యవర్గల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశంకు ముఖ్య అతిథిగా హాజరైన నాగబాబు జనసైనికులకు దిశానిర్దేశం చేశారు. వచ్చే ఎన్నికల్లో వైసిపికి ఒక్క సీటు లేకుండా చేయడమే మనందరి లక్ష్యమన్నారు. రానున్న ఎన్నికల్లో టిడిపి, జనసేన ఉమ్మడి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పని చేయాలని కోరారు. పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర ముఖ్య ప్రతినిధి సుందరపు సతీష్, నేషనల్ మీడియా హెడ్ అజయ్, విశాఖ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు, యలమంచిలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ సుందరపు విజయ్ కుమార్, నియోజకవర్గ ముఖ్య నేతలు అద్దేపల్లి గణేష్, కౌన్సిలర్ అద్దేపల్లి సౌజన్య, నాలుగు మండలాల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

## ఆశ కార్యకర్తలను నిర్బంధించడం సరికాదు : సిఐటియు జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు

నర్సీపట్నం, ఫిబ్రవరి 7,ప్రభాతవార్త



ఆశ కార్యకర్తలను పోలీసుల నిర్బంధిండం సరికాదని, దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని సిఐటియు జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఈ నెల 8న విజయవాడలో ఆశ కార్యకర్తలు ధర్నా చేపట్టనున్నారన్నారు. అయితే నాతవరం, గొలుగొండ, నర్సీపట్నం, మాకవరపాలెం మండలాల్లో ఆశలను పోలీసులు గృహ నిర్భందం చేశారన్నారు. ప్రభుత్వం ఇటువంటి చర్యలను మానుకోవాలన్నారు. అలాగే ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆశా కార్యకర్తల సమస్యల పరిష్కారం కోసం సంఘం నాయకులతో చర్చించాలని డిమాండ్ చేశారు.

## హాస్టల్ విద్యార్థి మృతికి డిడి పర్యవేక్షణ లోపమే కారణం



నర్సీపట్నం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

గొలుగొండ మండలం జోగుంపేట ఎస్సీ హాస్టల్ విద్యార్థి దావీద్ మృతికి జిల్లా సోషల్ వెల్ఫేర్ డిడి అజయ్ బాబు పర్యవేక్షణ లోపమే కారణమని రెల్లి హక్కుల రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు యర్రంశెట్టి పాపారావు ఆరోపించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాలో ఎస్సీ వసతి గృహాలను పర్యవేక్షణ చేయడం లేదన్నారు. ప్రతీ నెలా ప్రతీ హాస్టల్లో విద్యార్థుల పట్ల, మౌలిక వసతులు పట్ల డిడి ప్రత్యేక శ్రద్ధ సారించలేదన్నారు. భవనాల మరమ్మత్తులు చేయడంలో గానీ, నూతన భవనాలు మంజూరు విషయంలో గానీ డిడి సరైన దృష్టిసారించలేదని విమర్శించారు. ప్రభుత్వం నాడు-నేడు పథకంలో భాగంగా అనేక భవనాలు మంజూరు చేశారు. కానీ ఎస్సీ వసతి గృహాలలో మాత్రం చేపట్టలేదన్నారు. ఎస్సీ పిల్లలన్నా, ఎస్టీ హాస్టళ్లన్నా ప్రభుత్వానికి ఇంత చులకనా అని ప్రశ్నించారు. తక్షణమే డిడిపై చర్యలు తీసుకోవడంతో పాటు ఎస్సీ వసతి గృహాల పర్యవేక్షణ కమిటీ ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## జగనన్న కాలనీలో ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి

నర్సీపట్నం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త



నర్సీపట్నం మండలం గబ్బాడ గ్రామ పంచాయితీ నిరుపేద దళిత కుటుంబాలకు జగనన్న కాలనీలో ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని బుధవారం టీడీపీ నాయకులు ఆర్డీవో కార్యాలయ ఏఒకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టీడీపీ దళిత నాయకులు నేతల నాగేశ్వరరావు మాట్లాడుతూ అర్హులైనప్పటికీ పేద దళితురాలైన వారికి ఇళ్ల స్థలాలు పంపిణీ చేయలేదన్నారు. అధికార రాజకీయ వివక్షత కారణంగా అధికారులు తీవ్ర అన్యాయం చేశారన్నారు. కావున గ్రామంలో క్షేత్ర స్థాయిలో విచారణ చేసి దరఖాస్తు చేసి అర్హులైన వారందరికి జగనన్న ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఈర్లె రాజుబాబు, టీడీపీ గ్రామశాఖ అధ్యక్షులు పెట్ల అప్పలనాయుడు, ఉప సర్పంచ్ మాకిరెడ్డి రాజునాయుడు, టీడీపీ ఎస్సీ ప్రధాన కార్యదర్శి కోడి శ్రీనివాసరావు, రెల్లి సంఘం రాష్ట్ర నాయకులు యర్రంశెట్టి పాపారావు, మాలమహానాడు నాయకులు గాతాడ సహదేముడు పాల్గొన్నారు.

## పారా స్విమ్మింగ్ పోటీలలో దివ్యాంగులు తమ సత్తా చాటాలి

### రాష్ట్రస్థాయి 5వ పారా స్విమ్మింగ్ పోటీల గోడ పత్రిక ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.మల్లిఖార్జున



విశాఖసిటీ, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

రైల్వే ఆర్.ఆర్.ఆక్వా స్విమ్మింగ్ పూల్ లో ఈ నెల 21 తేదీ నుండి 5వరాష్ట్ర పారా స్విమ్మింగ్ పోటీల గోడపత్రికను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.మలి ్లఖార్జున బుధవారం కలెక్టరేట్ లోని ఆయన ఛాంబర్‌లో ఆవిష్క రించారు. పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్ర దేశ్ వారి ఆధ్వర్యంలో విశాఖ పట్నం వేదికగా ఆర్.ఆర్. అక్వా స్విమ్మింగ్ పోటీలు నిర్వహిచనున్నారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడూత ఈ పోటీలకు దివ్యాంగ పారా క్రీడాకారులు అన్ని జిల్లాల వారు తోపాటు ఆంధ్రప్రదేశ్ మెచ్యూర్ ఆక్వాటిక్ అసోసియేషన్ వారి సహకారంతో ఈ రాష్ట్ర స్థాయి పారా స్విమ్మింగ్ పోటీలు నిర్వహిం చనున్నారని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్ ్టర్ మాట్లాడుతూ ఈ పోటీలను దివ్యంగ క్రీడాకారులు 7013569514, 9390131777 నంబర్లకు సంప్రతించి వెంటనే తమ పేర్లును రిజిస్ట్రేషన్ చేసుకో వాలని పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ కో ఆర్డినేటర్ పై శ్రీనివాస్ గౌడ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పారా స్పోర్ట్స్ అసోషియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి వి.రామస్వామి బ్రహ ్మకుమారి సిస్టర్ రామేశ్వరి జిల్లా దివ్యంగుల అసిస్టెంట్ డైరెక్టర్ మాధవి తదితరులు పాల్గోన్నారు.

# జగన్‌ని ఓడించడానికి ప్రజలు సిద్ధం : సంధ్యారాణి

సాలూరు, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



జగన్మోహన్‌రెడ్డిని ఇంటికి పంపించడానికి తెలుగు దేశంపార్టీ సిద్ధంగా ఉందని, ఎన్నికలు సమీపిస్తుండటతో జగన్‌కి కౌంట్‌డౌన్ మొదలైందని ప్రజాకోర్టులో శిక్షపడే సమయం అసన్న మైందని టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యురాలు జి.సంధ్యారాణి స్పష్టం చేశారు. బుధవారం ఉదయం ఆమె నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికలకు తాము సిద్ధంగా ఉన్నామని జగన్మోహన్‌రెడ్డి, వైఎస్సార్‌సిపి నేతలు చెబుతుంటే, మరోవైపు ప్రజలు కూడా వారికి ఓడించి ఇంటికి పంపేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. జగన్మోహన్‌రెడ్డి అహంకారానికి, వైఎస్సాఆర్‌సిపి అరాచక పాలనకు స్వస్తి పలికేందుకు రైతులు, యువత, ప్రభుత్వ ఉద్యోగులు అంతా సిద్ధమయ్యారు. 2024 ఎన్నికలు తరువాత వైఎస్సాఆర్‌సిపి అడ్రస్ ఈ రాష్ట్రంలో కనిపించిందని జోస్యం పలికారు. సాలూరు, పాచిపెంట, మెంటాడ, మక్కువ పార్టీ అధ్యక్షుడు నిమ్మాది తిరుపతిరావు, ఆముదాల పరమేష్, పిన్నింటి ప్రసాద్‌బాబు, చలుమూరి వెంకట్రావు, గుళ్ల వేణుగోపాల్ పాల్గొన్నారు.

# ఆసరా సంబరాలను విజయవంతం చేయాలి

దత్తిరాజేరు, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



మండలంలోని కోమటిపల్లి రైల్వే గేట్ పక్కన ఖాళీ స్థలంలో ఆదివారం నిర్వహించే నాలుగో విడత ఆసరా పంపిణీ కార్యక్రమం విజయవంతం చేయాలని ఎంపిపి సింహాద్రి అప్పలనాయుడు కోరారు. బుధవారం మండల సమైక్య భవనంలో కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని గ్రామాల నుంచి డ్వాక్రా మహిళా పొదుపు సంఘాలు సభ్యులకు వాహనాలు ఏర్పాటు చేయాలని సభకు వచ్చిన వారందరికీ భోజన సదుపాయం కల్పిస్తున్నారు. కాబట్టి వెలుగు అధికారులు గ్రూప్ లీడర్స్ అందరూ ఏర్పాట్లన్నీ దగ్గరుండి చేయించాలని వెలుగు ఎపిఎంకి తెలిపారు. నియోజకవర్గంలో మూడు మండలాల కన్నా మన మండలం జనాభా ఎక్కువ మంది వస్తారు. కాబట్టి వచ్చిన వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. గ్రామంలో ఉన్న వైసిపి నాయకులు డ్వాక్రా మహిళలకు సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఎపిపిలు బమ్మిడి అప్పలనాయుడు, మిత్తిరెడ్డి రమేష్‌నాయుడు జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు మంత్రి అప్పలనాయుడు మండల సచివాలయం కన్వీనర్ మహాదేవ్ ఫణీంద్ర ఏపిఎం అచ్యుతరావు పాల్గొన్నారు.

# పదిరోజుల్లో కూలీ డబ్బులు చెల్లించాలి : సర్పంచ్ ఇజ్రాడ

పాచిపెంట, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



కోటికి పెంట పంచాయతీలో పని చేస్తున్న ఉపాధిహామీ కూలీలకు పని చేసిన పది రోజులు లోపల కూలి డబ్బులు సంబంధిత ఉపాధిహామీ అధికారులు చెల్లించే విధంగా చర్యలు లోపల కూలి డబ్బులు సంబంధిత ఉపాధి హామీ అధికారులు చెలి ంచే విధంగా చర్యలు చేపట్టాలని సర్పంచ్ ఇజ్రాన అప్పలనాయుడు కోరారు. అదేవిధంగా గ్రామ పంచాయతీ పరిధిలో అర్హులైన ప్రతి ఒక్కరూ ఉపాధిహామీ పథకంలో జాబ్ కార్డులు మంజూరు చేయాలని టెక్నికల్ అసిస్టెంట్ కె.ఉపాధి ఏపీఓకి కోరినట్లు ఆయన తెలిపారు. పనిచేసిన ఏ ఒక్కరికీ ఇబ్బంది కలగకుండా సంబంధిత అధికారులు సకాలంలో ఉపాధి కూలీ డబ్బులు చెల్లించాలని ఆయన కోరారు.

# ఆర్టీసీ బస్సు ఢీ కొని మహిళ మృతి

కొత్తవలస, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



విశాఖ-అరుకు జాతీయ రహదారిలో కొత్తవలస మండలం చింతలపాలెం సమీపంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ మృతి చెందారు. కొత్తవలస సి.ఐ వి.చంద్రశేఖర్ తెలిపిన వివరాలు ప్రకారం కొత్తవలస మేజర్ పంచాయతీ 202 కాలికి చెందిన పి.లక్ష్మి (45) దినసరి కూలి. మేస్త్రీ శ్రీనుతో కలిసి తన ద్విచక్ర వాహనంతో కలిసి వెళుతుండగా చింతలపాలెం వద్ద బస్సు డీ కొనడటంతో లక్ష్మి కింద పడటంతో లక్ష్మి తలపై నుంచి బస్సు వెళ్లడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. ఆమె భర్త సన్యాసిరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాట్లు పోలీసులు తెలిపారు.

# చెరువులను అక్రమణ చేస్తున్నారు.

రామభద్రపురం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



ఎన్ని ఫిర్యాదులు చేసినా స్థానిక రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం వైఖరి వల్ల చెరువుల్లో ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు కొనసాగుతూనే ఉన్నాయి. స్థానిక మండల పరిధిలోని బుశాయివలస గ్రామంలో సర్వే నెంబర్ 46లో ఎకరన్న దొర చెరువు గర్భాన్ని ఇప్పటికే సగం అక్రమణలకు గురైంది. సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేయగా 32,48 ఎకరాల విస్తీర్ణం కలిగిన ఎకరన్న దొర చెరువు హద్దులను గుర్తించామని, అక్రమణదారులకు నోటీసులు జారీ చేశామని సమాధానం చెబుతున్నారు. పూర్తిగా అవాస్తవమైన సమాధానం ఇస్తున్నారు. అక్రమణదారులకు నోటీసులు ఇచ్చినప్పటికీ హద్దులు గుర్తించలేదు, జాతీయ రమదారి పక్కన ధరలు పెరగడంతో ఈ చెరువు గర్భాన్ని కొంతమంది అక్రమణ చేసి డి పట్టాలు పొందారు. ఆ పట్టాలు భూమిని కొంత కొనుగోలు చేసి చెరువు గట్టును తొలగించి నీరందించే కాలువను కప్పేపి 052 సెట్లు కింద రిజిస్ట్రేషన్ చేయించేశారు. ఇప్పుడు ఆ స్థలానికి మరింత రేటు పెరగాలని జాతీయ రహదారి అంచున కాలవను కపిస్తూ ఆ చెరువు గట్టును సైతం తొలగించి నిర్మాణాలు చేపట్టారు. పోని వ్యవసాయ భూమిని కన్వర్షన్ చేయడం గాని, నిర్మాణాలకు ఎటువంటి అనుమతులు గాని లేవు. స్థానిక స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు తహాశీల్దార్‌కు ఫిర్యాదు చేయగా నిర్మాణాలు ఆపుచేయమని చెప్పిన రెవెన్యూ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి అక్రమణలను ఆపాలని ప్రజలు కోరుతున్నారు.

# కురుపాం పిఏసిఎస్ అధ్యక్షునిగా శంబంగి లీల

కురుపాం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



కురుపాం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షురాలిగా శంబంగి లీలను నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. కురుపాం మండలం పుతికవలస గ్రామానికి చెందిన శంబంగి లీలను సంబంద శాఖ డైరెక్టర్ ఉత్తర్వులను జారీ చేశారు. గతంలో కాదంగోలు గౌరీశంకరరావు అధ్యక్షుడుగా చేశారు. ఆయన పదవీ కాలం పూర్తవ్వటంలో ఈమెను నియమించారు.

# జిల్లాస్థాయి వెటరన్ బ్యాడ్మింటన్ టోర్నమెంటు పోటీలు

శృంగవరపుకోట, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



విజయనగరం డిఎస్ఎ ఇండోర్‌స్టేడియంలో జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఈ నెల 11వతేదీన జిల్లాస్థాయి వెటరన్ బ్యాడ్మింటన్ టోర్నమెంటు, సెలక్షన్స్ నిర్వహిస్తున్నట్లు జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ సలహాదారు డాక్టర్ పొట్నూరు శ్రీరాములు బుధశారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనే ప్రతీ క్రీడాకారులు వయస్సు ధృవీకరణ పత్రం, ఆధాకర్ కార్డు జెరాక్స్ తప్పనిసరిగా అందజేయాలన్నారు. ఈ పోటీలు జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన అధ్యక్షుడు ఇందుకూరి రఘురాజు, సీనియర్ సహాధ్యక్షుడు డాక్టర వి.ఎస్.ప్రసాద్, ఎం.కె.బి.శ్రీను, కార్యదర్శిపై కుసుమబచ్చన్ నిర్వహిస్తారని ఆయన తెలిపారు. మరిన్ని వివరాలకు 9490265104ను సంప్రదించాలన్నారు.

# 25 కేజీల గంజాయి పట్టివేత

శృంగవరపుకోట, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



మండలంలోని బొడ్డవర పోలీసు చెక్‌పోస్టు వద్ద 25 కేజీల గంజాయిని పట్టుకున్నామని ఎస.ఐ సి.హెచ్.గంగరాజు తెలిపారు. బుధవారం చెక్‌పోస్టు వద్ద సిబ్బందతో వాహనాలు తనిఖీలు నిర్వహిస్తుండగా అరుకు ఏజెన్సీ ప్రాంతం నుంచి ఒక కారులో విశాఖ ప్రాంతానికి ముగ్గురు వ్యక్తులు గంజాయిని తరలిస్తుండగా పట్టుకున్నామని తెలిపారు. కారులో ఉన్న ఒక వ్యక్తి పరారయ్యారన్నారు. మిగిలిన ఇద్దరు వ్యక్తులు బెంగుళూరుకు చెందిన నీలాక్షి సాధి, విశాఖ దొండపర్తికి చెందిన మజ్జి గణేష్ ఇద్దరిని అదుపులోకి తీసుకున్నామని వారిని రిమాండ్‌కు తరలించామని ఎస్.ఐ గంగరాజు తెలిపారు.

# నులి పురుగులు నివారణ కార్యక్రమం విజయవంతం చేయాలి

కురుపాం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



మండలంలో గల చిన్నారులు, విద్యార్థులకు నులి పురుగులు నివారణ భాగంగా ల్బెండజోల్ మాత్రలు ప్రతి ఒక్కరి చేత మింగించాలని జిల్లా పంచాయతీ అధికారి బి.సత్యనారాయణ వైద్య సిబ్బందికి పంచాయతీ కార్యదర్శులకు కోరారు. బుఏధవారం కురుపాం మండల పరిషత్ కార్యాలయంలో వైద్య సిబ్బందికి, మండల కార్యదర్శులకు ఎంపిపి శెట్టి పద్మావతి అధ్యక్షతన సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 9న జరిగే జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా చిన్నారులు, విద్యార్థులందరికీ అల్బెండజోల్ మాత్రల పంపిణీకి ఏర్పాట్లు పూర్తి చేశామని అన్నారు. 1 నుంచి ఐదు సంవత్సరాల చిన్నారులకు అంగన్వాడీ కేంద్రాలలోను, ఆరు నుంచి 19 సంవత్సరాల విద్యార్థులకు పాఠశాలలు, కళాశాలలలో పంపిణీ జరుతుందనిఆయన వివరించారు. భోజనం అనంతరం మాత్రలు మిగించాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఈవోపిఆర్‌డి జి.రమేష్, పంచాయతీ కార్యదర్శులు, ఎం.ఎల్.హెచ్‌పిలు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మెగా డిఎస్సీ ఎక్కడ...

సీతంపేట,ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



గడచిన సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రకటించిన మెగా డిఎస్సీ ఎక్కడ అని పాలకొండ తెదేపా నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిమ్మక జయక్రిష్ణ ప్రశ్నించారు.బుధవారం మండల కేంద్రంలో నిరుద్యోగ యువతతో కలిసి డిఎస్సీ నోటిఫికేషన్ పై నిరసన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఏపిలో నిరుద్యోగ యువత జీవితాలతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆటలాడుతున్నారన్నారు.మెగా డిఎస్సీ పేరుతో యువతను మోసం చేసే పన్నాగాలు ప్రభుత ్వం చేస్తుందన్నారు.ఇది మెగా డిఎస్సీ కాదని దగా డిఎస్సీ అని విమర్శించారు.రాష్ట్రంలో 59,892 ఖాళీలు ఉంటే కేవలం 6100పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వడం నిరుద్యోగులను వంచించడమే అన్నారు.గత ఎన్నికలకు ముందు ప్రతి ఏడాది జనవరి 1ని జాబ్ క్యాలండర్ విడుదల చేస్తానని చెప్పిన జగన్‌రెడ్డి నాలుగున్నర సంవత్సరాల్లో చేసిందేమి లేదని దుయ్యబట్టారు.జగన్‌రెడ్డి సభ కోసం విద్యార్థుల పరీక్షలను వాయిదా వేసారన్నారు.ఇటువంటి దగా ప్రభుత్వాన్ని నమ్మి నిరుద్యోగులు మోసపోయాని విమర్శించారు.ఈ కార్యక్రమంలో తెదేపా మండలపార్టీ అధ్యక్షులు సవరతోట మొఖలింగం,బీసి సెల్ అధ్యక్షులు రంగనాధం,ఎస్సీ సెల్ అధ్యక్షులు గంట సుధ,ఐటిడిపి కో ఆర్డినేటర్ ఇ పవన్,తెలుగు యువత అధ్యక్షులు సవర సంతోష్‌కుమార్,క్రిష్ణ,నారీశక్తి ప్రచారకర్త టి సంధ్యారాణి పాల్గొన్నారు.

# రహదారి భద్రత ప్రతిజ్ఞ అవగాహన ర్యాలీ

సాలూరు, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా రవాణాశాఖ మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ జెవి.ఎస్ఎస్ఎస్ ప్రసాద్ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం ఆర్టీవ ఆఫీసు ఎదురుగా ఉన్న రహదారిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపమని, కారులో ప్రయాణం చేసటేప్పుడు సీటు బెల్ట్‌తప్పనిసరిగా పెట్టుకుంటామని, ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా పెట్టుకుంటామని, ద్విచక్రవాహనం నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా పెట్టుకుంటామని అలాగే సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయమని ఇక్కడ ఉన్న వాహన యజమానులతో ప్రతిజ్ఞ చేయించారు. అంతేకాకుండా మీ భద్రతే మీ కుటుంబానికి రక్షణగా నిలుస్తుందని అవగాహన కల్పించారు. రవాణశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అల్బెండజోల్ మాత్రలు పంపిణీకి సిద్ధం

విజయనగరం అర్బన్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



జాతీయ నులిపురుగ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఫిబ్రవరి 9వ తేదీన ఇజల్లాలో 19 ఏళ్ళలోపు వయస్సు గల బాల బాలికలందరికీ అబ్బెండజోల్ మాత్రలు ఇచ్చేందు ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ ఎస్.బాస్కరరావు చెప్పారు. జిల్లాలో 3.58 లక్షల మంది బాలబాలికలకు ఆ రోజు భోజనం అనంతరం నులిపురుగుల నివారణ మాత్రలు అల్బెండజోల్ వేయించేందుకు అవసరమైన 3.80 లక్షల మాత్రం సిద్ధం చేశామన్నారు. నులిపురుగుల నివారణ కార్యక్రమం కోసం చేసిన ఏర్పాట్లపై బుధవారం తమ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పిల్లలకు 9వ తేదీన మధ్యాభోజనం అనంతరం మాత్రలు తప్పనిసరిగా మింగించి అనారోగ్య సమస్యల నుంచి వారికి విముక్తి కలిగించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు జిల్లా వైద్యాధికారి డాక్టర్ కె.రాణి, డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర సూర్యనారాయణ, ఆర్‌బిఎస్.కె.పి.ఒ డాక్టర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్-2 ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులకు స్టడీ మెటీరియల్

విజయనగరం అర్బన్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :



ముఖ్యమంత్రి సూచనలతో రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్-2 పరీక్షకు చదువుతున్న ఆర్థికంగా వెనుకబడిన బిసీ, ఎస్.సి, ఎస్.సి అభ్యర్థులకు ఉచిత శిక్షణ కార్యక్రమం విజయనగరం జిల్లా బీసీ స్టడీ సర్కిల్ ద్వారా డిసెంబర్ 28 నుంచి ఫిబ్రవరి 24 వరకు (50రోజులు) ఎంపిక కాబడిన 80 విద్యార్థులకు ఉచిత శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా స్టడీ మెటీరియల్ లేని 44 మంది విద్యార్థులకు జిల్లా పరిషత్ నిధుల నుంచి ఉచితంగా గ్రూప్ -2 సంబందిత స్టడీ మెటీరియల్ సమకూర్చి వారికి ఈ రోజు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో విజయనగరం జిల్లా పరిషత చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, జడ్పీటీసీ సీఈఓ రాజకుమార్ అందజేశారు. దాంతో పాటు గ్రూప్ 2 పరీక్షకు హాజరైనంతవరకు శిక్షణ పొందుతున్న విద్యార్థులందరికీ మధ్యాహ్నం భోజనంతో పాటు సాయంత్రం స్నాక్స్ జిల్లా పరిషత్ నిధులు నుంచి సమకూర్చాలని జడ్పీ సీఈవో జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జిశ్రీనివాసరావు ఆదేశించారు.

# బాబు ష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారంటీ

విజయనగరం అర్బన్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :



బాబుష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా బుధవారం విజయనగరం పట్టణంలో వి.టి అగ్రహారం, రొంగలివీధి, యాతవీధి, గొల్లవీధి, పెద్ద వీధి, ఎస్.సి కాలనీ, గాంధీ నగర్, సోములు వీధి తదితర ప్రాంతాలలో నియోజకవర్గ ఇన్‌చార్జి పూసపాటి అదితి గజపతిరాజు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నారా చంద్రబాబునాయుడు ప్రకటించిన సూపర్‌సిక్స్ హామీలను ప్రజలకు వివరించారు. రాష్ట్రాన్ని కాపాడాలంటే తెలుగుదేశం -జనసేన ప్రభుత్వం ఏర్పడాలని, అందుకు ప్రజలందరూ ఆశీర్వదించాలని కోరారు. రాష్ట్రాన్ని కాపాడటానికి నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి చేయడానికి సిద్ధమయ్యారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మను కలిసిన చెవిటి, మూగ బదిరులు సంస్థ సభ్యులు

విజయనగరం అర్బన్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



జడ్పీచైర్మన్ మజ్జి శ్రీనివాసరావు గృహానికి బుధవారం చెవిటి, మూగ, బదీరా సంస్థ సభ్యులు కలిశారు. ఈ సందర్భంగా చిన్నశ్రీను సోల్జర్స్ కార్యాలయం జిల్లా పరిషత్ చైర్మన్, వైఎస్సార్‌సిపి రీజనల్ కోఆర్డినేటర్ కుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ అద్యక్షురాలు సిరి సహస్రను మర్యాదపూర్వకంగా కలిసి వారి కష్టాల బాధలను తమ అవసరాలను తీర్చాలని కోరుతూ విన్నవించుకున్నా రు. వారికి అండగా నేనున్నానని భరోసా ఇచ్చారు. అనంతరం వారందరికీ ప్రత్యేక భోజనం ఏర్పాట్లు చేశారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

# ఎంబిబిఎస్ పరీక్షల్లో డాక్టర్ రవికిరణ్ ప్రతిభ

## ఇఎన్‌టిలో రాష్ట్ర స్థాయిలోనే అత్యుత్తమ మార్కులు-స్నాతకోత్సవంలో అవార్డులతో సత్కారం

నెల్లిమర్ల, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



మండలంలోని జోగిరాజుపేట గ్రామానికి చెందిన వైద్య విద్యార్థి డాక్టర్ కొంచాడ రవికిరణ్‌కు వైఎస్‌ఆర్ హెల్త్ యూనివర్శిటీ పలు అవార్డులతో సత్కరించింది. ఎంబిబిఎస్ ఇఎన్‌టి విభాగంలో రాష్ట్రంలోనే అత్యుత్తమ స్కోరు సాధించినందుకు 2020 సంవత్సరానికి గాను డాక్టర్ పిఎన్ రావు అవార్డు, అలాగే డాక్టర్ ఎస్ఎన్‌మూర్తి అవార్డులు అందజేసి సత్కరించారు. విజయవాడలోని హెల్త్ యూనివర్శిటీ ప్రాంగణంలో జరిగిన స్నాతకోత్సవంలో రవికిరణ్‌కు ఈ అవార్డులను అందజేశారు. డాక్టర్ రవికిరణ ్ ప్రస్తుతం సాలూరు మండలం బాగువలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిగా పనిచేస్తున్నారు. తండ్రి కొంచాడ సూర్యనారాయణ సతివాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెల్త్ అసిసె ంట్‌గా పనిచేస్తుండగా, తల్లి అనసూయ గ్రామంలో రేషన్ డీలర్‌గా పనిచేస్తున్నారు. శ్రీకాకుళం రిమ్స్‌లో ఎంబిబిఎస్ పూర్తిచేసిన రవికిరణ్ డిస్టెంక్షన్‌లో ఉత్తీర్ణులై 12 బంగారు పతకాలు సాధించారు. డాక్టర్ రవికిరణ్‌కు వైఎస్‌ఆర్ హెల్త్ యూనివర్శిటీ అవార్డులు రావడంతో పాటు వైద్య విద్యలో కనబరుస్తున్న ప్రతిభ పట్ల తల్లిదండ్రులు, బంధువులు, గ్రామపెద్దలు, ప్రజలు అభినందించారు.

# మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా జెవివి కళా ప్రదర్శనలు

నెల్లిమర్ల, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



రాష్ట్ర వ్యాప్తంగా జనవిజ్ఞాన వేదిక నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా బుధవారం సతివాడ ఆదర్శ పాఠశాలలో మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా నృత్య ప్రదర్శనలు, నాటికలు, పాటలు, మ్యాజిక్ ప్రదర్శనలతో విద్యార్థుల్లో మూడ నమ్మకాలపై విశ్వాసం ఉంచవద్దని, అవన్నీ అభూత కల్పనలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర సైన్స్ కళాజాత అధ్యక్షులు మురళీధర్, కన్వీనర్ కె.కామేశ్వరరావు, జిల్లా అధ్యక్షుడు వెంకటరావు, ఉపాధ్యక్షుడు మురళీబాబు తదితరులు పాల్గొన్నారు. వీరిని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ పద్మలత, జెడ్‌పి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బంగారునాయుడు తదితరులు అభినందించారు

# కత్తెర పురుగు నివారణపై దృష్టి సారించాలి

## జిల్లా వ్యవసాయాధికారి రామారావు

గజపతినగరం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



మొక్కజొన్నలో కత్తెర పురుగు నివారణ పై రైతులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా వ్యవసాయ అధికారి వి.టి రామారావు సూచించారు. మండలంలోని శ్రీరంగరాజపురం గ్రామంలో కత్తెర పురుగు నివారణపై బుధవారం నిర్వహించిన శిక్షణా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. రైతులు పరిమితికి మించి ఎరువుల వినియోగం చేపట్టడం వల్ల నేల, గాలి వాయు కాలుష్యం పెరుగుతుందని, తద్వారా మానవాళికి కూడా వివిధ అనారోగ్య సమస్యకలు వస్తున్నాయని తెలిపారు. పంటకు సేంద్రియ ఎరువులను అందిస్తూ అవసరమైన మేరకు ఎరువుల వినియోగం చేపట్టాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎరువుల కోసం కేటాయించే రాయతీ వివరాలు తెలుపుతూ రైతులు అధికంగా ఎరువుల వాడకం వల్ల రాయితీ భారం కూడా పెరుగుతుందని అన్నారు. అదే విధంగా చిరు ధాన్యాల సాగు ను పెంచాలని సూచించారు.శాస్త్రవేత్తలు మాట్లాడుతూ పంట కోత తరువాత మిగిలిన దుబ్బు, మొక్క భాగానిన్న యంత్రంతో చిన్న చినన ముక్కలుగా చేసుకుని నేలలో కలవడం వల్ల నేల సారం పెరుగుతుందని అన్నారు. తదనంతరం పొలం సందర్శించి రైతులకు రాయితీ మీద పురుగు మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డాట్ సెంటర్ సమన్వయకర్త లక్ష్మణ్,విజయనగరం ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త ఎం.వివి శ్రీనివాసరావు, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మహరాజన్, మండల వ్యవసాయాధికారిణి ధనలక్ష్మి ,రైతులు పాల్గొన్నారు

# ఐదుగురు జూదగాళ్లు అరెస్టు

నెల్లిమర్ల, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



మండల కేంద్రం నెల్లిమర్ల శివారు ప్రాంతంలో పేకాట స్థావరంపై విజయనగరం స్పెషల్ బ్రాంచి పోలీసులు మంగళవారం రాత్రి ఆకస్మిక దాడులు చేశారు. పేకాట ఆడుతున్న ఐదుగురిని అదుపులోనికి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 12 వేల 380 రూపాయిల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ రామగణేష్ వివరించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు

# ఆర్‌డిఓ విస్తృతస్థాయి పరివేక్షణ

బొబ్బిలి:ఫిబ్రవరి 7ప్రభాతవార్త:



బొబ్బిలిరెవిన్యూడివిజనల్‌అధికారి సాయిశ్రీ విస్తృతస్థాయి పరివేక్షణ చేసారు.బుదవారం సంఘంవీదిలో బలిజిపేట రోడ్డులో సచివాలయాలలో జగన్న ఇళ్ళు రిజిస్ట్రేషన్లు ప్రక్రియను పరిశీలించారు.వీరితో పాటు మున్సిపల్ కమీషనర్ ఎల్ రామలక్ష్మి,తాహాశీల్దార్, ఎంపిడిఓ రవికుమార్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.మండలం పిరిడి గ్రామంలో రిజిస్ట్రేన్లు ప్రక్రియ పరిశీలించారు.అనంతరం జగనన్నసురక్ష కార్యక్రమం కంచరవీదిలో పరిశించి అక్కడ సిబ్బందికి చూచనలు అందజేసారు.

# బొబ్బిలి మున్సిపల్ కమీషనర్ క్షేత్ర స్థాయి పరిశీలన

బొబ్బిలి:ఫిబ్రవరి 7ప్రభాతవార్త:



ఇటీవల బొబ్బిలి మున్సిపల్ కమీషనర్‌గా జాయిన్ అయన ఎల్ రామలక్ష్మి తన సిబ్బందితో రోడ్లు తదితర ఆంశాలపై పరిశీలించారు.బుదవారం ముందుగా రాణీ మల్లమ్మదేవి పార్కు ఏరియా ,సాలీడ్ వేస్టుమేనేజ్‌మెంటు పార్కు పరిశీలించారు. అనంతరం జగనన్నకాలనీలను సందర్శించారు. మల్లమ్మదేవి పార్కువద్ద బస్సు సెల్టర్‌వద్ద చేపలవిక్రయాలు చేయకుండా ఇంకోకద్దర చేసుకొవాలని ఆదేశించారు.వేస్ట్ మేనేజ్‌మెంటు పార్కును పరిశీలించి వర్మీ కంపోర్టుతయారు చేయడం ప్రక్రియ పరిశీలించారు.తడిచెత్త పొడిచెత్త గురించి తెలుసు కొన్నారు. డాగ్ స్టెరిలైజేస్‌న్ సెంటర్‌లో వీది కుక్కలకు శస్త్ర చికిత్స జరుగుటను పరిశీలించారు.

# సిఐటియు, ఆశ, వర్కర్ల సంఘం నాయకులకు అదుపులోకి తీసుకున్న పోలీసులు

గుమ్మలక్ష్మీపురం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

ఆశవర్కర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నేడు చలో అమరావతి కార్యక్రమానికి వెళ్ళాల్సిన సిఐటియు నాయకులు, ఆశ వర్కర్ల సంఘం నాయకులను ఎల్విన్‌పేట పోలీసులు వెళ్ళకుండా అడ్డుకుని బుధవారం పోలీస్టేషన్ తరలించి అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు సిఐటియు మండల కార్యదర్శి కె.గౌరీశ్వరరావును ఆశ వర్కర్ల సంఘం జిల్లా నాయకులు నిర్మల, సరోజని తదితరులు పోలీసులు అరెస్టు చేసి బుధవారం సాయంత్రం విడిచి పెట్టారు.



## 108 సేవలు మెరుగుపర్చాలి

**ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**

108 అంబులెన్స్ సేవలు మెరుగుపర్చాలని టెక్కలి ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ జి.జగన్నాధరావు అన్నారు. ఆయన స్థానిక అంబులెన్స్‌ను తనిఖీ చేశారు. ప్రస్తుతం కేసు రిఫర్ విషయంలో వేగవంతంగా సర్వీసు నిర్వహించాలని, గర్భిణీలను తరలించేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రథమ చికిత్స, సిపిఆర్‌పై దృష్టి సారించాలని అన్నారు. కార్యక్రమంలో పైలెట్ వసంతం గోవిందరావు, ఎల్.సూరి బాబు, టెక్కలి పైలెట్ యు.బాలకృష్ణ, ఇఎంటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 7వ వార్డులో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం

**ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**



మున్సిపాలిటీ పరిధి 7వ వార్డులో జగనన్న ఆరోగ్య సురక్ష 2వ విడత శిబిరం నిర్వహించారు. మున్సిపల్ ఒరియా పాఠశాలలో ఈ శిబిరం నిర్వహించారు. 354 మందికి ఓపి సర్వే చేపట్టారు. కార్యక్రమంలో వైస్‌చైర్‌పర్సన్ లాబాల స్వర్ణమణి, కౌన్సిలర్లు టి.మధుమూర్తి, బచ్చు జగన్, బలివాడ ప్రకాష్‌పట్నాయక్, సాలిన ఢిల్లీ, లాబాల శంకర్‌కుమార్, బర్ల లక్ష్మణరావు, పటాన కృష్ణ, పటాన హరికృష్ణ, నందికి సోమేష్, పటాన నీలాద్రి, గుజ్జు హనుమ, తదితరులు పాల్గొన్నారు. వైద్యులు అఖిల్, మనోహర్, శ్రీకన్య, దీపిక, రచన, శ్రీను వైద్య సేవలందించారు.

## తులసిగాంలో గడపగడపకు మన ప్రభుత్వం



**ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**

మండలం తులసిగాం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ మరియు వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త పిరియా విజయ పాల్గొన్నారు. అలాగే కొయ్య డొంబురు, కొయ్య సావిత్రి మరో పది కుటుంబాలు పార్టీలో చేరాయి. కార్యక్రమంలో బలరాంపురం గ్రామంలో 5లక్షల రూపాయల జిల్లా పరిషత్ నిధులతో సామాజిక భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. తులసిగాంలో 5లక్షల రూపాయల నిధులతో రజక భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ, కంచిలి ఎంపీపీ పైల దేవదాసురెడ్డి, ఎఎంసి చైర్మన్ బాబూరావు, వైస్‌చైర్మన్ నీలయ్య, వైస్ ఎంపీపీలు దువ్వ వివేకానందరెడ్డి, మండలాధ్యక్షులు పాతిర్ల రాజశేఖర్‌రెడ్డి, ఆశి పురుషోత్తం, కాళ్ల సత్యరాజు యాదవ్, కారంగి మోహనరావు, చాట్ల తులసీదాస్, ఇసురు తులసీరాం, మరడ కుమారి, వలసయ్య, ఇసురు యాదవరెడ్డి, ఆశి ఇంద్రసేనారెడ్డి, ఇసురు పరశురాం, ఆశి కృష్ణారెడ్డి, గుజ్జు ఢిల్లీరావు, దుక్క ధనలక్ష్మి, పిట్ట విశ్వనాథం, సంతోష్ మండలో, నీలాపు సారధి పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించిన సిరిపురం

**ఎల్ఎన్‌పేట,ఫిబ్రవరి06, ప్రభాతవార్త**



మండంలోని లక్ష్మీనర్సుపేట గ్రామంలో ఇటీవల సంబవించిన అగ్నిప్రమాదంలో పలు షాపులు దగ్ధమైన విషయం తెలిసిందే... ఈ సంఘటన తెలుసుకున్న పాతపట్నం నియోజకవర్గ పారిశ్రామిక వేత్త సిరిపురం తేజేశ్వరరావు మంగళ వారం ఆయా బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్ఎన్‌పేట మండలానికి అగ్నిమాపక శకటం,పోలీస్ స్టేషన్ లేకపోవడం చాలా విడ్డూరమన్నారు. అందుబాటులో అగ్నిమాపక శకటం ఉంటే ఇంత ప్రమాదం జరిగిఉండేదికాదన్నారు. ఇప్పటికైనా సంబంధిత ప్రజాప్రతినిధులు,అధికారులు కలుగజేసుకొని ఎల్ఎన్‌పేట మండల ప్రజానికానికి అందుబాటులో ఒక అగ్నిమాపక శకటం, ఫోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పడాల షణ్ముఖరావు,టి.క్రిష్ణ,ఎస్.రమేష్,నారాయణమూర్తి,పకీరు తధితరులు పాల్గొన్నారు.

## పలు పంచాయతీల్లో జెడ్పీ చైర్‌పర్సన్, మాజీ ఎమ్మెల్యే పర్యటన



**కంచిలి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**

కంచిలి మండలంలోని బూరగాం, శాసనాం పంచాయతీ గ్రామాల్లో బుధవారం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ సాయిరాజ్, ఇచ్ఛాపురం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్‌లు పర్యటించారు. ఈ సందర్భంగా పంచాయతీ ప్రజలతో మమేకమై సమస్యలను అడిగి తెలుసుకున్నారు.పంచాయతీ గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ, అలాగే సగంలో మిగిలిన పనులను సకాలంలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, అర్హులై పథకాలు అందని వారు ఎవరైనా ఉంటే తమ దృష్టికి తీసుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వజ్జ మృత్యుంజయరావు, మండల జెసీఎస్ అధ్యక్షులు కొనపల సురేష్, దుర్గాశి ధర్మారావు, మండల సర్పంచ్ అధ్యక్షులు యారాడ ఆనందరావు, సర్పంచ్ గుడిపద్ర వేణు, ఎంపీటీసీ మద్దు ఢిల్లమ్మ, దుర్గాశి మాధవరావు, పార్టీ ముఖ్య నాయకులు, పార్టీ శ్రేణులు, గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు.

## దివ్యాంగ చిన్నారుల పునరావాస కేంద్ర నిర్మాణానికి విరాళం

**కంచిలి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**





అవయవ దాత మల్లా రెడ్డి కిరణ్‌చంద్ జ్ఞాపకార్థం సీతయ్య ఫౌండేషన్ వృద్ధాశ్రమ ప్రాంగణంలో నిర్మిస్తున్న దివ్యాంగ చిన్నారుల పునరావాస కేంద్రం నిర్మాణంకు స్థానిక మోడల్ స్కూల్ స్కౌట్ విద్యార్థులు బుధవారం 6వేల రూపాయలు విరాళం అందజేశారు. నిర్మాణం వేగవంతం చేయాలనే ఉద్దేశ్యంతో విద్యార్థులు చేయి చేయి కలిపి శ్రమదానం చేశారు. ఈ శ్రమదానంలో భాగస్వామ్యం పంచుకున్న మోడల్ స్కూల్, బాయ్స్, గర్ల్స్ హైస్కూళ్ల విద్యార్థిని విద్యార్థుల దాతృత్వ హృదయాలకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే సామాజిక సేవలో విద్యార్థులను భాగస్వామ్యం కల్పించిన ఉపాధ్యాయులకు సీతయ్య ఫౌండేషన్ వ్యవస్థాపకులు గుల్ల రమేష్, మోహన్ సోదరులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## తెల్లవారుజామున దట్టమైన పొగమంచు

### -10 గంటలకు ఎండ భగ భగ -వాహన చోదకులు ఇబ్బందులు



**సంతబొమ్మాళి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**

జిల్లా అంతటా పొగమంచు దుప్పటిలా కప్పేసింది. బుధవారం తెల్లవారుజామున పొగమంచు దట్టంగా పడింది. ఇంతకు ముందెన్నడు పొగ మంచు ఇంత దట్టంగా పడిన దాఖలాలు లేవు. ఎదుట ఉన్న వారు సైతం కనబడని విధంగా పొగమంచు కురవడంతో ప్రజలు ఇబ్బంది పడ్డారు. వాహన చోదకులు మరింత ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో దట్టంగా అలుముకున్న ఈ మంచు వల్ల కనీసం 100 మీటర్ల దూరంలో ఉన్న వ్యక్తులు కనిపించని పరిస్థితి ఏర్పడింది. అలాగే రహదారులపై తిరిగే వాహనాలు హెడ్‌లైట్లు వెలుగులో సైతం ముందు వాహనాలు కనపడని దుస్థితి నెలకొంది. రహదారిపై పరిస్థితి మరింత దారుణంగా కనిపించింది. దాదాపు ఉదయం 8 గంటల వరకు ఈ మంచు దుప్పటి కప్పేయడంతో సూర్యుడు కనిపించలేదు. ఇదిలా ఉండగా ఉదయం 10 గంటలకు ఎండ వేడిమి ఎక్కువ కావడంతో జనాలు ఇబ్బంది పడుతున్నారు. తెల్లవారి జామున మంచు, 10 గంటలకు ఇంత ఎండ ఏమిటని ఇటువంటి వాతావరణం మునుపెన్నడూ లేదని జనాలు అంటున్నారు. పొగమంచు దట్టంగా పడడంవల్ల అపరాల పంటలు, జీడీ మామిడి తోటలకు నష్టం వాటిల్లుతుందని రైతులు అంటున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే పూత దశలో ఉన్న పంటలు, తోటలకు అపార నష్టం కలుగుతుంది.

## ప్రజలు వైసీపీ పార్టీని తరిమి కొడతారు

### మాజీ శాసనసభ్యులు, ఇన్‌చార్జ్ బగ్గు రమణమూర్తి



**నరసన్నపేట, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఎన్నికల శంఖారావం రా కదలిరా తెలుగుదేశం పిలుస్తోంది రా కార్యక్రమంలో భాగంగా టెక్కలిపాడు గ్రామం విచ్చేసిన మాజీ శాసనసభ్యుడు, ఇన్‌చార్జ్ బగ్గు రమణమూర్తికి గ్రామ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామ జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన పార్టీ జెండా ఆవిష్కరణలో పాల్గొని జెండా ఎగురవేశారు. రమణమూర్తి మాట్లాడుతూ ప్రస్తుతం వైసీపీ పార్టీ ఆడుతున్న రాజకీయాలను ప్రజలు గమనించి రాష్ట్రం నుంచి వైసీపీ పార్టీని తరిమి కొట్టడానికి సిద్ధమై ప్రతి ఒక్కరు గ్రామ స్థాయిలో తెలుగుదేశం పార్టీతో కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి ధర్మాన తేజ్‌కుమార్, మండల పార్టీ అధ్యక్షులు వెలమల రాజేంద్రనాయుడు, ప్రధాన కార్యదర్శి బగ్గు గోవిందరావు, సీనియర్ నాయకులు దుంగస్వామిబాబు, బైరి భాస్కరరావు, గ్రామ నాయకులు, పిరియా వెంకటరావు, వాన దాసు, అసిరినాయుడు, యువత గుండ రామకృష్ణ, గొలివి బాలకృష్ణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 16న దేశ వ్యాప్త సమ్మె గ్రామీణ బంద్‌ను విజయవంతం చేయండి

### ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిర్ల ప్రసాద్ పిలుపు

**కొత్తూరు, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**



కేంద్రంలో బిజెపి అవలంభిస్తున్న ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 16న దేశ వ్యాప్తంగా కార్మికసంఘాలు, రైతు సంఘాలు, వ్యవసాయ కార్మికులు ఇచ్చిన గ్రామీణ భారత్‌బంద్‌ను విజయవంతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిర్ల ప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం కొత్తూరులో ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వ హయాంలో ప్రభుత్వరంగ సంస్థలు పూర్తిగా ప్రైవేటు పరం చేశారని, కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్‌లు తీసుకు రావడం జరిగింది. దీని వల్ల కార్మికులు కట్టుబానిసల్లాగా మార్చబడుతున్నారని వారు పేర్కొన్నారు. ఉపాధిహామీ పథకం నిధులు తగ్గించి ఈ పథకాన్ని నిర్వీర్యం చేసేకుట్రలు జరుగుతున్నాయని రైతు నల్ల చట్టాలను తీసుకొచ్చి రైతులకు కూలీలుగా మార్చే చర్యలకు పూనుకుంటుందని ఈ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా అనేక ఆందోళనలు జరుగుతున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం కనీసం స్పందించకుండా మానవ హక్కుల మీద దాడికి పూనుకుంటుందని, ప్రశ్నిస్తే అక్రమ కేసులు బనాయించి బెదిరింపులకు పాల్పడుతుందని దానిలో భాగంగా జరుగుతున్న దేశ వ్యాప్త సమ్మె గ్రామీణ బంద్‌ను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 16న కొత్తూరు మండల కేంద్రంలో ప్రదర్శన, నిరసన కార్యక్రమంలో పెద్ద ఎత్తున కార్మికులు, ప్రజలు పాల్గొనాలని ఆయన ప్రజలను కోరారు. సమావేశంలో కార్మిక సంఘాలు నాయకులు, జిల్లా కార్యదర్శి ఎం.అప్పారావు, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి నిమ్మక అప్పన్న, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు తెల్లన్న, సిఐటియు నాయకులు జి.చిన్నారావు, రాములు తదితరులు పాల్గొన్నారు.

## నెట్‌వర్క్ లేక వినియోగదారులు ఇబ్బందులు

**సంతబొమ్మాళి, పిబ్రవరి 7 ప్రభాతవార్త**

సంతబొమ్మాళి మండలం తీర ప్రాంతంలోని బోరుభద్ర, మలగాం, కొల్లిపాడు, మరువాడ, మేఘవరం, ఉదయపురం, తదితర గ్రామ పంచాయతీలలో బిఎస్ఎన్ఎల్ మొబైల్ ఇంటర్నెట్ సేవలకు వర్క్ కనెక్టివిటీ లేకపోవడంతో వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారని సామాజిక కార్యకర్త గొనప అప్పన్న అన్నారు. ఈ సమస్యను పరిష్కరించాలని పలు సందర్భాల్లో సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేదనే ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మొబైల్, ఇంటర్నెట్ సేవల్లోని లోపాలను పరిష్కరించాలని బిఎస్ఎన్ఎల్ చీఫ్ జనరల్ మేనేజర్‌కి బుధవారం ఆయన లేఖలో కోరారు.

## కుల గణన సర్వే తీరును పరిశీలించిన ఎంపీడీఓ

**కొత్తూరు, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**



మండలంలో జరుగుతున్న కుల గణన సర్వే తీరు ఆరోగ్యశ్రీ కార్డుల డౌన్‌లోడ్ తీరును కొత్తూరు మండలపరిషత్ అభివృద్ధి అధికారి పి.త్రివిక్రమ రావు పరిశీలించారు. ఈ మేరకు ఆయన బుధవారం మండలంలోని పలు సచివాలయాలను సందర్శించారు. ఇందులో భాగంగా కురిగాం సచివాలయ పరిధిలో సందర్శించారు. కుల గణన సర్వే వేగవంతానికి అవసరమైన సూచనలు సిబ్బందికి అందించినట్లు తెలిసింది. అలాగే ఆరోగ్యశ్రీ కార్డుల డౌన్‌లోడ్ పరిస్థితులను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ పి.త్రివిక్రమరావు వెంట సచివాలయ సిబ్బంది, గ్రామ వలంటీర్లు ఉన్నారు.

## ఆర్టీసీ లక్కీ డ్రా విజేతలు వీరే

**కంచిలి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**



పలాస డిపో పరిధిలో ఉన్న పొత్తంగి, పాతపట్నం, ఘాటి రూట్‌లలో ప్రయాణం చేసిన ప్రయాణీకులకు లక్కీ డ్రా ద్వారా డ్రా తీయడం జరిగింది. లక్కీ డ్రాలో గెలుపొందిన ప్రయాణీకులకు ఈ నెల 9వ తేదీ ఉదయం 10.00 గంటలకు పలసలోని లక్కీ షాపింగ్‌మాల్ సౌజన్యంతో వెయ్యిరూపాయల విలువ గల గిఫ్ట్ వోచర్‌లను పలాస కాంప్లెక్స్‌లో ప్రదానం చేయబడును. ఘాటి రూట్‌లో నౌపడ రాజేశ్వరి, తమ్మిరెడ్డి నందు, పొత్తంగి రూట్‌లో రుక్మిణి, యు.రోజా, పాతపట్నం రూట్‌లో భామిని త్రినాధ్, పార్వతీశంలు గెలుపొందారు. ఈ కార్యక్రమంలో షాపింగ్‌మాల్ మేనేజర్ వీరాస్వామి, డిపో మేనేజర్, సిబ్బంది పాల్గొన్నారు.

## నిత్య అన్నదాన పథకంలో పేదలకు అన్న ప్రసాద వితరణ

**ఆముదాలవలస, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**



ఆముదాలవలసలో 336 రోజుల నిత్యాన్నదాన కార్యక్రమంలో గుడ్ల మాధురి సంపత్ పేదలకు అన్నదానం నిర్వహించారు. బుధవారం రామ మందిరం వద్ద దాతల సహాయంతో నిత్య అన్నదాన ప్రసాద వితరణ నిర్వాహకులు నిర్వహించారు. కార్యక్రమంలో రామ మందిరం, వెంకటేశ్వరాలయం, శివాలయం వద్ద ఉన్న యాచకులకు, నిరుపేదలకు మహా ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ సందర్భంగా దాతలు నిత్య అన్నదాన ప్రసాద వితరణకు ముందుకు రావాలని నిర్వాహకులు సూచించారు.

## అగ్నిప్రమాదాలపై 'ప్రగతి' విద్యార్థులకు అవగాహన

**వీరఘట్టం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**



అగ్నిప్రమాదాలు సంభవిం చేటప్పుడు ముందస్తుగా తీసుకోవల్సిన జాగ్రత్తలపై పాలకొండ అగ్నిమాపక శాఖ అధికారి జామి సర్వేశ్వర రావు వారి సిబ్బంది ప్రగతి హైస్కూల్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రగతి హైస్కూల్‌లో అగ్నిమాపక శాఖ నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని వివరించారు. విద్యార్థిని, విద్యార్థులకు గాని, ప్రజలకుగాని ఏదేని విపత్తు లేదా అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు పాలకొండ అగ్నిమాపక కేంద్రం నెంబర్ 08941260111 లేదా టోల్‌ఫ్రీ నెంబరు 101 ద్వారా సమాచారం అందించాలన్నారు. తద్వారా ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణ చర్యలు చేపడతామని ఆయన తెలిపారు. అలాగే ఏదేని ప్రమాదంలో స్పృహ కోల్పోయిన వారికి సురక్షిత ప్రదేశానికి తీసుకుని వెళ్లే పద్ధతులు మరియు బాధితుడికి కృత్రిమ శ్వాస అందించే పద్ధతులు ఈ సందర్భంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం శంభాన శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు శివ్వాల గౌరీశ్వరరావు మరియు బోధనా, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త

25 Glorious years



## పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన ఐటీడీఏ పీఓ

**వీరఘట్టం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**



మండల కేంద్రం వీరఘట్టంలోని (257) పోలింగ్ కేంద్రాన్ని ఐటిడిఎ పిఓ కల్పనకుమారి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రంలోని వసతులను పరిశీలించారు. పోలింగ్ కేంద్రానికి అవసరమయ్యే అన్ని వసతులు కల్పించాలని సిబ్బందికి సూచించారు. భవనం పైకప్పును బాగు చేయాలని సూచించారు. ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని పీఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జయప్రకాష్, డిప్యూటీ తహశీల్దార్ చందక సత్యన్నారాయణ, సెక్టార్ అధికారులు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధికి అర్హులైన వారందరికీ పని కల్పించాల్సిందే! : ఏపీడీ శ్రీహరిరావు



**వీరఘట్టం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**

ఉపాధిహామీ పథకంలో అర్హులైన వారందరికీ తప్పనిసరిగా పని కల్పించి తీరాల్సిందేనని ఉపాధి హామీ పథకం ఏపీడీఓ జి.హరిరావు అన్నారు. బుధవారం ఎన్ఆర్ఈజీఎస్ కార్యాలయంలతో సిబ్బందితో జరిపిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. జాబ్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా పని ఉండాలని ఆయన అన్నారు. అలాగే పనులు జరిపే చోట తాగునీటి సదుపాయం, టెంట్లు వంటి సదుపాయాలను కల్పించాలన్నారు. ప్రజలకు ఉపయోగపడే పనులనే గుర్తించాలని, అటువంటి వాటికే ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన అన్నారు. ఈ ఏడాది ఎన్ని పనులు గుర్తించారు, వీటి వల్ల గ్రామాలకు ఉపయోగంగా ఉంటుందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సాల్మన్ రాజు, ఏపీఓ జి.సత్యమనాయుడుతో పాటు ఈసీలు, టీఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## మాత రమాబాయి అంబేద్కర్‌కు నివాళులర్పించిన సీఐ మోహన్‌రావు

**రాజాం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**



మాత రమాబాయి అంబేద్కర్ 126వ జయంతిని పురస్కరించుకుని బుధవారం రాజాం అమ్మవారి కాలనీలో గల షెడ్యూల్ కులాల మహిళ వసతి గృహంలో, రాజాం పట్టణ సీఐ దాడి మోహనరావు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీఐ మోహనరావు మాట్లాడుతూ ఆమె చేసిన సేవలను పొగుడుతూ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌పై చదువులు చదవడానికి విదేశాలు వెళ్లుటకు ఆర్థిక ఇబ్బందులు ఎదురైతే ఊరు వాడ తిరుగుతూ పిడకలు అమ్ముకుంటూ విదేశాలకు పంపించారని తెలిపారు. అంబేద్కర్ ఆశయాలకు, ఆలోచనలకు తోడుగా ఉంటూ ఆయన తలపెట్టిన ప్రతి పనిని నిబద్ధతతో తోడుగా నిలబడిన మాతృమూర్తి అని తెలిపారు. ఆమె అడుగుజాడల్లో యువత కూడా ముందుకు నడవాలని ఆకాంక్షించారు. వసతి గృహంలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు ఏ కష్టం వచ్చినా, ఎటువంటి ఆర్థిక ఇబ్బందులు ఉన్నా నాకు తెలియపరిస్తే నా వంతుగా సాయం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ వార్డెన్ నాగలక్ష్మి, రిటైర్డ్ ఎమ్మార్వో రామప్పడు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ సభ్యులు ఆర్.జయరాం, సమతాదళ్ సభ్యులు తేగల మోహనరావు, వసతి గృహం సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## నిర్వహణ లోపంతో రాజాంలో చిమ్మచీకట్లు



**రాజాం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**

రాజాం మున్సిపాలిటీ పరిధిలో బొబ్బిలి ప్రధాన మార్గం నుంచి శ్రీకాకుళం వెళ్లే మార్గం వరకు కొత్తగా వేసిన రహదారులకు ఇటీవల స్థానిక ఎమ్మెల్యే కంబాల జోగులు చేతుల మీదుగా ప్రారంభించారు. ప్రారంభించిన కొద్దిరోజులు వరకు రాజాం ప్రధాన మార్గాల్లో విద్యుత్ కాంతులు వెదజల్లుతుండడంతో స్థానికులు ఎంతగానో సంతోషపడ్డారు. ఇటీవల ఈ సెంట్రింగ్ లైట్లు వెలగడం లేదు. ఈ విషయంపై ఆరా తీయగా సెంట్రింగ్ లైట్స్‌కు ఉన్న కంట్రోల్ బాక్స్‌లు మరమ్మతులకు గురయ్యాయని తెలిసింది. ఇంత వరకు వాటి నిర్వహణ గురించి పట్టించుకునే నాథుడు కరువయ్యారు. వీటి నిర్వహణ బాధ్యతలు మున్సిపాలిటీ అధికారులు బాధ్యత తీసుకోవాలి అయితే వాళ్ల వాటిని గాలికి వదిలి వేయడంతో ఈ విధంగా ఈ లైట్లుకు ఈ పరిస్థితి వచ్చింది. ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్ రామప్పనాయుడును వివరణ కోరగా నేను కొత్తగా వచ్చానని, వాటిపై అవగాహన పూర్తిగా తెలియదని, కొద్ది రోజుల్లో లైట్లు వెలిగేటట్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు.

## ముఖ్యమంత్రిగా మళ్లీ చంద్రబాబునాయుడే

### పాలకొండ టీడీపీ ఇన్‌చార్జ్ నిమ్మక జయకృష్ణ

**వీరఘట్టం, పిబ్రవరి 7 ప్రభాతవార్త**



మినీ మేనిఫెస్టోలోని సూపర్‌సిక్స్ అంశాలను వివరిస్తూ ముఖ్యమంత్రిగా మళ్లీ చంద్రబాబునాయుడే విజయ దుందుభి మోగించనున్నారని పాలకొండ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ నిమ్మక జయకృష్ణ అన్నారు. గురువారం మండల కేంద్రం వీరఘట్టంలోని ముచ్చర్లవీధి, చాకలివీధి, మేదరవీధుల్లో ఇంటింటికి వెళ్లి బాబు ష్యూరిటీ, భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జయకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర పరిస్థితులను అధ్యయనం చేస్తున్న ఏకైక వ్యక్తి చంద్రబాబునాయుడేనని అన్నారు. చంద్రబాబునాయుడుని గెలిపించుకోవల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో పరిపాలన సక్రమార్గంలో ఉండాలంటే చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా మళ్లీ రావాల్సిందేనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కర్నేన అప్పలనాయుడు, అరకు పార్లమెంటరీ బీసీ సెల్ కన్వీనర్ పొదిలాపు కృష్ణమూర్తినాయుడు, వీరఘట్టం పట్టణశాఖ అధ్యక్షులు జామీ లక్ష్మీనారాయణ వీరఘట్టం మండల పార్టీ అధ్యక్షులు ఉదయాన ఉదయ్ భాస్కర్, పట్టణ సీనియర్ తెలుగుదేశం నాయకులు బల్ల హరిబాబు, మండల తెలుగు యువత అధ్యక్షులు మాచర్ల అనిల్ బాబు మండల ప్రధాన కార్యదర్శి చింత ఉమా, టిఎన్‌టియుసి అధ్యక్షులు నివార్తి శశిభూషణరావు, తూముల రమేష్, పప్పల మహేష్, కార్యకర్తలు, ప్రజలు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అచ్చుతరావును మర్యాదపూర్వకంగా కలుసుకున్న టీడీపీ నాయకులు



**కోటబొమ్మాళి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**

మండలంలోని కురుడు గ్రామానికి చెందిన మాజీ ఎఎంసి అధ్యక్షులు రొక్కం అచ్చుతరావు దొరను పలువురు టీడీపీ నాయకులు బుధవారం తన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. పలు విషయాలపై చర్చించారు. కలిసిన వారిలో పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరివరప్రసాద్, మండల పార్టీ అధ్యక్షులు బోయిన రమేష్, సీనియర్ నాయకులు వెలమల కామేశ్వరరావు, మాజీ ఎంపీపీ విజయలక్ష్మి, టెక్కలి నియోజకవర్గం తెలుగు మహిళ అధ్యక్షురాలు పూజారి శైలజ సత్యన్నారాయణ, సంతబొమ్మాళి మాజీజెడ్పీటీసీ బాదాన రమణమ్మ, దేవాది సింహాద్రి, కురుడుపంచాయతీ నాయకులు నాళ్ల ఆదినారాయణ, చిన్ని, సాసుమంతు ఆనందరావు, ఎంపీటీసీ ప్రతినిధి పట్ట సింహాచలం, చల్ల సింహాచలం (సివిల్ కాంట్రాక్టర్) తదితరులు ఉన్నారు.

8-2pg10exHB.qxd:8-2pg10exHB.qxd 1/1/02 5:50 AM Page 1



# డర్బన్ జట్టుకు షాక్..

## ఫైనల్‌కు దూసుకెళ్లిన సన్‌రైజర్స్

**హైదరాబాద్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** దక్షిణాఫ్రికా టీ20 లీగ్ రెండో సీజన్‌లో డిపెండింగ్ చాంపియన్ సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేఫ్ అదరగొట్టింది. ఆల్‌రౌండ్ షోతో సత్తా చాటి వరుసగా రెండోసారి ఫైనల్‌కు దూసుకెళ్లింది. కేఫ్‌టౌన్‌లో జరిగిన క్వాలిఫయర్1లో డర్బన్ సూపర్ జెయింట్స్‌పై 51 పరుగులు తేడాతో విజయం సాధించింది. వర్షం అంతరాయం కలిగించిన ఈ మ్యాచ్‌లో



డేవిడ్ మలన్ (63) హాఫ్ సెంచరీతో చెలరేగగా, పేసర్లు మార్కో జాన్‌సెన్, ఒట్నియెల్ బార్టమన్‌లు బుల్లెట్ లాంటి బంతులతో డర్బన్ జట్టు ఫైనల్ ఆశలపై నీళ్ల చల్లారు ఎలిమినేటర్ పోరులో పార్ల్ రాయల్స్, జోబర్గ్ సూపర్ కింగ్స్ బుధవారం తలపడ్డాయి. ఈ మ్యాచ్ విజేత గురువారం జరుగబోయే క్వాలిఫయర్ 2లో డబ్బ్‌ జట్టును ఢీకొననుంది. తొలుత బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ నిర్ణీత ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 157 పరులు చేసింది. మలన్ 45 బంతుల్లో 63 పరుగులు,6ఫోర్లు, ఒకసిక్సర్‌తో డర్బన్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. మరో ఎండ్‌లో కెప్టెన్ ఎడెన్ మర్క్రమ్ (30) పరుగులతో రాణించాడు. అనంతరం భారీ ఛేదనలో డర్బన్ జట్టుకు శుభారంభం దక్కలేదు. ఓపెనర్ టోని డిజారనఇజ (2), మాథ్యూ బ్రీట్జ్‌కే (3)లు 13 పరుగులకే డగౌట్‌కు చేరారు. మ ఇడిలార్డర్‌లో వియాన్ మల్డర్ (38), హ్నెఈచ్ క్లాసెన్ (23)లు పోరాడినా, పేసర్లు మార్కో జాన్‌సెన్, ఒట్నియెల్ బార్టమన్ చెరో నాలుగు వికెట్లతో డర్బన్ జట్టును కోలుకోలేని దెబ్బతీశారు. దాంతో డర్బన్‌పై సన్‌రైజర్స్ జట్టు 51 పరుగుల తేడాతో గెలుపొందింది.



# మూడు ఫార్మట్లలో నంబర్ 1

## తొలి ఆసియా క్రికెటర్లుగా కోహ్లీ, బుమ్రా

**హైదరాబాద్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** భారత్ క్రికెటర్లు విరాట్ కోహ్లీ, స్పీడ్‌స్టర్ జస్ప్రీత్ బుమ్రా అరుదైన ఘనత సాధించారు. అన్ని ఫార్మాట్లలో నంబర్ 1 ర్యాంక్ సాధించిన తొలి ఆసియా ఆటగాళ్లుగా రికార్డు సృష్టించారు. అంతర్జాతీయ క్రికెట కౌన్సిల్ (ఐసీసీ) బుధవారం ప్రకటించిన టెస్ట్ బౌలర్ ర్యాంకింగ్స్‌లో బుమ్రా నంబర్ 1 స్థానానికి చేరాడు. దాంతో కోహ్లీ తర్వాత టెస్టులు, వన్డేలు, టీ20ల్లో టాప్ ర్యాంక్ దక్కించికున్న తొలి భారత ఆటగాడిగా బుమ్రా నిలిచాడు. అంతేకాకుండా టెస్ట్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానం దక్కించుకునన తొలి పేసర్‌గా బుమ్రా చరిత్ర సృష్టించాడు. వైజాగ్ టెస్ట్‌లో సంచలన బౌలింగ్ ప్రదర్శనతో క్రికెట్ దిగ్గజాల ప్రశంసందుకున్న బుమ్రా మొదటిసారి ఫస్ట్ ర్యాంక్ సొంతం చేసుకున్నాడు. ప్రపంచంలోని గొప్ప క్రికెటర్లలో ఒకడైన కోహ్లీ అన్ని ఫార్మాట్లలో టన్నుల కొద్దీ పరుగులు సాధించాడు. క్లాస్ ఇన్నింగ్స్‌లతో పలు రికార్డులు బద్దలు కొట్టిన ఈ ఛేజ్ మాస్టర్ అన్ని ఫార్మట్లలో నంబర్ 1 ర్యాంక్ సాధించాడు. విరాట్ 2013 వన్డే ర్యాకింగ్స్‌లో అగ్రస్థానం దక్కించుకున్నాడు. అనంతరం 2018లో నంబర్ 1 టెస్టు బ్యాటర్‌గా కోహ్లీ రికార్డు క్రియేట్ చేశాడు. టీ20ల్లోనూ పరుగుల వదర పారించిన కింగ్‌ను 2022లో అగ్రస్థానం వరించింది. కాగా బుమ్రా విషయానికి వస్తే రెండేళ్ల క్రితం వన్డేల్లో, టీ20ల్లో నంబర్ 1 బౌలర్‌గా నిలిచాడు. ప్రస్తుతం ఈ యార్కర్ కింగ్ వన్డేల్లో ఆరో స్థానంలో, టీ20ల్లో 82వ ర్యాంక్‌లో కొనసాగుతున్నాడు. ఇప్పటి వరకూ 34 టెస్టులు ఆడిన బుమ్రా 10 సార్లు ఐదు వికెట్ల ప్రదర్శన చేశాడు. ఇంగ్లండ్‌తో వైజాగ్‌లో జరిగిన రెండో టెస్టులో 9 వికెట్లు తీసి 150 వికెట్లు ఖాతాలో వేసుకున్నాడు. ఈ స్పీడ్‌స్టట్ వన్డేలోలన 149, టీ20ల్లో 74 వికెట్లు పడగొట్టాడు.

# ఒకే టెస్టులో రెండు సెంచరీలు

## అరుదైన క్లబ్‌లో ఆరుగురు భారత్ క్రికెటర్లు



**హైదరాబాద్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** స్వదేశంతో దక్షిణాఫ్రికాతో జరుగుతున్న టెస్ట్ సీరీస్‌లో కేన్ విలియమ్సన్ శతకాల మోత మోగిస్తున్నాడు. బే ఓవల్‌లో జరిగిన మొదటి టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో సెంచరీ బాదిన విలియమ్సన్, రెండో ఇన్నింగ్స్‌లోనూ వంద కొట్టాడు. తద్వారా ఒకే టెస్టులో రెండు సెంచరీలు బాదిన ఐదో న్యూజిలాండ్ ప్లేయర్‌గా రికార్డు నెలకొల్పాడు. విలియమ్సన్ కంటే ముందు గ్లెన్ టర్నర్, హోవర్త్, ఆంనడ్రూ జోన్స్, పీటర్ ఫుల్టన్‌లు ఈ ఫీట్ సాధించారు. ఇతర జట్లులో కూడా ఒకే టెస్ట్ శతకాలు బాదిన క్రికెటరులన చాలా మందే ఉన్నారు. ఇక టీమిండియా విషయానికి వస్తే ఆరుగురు క్రికెటర్లు రెండు ఇన్నింగ్స్‌లో మూడు అంకెల స్కోర్ చేశారు. లెజెండరీ ఆటగాడు సునీల్ గవాస్కర్ ఏకంగా మూడుసార్లు ఈ ఫీట్ నమోదు చేయగా, మిస్టర్ డిపెండబుల్ రాహుల్ ద్రవిడ్ రెండు సార్లున డబుల్ ధమాకా మోగించాడు. విజయ్‌హజారే, విరాట్ కోహ్లీ, అజింక్యారహానే, రోహిత్ శర్మలు ఒకే టెస్టులో రెండు శతకాలతో ఈ క్లబ్‌లో స్థానం సంపాదించారు. ఇక భారత్ జట్టు తరపున ఒకే టెస్టులో రెండు శతకాలు బాదిన రికార్డు మాత్రం విజయ్ హజారే పేరిట ఉంది. భారత డాన్ బ్రాడ్‌మన్‌గా గుర్తింపు పొందిన హజారే 1948లో ఆస్ట్రేలియాతో ఆడిలైడ్‌లో జరిగిన టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో 116, రెండో ఇన్నింగ్స్‌లో 145 పరుగులు కొట్టాడు. ఆతర్వాత లిటిల్ మాస్టర్ సునీల్ గవాస్కర్ 1971లో వెస్టిండీస్‌పై రెండు సెంచరీలు బాదాడు. 1978లో గవాస్కర్ పాకిస్థాన్‌తో జరిగిన లాహోర్ టెస్టులో వెస్టండీస్‌పై ఈడెన్ గారెడ్స్‌లో రెండు ఇన్నింగ్స్‌లోనూ శతకంతో గర్జించాడు. దాంతో మూడుసార్లు ఈ పీట్ సాధించిన తొలి భారత క్రికెటర్‌గా గవాస్కర్ రికార్డు నెలకొల్పాడు. అలాగే రాహుల్ ద్రవిడ్ 1999లో మొదటిసారి న్యూజిలాండ్‌పై రెండు ఇన్నింగ్స్‌లోవంద కొట్టాడు. హామిల్టన్ టెస్టులో మొదట 190, ఆ తర్వాత 130 పరుగులు బాదాడు. తదుపరి 2005లో దయాది పాకిస్థాన్‌పై మిస్టర్ డిపెండబుల్ రెండు శతకాలతో విజృంభించాడు. భారత రన్ మిషీన్ విరాట్ కోహ్లీ కూడా ఈ అరుదైన క్లబ్‌లో చోటు దక్కించుకున్నాడు. విరాట్ 2014లో ఆస్ట్రేలియాపై అడిలైడ్ టెస్టులో 115, 141) రెండు సెంచరీలు బాదాడు. అజింక్యా రహానే 2015, రోహిత్ శర్మ 2019లో దక్షిణాఫ్రికాపై రెండు ఇన్నింగ్స్‌ల్లో సెంచరీలు కొట్టి వార్తల్లో నిలిచారు..



# దక్షిణాఫ్రికాపై కివీస్ రికార్డు విజయం

**హైదరాబాద్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** సొంతగడ్డపై దక్షిణాఫ్రికాతో జరిగిన తొలి టెస్టులో న్యూజిలాండ్ సూపర్ విక్టరీ కొట్టింది. 281 పరుగుల తేడాతో భారీ విజయం సాధించింది. సుదర్ఘ్ ఫార్మాట్‌లో సఫారీలపై కివీస్‌కు ఇదే పెద్ద విజయం కావడం గమనార్హం. 1994లో జోహన్నెస్‌బర్గ్‌లో జరిగిన టెస్టులో కివీస్ 137 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికాను ఓడించింది. 528 పరుగుల భారీఛేదనలో ఆల్‌రౌండర్ కైలీజేమీసన్ 4 వికెట్లు తీసి దక్షిణాఫ్రికాను ఒటమిఅంచుల్లోకి నెట్టాడు. దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్‌లో డేవిడ్ బెడింగన్ (87)ఒక్కడే హాఫ్‌సెంచరీతో పోరాడినా జట్టును గెలిపించలేక పోయాడు. శాంట్నర్ చివరి వికెట్ తీయడంతో 247 పరుగుల వద్ద సఫారీ జట్టు ఇన్నింగ్స్ ముగిసింది. డబుల్ సెంచరీతో చెల రేగిన యువ ఓపెనర్ రచిన్‌రవీంద్ర (240)కు ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్ అవార్డు దక్కింది. ఈ విజయంతో కివీస్ 2టెస్టులసిరీస్‌లో 1-0తోఆధిక్యంతోకి దూసుకెళ్లింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన న్యూజిలాండ్ తొలి ఇన్నింగ్స్‌లో భారీ స్కోర్ చేసింది. రచిన్ రవీంద్ర (240) డబుల్ సెంచరీ, కేన్ విలియమ్సన్ (118)సెంచరీలతో కదం తొక్కడంతో 511 పరుగులు కొట్టింది. అనంతరం సఫారీలను కివీస్ పేసర్లు హడలెత్తించారు. ఓవర్‌నైట్ స్కోరు 80/4తో మూడోరోజు తొలిఇన్నింగ్స్ కొనసాగించిన దక్షిణాఫ్రికా 162 పరుగులకు ఆల్‌అవుట్ అయింది. అనంతరం రెండోఇన్నింగ్స్ ప్రారంభించిన న్యూజిలాండ్‌ను విలియమ్సన్ (109) మరో సెంచరీతో ఆదుకున్నాడు. నాలుగో రోజు 179పరుగుల వద్ద ఇన్నింగ్స్ డిక్లేర్ చేసిన సౌధీ సేన దక్షిణాఫ్రికాను 247 పరుగులకే కట్టడి చేసి భారీ విజయాన్ని అందుకుంది.

# వాణిజ్యం


# ప్రపంచ చమురు డిమాండ్‌లో అగ్రస్థానంలో భారత్!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7:** భారతదేశం పారిశ్రామికీకరణ చెందుతున్న తరుణంలో 2030 నాటికి ప్రపంచవ్యాప్తంగా చమురు డిమాండ్‌లో భారత్ మొదటి స్థానంలో ఉంటుందని అంతర్జాతీయ ఇంధన సంస్థ (ఐఇఎ) బుధవారం తెలిపింది. గోవాలో జరిగిన ఇండియా ఎనర్జీ వీక్‌లో ఈ నివేదికను విడుదల చేశారు. ప్రపంచంలోని మూడవ అతిపెద్ద చమురు దిగుమతిదారు, వినియోగదారు అయిన భారత్‌లో చమురు డిమాండ్ 2023 లో 5.5 మిలియన్ బ్యారెల్స్ నుంచి 2030 నాటికి 6.6 మిలియన్ బ్యారెల్స్‌కు చేరుతుందని ఐఇఎ నివేదిక అంచనా వేసింది. భారత్ రోజుకు దాదాపు 1.2 మిలియన్ బ్యారెళ్ల చమురు డిమాండ్‌ను సాధించడానికి సిద్ధంగా ఉంది. ఇది గ్లోబల్‌గా అంచనా వేసిన 3.2 మిలియన్ బ్యారెళ్లతో పోలిస్తే మూడింట ఒక వంతు కంటే ఎక్కువ పెరుగుతుంది. ఈ విభాగంలో చైనాను దాటుకుని భారత్‌లో చమురు డిమాండ్ మరింత పైకి చేరుతుందని నివేదిక అంచనా వేసింది. అలాగే భారత్ తమ చమురు డిమాండ్‌ను తీర్చడానికి ఏడేళ్ల వ్యవధిలో ఒక మిలియన్ బిపిడిల కొత్త రిఫైనింగ్ సామర్థ్యాన్ని అభివృద్ధి చేస్తుందని, 2030 నాటికి ముడి దిగుమతులను 5.8 మిలియన్ బిపిడిలకు పెంచుతుందని ఐఇఎ తెలిపింది. దేశీయంగా చమురు డిమాండ్ వృద్ధికి ప్రధాన మూలం డీజిల్ భారీ పారిశ్రామిక విస్తరణే అని నివేదిక పేర్కొంది. అయితే భారత్‌లో కొత్తగా ఎలక్ట్రిక్ వాహనాలు, ఇతర గ్రీన్ ఇంధనాల కారణంగా 2030 నాటికి 4.80 లక్షల బిపిడి అదనపు చమురు డిమాండ్ తగ్గుతుందని ఐఇఎ తెలిపింది.



## ఫ్లాట్‌గా ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ

**ముంబై, ఫిబ్రవరి 7:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఫ్లాట్‌గా ముగిసాయి. ఆసియా మార్కెట్ల నుంచి వచ్చిన అనుకూల సంకేతాలతో లాభాల్లో ప్రారంభమైన సూచీలు, తర్వాత నష్టాల్లోకి జారుకున్నాయి. ఐటి, ఫైనాన్షియల్ స్టాక్స్‌లో లాభాల స్వీకరణకు ఇన్వెస్టర్లు మొగ్గుచూపడమే ఇందుకు కారణం. చివరికి సెన్సెక్స్ 34.09 పాయింట్లు క్షీణించి 72,152 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ ఒక పాయింట్లు లాభపడి 21,930.50 పాయింట్ల వద్ద నిలిచింది. ఎస్‌బిఐ, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, బజాజ్ ఫైనాన్స్, నెస్లే ఇండియా, యాక్సిస్ బ్యాంకు వంటి షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. టెక్ మహీంద్రా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఇన్ఫోసిస్, టిసిఎస్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు షేర్లు నష్టాలు చవిచూశాయి. డాలరుతో మారకంలో రూపాయివిలువ రూ.82.96గా ఉంది. జపాన్ నిక్కీ మినహా మిగిలిన ఆసియా మార్కెట్లు లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్



ధర 79.04 డాలర్లు, ఔన్స్ బంగారం ధర 2050.60 డాలర్ల వద్ద ట్రేడయింది. టాటా గ్రూప్‌నకు చెందిన టిఆర్‌ఎఫ్ షేర్లు 20శాతం పెరిగాయి. టాటా స్టీల్‌లో విలీన ప్రతిపాదనను రద్దు చేసుకున్నట్లు ఆ కంపెనీ రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొనడంతో షేర్లు రాణించాయి. ఎన్‌ఎస్‌ఇలో కంపెనీషేరు 19.99శాతం లాభంతో రూ.327.0 వద్ద నిలిచింది. పేటిఎం షేర్లు వరుసగా రెండోరోజూరాణించాయి. బుధవారం 10శాతం లాభంతో అప్పర్ సర్క్యూట్‌కు చేరి రూ.496.25వద్ద ముగిసింది. ప్రభుత్వ రంగానికి చెందిన కెనరా బ్యాంకు బోర్డు ఫిబ్రవరి 26న భేటీ కానుంది. ఈ భేటీలో ఈక్విటీ షేర్ల విభజన నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

## ఎస్ బ్యాంకు షేర్ల ర్యాలీ

**ముంబై, ఫిబ్రవరి 7:** దేశంలోని చాలా మంది ఇన్వెస్టర్లు ప్రస్తుతం బ్యాంకింగ్ రంగంలోని షేర్లను కొనుగోలు చేసేందుకు ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారు. ఈ క్రమంలో చాలా మంది దృష్టి తక్కువ ధరలో అందుబాటులో ఉన్న ఎస్‌బ్యాంకు షేర్లపై పడింది. ఇటీవల దేశంలోని అతిపెద్ద రిటైల్ బ్యాంకింగ్ దిగ్గజం హెచ్‌డిఎఫ్‌సి కొత్తగా 9శాతం వాటాలను ఎస్ బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకుల్లో పెంచుకునేందుకు రిజర్వ్ బ్యాంకు నుంచి గ్రీన్ సిగ్నల్ లభించింది. దీంతో చాలామంది ఎస్ బ్యాంకు షేర్లను కొనేందుకు ఎగబడుతున్నారు. ఈ క్రమంలోనే బుధవారం కంపెనీ షేర్ ధర 6శాతానికిపైగా పెరిగి రూ.27.15కు చేరుకుంది. దీంతో షేరు కొత్త గరిష్టానికి చేరింది. గడచిన రెండు రోజుల్లో ఎస్‌బ్యాంకు షేర్లు 17శాతం కంటే ఎక్కువ పెరిగాయి. ఎస్ బ్యాంకులో తన వాటాను 9.5శాతానికి పెంచుకోవడానికి హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు గ్రూప్‌కు రిజర్వ్ బ్యాంకు అనుమతి లభించింది. ఈ ఆమోదం తర్వాత ఎస్ బ్యాంకు షేర్లలో బలమైన పెరుగుదల కొనసాగుతుండగా, షేర్లు మరింత పెరిగే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు అంటున్నారు. దీనికి ముందు ఎస్ బ్యాంకు షేర్లు ఇన్వెస్టర్లను చాలా కాలం పాటు నిరీక్షించేలా చేశాయని మార్కెట్ విశ్లేషకుడు కుష్ బోహ్రా చెప్పారు. దాదాపు మూడేళ్ల తర్వాత స్టాక్ తిరిగి పుంజుకుంటోంది. నవంబర్ 2023లో ఎస్ బ్యాంకు షేర్లు రూ.16స్థాయిలో ట్రేడవుతుండగా, ప్రస్తుతం మాత్రం రూ.26 దాటాయి. బ్యాంకు షేర్లు ఈ స్థాయిని దాటితే తమ తదుపరి లక్ష్యం రూ.35 అవుతుందని బోహ్రా చెప్పారు. ఒకవేళ ఎస్ బ్యాంకు షేర్లు కీలకమైన రూ.35మార్కును విజయవంతంగా బ్రేక్ చేస్తే రానున్న కాలంలో 45 రూపాయల స్థాయికి చేరుకుంటాయని బోహ్రా తన అంచనాలను వెల్లడించారు. దీంతో చాలా మంది రిటైల్ పెట్టుబడిదారులు



దీర్ఘకాలిక పెట్టుబడి ఆలోచనతో ఎస్ బ్యాంకు షేర్లను కొనుగోలు చేసేందుకు ఎగబడుతున్నారు. గత కొన్ని నెలలుగా మంచి పెరుగుదల కనిపించింది.

## హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు వడ్డీరేట్ల పెంపు

**ముంబై, ఫిబ్రవరి 7:** ప్రైవేటు రంగానికి చెందిన దేశీయ అతిపెద్ద బ్యాంకు హెచ్‌డిఎఫ్‌సి రుణాలపై వడ్డీరేట్లను సవరించింది. బెంచ్‌మార్క్‌గా వ్యవహరించే మార్జినల్ కాస్ట్ ఆఫ్ లెండింగ్ రేట్స్‌ను (ఎంసిఎల్ఆర్) 10 బేసిస్ పాయింట్ల మేర సవరించింది. పెరిగిన వడ్డీ రేట్లు ఫిబ్రవరి 8 నుంచి అమల్లోకి వస్తాయని బ్యాంకు తెలిపింది. దీంతో ఈ రేట్లతో అనుసంధానం అయిన రుణాలు ప్రియం కానున్నాయి. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు ఎంసిఎల్ఆర్ రేట్లు 8.90శాతం నుంచి 9.35శాతం మధ్య ఉన్నాయి. ఓవర్‌నైట్ ఎంసిఎల్ఆర్ 10 బేసిస్ పాయింట్లు పెంచింది. దీంతో ఈ రేటు 8.80 శాతం నుంచి 8.90శాతానికి పెరిగింది. ఒక నెల ఎంసిఎల్ఆర్ 8.85 శాతం నుంచి 8.95శాతానికి, మూడు నెలల ఎంసిఎల్ఆర్ 9 శాతం నుంచి 9.10శాతానికి, ఆరు నెలల ఎంసిఎల్ఆర్‌ను 9.30శాతానికి బ్యాంకు సవరించింది. వినియోగదారు రుణాలకు అనుసంధానం అయ్యే యేడాది ఎంసిఎల్ఆర్‌ను 9.25శాతంనుంచి 9.3శాతానికి హెచ్‌డిఎఫ్‌సి సవరించింది. మూడేళ్ల ఎంసిఎల్ఆర్‌ను 9.35శాతంవద్ద స్థిరంగా ఉంచింది. ఎంసిఎల్ఆర్ అనేది రుణానికి వసూలు చేయాల్సిన కనీస వడ్డీరేటు. బ్యాంకులు ఎప్పటికప్పుడు ఈరేట్లను ప్రకటించాల్సి ఉంటుంది. అంతకంటే తక్కువ రేటును బ్యాంకులు వసూలు చేయకూడదు. ఆర్‌బిఐ రెపోరేట్లకు అనుగుణంగా ఎంసిఎల్ఆర్ మారుతూ ఉంటుంది. ఇక హెచ్‌డిఎఫ్‌సి బేస్ రేటు 9.25 శాతంగా ఉంది. 2023 సెప్టెంబర్ 25 నుంచి ఇది అమల్లో ఉంది. మరోవైపు ఆర్‌బిఐ మానిటరీ పాలసీ కమిటీ సమావేశం ఫిబ్రవరి 6న ప్రారంభమైంది. ఫిబ్రవరి 8న తన నిర్ణయాలను వెలువరించనుంది.

## డెలివరీ బాయ్‌గా పనిచేసిన ఫిన్‌టెక్ సిఇఒ!

**ముంబై, ఫిబ్రవరి 7:** అత్యున్నత విద్యాసంస్థల్లో చదివితేనే సృజనాత్మకత అబ్బుతుందనేది అపోహ అని క్రెడ్ సిఇఒ కునాల్‌షా నిరూపించారు. సాధారణ కాలేజీ నుంచి తత్వశాస్త్రంలో డిగ్రీ చేసిన యువకుడు ఫిన్‌టెక్ స్టార్టప్‌తో భారత్ దృష్టిని ఆకర్షించారు. అంత తెలివైన వ్యక్తి తత్వశాస్త్రం ఎందుకు చదివాడనే ప్రశ్నకు ఇన్ఫోఎడ్జ్ సిఇఒ సంజీవ్ బిక్‌చందానీ ఎక్స్ పోర్టుతో సమాధానం లభించింది. ఇటీవల సంజీవ్ ఓ కాఫీ షాప్‌లో క్రెడ్ సిఇఒ కునాల్‌షాను కలిశారు. ఈ సందర్భంగా వారి మధ్య జరిగిన సంభాషణలో ఆసక్తికర విషయాలు బయటకు వచ్చాయి. ఈ అంశాలను బిక్‌చందానీ ఎక్స్‌లో పోస్టు చేశారు. 'ఢిల్లీలోని ఓ కాఫీషాప్‌లో కునాల్ షాతో కలిసి కొద్దిసేపు గడిపాను. ఐఐటి, ఐఐఎం నుంచి వచ్చిన వారు అత్యధికంగా కనిపించే స్టార్టప్‌ల ప్రపంచంలో ఈ విల్సన్ కళాశాల తత్వశాస్త్ర విద్యార్థి నిలిచాడు. 'డిగ్రీలో ఫిలాసఫీనే ఎందుకు చదివావు, నీ 12వ తరగతి మార్కులకు అందులోనే సీటు వచ్చిందా? అనేక ఆసక్తితో ఆ కోర్సులో చేరావా?' అని ప్రశ్నించారు. ఇందుకు ఆయన స్పందిస్తూ, తన కుటుంబం నాడు దివాలా తీయడంతో డెలివరీ బాయ్, డేటా ఎంట్రీ ఆపరేటర్‌గా ఫుల్‌టైమ్ ఉద్యోగాలు చేసినట్లు తెలిపారు. ఉదయం 8-10 గంటల మధ్యలో తరగతులు నిర్వహించే ఏకైక సబ్జెక్ట్ ఫిలాసఫీ కావడంతో దానిని ఎంచుకొన్నట్లు వెల్లడించారు. సెల్యూట్ అని సంజీవ్ పోస్టు చేశారు. దీనికి నెటిజన్లు స్పందిస్తూ, ఆయన జీవితం స్ఫూర్తిదాయకం అని పేర్కొన్నారు. కునాల్‌షా జీవితంలోని నిర్ణయాలు చాలా మందిని ఇప్పటికీ ఆశ్చర్యపరుస్తుంటాయి. క్రెడ్ సిఇఒ హోదాలో ఆయన కేవలం రూ.15వేల వేతనం మాత్రమే తీసుకొంటున్నట్లు గతేడాది 'ఆస్క్ మీ ఎనీథింగ్' కార్యక్రమంలో వెల్లడించి నెటిజన్లను ఆశ్చర్యపర్చాడు. సంస్థ లాభదాయకంగా మారే వరకు తన వేతనం ఇంతేనని పేర్కొన్నారు. ఇన్వెస్టర్ రూపంలో కునాల్ పలు స్టార్టప్‌ల్లో ఇప్పటికే పెట్టుబడులు పెట్టారు.



## అమెజాన్‌లో మళ్లీ లేఆఫ్స్..

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7:** కొత్త యేడాదిలో రోజులు గడుస్తున్నా కొద్దీ తొలగింపుల గందలగోళం కార్పొరేట్ కంపెనీల్లో మరింతగా పెరిగిపోతోంది. వాస్తవానికి చక్కబడాల్సిన పరిస్థితులు మరింతగా దిగజారడం అన్ని రంగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులను ఆందోళనలకు గురిచేస్తోంది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా టెక్ పరిశ్రమలో తొలగింపులు సంచలనంగా మారిపోయాయి. ఈ క్రమంలోనే అమెరికా టెక్, ఇ-కామర్స్ కంపెనీ అమెజాన్ తన హెల్త్‌కేర్ సెగ్మెంట్ నుంచి దాదాపు 400 మంది ఉద్యోగులను తొలగించాలని ప్లాన్ చేసింది. ఇదే విషయాన్ని కంపెనీ హెల్త్‌కేర్ సర్వీసెస్ అధికారి నీల్ లిండ్సే ఉద్యోగులకు లేఖ ద్వారా వెల్లడించారు. అమెజాన్ కొత్త ట్యాబ్‌ను తెరచిందని, దీని కారణంగా తన హెల్త్‌కేర్ యూనిట్‌లో కొన్ని వందల ఉద్యోగాలు తగ్గించబడతాయని అందులో పేర్కొన్నారు. ప్రభావితమయ్యే ఉద్యోగుల సంఖ్యను మాత్రం రివీల్ చేయలేదు. అమెజాన్ వన్ మెడికల్, అమెజాన్ ఫార్మసీలో దాదాపు 115 స్థానాలు తొలగించబడవచ్చు. అంతేకాకుండా ఈ రంగంలో మరిన్ని ఉద్యోగుల తొలగింపులు జరిగే అవకాశం ఉంది. మొత్తం 400 మంది ఉద్యోగులు ఉపాధి కోల్పోవచ్చని అంచనా వేయబడింది. ప్రస్తుత సమయంలో కంపెనీ తన వన్ మెడికల్ విభాగం నష్టాలను భారీగా తగ్గించాలని చూస్తున్న తరుణంలో తాజా పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. అలా ఈ యేడాది అదనంగా 100 మిలియన్ డాలర్లు ఆదా చేయవలసిందిగా హెల్త్‌కేర్ కంపెనీని అమెజాన్ కోరింది. వన్ మెడికల్ తన స్థిర నిర్వాహణ ఖర్చులను మొత్తం ఆదాయంలో 41శాతం నుంచి 20 శాతానికి తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకుంది. జులై 2022లో అమెజాన్ వన్ మెడికల్‌ను 3.9 బిలియన్ డాలర్లు వెచ్చించి కొనుగోలు చేసింది. కొత్త యేడాదిలో అమెజాన్ అనేక విభాగాల్లో తన ఉద్యోగులను తొలగింపులను ప్రకటిస్తోంది. ఈ యేడాది ఇప్పటి వరకు దాదాపు 32 వేల మంది టెక్కీలు తమ ఉద్యోగాలను కోల్పోయారు. తొలగింపులు చేస్తున్న కంపెనీలలో ఇ-కామర్స్ ప్లాట్‌ఫారమ్ అమెజాన్, సేల్స్‌ఫోర్స్ ఇంక్, మెటా ఇంక్ వంటి పెద్ద దిగ్గజాలు ఉన్నాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.